సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00 సంపుటి: 16 సంచిక: 164
SUNDAY Special ఆదివారం 3-9-2023



'నేను కలలుగన్న మరో ప్రపంచానికి మహిళలే మూలస్తంభాలు'



వానదే విజయం

భారత్‌తో ఆసియా కప్ పోరులో పాకిస్తాన్ విజయ లక్ష్యం 267 పరుగులు... అయితే, వర్షం కారణంగా పాక్‌కు అసలు బ్యాటింగ్ దిగే అవకాశమే రాలేదు. మ్యాచ్ చివరకు వరుణుడి బారిన పడింది.

- వివరాలు 12లో




చిన్నారులను ఇబ్బంది పెట్టే డిసీజ్!

హ్యాండ్ ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ వల్ల పిల్లల చేతులు, కాళ్లు, నోటి మీద ర్యాష్, పొక్కులు, పుండ్ల లాంటివి కనిపించి బాధపెడతాయి. ఈ వ్యాధిపై అవగాహన కోసం కథనం.

- వివరాలు 11లో

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



8న ప్రధాని నరేంద్ర మోదీతో జో బైడెన్ భేటీ

జీ20 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా భారత్ రానున్న అధ్యక్షుడు బైడెన్ ఈ నెల 8వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమవుతారని వైట్ హౌస్ తెలిపింది.

- వివరాలు 6లో



స్లీప్ మోడ్‌లోకి ప్రజ్ఞాన్..

చంద్రయాన్-3 మిషన్‌లోని ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడి ఉపరితలంపై తన కార్యాచరణను పూర్తి చేసి స్లీప్ మోడ్‌లోకి వెళ్లిందని ఇస్రో శనివారం తెలిపింది.

- వివరాలు 6లో



శ్రీహరికోటలో నిప్పులు విరజిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్తున్న ఆదిత్య-ఎల్1

రాకెట్ వివరాలు

పీఎస్ఎల్‌వీ సీ57 రాకెట్‌ను నాలుగు దశల్లో ప్రయోగించారు. మొదటి, మూడో దశలు ఘన ఇంధనంతో.. రెండు, నాలుగు దశలు ద్రవ ఇంధనంతో నిర్వహించారు.

పీఎస్ఎల్‌వీ సీ57 రాకెట్ పొడవు **44.4** మీటర్లు

రాకెట్ ప్రయోగ సమయంలో 321 టన్నుల బరువుతో భూమి నుంచి నింగికి పయనమైన 1.03.31 గంటల్లో (3,799.52 సెకన్లు) ప్రయోగాన్ని పూర్తి చేశారు.

మిషన్ సూర్య సక్సెస్

ఐదోసారి గ్రహాంతర ప్రయోగం విజయవంతం

- సత్తా చాటిన పీఎస్ఎల్‌వీ సీ57 ఉపగ్రహ వాహక నౌక
- నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశించిన ఆదిత్య-ఎల్1
- ఇస్రో శాస్త్రవేత్తల్లో పెల్లుబికిన సంతోషం
- **125** రోజుల తర్వాత సూర్యుడిపై పరిశోధనలు మొదలు

- వివరాలు 6లో

చూసేదేమిటి? చేసేదేమిటి?



6లో

మన ఆదిత్యుడి కథా కమామిషు..

న్యూస్‌రీల్

2-3 రోజుల్లో రాష్ట్రమంతా వర్షాలు



కొన్ని రోజులుగా ఎండలతో ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రజలకు వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. రానున్న రెండు, మూడు రోజుల్లో తెలంగాణవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఉత్తర బంగాళాఖాతం, పరిసర ప్రాంతాల్లో రానున్న రెండు రోజుల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

- వివరాలు 14లో

ఆర్టీసీ ఉద్యోగులకు డీఏ పెంపు

ఆర్టీసీ ఉద్యోగులకు మరో విడత కరువు భత్యాన్ని సంస్థ ప్రకటించింది. ప్రస్తుతం చెల్లిస్తున్న కరువు భత్యాన్ని 72.8 శాతం నుంచి 77.8 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీంతో 5 శాతం అదనపు డీఏ అందనుంది. సెప్టెంబర్ నెల వేతనంతో దీన్ని చెల్లించనున్నట్టు సంస్థ ప్రకటించింది.

- వివరాలు 5లో

వందేభారత్ రైళ్లపై రాళ్లు



రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో రైళ్లపై రాళ్ల దాడులు జరగటం ముందు నుంచీ ఉంది. కానీ వందేభారత్ రైళ్లు పట్టాలెక్కిన తర్వాత అది మరింతగా పెరిగింది. గత ఏడు నెలల్లో రాష్ట్రంలో దాదాపు 300 పర్యాయాలు రైళ్లపై దాడులు జరిగితే, అందులో వందేభారత్‌పై జరిగినవే 50కి పైగా ఉండటం గమనార్హం.

- వివరాలు 14లో

ప్రియుడితో కలసి అక్కను చంపి..

అతిగా మద్యం తాగి మరణించినట్లు ఏమార్చి..

- వీడిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దీప్తి హత్య కేసు మిస్టరీ
- చెల్లెలు చందన, ఆమె ప్రియుడు అరెస్ట్

5లో

జమిలి ఎన్నికలపై..

హైలెవెల్ కమిటీ

అధికార, విపక్షాలకు చోటు • సారథి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

- సభ్యుల్లో అమిత్ షా, అధీర్ రంజన్ చౌధరి
- తక్షణమే పని ప్రారంభించనున్న కమిటీ
- సాధ్యమైనంత త్వరలో సమగ్ర సిఫార్సులు

కమిటీలో చేరేందుకు నిరాకరించిన అధీర్ రంజన్

న్యూఢిల్లీ: అధికార బీజేపీ ఎంతోకాలంగా తెరపైకి తెస్తున్న జమిలి ఎన్నికల ప్రతిపాదనపై మరో కీలక ముందడుగు పడింది. లోక్ సభతో పాటు, అసెంబ్లీలు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల దాకా అన్నింటికీ ఒకేసారి ఎన్నికలు జరిపే అంశంపై లోతుగా అధ్యయనం జరిపి సిఫార్సులు చేసేందుకు ఎనిమిది మంది సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని కేంద్రం ఏర్పాటు చేసింది. ఈ మేరకు శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. కమిటీకి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యం వహిస్తారు. అధికార బీజేపీతో పాటు కాంగ్రెస్ సహా విపక్షాలకు కూడా కమిటీలో చోటు దక్కడం విశేషం. కేంద్రం తరఫున హోం మంత్రి అమిత్ షా, ప్రధాన విపక్షం కాంగ్రెస్ నుంచి లోక్ సభలో ఆ పక్ష నేత అధీర్ రంజన్ చౌధరి కమిటీలో సభ్యులుగా ఉన్నారు. కమిటీ తక్షణం రంగంలో దిగి పని చేయడం ప్రారంభిస్తుంది. సాధ్యమైనంత త్వరగా సిఫార్సులు చేస్తుంది. కాగా ఈ కమిటీలో చేరేందుకు అధీర్ రంజన్‌ తిరస్కరించడం గమనార్హం.



కమిటీ ఏమేం చేస్తుందంటే...

- జమిలి ఎన్నికలు సాధ్యపడాలంటే ఏం చేయాలో సిఫార్సులు చేస్తుంది.
- దీనికి రాజ్యాంగంలో, ప్రజా ప్రాతినిధ్య చట్టం తదితర చట్టాలు, నిబంధనలకు చేయాల్సిన సవరణలు, మార్పులను సూచిస్తుంది.
- రాజ్యాంగంలోని సంబంధిత అధికరణలకు చేయాల్సిన సవరణలను రాష్ట్రాలు కూడా ఆమోదించాల్సిన అవశ్యకత ఉందో లేదో పరిశీలిస్తుంది.
- జమిలి ఎన్నికలు సాధ్యపడాలంటే అందుకు అడ్డంకిగా మారగల హంగ్ సభ, అవిశ్వాస తీర్మానాలు, పార్టీ ఫిరాయింపులు తదితర సమస్యలు, వాటిని అధిగమించాల్సిన విధానాలను పరిశీలిస్తుంది.
- తమ పరిశీలన, అధ్యయనానికి తోడ్పడేలా, తుది సిఫార్సుల రూపకల్పనలో ఉపకరించేలా ఎవరు ఎలాంటి సలహాలు, సూచనలు చేసినా, విజ్ఞాపనలు చేసినా కమిటీ స్వీకరిస్తుంది.

ఇదే కమిటీ..

సారథి: రామ్‌నాథ్ కోవింద్

సభ్యులు

1. అమిత్ షా, కేంద్ర హోం మంత్రి
2. అధీర్ రంజన్, లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత
3. గులాం నబీ ఆజాద్, రాజ్యసభలో మాజీ విపక్ష నేత
4. ఎన్.కె.సింగ్, ఫైనాన్స్ కమిషన్ మాజీ చైర్మన్
5. సుభాష్ కె.కశ్యప్, లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్
6. హరీశ్ సాల్వే, సీనియర్ అడ్వకేట్
7. సంజయ్ కొఠారి, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్

ప్రత్యేక ఆహ్వానితుడు: కేంద్ర న్యాయ మంత్రి అర్జున్ రామ్ మెఘువాల్

కమిటీ కార్యదర్శి: కేంద్ర న్యాయ శాఖ కార్యదర్శి నితేన్ చంద్ర

ఒక టికెట్..

తొమ్మిది నిబంధనలు!

కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు ప్రక్రియపై అంతర్గత చర్చ

- ఉదయ్‌పూర్ డిక్లరేషన్ నుంచి పారాచూట్ నేతలదాకా.. నిబంధనలు కచ్చితంగా పాటించాలంటున్న నేతలు
- కుటుంబంలో ఎంత మందికి టికెట్లన్న దానిపై ఆసక్తికర చర్చ
- ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం ఉత్తమ్ దంపతులకు ఢోకా లేనట్టే
- వారసుల కోసం 10 మందికిపైగా నేతల యత్నాలు.. నేడు పీఈసీ భేటీ

సాక్షి, హైదరాబాద్: పార్టీ అభ్యర్థుల ఖరారు ప్రక్రియ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత చర్చలకు దారితీస్తోంది. ఈసారి టికెట్ల కేటాయింపులో అనుసరించాల్సిన నిబంధనలు, ఉదయ్‌పూర్ డిక్లరేషన్ వంటి డాక్యుమెంట్లతో పాటు తెలంగాణ వరకు ప్రత్యేకంగా పాటించాల్సిన షరతులు కొన్ని ఉన్నాయని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఆదివారం గాంధీభవన్ వేదికగా జరగనున్న ప్రదేశ్ ఎన్నికల కమిటీ (పీఈసీ) సమావేశంలో ఆశావహుల జాబితాను షార్ట్‌లిస్ట్ చేయనున్న నేపథ్యంలో.. ఎలాంటి నిబంధనలు పాటిస్తారు? ఏయే నియోజకవర్గాల నుంచి ఎవరిని ఎంపిక చేసి అధిష్టానానికి ప్రతిపాదనలు పంపిస్తారన్నది ఆసక్తిగా మారింది. ఈ క్రమంలో ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పార్టీ టికెట్ ఇవ్వాలంటే తొమ్మిది నిబంధనలు పాటించాలని కొందరు సీనియర్లు సూచిస్తున్నారు.

వారసులు.. కుటుంబ సభ్యుల లొల్లి!

గతంలో ఎప్పుడూ ఉన్నదే అయినా.. ఈసారి ఉదయ్‌పూర్ డిక్లరేషన్ నేపథ్యంలో ఒక కుటుంబంలో ఎంత మందికి టికెట్లు ఇస్తారన్న దానిపై కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. గతంలో కంటే ఈసారి 'ఫ్యామిలీ ప్యాక్' డిమాండ్లు ఎక్కువగా ఉండటం, ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌లో చెప్పిన అంశాలపై పూర్తి స్పష్టత లేకపోవడంతో.. ఎవరెవరికి టికెట్లు రావొచ్చన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. వాస్తవానికి ఒక కుటుంబంలో ఒకరికే టికెట్ ఇవ్వాలని ఉదయ్‌పూర్‌లో జరిగిన కాంగ్రెస్ చింతన్‌శిబిర్‌లో నిర్ణయించారు. అయితే కుటుంబంలోని మరో వ్యక్తి ఐదేళ్ల కంటే ఎక్కువకాలం కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా పనిచేస్తే.. వారికి మినహాయింపు ఉంటుందని తీర్మానించారు. ఈ లెక్కన ఇప్పుడు టీపీసీసీ మాజీ చీఫ్ ఉత్తమ్ కుటుంబం విషయంలో జరుగుతున్న చర్చకు తెరపడినట్టేనని కాంగ్రెస్ వర్గాలు చెప్తున్నాయి. ఉత్తమ్‌తోపాటు ఆయన భార్య పద్మావతి కూడా గతంలో ఎమ్మెల్యేగా పనిచేశారు. 2018 ఎన్నికల్లో ఓడినప్పటికీ.. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రస్తుతం టీపీసీసీ ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు. దీంతో ఉత్తమ్, పద్మావతిలకు టికెట్ల విషయంలో ఎలాంటి గందరగోళానికి తావులేదని ఆ పార్టీ సీనియర్ నేతలు అంటున్నారు. ఇక కుటుంబంలో రెండు టికెట్లు అడిగే అవకాశాలున్న వారిలో జానారెడ్డి, దామోదర రాజనర్సింహ, దామోదర్‌రెడ్డి, బలరాం నాయక్, జగ్గారెడ్డి, కొండా సురేఖ,

మిగతా 8వ పేజీలో ▶

మెత్తబడని అసమ్మతి!

అసంతృప్తులను బుజ్జగించేందుకు బీఆర్ఎస్ అభ్యర్థుల తంటాలు

- ముఖ్య నేతలకు నచ్చచెప్పడంలో కేసీఆర్ సహా కీలక నేతలు బిజీ
- పార్టీని వీడే దిశగా మైనంపల్లి, మాజీ మంత్రి తుమ్మల అడుగులు
- కొలిక్కిరాని జనగామ, నర్సాపూర్ నియోజకవర్గాల టికెట్ల పంచాయితీ

సాక్షి, హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా వెలువడి పది రోజులు దాటినా అసమ్మతి నేతలు మెత్తబడటం లేదు. టికెట్ దక్కించుకున్న నేతలు అసమ్మతి నేతల సహకారం కోరుతూ వారి ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా సానుకూలంగా స్పందించడం లేదు. బీఆర్ఎస్ అభ్యర్థుల్లో ఎక్కువ మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు కాగా ఇన్నాళ్లూ అధికార బలాన్ని ఉపయోగించి తమను తొక్కిపెట్టారని అసమ్మతి నేతలు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యేలతో తాము ఎదుర్కొన్న అనుభవాలను గుర్తుచేసుకుంటూ

మిగతా 10వ పేజీలో ▶



స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్‌కిషన్ కౌల్. చిత్రంలో హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే తదితరులు

మధ్యవర్తిత్వమే ఉత్తమ మార్గం

అందరూ కలసి సమస్యను పరిష్కరించుకోవాలి

- నల్సార్ స్నాతకోత్సవంలో సుప్రీం జడ్జి జస్టిస్ సంజయ్‌కిషన్ కౌల్ పిలుపు
- అణగారిన వర్గాలకు న్యాయం అందేలా కృషి చేయాలని విద్యార్థులకు సూచన
- హాజరైన సుప్రీం జడ్జి జస్టిస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే

సాక్షి, హైదరాబాద్: న్యాయపరమైన సమస్యలను పరిష్కరించడంలో మధ్యవర్తిత్వం ఉత్తమ మార్గమని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్‌కిషన్ కౌల్ పేర్కొన్నారు. కోర్టులు, చట్టాల ద్వారా అందేది కక్షిదారులపై బయటి నుంచి రుద్దిన పరిష్కారమే అవుతుందని.. మనుషులంతా కూర్చుని సంప్రదింపులతో జరిపే మానవీయ పరిష్కారం కాదని చెప్పారు. విద్వేష భావనలు, విద్వేష ప్రసంగాలతో కలుషితం అవుతున్న సమాజంలో సోక్రటీస్ వంటి

మిగతా 10వ పేజీలో ▶

'జమిలి'తో మరింత జోష్!

అసెంబ్లీతోపాటు లోక్‌సభ ఎన్నికలు ఉండొచ్చనే చర్చతో కమలనాథుల్లో ఉత్సాహం

- రెండు ఎన్నికలు ఒకేసారి జరిగితే బీజేపీకి లాభమని అంచనాలు
- అసెంబ్లీతోపాటు ఎంపీ అభ్యర్థుల ఎంపికపైనా మొదలైన కసరత్తు

3లో



కలిసే పోటీ చేయాలని ఒకరిమీద ఒకరు ఒట్టు వేయించుకుంటున్నారు!


ముడుపులివ్వకపోతే మూడినట్లే!

అమరావతిలో నిర్మాణ రంగ కంపెనీలను బెదిరించిన చంద్రబాబు

పార్టీ ఫండ్ ఇస్తామన్నా.. కాదు నేరుగా నగదు రూపంలో తనకివ్వాలని ఆదేశం

- తన పీఏ పెండ్యాల శ్రీనివాస్ ద్వారా కంపెనీలతో కథ నడిపించిన బాబు
- డమ్మీ కంపెనీల లిస్టు ఇచ్చి... వాటి ద్వారా నగదు తరలించాలన్న శ్రీనివాస్
- ఒక్కో డమ్మీ కంపెనీ తరఫున ఒక్కొక్కరుగా పరిచయమైన బాబు ముఠా.. ఐటీ శాఖకు ఇచ్చిన స్టేట్‌మెంట్లో వెల్లడించిన షాపూర్జీ పల్లోంజీ ప్రతినిధి మనోజ్
- నేరుగా చంద్రబాబుకు దుబాయ్‌లో కూడా నగదు చెల్లించినట్లు వెల్లడి
- ఈ స్టేట్‌మెంట్ల ఆధారంగా ఐటీ సోదాలు; పలు కీలక పత్రాల స్వాధీనం

సాక్షి, అమరావతి: ''అమరావతిలో రాజధాని భవనాల నిర్మాణ పనుల సమయంలో షాపూర్జీ పల్లోంజీ సంస్థ తరఫున నేను చాలాసార్లు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో సమావేశమయ్యేవాడిని. ఇలా కలుస్తున్న సమయంలో ఒకసారి ఆయన తన పీఏ పెండ్యాల శ్రీనివాస్‌ను పరిచయం చేశారు. ఇక నుంచి శ్రీనివాస్ చెప్పినట్లుగా నడుచుకోవాలని నన్ను ఆదేశించారు'' అని ఆదాయపు పన్ను శాఖకు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో మనోజ్ వాసుదేవ్ పార్థసాని వెల్లడించాడు. తదనంతరం పీఏ శ్రీనివాస్ చంద్రబాబుకు ముడుపులు ఏ రూపంలో ఎలా ఇవ్వాలో చెప్పేవారని, లేకపోతే తమ బిల్లులు పాస్ చెయ్యకుండా పెండింగ్‌లో పెట్టేవారని, చేసేదేమీ లేక చంద్రబాబుకు రూ. వందల కోట్లు ముడుపులుగా ఇచ్చామని మనోజ్ పార్థసాని ఐటీ శాఖకు స్పష్టంగా చెప్పటంతో... రాజధానిలో తాత్కాలిక భవనాలను నిర్మిస్తున్నామనే ముసుగులో నాటి సీఎం చంద్రబాబు సాగించిన ముడుపుల దందా స్పష్టంగా బయటపడింది. కాంట్రాక్టు సంస్థలను బెదిరించి వాటి నుంచి వందల కోట్ల ముడుపులను షెల్ కంపెనీల ద్వారా చంద్రబాబు ఎలా తన జేబులో వేసుకున్నారో ఐటీ శాఖ సాక్ష్యాధారాలతో సహా బయటపెట్టింది.




మనోజ్ పార్థసానికి చెందిన కార్యాలయాలపై 2019లో సోదాలు జరిపిన ఐటీ శాఖ.... అదే ఏడాది నవంబర్ 1, 5 తేదీల్లో ఆయన్ను విచారించి ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. తదనంతరం ఆయన చెప్పిన వివరాల ఆధారంగా 2020లో చంద్రబాబు పీఏ పెండ్యాల శ్రీనివాస్ ఇల్లు, కార్యాలయాల్లో కూడా సోదాలు జరిపింది. అందులో చంద్రబాబు పాత్రను నిర్ధారించే పలు కీలక డాక్యుమెంట్లు దొరకటంతో... అలా ముడుపుల రూపంలో అందిన మొత్తాన్ని బయటకు వెల్లడించకుండా దాచిన అక్రమ ఆదాయంగా ఎందుకు పరిగణించకూడదో చెప్పాలంటూ చంద్రబాబు నాయుడుకు నోటీసులిచ్చింది. నాకు నోటీసులిచ్చే అధికారం మీకు లేదంటూ చంద్రబాబు ఎదురు తిరగటంతో... ఐటీ శాఖ తాజాగా వివిధ చట్టాలను ఉటంకిస్తూ చంద్రబాబుకు మళ్లీ నోటీసులిచ్చింది. ఆ నోటీసులతో పాటు మనోజ్ పార్థసాని ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను కూడా జత చేయటంతో చంద్రబాబు సాగించిన ముడుపుల దందా కళ్లకు కట్టినట్లు బయటపడింది. దీంతోపాటు అక్రమంగా రూ.118.98 కోట్లు చంద్రబాబు సొంత ఖాతాల్లోకి

మిగతా 10వ పేజీలో ▶

బ్యాగ్‌ల అడుగు భాగంలో దాచి..

- శంషాబాద్ విమానాశ్రయంలో రూ.50 కోట్ల విలువైన కొకైన్ పట్టివేత
- లావోస్ నుంచి డ్రగ్స్ తెచ్చినట్టు గుర్తింపు.. ఒకరి అరెస్ట్



పట్టుబడిన కొకైన్

సాక్షి, హైదరాబాద్: శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీ మొత్తంలో కొకైన్ పట్టుబడింది. బహిరంగ మార్కెట్‌లో రూ.50 కోట్ల విలువ చేసే ఐదు కిలోల కొకైన్‌ను డీఆర్ఐ (డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్) అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు చేపట్టిన ఈ ఆపరేషన్‌లో ఓ ప్రయాణికుడి లగేజ్ బ్యాగ్‌ల కింద దాచి ఉంచిన కొకైన్‌ను డీఆర్ఐ అధికారులు గుర్తించారు. ఈ మేరకు డీఆర్ఐ అధికారులు శనివారం ఓ ప్రకటనలో వివరాలు వెల్లడించారు. లావోస్ నుంచి ఢిల్లీ వెళ్లాల్సిన ఓ ప్రయాణికుడు లావోస్ నుంచి సింగపూర్ మీదుగా

మిగతా 5వ పేజీలో ▶

53 సంవత్సరాలుగా నాణ్యమైన పాల ఉత్పత్తులను వినియోగదారులకు అందజేస్తోంది





గత 53 సంవత్సరాలుగా, Hatsun Agro Product Ltd వినియోగదారులకు ఉన్నతమైన నాణ్యత గల పాల ఉత్పత్తులను అందించడానికి ప్రాధాన్యతనిస్తున్నది. అరుణ్ ఐస్‌క్రీమ్స్, ఆరోక్య పాలు, హ్యాట్‌సన్ పెరుగు మరియు ఐబాకో భారతదేశంలోని లక్షలాది గృహములలో ఈ కంపెనీ యొక్క బ్రాండ్‌లు ఎంతో ప్రాధాన్యతను కలిగివున్నవి.

అతిపెద్ద ప్రైవేట్ సెక్టార్ డెయిరీ అయిన Hatsun Agro Product Ltd ఎల్లప్పుడూ వినియోగదారులకు మొదటి ప్రాధాన్యతనిస్తున్నది. ఆ క్రమంలో, కంపెనీ భారతదేశంలోగల 21 ప్లాంట్‌లలో సమయానుసారంగా పరీక్షించిన వ్యాపార ప్రక్రియలకు అనుగుణంగా పనిచేసే సాంకేతికంగా అధునాతను వ్యవస్థను స్థాపించినది.

తెలంగాణ లోని వినియోగదారులకు తమ ఉత్పత్తులను అందించుట కొరకు కంపెనీ అనేక చర్యలు చేపట్టడం జరిగినది. తెలంగాణలో మాత్రమే రోజువారీ పాల సేకరణ పరిమాణం 80 వేల లీటర్ల మేరకు చేస్తున్నది. కంపెనీ ఎన్నో బ్రాండ్‌లు మరియు ఉత్పత్తులను వినియోగదారులకు అందుబాటులో ఉండేలా తెలంగాణ రాష్ట్రంలో 450కి పైగా హాప్ డైలీ అవుట్‌లెట్‌లను నిర్వహిస్తున్నది

రైతుల నుంచి నేరుగా

12,000 గ్రామములలో విస్తరించిన మొత్తం 4,50,000 మంది రైతుల నుండి కంపెనీ రోజువారీ ప్రాతిపదికన పాలు సేకరిస్తున్నది, ఇందులో మధ్యవర్తులు లేకుండా తెలంగాణలో 290కి పైగా గ్రామములనుంచి 6900 మంది రైతులు నేరుగా పాలు సేకరిస్తున్నది.



నాణ్యత ధ్రువపత్రాలు /క్వాలిటీ సర్టిఫికేషన్స్

పాలు మరియు పాల ఉత్పత్తులను వినియోగదారులకు సాధ్యమైనంత నాణ్యమైన విధానంలో చేర్చడానికి భారతదేశపు మరియు అంతర్జాతీయ నియమాలకు అనుగుణంగా ఉన్న కఠినమైన నాణ్యతా నియంత్రణ పరీక్షలు నిర్వహించబడినవి. దీనిని గుర్తిస్తూ, HATSUN AGRO PRODUCT LTDకు TUV, DNV & BIS వంటి ప్రతిష్ఠాత్మకమైన ఆహార భద్రతా ఆడిటర్స్ నుండి ధృవీకరణ పత్రాలను కలిగి వున్నది. హైదరాబాద్ లో గల పాల ప్లాంట్ FSSAI మరియు ISO లచే ధృవీకరించబడినది, గోవిందాపూర్ లో గల పాల ప్లాంట్ FSSAI, ISO మరియు EIC లచే ధృవీకరించబడినది.

ఎప్పుడు సరైన ఉష్ణోగ్రత

తయారైన ఉత్పత్తులను ప్రభావవంతంగా మరియు సమర్థవంతంగా సరఫరా చేయుటకు కంపెనీ అతి పెద్ద కోల్డ్ చైన్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను కలిగి విస్తృతంగా మార్కెట్ కు సరఫరా చేయడానికి సహాయపడింది. HATSUN AGRO PRODUCT LTD అతి పెద్ద కోల్డ్ స్టోరేజ్ లు తెలంగాణ రాష్ట్రంలో షాద్ నగర్, గోవిందపూర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కళ్యపురం, తమిళనాడు రాష్ట్రంలో సేలం, కాంచీపురం, కరూర్, పాలకోడ్, తిరునెల్వేలి మరియు రెడ్ హిల్స్ లో కలిగివున్నది.

రైతుల నుంచి పాలను సేకరించిన తరువాత చిల్లింగ్ సెంటర్ లలో సరైన ఉష్ణోగ్రతలో నియంత్రించబడుతుంది. ABC (యాక్టివ్ బల్క్ కూలర్స్) రూపంలో గ్రామాలలో నేరుగా పాలను చల్లబరచడానికి కంపెనీ అధునిక వ్యవస్థను కలిగివున్నది. 1300కి పైగా గ్రామాలలో విస్తరించివున్న ABCలు పాల యొక్క తాజాదనం, నాణ్యతను మెరుగు పరచడంలో సహాయపడుతున్నాయి. పాలను సేకరించిన తరువాత వెంటనే పాలను చల్లబరచడానికి థర్మల్ బ్యాటరీ-ఆధారిత టెక్నాలజీని కలిగిన BMC(బల్క్ మిల్క్ కూలర్స్) వ్యవస్థను ప్రపంచంలోనే మొట్ట మొదటి సరిగా HATSUN AGRO PRODUCT LTD డైయిరీ కంపెనీ అభివృద్ధి చేసి వినియోగిస్తుంది. ఈ యొక్క వ్యవస్థను అభివృద్ధి చేయుటకు బోస్టన్ కు చెందిన US కంపెనీతో HATSUN AGRO PRODUCT LTD విస్తృతంగా పని చేసినది. BMC (బల్క్ మిల్క్ కూలర్స్) లో గల గ్రిడ్స్ విద్యుత్ శక్తి అందుబాటులో ఉన్నప్పుడు నిల్వ చేసుకుని థర్మల్ బ్యాటరీస్ గా పనిచేయుటకు దోహదం చేస్తాయి. క్రమబద్ధంగా లేని విద్యుత్తు సరఫరా ఉన్న గ్రామాల్లో రైతుల నుంచి సేకరించిన పాలను చల్లబరచుటకు BMC (బల్క్ మిల్క్ కూలర్స్) సహాయపడుతుంది.

సేకరించబడిన చల్లని పాలను ఇన్సులేటెడ్ వాహనముల ద్వారా ఫ్యాక్టరీలకు తరలించబడతాయి. తయారైన ఉత్పత్తుల ఉష్ణోగ్రతలను నియంత్రించబడే COLD STORAGE లలో నిల్వ చేయబడతాయి. పాలను 4 డిగ్రీలలో మరియు ఐస్ క్రీమ్ -18 డిగ్రీ సెంటీగ్రేడ్ లలోను నిల్వ చేయబడతాయి. తరువాత ఈ ఉత్పత్తులను అదే ఉష్ణోగ్రతలో రిఫ్రిజిరేటర్ వాహనముల ద్వారా స్టోర్ లకు రవాణా చేయబడతాయి. నిర్దిష్టమైన ఉష్ణోగ్రతలో ఫ్యాక్టరీ నుంచి స్టోర్ వరకు రవాణా చేయుటవలన వినియోగదారులు ప్రతిరోజూ తాజా డైయిరీ ఉత్పత్తులను పొందుతున్నారు.



45 పరీక్షల హామీ

సేకరించిన పాలకు కంపెనీ వివిధ దశలలో 45 వేర్వేరు పరీక్షలు నిర్వహిస్తున్నది. FSSAI (భారత ప్రభుత్వం) కు కేవలం 32 పరీక్షలు మాత్రమే అవసరమైనప్పటికీ ఆరోక్య పాలు యొక్క సుగుణాలు కస్టమర్స్ కు యథాతథంగా చేరుకోవడానికి HATSUN AGRO PRODUCT LTD అదనపు శ్రద్ధవహిస్తున్నది. ఇన్-హౌస్ ప్రయోగశాలలలో మరియు ప్రభుత్వం ధృవీకరించిన ప్రయోగశాలల్లో కూడా పరీక్షలు నిర్వహించబడ్డాయి, అవి :

భౌతిక పరీక్షలు: శిక్షణ పొందిన మిల్క్ టేస్టర్ నిపుణులతో పాలను పరీక్షిస్తారు (ఆర్గానోలెప్టిక్)

కాంపోజిషనల్ పరీక్షలు: పాల నాణ్యత కోసం FAT మరియు SNF (సాలిడ్స్ నాట్ ఫ్యాట్) అంచనా వేయడంలో ఈ పరీక్షలు సహాయపడతాయి. సోడియం మరియు పొటాషియం కల్తీ స్థాయిలు మరియు కాలుష్యం నిర్ధారించుట కొరకు తనిఖీ చేయబడతాయి.

కల్తీ పరీక్షలు: ఉప్పు, చక్కెర, యూరియా, గంజి, డిటర్జెంట్, న్యూట్రలైజర్స్, మెలామైన్, మినరల్ ఆయిల్, వెజిటబుల్ ఆయిల్ ఫ్యాట్ వంటి కాలుష్యకారక పదార్థాల జాడ తెలుసుకొనడం కోసం ఈ పూర్తి పరీక్షలు నిర్వహించబడతాయి. ముఖ్యంగా అనుమానిత శ్యాంపిల్స్ మాత్రమే కాకుండా అన్ని శ్యాంపిల్స్ ను ప్రపంచంలో ఉత్తమంగా లభించే టెక్నాలజీని వినియోగించి ఆన్ లైన్ లో పరీక్షించబడతాయి.

మైక్రోబయోలాజికల్ పరీక్షలు: పాలల్లో మైక్రోబయోలాజికల్ లోడ్ అంచనా వేయడంలో సహాయపడే పరీక్షల క్రమం, పాల యొక్క నాణ్యతను మరియు జీవిత కాలాన్ని నిర్ణయిస్తాయి.

యాంటీబయోటిక్ పరీక్షలు: ఆరోక్య తనిఖీ చేసి కేవలం 100% యాంటీబయోటిక్ రహితమైన పాలను మాత్రమే అందిస్తుంది.

రసాయన పరీక్షలు: నాణ్యత మరియు జీవిత కాలాన్ని పర్యవేక్షించడంలో సహాయపడే పరీక్షలు. వీటిలో ఉష్ణోగ్రత, ఎసిడిటీ, వేడి స్థిరత్వం, మరిగినప్పుడు గడ్డలు కట్టడం, ఫాస్ఫరస్ మొదలైన పరీక్షలు ఇందులో భాగంగా ఉన్నాయి.

ఆహార భద్రతా నియంత్రణలు: హైడ్రోజన్ పెరాక్సైడ్, అఫ్లా-టాక్సిన్ M1, భారీ లోహాలు, డిటర్జెంట్స్ /సేంద్రియ అవశేషాలు, లోహాల కాలుష్యాలు, విష పదార్థాలు, కీటకనాశినిలు, తెగుళ్లనాశినిలు, యాంటీబయోటిక్స్ అవశేషాలు మరియు జంతువులకు వినియోగించే ఔషధాలను గుర్తించుటకు అంతర్గత మరియు బయటి ల్యాబ్స్ ద్వారా క్రమబద్ధమైన పరీక్షలు జరుగుతున్నది.



KIT LAB - Antibiotics

యాంటీబయోటిక్స్ అవశేషాలు ఆరోగ్యం పై ప్రభావం చూపిస్తాయి కాబట్టి వివిధ సమూహాలకు చెందిన యాంటీబయోటిక్స్ గుణాత్మకంగా గుర్తించబడతాయి. ఫార్మ్ స్థాయిలో ఈ యాంటీబయోటిక్స్ ను గుర్తించడం ఇబ్బందికరమైన ప్రక్రియ కానీ అంతర్గత కిట్ ఉత్పత్తి సదుపాయం మరియు సహాయంతో, కంపెనీ పాలల్లో యాంటీబయోటిక్ పరీక్షల సవాలును అధిగమించింది.



Liquid Chromatography

యాంటీబయోటిక్స్, తెగుళ్లనాశినిలు, అఫ్లాటోక్సిన్, మెలామైన్ & సమ్మేళనాలను మిల్లీ లేదా సూక్ష్మ గ్రాములు/కేజీ స్థాయిలో మరింత ఖచ్చితమైన కొలచే ప్రమాణాలను LCMS అందిస్తోంది. ఈ అణువులు ఉండటం మనుష్యుల ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావం చూపిస్తుందని మరియు ఇవి పాలల్లో నియంత్రించబడాలని అధ్యయనాలు వెల్లడించాయి.



Gas Chromatography

గ్యాస్ క్రోమాటోగ్రఫీ సహాయంతో, పాలల్లో ఫ్యాట్ కల్తీ లేకుండా కంపెనీ నిర్ధారిస్తుంది.



Inductively Coupled Plasma Spectroscopy

భారీ లోహాలు, ట్రేస్ ఎలిమెంట్స్ లేకుండా నిర్ధారించడం ద్వారా పాల ఆహార భద్రతను ICP నిర్ధారిస్తుంది. పాలల్లో సోడియం, పొటాషియం, కాల్షియం మొదలైన మినరల్ పదార్థాన్ని అంచనా వేయడంలో ఈ పరీక్ష సహాయపడుతుంది.



Compositional Analysis

పాల కంపోజిషన్ మరియు కల్తీలు సహా సుమారు 30 ప్రమాణాలను విశ్లేషించడానికి మిల్కోస్కాన్ FT1 గోల్డ్ స్టాండర్డ్ యొక్క FTIR ఉపయోగపడుతుంది. ఇది ప్లాంట్ లలో స్వీకరించబడిన పాలల్లో ఎలాంటి కల్తీలు లేకుండా నిర్ధారిస్తుంది.



రైతులకి సకాలంలో చెల్లింపులు

ప్రత్యేకమైన డేటాబేస్ ద్వారా ప్రతి 10 రోజులకు ఒకసారి రైతుల యొక్క బ్యాంక్ ఖాతాలకు నేరుగా చెల్లింపులు జమ చేయడం జరుగుతుంది. కంపెనీ డిజిటల్ బ్యాంకింగ్ పద్ధతిని మెరుగుపరిచి రైతులకు చేసే అన్ని చెల్లింపులు నేరుగా వారి బ్యాంక్ ఖాతాలకు సురక్షితమైన ఆన్ లైన్ ప్రక్రియ ద్వారా చెల్లించబడుతున్నాయి.



పశువుల సంరక్షణ

డిజిటలీకరణ పద్ధతి ద్వారా పశువుల నిర్వహణ మరియు పశువులకు ఇచ్చే పశుగ్రాసం, దాణాపై రైతులకు అవగాహన కల్పించబడుతోంది. పశువుల ఆరోగ్యం పర్యవేక్షించబడటం వలన అత్యధిక పాల ఉత్పాదకతకు సహాయపడుతున్నది.

పశువుల దాణా మరియు సప్లిమెంట్ లను HATSUN AGRO PRODUCT LTDకు క్రమం తప్పకుండా పాలను సరఫరా చేసే రైతులకు కంపెనీ "సంతోసా" బ్రాండ్ క్రింద పశువుల దాణాను సరఫరా చేస్తున్నది, పశువులకు అందించబడిన ఫీడ్ ద్వారా వచ్చిన పాల యొక్క రాబడి లెక్కించుటకు రైతులకు దోహదంచేస్తున్నది.

ఆధునిక ప్రాసెసింగ్ ప్లాంట్స్

కంపెనీకి దేశవ్యాప్తంగా గల 21 ప్లాంట్ లలో నాణ్యత మరియు పరిమాణం విషయంలో సరైన ఫలితాన్ని నిర్ధారించడానికి సహాయపడు అత్యాధునిక మౌలికసదుపాయములు గల పరికరములలో పెట్టుబడి పెట్టినది. పాలు మరియు పాల ఉత్పత్తులను ప్రాసెస్ చేసి , ప్యాకేజింగ్ చేయడానికి ఆధునిక ప్లాంట్స్ ను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రలోని కీలకమైన ప్రాంతములలో కలిగి వున్నవి.

తెలంగాణలోని గోవిందపూర్ లో ఉన్న ఐస్ క్రీం ప్లాంట్ భారతదేశంలోనే అత్యంత ఆటోమేటెడ్ సదుపాయం గల ప్లాంట్. ఏప్రిల్ మరియు మే వేసవి కాలంలో కంపెనీ ఐస్ క్రీం కోసం వచ్చే విస్తృతమైన డిమాండ్ ను ఈ ప్లాంట్ తీర్చుతున్నది. ప్లాంట్ లో ఉన్న ప్రత్యేకమైన నీరు సేకరించు ప్రదేశంలో ఒకేసారి 45 లక్షల లీటర్ల వర్షపు నీటిని సేకరించి శుద్ధిచేయడం జరుగుతున్నది. తెలంగాణలోని హైదరాబాద్ లో గల నూరారమ్ ప్లాంట్ నందు ఆరోక్య పాలు తయారు చేస్తున్నది. తెలంగాణ, జహీరాబాద్ లో గోవిందపూర్ ప్లాంట్ నందు అరుణ్ ఐస్ క్రీమ్స్, ఐబాకో ఐస్ క్రీమ్స్ మరియు చాకొలెట్స్ ను తయారు చేస్తున్నది, ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూర్ లో గల కంపెనీ ప్లాంట్ లో ఆరోక్య పాలు, ఆరోక్య పెరుగు మరియు హాట్ సన్ పెరుగును తయారు చేస్తున్నది.

Brands from the house of Hatsun Agro Product Ltd.

Arun ICECREAMS · AROKYA · HATSUN · ibaco · HAP daily · santosa FOR HEALTHY COWS

ADVT



ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న సీఎం వైఎస్ జగన్, కుటుంబ సభ్యులు తదితరులు

మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి

ఇడుపులపాయలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఏపీ సీఎం జగన్

సాక్షి ప్రతినిధి, కడప: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ఆయనకు శనివారం ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌లో ఘన నివాళులు అర్పించారు. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దంపతులు విజయవాడ నుంచి మ.12.10 గంటలకు వైఎస్సార్ ఘాట్‌కు చేరుకోగా, అప్పటికే అక్కడున్న తల్లి వైఎస్ విజయమ్మ, దివంగత వైఎస్ జార్జిరెడ్డి సతీమణి భారతమ్మ, డాక్టర్ ఈసీ సుగుణమ్మ, ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, వైఎస్ సుధీకర్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి, డాక్టర్ వైఎస్ అభిషేక్‌రెడ్డి ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం.. డాక్టర్ వైఎస్సార్ సమాధిపై పుష్పాలు సమర్పించి నివాళులు అర్పించారు. అక్కడే ఘాట్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆ తర్వాత ఇడుపులపాయ గెస్ట్‌హౌస్‌కు చేరుకుని కుటుంబ సభ్యులతో సమావేశమయ్యారు. ఉదయం వైఎస్సార్ తనయ వైఎస్ షర్మిల దివంగత నేతకు నివాళులు అర్పించారు.

నాన్నా .. మీరులేని లోటు తీర్చలేనిది

'నాన్నా.. మీరులేని లోటు ఎన్నటికీ తీర్చలేనిది. భౌతికంగా మా మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో చిరకాలం జీవించే లీడర్ మీరు'.. అని ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డిని గుర్తుచేసుకున్నారు. దివంగత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన ఈ మేరకు ట్వీట్ చేశారు. 'మీపట్ల ప్రజలకున్న ప్రేమాభిమానాలు నాకు కొండంత అండగా నిలిచాయి. సంక్షేమం, సమగ్రాభివృద్ధి లక్ష్యాల సాధనలో మీ ఆశయాలే నన్ను చేయిపట్టి నడిపిస్తున్నాయి. వర్ధంతి సందర్భంగా మీకు ఘనంగా నా నివాళులు నాన్నా'.. అని తెలిపారు.

క్లుప్తంగా...

రేవంత్, ఎమ్మెల్సీ కవిత మధ్య ట్విట్టర్ వార్

సాక్షి, హైదరాబాద్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత మధ్య ట్విట్టర్ (ఎక్స్) వేదికగా మాటల యుద్ధం నడిచింది. రేవంత్‌రెడ్డి బెంగళూరు వెళ్లి డి.కె.శివకుమార్‌ను కలిసిన ఫొటోను పోస్టు చేస్తూ 'అప్పుడు ఢిల్లీ, ఇప్పుడు ఢిల్లీ, కానీ ఇప్పుడు వయా బెంగళూరు. కాంగ్రెస్ పార్టీ అంటేనే తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడం.. ఢిల్లీ గల్లీల్లో మోకరిల్లడం' అని కవిత ట్విట్టర్‌లో ఐత చేశారు. ఇందుకు స్పందించిన రేవంత్ ప్రధాని మోదీకి సీఎం కేసీఆర్ దండం పెడుతున్న ఫొటోతో రీట్వీట్ చేశారు. 'గల్లీల్లో సవాళ్లు.. ఢిల్లీలో వంగివంగి మోకరిల్లి వేడుకోళ్లు. ఇది కేసీఆర్ మ్యాజిక్కు, జగమెరిగిన నిక్కర్ లిక్కర్ లాజిక్కు' అని పోస్టు చేశారు.

మంత్రి ఈశ్వర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ దళితులకు ఏం చేసిందని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దళితుల సంక్షేమం అమలైందన్న విషయాన్ని ఈశ్వర్ గుర్తుంచుకోవాలని అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో దళితులకు ఎన్ని ఇళ్లు ఇచ్చారో, గత మూడేళ్లలో ఎంతమందికి దళిత, బీసీ, మైనార్టీబంధు పథకాలు అమలు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టిన ప్రాంతాల్లో తాము ఓట్లు అడుగుతామని, బీఆర్‌ఎస్‌కు దమ్ముంటే డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కట్టిన చోట్ల ఓట్లు అడగాలన్నారు. గత నాలుగేళ్లుగా ఏమీ పట్టించుకోకుండా ఎన్నికల ముందు హడావుడి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. దళితుల జనాభా ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేస్తామని కేసీఆర్ మాట తప్పారని, వాటిని తాము అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించడంతో ఆయన ఉలిక్కిపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని కాకుండా దళితులకు అన్యాయం చేసిన కేసీఆర్‌ను ఈశ్వర్ ప్రశ్నించాలని జీవన్‌రెడ్డి సూచించారు.

కాంగ్రెస్‌లోకి మాజీ ఎమ్మెల్సీ సంతోష్‌కుమార్




కరీంనగర్: శాసన మండలి మాజీ సభ్యుడు తిరువరంగం సంతోష్‌కుమార్ తన మాతృ పార్టీ కాంగ్రెస్‌లో చేరనున్నారు. శనివారం ఈ మేరకు తన నిర్ణయాన్ని ప్రకటించారు. శాసనమండలి సభ్యుడిగా నాలుగేళ్ల క్రితం అధికార బీఆర్‌ఎస్‌లో చేరిన సంతోష్‌కుమార్ పార్టీలో తగిన గుర్తింపు, గౌరవం లేదంటూ రాజీనామా చేసిన విషయం విదితమే. వచ్చే శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తానని ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. సంతోష్ కుమార్ అధికార పార్టీకి రాజీనామా చేయడంతో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ముఖ్యనేతలు ఆయనను తమ పార్టీల్లోకి రావాలని ఆహ్వానించారు. అయితే తన మిత్రులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులతో చర్చించిన తర్వాత కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలిపారు.

17 నుంచి బీజేపీ 'సేవాపక్షం'

సాక్షి, హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 దాకా 'సేవాపక్షం' పేరిట రాష్ట్ర బీజేపీ వివిధ కార్యక్రమాలు నిర్వహించనుంది. వీటిలో భాగంగా కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ నెల 17 నుంచి 24 వరకు 'ఆయుష్మాన్‌భవ' పేరుతో రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 25న దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమం జరుపుతారు. 26 నుంచి అక్టోబర్ 1 దాకా 'బూత్ సశక్తికరణ' కార్యక్రమంలో భాగంగా పోలింగ్‌బూత్ స్థాయిలో పార్టీ పటిష్టానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ ఒకటి వరకు 'బస్తీ సంపర్క్' పేరిట రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లోని బస్తీల్లోని ప్రజలను కలుసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

పెరిక కులస్తులకు టికెట్లివ్వండి



సాక్షి, హైదరాబాద్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమ కులస్తులకు తగిన ప్రాధాన్యమివ్వాలని పెరిక సంఘాల నేతలు కోరారు. ఈ మేరకు టీపీసీసీ దివ్యాంగుల విభాగం చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ నేతృత్వంలోని ప్రతినిధి బృందం శనివారం సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్‌లను కలిసి వినతిపత్రాలు అందజేసింది. మిర్యాలగూడ, పరకాల, మంచిర్యాల స్థానాల్లో తమకు పోటీచేసే అవకాశం కల్పించాలని వారు కోరారు.

'జమిలి'తో మరింత జోష్!

అసెంబ్లీతోపాటు లోక్‌సభ ఎన్నికలు ఉండొచ్చనే చర్చతో కమలనాథుల్లో ఉత్సాహం

- రెండు ఎన్నికలు ఒకేసారి జరిగితే బీజేపీకి లాభమని నేతల అంచనాలు
- అసెంబ్లీతోపాటు ఎంపీ అభ్యర్థుల ఎంపికపైనా పార్టీపరంగా మొదలైన కసరత్తు
- 18 నుంచి జరగబోయే పార్లమెంట్ సమావేశాలపై ఉత్కంఠ
- దేశ రాజకీయాలు, ఎన్నికల ఎజెండాపై ప్రభావం పడుతుందనే భావన

సాక్షి, హైదరాబాద్: 'జమిలి'ఎన్నికల అంశం రాష్ట్ర బీజేపీలో మరింత జోష్ నింపుతోంది. అసెంబ్లీతోపాటు లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు జరిగితే రాష్ట్రంలో బీజేపీకి లాభమని ఆ పార్టీ నేతలు అంచనాలు వేసుకుంటున్నారు. ఈ నెల 18న మొదలుకాబోయే పార్లమెంటు సమావేశాల్లో జరిగే చర్చలు, ప్రకటించే అంశాలతో దేశంలో రాజకీయాలు, ఎన్నికల ఎజెండా మారిపోతాయని.. పరిస్థితి పూర్తిగా బీజేపీకి అనుకూలంగా మారిపోతుందని అంటున్నారు. కొంతకాలంగా 'వన్ నేషన్- వన్ ఎలక్షన్'అంశాన్ని ప్రస్తావిస్తూ వచ్చిన కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం.. తాజాగా దీనిపై కసరత్తు ముమ్మరం చేసిన విషయం తెలిసిందే. మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ అధ్యక్షతన ఓ ఉన్నత స్థాయి కమిటీని కూడా కేంద్రం ఏర్పాటు చేసింది. ఈ నెల 18 నుంచి జరగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో 'జమిలి'తోపాటు ఉమ్మడి పౌరస్మృతి (యూనిఫామ్ సివిల్ కోడ్-యూసీసీ), ఇతర ముఖ్యమైన అంశాలకు సంబంధించిన బిల్లులు ప్రవేశపెట్టవచ్చనే ప్రచారం సాగుతోంది. ఇవన్నీ బీజేపీకి రాజకీయంగా అనుకూలత పెంచుతాయని భావిస్తున్నారు.



అలస్యంగా జరిగితే ఎంతో మేలు!

నిర్ణీత గడువు కంటే మూడు, నాలుగునెలలు ఆలస్యమవడంతోపాటు లోక్‌సభతో కలిపి అసెంబ్లీ ఎన్నికలు జరిగితే.. బీజేపీకి తిరుగు ఉండదని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి అన్ని పరిస్థితులు అనుకూలిస్తాయని అంచనా వేస్తున్నారు. వచ్చే మార్చి లేదా ఏప్రిల్ వరకు ఎన్నికలు ఆగితే.. ఆలోగా పార్టీ రాష్ట్ర అధ్యక్ష మార్పు, ఇతర అంశాలతో పార్టీ కేడర్‌లో ఏర్పడిన సందిగ్ధత తొలగిపోతుందని అంటున్నారు. పార్టీ పూర్తి స్థాయిలో ఎన్నికలకు సన్నద్ధమయ్యేందుకు వీలవుతుందని పేర్కొంటున్నారు.

అభ్యర్థులపై కసరత్తు

రాష్ట్ర అసెంబ్లీతోపాటు లోక్‌సభకు సంబంధించి కూడా బీజేపీ అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఆ పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వాలు ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో రాష్ట్ర రాజకీయాలతో సంబంధం లేని గోవా, కర్ణాటక, ఇతర రాష్ట్రాల ముఖ్యనేతలకు రాష్ట్రంలోని మూడేసి ఎంపీ స్థానాలకు ఇన్‌చార్జులుగా బాధ్యతలు అప్పగించారు. వారు ఇప్పటికే క్షేత్రస్థాయిలో పని మొదలుపెట్టారు. ఆయా చోట్ల పార్టీ బలాబలాలు, సత్తా ఉన్న, క్షేత్రస్థాయిలో పట్టున్న నేతలను గుర్తించడంలో మునిగిపోయారు. మరోవైపు అధికార బీఆర్‌ఎస్, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌లోని అసంతృప్త నేతలను ఆకర్షించేందుకూ బీజేపీ ప్రయత్నిస్తోంది.

ఎన్నికల సన్నద్ధతపై ఫోకస్

బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి, కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ జవదేకర్.. శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధత, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. గతంలో నిర్ణయించినట్టుగా ఈ నెల 7న చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టకుండా.. ఉమ్మడి జిల్లాల వారీగానే కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్టు సమాచారం. ఇక అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ పూర్తయ్యాక.. పది ఉమ్మడి జిల్లాల వారీగా అసెంబ్లీ కోర్ కమిటీల సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిసింది. దీనితోపాటు సెప్టెంబర్ 17న చేపట్టాల్సిన కార్యక్రమాలు, బస్సుయాత్రలపై సమీక్షించినట్టు సమాచారం.

'డబుల్ ఇంజన్'లో అన్నీ ట్రబుల్సే

- మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా
- బీజేపీపాలిత రాష్ట్రాల్లో పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తున్నారా?
- పేదలకు ఇళ్లు ఇచ్చి కేసీఆర్ మాట నిలబెట్టుకున్నారు
- ప్రతిపక్షాలు ఎప్పటికీ నినాదాలు, ధర్నాలకే పరిమితం
- కొల్లూరులో 11,700 డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ



శనివారం డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేస్తున్న మంత్రి హరీశ్‌రావు

సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: రాష్ట్రంలో కొందరు నేతలు డబుల్ ఇంజన్ ప్రభుత్వం రావాలని మాట్లాడుతున్నారని... డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేస్తున్నారా అని ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి టి.హరీశ్‌రావు ప్రశ్నించారు. బీజేపీ అధికారంలో ఉన్న గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో నిరుపేదలకు ఇలాంటి గృహాలు ఇవ్వట్లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలకు ఆత్మగౌరవ గృహాలను పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. సంగారెడ్డి జిల్లా కొల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్రూం గృహ సముదాయంలో శనివారం 11,700 ఇళ్లకు సంబంధించిన పట్టాలను పటాన్‌చెరువు, ఖైరతాబాద్, నాంపల్లి, జూబ్లీహిల్స్, కార్వాన్, శేరిలింగంపల్లి, గోషామహల్ నియోజకవర్గాలకు చెందిన లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కారు ఉన్న రాష్ట్రాల్లో అన్నీ ట్రబుల్సేనని ఎద్దేవా చేశారు. కొన్ని ప్రతిపక్ష పార్టీలు నిత్యం నినాదాలు, ధర్నాలు చేస్తున్నాయని, ఆయా పార్టీలు జీవితాంతం అలాగే ఉంటాయని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ కేవలం మాటలకే పరిమితమవుతోందని విమర్శించారు. కాంగ్రెస్ తీరుపైనా హరీశ్‌రావు విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇల్లు నిర్మించుకొనే వారికి రూ. 60 వేలు ఇచ్చేదని, అందులో కొంత మొత్తం అప్పుగా ఉండేదని, దానిపై వడ్డీలు సైతం వసూలు చేసే వారన్నారు. ఇప్పుడు నయా పైసా ఖర్చు లేకుండా సుమారు రూ. 60 లక్షల విలువ చేసే డబుల్ బెడ్రూం ఇళ్లను ఉచితంగా అందిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, దానం నాగేందర్, కౌసర్ అహ్మద్, రాజాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

'డబుల్'ఇళ్లు దేశానికే ఆదర్శం: మంత్రి మహేందర్‌రెడ్డి

పటాన్‌చెరు టౌన్: దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీని చేపట్టారని సమాచార, పౌర సంబంధాలు, గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం కర్ధనూరు గ్రామం ఫేజ్– 2లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను శనివారం రాజేంద్రనగర్, నార్సింగి, బైరాగిగూడకు చెందిన 500 మంది లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రేటర్ పరిధిలో ఒకే రోజు ఎనిమిది ప్రాంతాల్లో డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. మరో దశలో 1,620 ఇళ్లను దాదాపు రూ.140 కోట్లతో నిర్మించి ఇస్తున్నామని తెలిపారు.

బీఆర్‌ఎస్‌కు ఓటేసే వారికే దళితబంధు, ప్రభుత్వ పథకాలు

ఎమ్మెల్యే రెడ్యానాయక్ వివాదాస్పద వ్యాఖ్యలు

చిన్నగూడూరు: మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ మరోమారు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన వారికి, తమకు ఓటు వేసే వారికే దళితబంధు, ఇతర ప్రభుత్వ పథకాలు ఇస్తామని తెలిపారు. శనివారం ఆయన జిల్లాలోని చిన్నగూడూరు మండల కేంద్రంతోపాటు విస్సంపల్లి, తుమ్మల చెరువు తండా, చేపూరి తండాలలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విస్సంపల్లిలో దళితబంధు రాలేదని స్థానిక దళితులు ఎమ్మెల్యేను అడిగేందుకు వచ్చారు. అయితే బీఆర్‌ఎస్ నాయకులు అడ్డుపడటంతో ఇరువురికి వాగ్వాదం జరిగింది. అనంతరం జరిగిన సభలో రెడ్యానాయక్ మాట్లాడుతూ నియోజకవర్గానికి 100 దళితబంధు యూనిట్లు వస్తే అందులో 80 విస్సంపల్లి గ్రామానికి మంజూరు చేశామన్నారు. 'గతంలో ఈ గ్రామం నుంచి ఓట్లు పడలేదు. ఎవరు ఓటు వేస్తారో, వేయరో మాకు తెలుసు. మా పార్టీలో పని చేసే వారికే, మాకు ఓటు వేసే వారికి మాత్రమే దళితబంధు, ప్రభుత్వ పథకాలు ఇస్తాం'అని అనడంతో గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తంచేశారు.



విస్సంపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులతో వాగ్వాదానికి దిగిన దళితులు

కర్ణాటకలో ఏం జరుగుతోంది?

- పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించనున్న ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి
- త్వరలోనే హైదరాబాద్‌కు రానున్న డీకే శివకుమార్!





సాక్షి, హైదరాబాద్: కర్ణాటకలో గ్యారంటీ కార్డు స్కీం అమలు తీరు గురించి తెలంగాణ ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఎన్నికల సమయంలో ఆ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుపై బీజేపీసహా తెలంగాణ సీఎం కేసీఆర్ ఇటీవల కొన్ని ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడ కాంగ్రెస్ పరిపాలన, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి వివరించడం ద్వారా తాము ఇక్కడ అధికారంలోకి వస్తే హామీలను కచ్చితంగా అమలు చేస్తామని ప్రజలకు భరోసా ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఇందుకోసం కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ ట్రబుల్ షూటర్ డి.కె.శివకుమార్ త్వరలోనే హైదరాబాద్‌కు రానున్నట్టు కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆయన పర్యటనలో భాగంగా గ్యారంటీ కార్డు స్కీంల అమలుపై సెమినార్ నిర్వహిస్తామని, కర్ణాటకలో ఏం జరుగుతుందన్న దానిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శివకుమార్ వివరిస్తారని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. అయితే, దీనికి సంబంధించిన షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదని, త్వరలోనే ఆయన హైదరాబాద్‌కు వస్తారని తెలుస్తోంది.

బహిరంగ విమర్శలు ఆపండి

- కల్వకుర్తి నేతలకు మంత్రులు హరీశ్, శ్రీనివాస్‌గౌడ్, ప్రశాంత్‌రెడ్డి ఆదేశం
- టికెట్ అంశాన్ని సీఎం కేసీఆర్‌కు వివరిస్తామని అసమ్మతి నేతలకు హామీ

ఆమనగల్లు: కల్వకుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళతామని మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, వేముల ప్రశాంత్‌రెడ్డి అసమ్మతి నేతలకు హామీ ఇచ్చారు. కల్వకుర్తికి చెందిన బీఆర్‌ఎస్ అసమ్మతి నేతలతో శనివారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు టికెట్ కేటాయించే విషయాన్ని పునరాలోచించాలని, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జెడ్పీటీసీ బాలాజీసింగ్‌లలో ఒకరికి టికెట్ ఇవ్వాలని అసమ్మతి నేతలు కోరారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేపై తీవ్ర వ్యతిరేకత ఉందని వివరించారు. సొంత పార్టీ వారిపై వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. తనపై అవిశ్వాస తీర్మానం పెట్టించారని ఆమనగల్లు ఎంపీపీ అనిత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మంత్రులు మాట్లాడుతూ టికెట్ విషయంలో బహిరంగ విమర్శలు చేయొద్దని, పార్టీ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని సూచించారు. అభ్యర్థి విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

ఒక టికెట్.. తొమ్మిది నిబంధనలు!

▶ మొదటి పేజీ తరువాయి

అంజన్‌కుమార్ యాదవ్, సీతక్క తదితరులు ఉన్నారు. వీరి కుటుంబ సభ్యులకు ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ఏ మేరకు వర్తిస్తుంది? దాన్ని ఎలా అన్వయిస్తారన్న దానిపై పార్టీలో చర్చ జరుగుతోంది.

రాష్ట్ర కాంగ్రెస్‌లో చర్చ జరుగుతున్న నిబంధనలు ఇవే..

1) ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను తప్పకుండా పాటించాలి.
2) మూడుసార్లు వరుసగా ఓడిపోయిన వారికి టికెట్ ఇవ్వద్దు.
3) 2018 శాసనసభ ఎన్నికల్లో ఇతర పార్టీ గుర్తులతో పోటీచేసిన వారికి టికెట్లు ఇవ్వద్దు.
4) చివరి నిమిషంలో పార్టీలోకి వచ్చే ప్యారాచూట్ నేతలకు టికెట్లు నిరాకరించాలి.
5) క్షేత్రస్థాయిలో దశాబ్దాలుగా పనిచేస్తున్న వారికి, యువకులకు ప్రాధాన్యతనివ్వాలి.
6) పార్టీ అనుబంధ సంఘాల నేతలకు ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కల్పించాలి.
7) ఇతర పార్టీల నుంచి ఇటీవలే కాంగ్రెస్‌లోకి వచ్చిన వారికి ప్రాధాన్యమిచ్చే రీతిలో వ్యవహరించవద్దు. రాహుల్‌గాంధీ ఆమోదంతో పార్టీలోకి వచ్చిన కొందరికి మినహాయింపు ఇవ్వాలి.
8) దరఖాస్తులు తీసుకుంటున్నారు కదా అని అప్లై చేసిన వారిని, పార్టీలో క్రియాశీల సభ్యత్వం లేని వారిని ప్రాథమిక స్థాయిలోనే తొలగించాలి.
9) ప్రదేశ్ ఎన్నికల కమిటీలోని మొత్తం సభ్యుల్లో 50శాతం మందికిపైగా టికెట్లు ఆశించనివారు ఉండాలి. పీఈసీలోని అందరూ టికెట్లు ఆశించే వారయితే షార్ట్‌లిస్ట్ ప్రక్రియ సజావుగా జరిగే అవకాశం ఉండదు.

సీతారామ ప్రాజెక్టు పూర్తయితే రాజకీయాలకు గుడ్‌బై

- నీరు విడుదలయ్యాకే తప్పుకుంటా.. అప్పటివరకు రాజకీయాల్లోనే
- మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- తుమ్మలను కలిసిన కాంగ్రెస్ నేత పొంగులేటి



తుమ్మలతో మాట్లాడుతున్న పొంగులేటి

సాక్షి ప్రతినిధి, ఖమ్మం: సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాల విడుదలను కళ్లారా చూశాకే రాజకీయాల నుంచి విరమిస్తానని... ఆ కోరిక నెరవేర్చుకునేందుకే ఎన్నికల్లో నిలబడుతున్నానని , ప్రజల కోరిక మేరకే నిర్ణయం ఉంటుందని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. మాజీ మంత్రి తుమ్మలను ఖమ్మంలోని ఆయన స్వగృహంలో కలిశారు. అనంతరం తుమ్మల మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ హోదాలో పొంగులేటి తనను పార్టీలోకి ఆహ్వానించేందుకు వచ్చారన్నారు. తన రాజకీయ లక్ష్యమైన సీతారామ ప్రాజెక్టు పూర్తయ్యాక అధికారికంగా నీళ్లు వదిలి అదే వేదికపై అందరికీ ధన్యవాదాలు తెలిపి రాజకీయాల నుంచి విరమించాలనేది తన జీవిత కోరిక అని వ్యాఖ్యానించారు. అందుకోసమే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని చెప్పారు.

బీఆర్‌ఎస్ పతనం మొదలైంది: శ్రీనివాసరెడ్డి

శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పతనం మొదలైందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకటి, రెండు శాతం ఓట్లు కూడా లేని సమయాన కేసీఆర్ ఆహ్వానం మేరకు తుమ్మల నాగేశ్వరరావు బీఆర్‌ఎస్‌లో చేరి జిల్లాను అభివృద్ధి పథాన నడిపించారని చెప్పారు. అయితే, బీఆర్‌ఎస్‌లో కొన్ని శక్తులు ఆయన్ను అవమానాలు, అవహేళనలకు గురిచేసి బయటకు వెళ్లేలా చేశాయన్నారు. కాంగ్రెస్ పక్షాన మన స్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

గజ్వేల్ మీ జాగీరా?

- ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం
- 'చలో గజ్వేల్'కు పిలుపునిచ్చిన బీజేపీ నేతల అరెస్టుపై మండిపాటు
- జహీరాబాద్‌కు చెందిన పలువురు నేతలు బీజేపీలో చేరిక



మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి, చిత్రంలో ఈటల

సాక్షి, హైదరాబాద్: 'గజ్వేల్ ఏమైనా మీ (కేసీఆర్) జాగీరా? మీకు నిజాం రాసిచ్చాడా లేక ఒవైసీ రాసిచ్చాడా? ఇంత బరితెగింపు ఎందుకు? 'అంటూ ముఖ్యమంత్రిపై కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా బీజేపీ నేత, నిజామాబాద్‌మాజీ జెడ్పీ చైర్మన్ వెంకట రమణారెడ్డి, ఇతర నేతలు గజ్వేల్‌లోఅభివృద్ధి జరిగిందో లేదో చూస్తామంటూ 'చలో గజ్వేల్'కు పిలుపునిస్తే పోలీసులు ఆయన్ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శనివారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, ఎం.రఘునందన్‌రావుల సమక్షంలో జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, విశ్వకర్మ సంఘం నాయకులు బీజేపీలో చేరారు. ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు.

పాలన చివర్లో రుణమాఫీయా?

గజ్వేల్‌లో నిజంగా రైతు ఆత్మహత్యలు లేకపోతే.. నియోజకవర్గంలోని దళితులందరికీ ప్రభుత్వం దళితబంధు పథకం అమలు చేయడంతోపాటు అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చి ఉంటే ఆ అభివృద్ధిని చూడాలనుకున్న బీజేపీ నేతలను ఎందుకు చూసి కేసీఆర్, బీఆర్‌ఎస్ నేతలు ఎందుకు భయపడుతున్నారని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తమ నేతలపై కక్షపూరితంగా, దౌర్జన్యంగా వ్యవహరిస్తే బీఆర్‌ఎస్, కల్వకుంట్ల కుటుంబం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కిషన్‌రెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు, డబుల్ బెడ్రూం ఇళ్లు, బీసీలకు ఆర్థిక సాయం పథకాలు విఫలమయ్యాయన్నారు. నాలుగున్నరేళ్లపాటు రైతులను మోసం చేసి చివరి నిమిషంలో వారికి రుణమాఫీ చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. వచ్చే ఎన్నికల్లో రైతులు కేసీఆర్‌కు సరైన బుద్ధి చెబుతారని జోస్యం చెప్పారు. త్వరలోనే వెనుకబడిన వర్గాలు, వివిధ కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరబోతున్నారని చెప్పారు. కాగా, ఈ నెల 17 నుంచి ప్రధాని మోదీ జన్మదిన ఉత్సవాలను నిర్వహిస్తామని, తెలంగాణ విమోచన దినోత్సవాలను గ్రామగ్రామాన నిర్వహిస్తామని కిషన్‌రెడ్డి తెలిపారు.

భారీగా చేరికలు: ఈటల

జహీరాబాద్, పటాన్‌చెరు, సంగారెడ్డి, నారాయణ్‌ఖేడ్ నుంచి వివిధ పార్టీలకు చెందిన నేతలు త్వరలో తమ పార్టీలో భారీ స్థాయిలో చేరనున్నారని బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ తెలిపారు. కొందరు కాంగ్రెస్ పార్టీని కృత్రిమంగా పైకి లేపే ప్రయత్నం చేస్తున్నారని, క్షేత్రస్థాయిలో ఎక్కడా ఆ పార్టీ లేదన్నారు.

బీజేపీ నుంచే దుబ్బాకలో పోటీ చేస్తా

పార్టీ మార్పు ప్రచారాన్ని ఖండించిన ఎమ్మెల్యే రఘునందన్



విలేకరులతో మాట్లాడుతున్న, రఘునందన్‌రావు

సాక్షి, హైదరాబాద్: తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలను బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఖండించారు. రాజకీయంగా తనను ఎదుర్కొనలేక కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తనకు పార్టీ మారాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బీజేపీ బీ ఫామ్ పైనే దుబ్బాక నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని తెలిపారు. ఈ ఎన్నికల్లో తాను గెలవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. శనివారం రఘునందన్‌రావు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో ఎంతో అభివృద్ధి జరుగుతున్నట్లు అధికార బీఆర్‌ఎస్‌పార్టీ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోందని, ఆ అభివృద్ధిని చూసేందుకు బీజేపీ నేతలు వెళితే అరెస్టులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణలో హక్కులు ఏమైనా ఉన్నాయా? లేదా అనేది డీజీపీ చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు కూడా జాగ్రత్తగా ఉండాలని.. ఎప్పుడూ బీఆర్‌ఎస్ అధికారంలో ఉంటుందని అనుకోవద్దని హెచ్చరించారు. తప్పకుండా గజ్వేల్‌కు వెళ్తామని, అక్కడ జరుగుతున్న అభివృద్ధి ఏమిటో పరిశీలిస్తామని పేర్కొన్నారు.

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయణం, వర్ష ఋతువు, నిజ శ్రావణ మాసం, తిథి: బ.చవితి రా.11.23 వరకు, తదుపరి పంచమి, నక్షత్రం: రేవతి సా.4.10 వరకు, తదుపరి అశ్విని, వర్జ్యం: లేదు, దుర్ముహూర్తం: సా.4.31 నుండి 5.20 వరకు, అమృతఘడియలు: ప.1.54 నుండి 3.24 వరకు.

సూర్యోదయం : 5.49
సూర్యాస్తమయం : 6.11
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

మల్లికార్జున్ ఖర్గే (కాంగ్రెస్ అధ్యక్షుడు)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

ముంబైలో మీటింగ్ అయ్యాక ఢిల్లీ బయల్దేరే ముందు రాహుల్, నేను, సోనియాజీ.. ఇంకా శరద్ పవార్, నానా పటోలే, ఉద్ధవ్ ఠాక్రే మళ్లొకసారి మీట్ అయ్యాం. మీట్ అయింది కూడా వేరే ఎక్కడో కాదు. అదే గ్రాండ్ హయత్ హోటల్‌లో, అదే మీటింగ్ హాల్‌లో!

అయితే మేము ఆరుగురం మీట్ అవుదామనుకుని మీట్ అవలేదు. ఎటు వాళ్లకు అటు వీడ్కోలు చెప్పాక మీటింగ్ హాల్‌లో మేము మాత్రమే మిగిలి ఉన్నప్పుడు, "ఇప్పుడొక మంచి టీ తాగితే ఎలా ఉంటుంది?!" అని రాహుల్ అనడంతో అప్పటికప్పుడు సంభవించిన మీట్ అది. అక్కడున్న సీట్లు దగ్గరకు చేసుకుని అందరం కూర్చున్నాం.

రాహుల్, నేను, సోనియాజీ ఢిల్లీ బయల్దేరాక... బహుశా శరద్‌జీ, పటోలే, ఉద్ధవ్ మధ్య కూడా ఇలాంటిదే మళ్లొక మీటింగ్ సంభవమౌతుందేమో... "ఇప్పుడొక మంచి పూరన్ పోలీ తింటే ఎలా ఉంటుంది?" అని పటోలే గానీ, ఉద్ధవ్ గానీ.. శరద్‌జీతో అంటే!

మొదటి రోజు మీటింగ్‌కి డిన్నర్ ఏర్పాట్లు చేయించింది ఉద్ధవ్ ఠాక్రేనే! "ఖర్గేజీ! పూరన్



పోలీ మరొకటి వేసుకోండి. చాలా బాగుం టుంది.." అని ఆయనే దగ్గరుండి మరీ నా చేత తినిపించారు. కర్ణాటకలో ఒబ్బట్టే మహారాష్ట్రలో పూరన్ పోలీ.

శరద్, ఉద్ధవ్, పటోలే.. ముగ్గురిదీ లోకల్. ముంబై మీటింగ్‌ని హోస్ట్ చేసింది కూడా ఆ ముగ్గురే. శరద్‌జీ ఎన్సీపీ ప్రెసిడెంట్. నానా పటోలే మహారాష్ట్ర కాంగ్రెస్ ప్రెసిడెంట్. ఉద్ధవ్ శివసేన యూబీటీ ప్రెసిడెంట్.

ఆరుగురం రౌండ్‌గా కూర్చున్నాం.

"సర్! టీ తయారు కావడానికి కొంచెం టైమ్ పడుతుంది. మీరు వేచి ఉండగలరా?" అన్నాడు హెడ్ వెయిటర్ మా దగ్గరకు వచ్చి.

నేను రాహుల్ వైపు చూశాను.

రాహుల్ ఆ వెయిటర్‌ని దగ్గరకు పిలిచి, అతడు ముందుకు ఒంగినప్పుడు అతడి భుజం మీద చేయి వేసి, "టీ తయారు కావడానికా, టీని తయారు చేయడానికా? దేనికి పడుతుంది సమయం?" అని నవ్వుతూ అడిగారు.

"సారీ సర్! టీ తయారు చేయడానికి అనబోయి, టీ తయారు కావడానికి అని అన్నాను..." అన్నాడా హెడ్ వెయిటర్!

రాహుల్ నావైపు, శరద్‌జీ వైపు చూసి నవ్వారు. నానా పటోలే, ఉద్ధవ్ ఠాక్రే.. రాహుల్ వైపు చూసి నవ్వారు.

"టైమ్ పట్టనివ్వండి. మాకింకా టైమ్ ఉంది.. టీ మాత్రం అదిరిపోవాలి.." అని రాహుల్ ఆ వెయిటర్ భుజాన్ని మరోసారి తట్టి పంపించారు.

"అయినా రాహుల్‌జీ.. టీ తయారు కావడానికి, టీని తయారు చేయడానికి తేడా ఏంటి?!" అన్నారు ఉద్ధవ్, నానా పటోలే.

ఆ మాటకు రాహుల్ నవ్వారు.

"టీ తయారు కావడం అంటే గ్రాండ్ హయత్‌లోని మిగతా కస్టమర్‌లు అందరి కోసం తయారు కావడం. టీని తయారు చేయడం అంటే కేవలం మన ఆరుగురి కోసమే తయారు చేయడం..." అన్నారు రాహుల్.

సోనియాజీ రాహుల్ వైపు చూస్తూ మురిపెంగా నవ్వారు.

కొంత టైమ్ గడిచింది.

"సర్! టీ.." అంటూ టీ ట్రాలీతో వచ్చాడు హెడ్ వెయిటర్.

"టీ చాలా బాగుంది" అన్నారు సోనియాజీ.

"ఇది ప్రత్యేకంగా తయారు చేయబడిన కాంప్లిమెంటరీ టీ మేడమ్..." అన్నాడు హెడ్ వెయిటర్.

"ఊ.. చిక్కగా, రుచిగా ఉంది..." అన్నారు పటోలే, ఉద్ధవ్!

"టీ... నిజంగా చాలా బాగుంది..." అన్నారు రాహుల్!

"చాల్లెండి రాహుల్‌జీ ఇప్పటికే మోదీ గురించి చాలా మాట్లాడేశాం..." అన్నాన్నేను నవ్వుతూ.

రాహుల్ ఒక్కసారిగా ఘొల్లుమన్నారు.

"వచ్చే ఎన్నికల ఫలితాలు మోదీ మనకు కాంప్లిమెంటరీగా ఇచ్చే టీ అవుతుంది చూస్తుం డండి" అన్నారు.

కాళ్ల బేరం ఖరీదెంత?



జనతంత్రం

వర్ధెల్లి మురళి

'నూరు గొడ్లను తిన్న రాబందు ఒక్క గాలివానకే గోవిందా' అంటారు. అది ఎగిరే రాబందుల గురించి మాత్రమే. వేలాది మందిని పీడించి పిప్పిచేసిన పెత్తందారీ రాబందుల సంగతి కాదు. లక్షలాది మంది మూలుగల్ని పీల్చేసిన రాజకీయ రాబందుల విషయం కాదు. ఈ రాబందులకు ఒక్క గాలివాన చాలదు. ఇంకో ప్రచండ మారుతం కావాలి. ఝంఝానిలం పరివ్యాప్తం కావాలి. దావానలమై దహించాలి. కానీ, మొదటి గాలివానలోంచే రానున్న ముప్పును ఆఘ్రాణించే నేర్పు వీటి నాసికల కున్నది. ఆ గ్రహింపు రాగానే వాటి రెక్కల పొగరు తాత్కాలికంగా ముడుచుకుపోతుంది. నక్క వినయాలు ఒంటబడతాయి. వంగినంగి మాట్లాడే కుటిలత్వం, వంగివంగి ప్రణమిల్లే అతి వినయం అలవాటవుతాయి.

అతడనేక స్కాములయందు ఆరియు తేరిన వృద్ధ రాజకీయ వృకోదరుడు. మొదటి తొమ్మిదేళ్ల ముఖ్యమంత్రిత్వంలోనే అవినీతి కేసులపై 20 స్టేలు తెచ్చుకోగలిగిన తాంత్రికుడు. రెండో దఫా ఐదేళ్ల పాలనలో మరో డజన్ స్కాములకు వ్యూహకర్త. ఈసారి లెక్క లక్షల కోట్లలో! ఎందుకో మంత్రం పారట్లేదేమోనన్న అనుమానం మొదలైంది. ముప్పు ముంచుకొస్తున్నదని ముక్కుపుటాలు హెచ్చరిస్తున్నవి. గుండె లోతుల్లోంచి తీతువు కూత వినిపిస్తున్నది. ఎక్కడో ఒక జంబూకం ఊళ వేస్తున్నది. సీనియర్ మోస్ట్ రాజకీయవేత్త వేగంగా స్పందించారు. ఎక్కడెక్కడో తీగలు కలిపారు. ఫలితంగా సమీప బంధువుకు రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి లభించింది. ఆమె సహకారంతో మరోసారి ఢిల్లీ 'పవర్' హౌస్‌లో పాదం మోపారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎదుట వంగివంగి విన్నపాలు చేసుకున్నారు. తన కంటే ఎంతో చిన్నదైన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఎదుట చేతులు కట్టుకొని నిలుచున్నారు.. క్లాస్ టీచర్ ఎదుట పనిష్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్న స్టూడెంట్ మాదిరిగా! ఆదాయ పన్ను (ఐటీ) విభాగం ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోనే ఉంటుందన్న విషయం తెలిసిందే!

ఈ నెల నాలుగో తేదీనాడు ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ వారు చంద్రబాబుకు ఒక నోటీసు ఇచ్చారు. దీనిపై ఒక వార్త 'హిందూస్థాన్ టైమ్స్'లో వచ్చింది. మరుసటి రోజున 'దక్కన్ క్రానికల్'లో నోటీస్ కాపీతో సహా మరింత వివరంగా వార్త అచ్చయ్యింది. అయినా చంద్రబాబు నుంచి గానీ, ఆయన పార్టీ నుంచి గానీ ఎలాంటి స్పందనా లేదు. యెల్లో మీడియా కూడా నిశ్శబ్దాన్ని పాటిస్తున్నది. ఎందుకంటే బుకాయించడానికి ఇక్కడ ఆస్కారం లేదు. చడీచప్పుడు లేకుండా స్టే తెచ్చుకోవాలి. స్టేలు తెచ్చుకోవడంలో చంద్రబాబుది గిన్నిస్ రికార్డు.

మొన్నటి నోటీసు కంటే ముందే ఐటీ శాఖ చంద్రబాబుకు ఇంకో నోటీసు ఇచ్చింది. రెండింటి సారాంశం ఒక్కటే. అమరావతిలో తాత్కాలిక భవనాల నిర్మాణం కోసం కాంట్రాక్టులు పొందిన ఎల్ అండ్ టీ, షాపూర్‌జీ పల్లోంజీ సంస్థలు అందుకు ముడుపుల కింద చెల్లించిన రూ.118 కోట్లు వివిధ మార్గాల ద్వారా చంద్రబాబుకు చేరాయి. ఈ ఆదాయాన్ని చంద్రబాబు వెల్లడించలేదు. ఐటీ శాఖ వారు ముంబయ్‌లో మనోజ్ వాసుదేవ్ పార్థసాని అసోసియేట్స్ సంస్థలో సోదా చేసినప్పుడు వారికి అనుకోకుండా చంద్రబాబు తీగ దొరికింది. ఆనవాయితీ ప్రకారం వారు చంద్రబాబుకు నోటీసు పంపించారు. తనకు ముడుపులు వచ్చాయా, లేదా అనే విషయాల జోలికి వెళ్లకుండా టెక్నికల్ అంశాలను ప్రస్తావిస్తూ చంద్రబాబు ఐటీ శాఖకు సమాధానం ఇచ్చారు. తనకు నోటీసు ఇచ్చిన అధికారి పరిధిలోకి తాను రాననే దబాయింపు తప్ప కేసు మెరిట్ జోలికి చంద్రబాబు వెళ్లలేదు. చంద్రబాబు తన మీద వచ్చిన అన్ని రకాల కేసుల్లోనూ ఇటువంటి టెక్నికల్ పాయింట్లను వాడుకోవడం, వ్యవస్థలను లిటిగేషన్లతో ప్రభావితం చేయడం వంటి పద్ధతుల ద్వారానే స్టేలు పొందుతూ వచ్చారు. అయితే ఈ కేసులో బాబు అభ్యంతరాలను తోసిపుచ్చుతూ ఐటీ శాఖ రెండో నోటీసు ఇచ్చింది.

ఈ 118 కోట్ల రూపాయల ముడుపులు అనేవి టిప్ ఆఫ్ ది ఐస్‌బర్గ్ మాత్రమే. వేరే కేసులో సోదాలు జరుపుతుండగా యథాలాపంగా దొరికింది మాత్రమే. దీనిమీద మరికొంత ముందుకెళ్లిన ఐటీ అధికారులకు విస్తుపోయే ఆధారాలు లభించినట్లు సమాచారం. అమరావతి తాత్కాలిక భవనాల నిర్మాణంలోనే బాబు అందుకున్న ముడుపులు వేల కోట్లలో ఉన్నాయట! వీటికి సంబంధించిన ఆధారాలన్నీ అధికారులు సేకరించారు. నోటీసులకు సంబంధించిన 118 కోట్ల రూపాయలను వెల్లడించనందుకు గాను అంతకు రెట్టింపు మొత్తాన్ని పెనాల్టీగా చెల్లించాలి. పన్నెండు శాతం వడ్డీ అదనం. ఆదాయం పన్ను శాఖ నోటీసులను గౌరవించి చంద్రబాబు ఆ పెనాల్టీని చెల్లిస్తే ముఖ్యమంత్రిగా ఉండి లంచాలను తీసుకున్నట్టు అంగీకరించినట్టే! అలా అంగీకరించినట్టయితే ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 8ఏ ప్రకారం అధికార పదవులకు అనర్హుడవుతాడు. దాంతోపాటు ఐపీసీ సెక్షన్ 409ని కూడా ప్రయోగించవచ్చు. నేరపూరిత విశ్వాస ఘాతుకానికి గాను పదేళ్ల వరకు జైలుశిక్ష ఉంటుంది. అవినీతి నిరోధక చట్టం కింద పదేళ్ల జైలు, జరిమానా వేయవచ్చు. మనీలాండరింగ్ చట్టాన్ని కూడా ప్రయోగించవచ్చు. ఈ లంచాల్లో భాగంగానే ఆయన జూబ్లీ హిల్స్ ఇంటిని నిర్మించినట్టు రుజువైతే బినామీ చట్టం కింద ఆ ఇంటి మార్కెట్ విలువలో 25 శాతం జరిమానా విధించవచ్చు. నోటీసులకు స్పందించకపోతే కూడా జైలుశిక్షకు ఆస్కారమున్నది. కనుక ముందుకు వెళ్లలేడు, వెనక్కు వెళ్లలేడు. ఇప్పుడాయనకు కావలసింది స్టే!

> ఆతడనేక స్కాములయందు ఆరియు తేరిన వృద్ధ రాజకీయ వృకోదరుడు. మొదటి తొమ్మిదేళ్ల ముఖ్యమంత్రిత్వంలోనే అవినీతి కేసులపై 20 స్టేలు తెచ్చుకోగలిగిన తాంత్రికుడు. రెండో దఫా ఐదేళ్ల పాలనలో మరో డజన్ స్కాములకు వ్యూహకర్త. ఈసారి లెక్క లక్షల కోట్లలో! ఎందుకో మంత్రం పారట్లేదేమో నన్న అనుమానం మొదలైంది. ముప్పు ముంచుకొస్తున్నదని ముక్కుపుటాలు హెచ్చరిస్తున్నవి. గుండె లోతుల్లోంచి తీతువు కూత వినిపిస్తున్నది. ఎక్కడో ఒక జంబూకం ఊళ వేస్తున్నది. సీనియర్ మోస్ట్ రాజకీయవేత్త వేగంగా స్పందించారు. ఎక్కడెక్కడో తీగలు కలిపారు. ఫలితంగా సమీప బంధువుకు రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి లభించింది. ఆమె సహకారంతో మరోసారి ఢిల్లీ 'పవర్' హౌస్‌లో పాదం మోపారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎదుట వంగివంగి విన్నపాలు చేసుకున్నారు. తనకంటే ఎంతో చిన్నదైన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఎదుట చేతులు కట్టుకొని నిలుచున్నారు.. క్లాస్ టీచర్ ఎదుట పనిష్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్న స్టూడెంట్ మాదిరిగా! ఆదాయ పన్ను (ఐటీ) విభాగం ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోనే ఉంటుందన్న విషయం తెలిసిందే!
>
> ఈ నెల నాలుగో తేదీనాడు ఇన్‌కమ్‌ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ వారు చంద్రబాబుకు ఒక నోటీసు ఇచ్చారు. దీనిపై ఒక వార్త 'హిందూస్థాన్ టైమ్స్'లో వచ్చింది. మరుసటి రోజున 'దక్కన్ క్రానికల్'లో నోటీస్ కాపీతో సహా మరింత వివరంగా వార్త అచ్చయ్యింది. అయినా చంద్రబాబు నుంచి గానీ, ఆయన పార్టీ నుంచి గానీ ఎలాంటి స్పందనా లేదు. యెల్లో మీడియా కూడా నిశ్శబ్దాన్ని పాటిస్తున్నది. ఎందుకంటే బుకాయించడానికి ఇక్కడ ఆస్కారం లేదు. చడీచప్పుడు లేకుండా స్టే తెచ్చుకోవాలి. స్టేలు తెచ్చుకోవడంలో చంద్రబాబుది గిన్నిస్ రికార్డు.

చంద్రబాబు, ఆయన గురువు రామోజీల తిరుమంత్రం స్టే! సాంకేతిక కారణాలు చూపి దబాయించడం రామోజీకి పెన్నుతో పెట్టిన విద్య. దాన్ని ఆయన వెన్నతో పెట్టి చంద్రబాబుకు నేర్పించారు. ఆయన ఈ కళలో పరిపూర్ణత సంపాదించి వ్యవస్థలను నియంత్రించగలగడం దాకా ఎదిగారు. తాజాగా చిట్‌ఫండ్స్ కేసులోనూ రామోజీది ఇదే వరస! చిట్‌ఫండ్స్ చట్టాన్ని రామోజీ దారుణంగా ఉల్లంఘించారని ఆంధ్రప్రదేశ్ సీఐడీ విభాగం ఆధారాలను చూపిస్తున్నది. రామోజీ మాత్రం చట్టాన్ని ఉల్లంఘించానని గానీ, ఉల్లంఘించలేదని గానీ చెప్పరు. ఎవరూ ఫిర్యాదు చేయందే కేసెట్లా పెడతారని వాదిస్తారు. ఎవరూ ఫిర్యాదు చేయకపోతే చట్టాన్ని యథేచ్ఛగా ఉల్లంఘించవచ్చనేది గురుశిష్యుల సిద్ధాంతం.

తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యేను ప్రలోభపెడుతూ చంద్రబాబు అడ్డంగా బుక్కయిన సంగతి అందరికీ తెలిసిందే. అక్కడ ఎమ్మెల్యే ఉన్నారు. ఆయనతో బేరమాడుతూ చంద్రబాబు మనిషి రేవంత్‌రెడ్డి ఉన్నారు. అక్కడ డబ్బుల బ్యాగ్ చేతులు మారిన వీడియో ఉన్నది. చంద్రబాబును ఎమ్మెల్యేతో మాట్లాడించడం కోసం రేవంత్‌రెడ్డి ఫోన్ కలిపిన దృశ్యం ఉన్నది. 'మావాళ్లు బ్రీఫ్‌డ్ మీ' అన్న బాబు కంఠస్వరం వినిపించింది. అంత చక్కటి ఇంగ్లిష్ ఈ దేశంలో బాబు తప్ప ఇంకెవ్వరూ మాట్లాడలేరని కేటీఆర్ ఇచ్చిన సర్టిఫికెట్ కూడా ఉన్నది. అయినా సరే అసలు విషయాన్ని వదిలేసి 'నా ఫోన్‌ను ఎట్లా ట్యాప్ చేస్తార'న్న బాబు దబాయింపు కూడా జ్ఞాపకం ఉన్నది.

ఇదే పద్ధతిలో ఇప్పటిదాకా ఆయన ఇరవై స్టేలు తెచ్చుకున్నారు. ఆయన అవినీతి మీద ఆధారాలతో సహా లక్ష్మీపార్వతి రెండుసార్లు వేసిన కేసుల్లో రెండు స్టేలు. ఐఎమ్‌జీ భారత్ అనే తిరానా లేని కంపెనీకి అత్యంత ఖరీదైన ప్రాంతంలో 850 ఎకరాలు కేటాయించిన కేసులో స్టే. ఏలేరు కేసులో అడ్డంగా దొరికిపోయి కూడా తెచ్చుకున్న స్టే. ఇంకా మద్యం ముడుపుల కేసు – వగైరాలు ఈ స్టేల జాబితాలో ఉన్నాయి. ఇప్పుడెందుకో తాజా ఐటీ కేసు కొంచెం భిన్నంగా తోస్తున్నది. ఈ నోటీసుల వ్యవహారం బయటకు రాకుండా, ఐటీ అధికారులు ఇంకా ముందుకు వెళ్లకుండా చేసేందుకు బాబు చేసిన ప్రయత్నాలు ఇప్పటివరకైతే ఫలితాలనివ్వలేదు.

ఇది ఇక్కడితో ఆగే పరిస్థితి కనిపించడం లేదు. ఇటువంటి ఐటీ నోటీసులు మరికొన్ని రావచ్చు. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం ఇటువంటిదే! ఈ పేరుతో ప్రభుత్వ ఖజానా నుంచి విడుదల చేసిన 371 కోట్ల రూపాయలు వివిధ మార్గాల ద్వారా ప్రయాణం చేసి బాబు గారింటికి చేరుకున్నాయి. ఇక్కడ స్కిల్లూ లేదు, డెవలప్‌మెంటూ లేదు. ఇప్పటికే ఈడీ రంగప్రవేశం చేసి నలుగురిని అరెస్టు చేసింది. రాజధాని కుంభకోణాన్ని 'మదర్ ఆఫ్ ఆల్ స్కామ్స్' అంటున్నారు. ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద అవినీతి పురాణంగా ఈ స్కామ్ చరిత్ర పుటల కెక్కబోతున్నది. ల్యాండ్ పూలింగ్, ఇన్‌సైడర్ ట్రేడింగ్, పూలింగ్ పరిధి నుంచి తప్పించినందుకు క్విడ్ ప్రో కో ప్యాలెస్, అసైన్డ్ కుంభకోణం, సింగపూర్ కన్సార్టియం... ఇలా అనేక ఉప కుంభకోణాలతో కూడిన భారీ స్కామ్ ఇది. ఈ కేసుల్లోనే ఇరుక్కున్న సింగపూర్ మంత్రి, బాబు మిత్రుడు ఈశ్వరన్ ఇప్పటికే అరెస్టయ్యాడు. ఇంకో డజన్ స్కామ్‌లు విచారణ కోసం వెయిటింగ్ లిస్టులో ఉన్నాయి.

> ఐటీ కేసు ముందుకు కదలడమంటే కేసుల తేనెతుట్టెను కదిలించినట్టే! కనుక అదిక్కడ ఆగాలి. స్టే మంత్రం ఫలించాలి. అందుకోసం ఏ నిర్ణయం తీసుకోవడానికైనా చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని టీడీపీ అంతరంగిక సమాచారం. ఎన్నికలకు ముందు నరేంద్ర మోదీని ఎవరూ తిట్టనన్ని తిట్లు తిట్టిన బాబు ఆ తర్వాత ఎవరూ పొగడని స్థాయిలో పొగుడుతున్న వైనాన్ని జనం గమనిస్తున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్డీఏలో చేరిపోయి బీజేపీ – జనసేనల తోడ్పాటుతో అధికారంలోకి రాగలిగితే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని బాబు భావిస్తున్నట్టు వినికిడి. బీజేపీ అభిప్రాయాలు భిన్నంగా ఉన్నాయి.
>
> దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక సంస్థతో కేంద్రం చేయించిన సర్వేలో జగన్‌మోహన్‌రెడ్డికి 53 శాతం ఓటర్ల మద్దతు ఉన్నట్టు వెల్లడైంది. ఈ పరిస్థితుల్లో బాబు అవినీతి భారాన్ని మోయడం కంటే జనసేన – బీజేపీ కూటమిగా ఏర్పడితే 2029 ఎన్నికల నాటికి ప్రధాన ప్రత్యర్థి కూటమిగా అవతరించవచ్చని దాని ఆలోచనగా చెబుతున్నారు. అయితే చంద్రబాబు మాత్రం ఏ స్థాయికి తగ్గయినా సరే కూటమి ఏర్పాటుకు ప్రయత్ని స్తున్నారు. బీజేపీ – జనసేనలకు కలిపి 75 అసెంబ్లీ సీట్లు, 12 లోక్‌సభ సీట్లను తాజాగా ప్రతిపాదించారట. పార్టీలోని విశ్వసనీయ వర్గాల ద్వారా ఇంకా ఆసక్తికరమైన సమాచారం వినిపిస్తున్నది. ఆయన ఎంత నిస్పృహలో ఉన్నారంటే, 'తన కుమారుడి రాజకీయ భవిష్యత్తుకు హామీ ఇస్తే, పార్టీని బీజేపీలో విలీనం చేయడానికి కూడా వెనకాడకపోవచ్చ'ని చెబుతున్నారు.

ఐటీ కేసు ముందుకు కదలడమంటే కేసుల తేనెతుట్టెను కదిలించినట్టే! కనుక అదిక్కడ ఆగాలి. స్టే మంత్రం ఫలించాలి. అందుకోసం ఏ నిర్ణయం తీసుకోవడానికైనా ఆయన సిద్ధంగా ఉన్నారని టీడీపీ అంతరంగిక సమాచారం. ఎన్నికలకు ముందు నరేంద్ర మోదీని ఎవరూ తిట్టనన్ని తిట్లు తిట్టిన బాబు ఆ తర్వాత ఎవరూ పొగడని స్థాయిలో పొగుడుతున్న వైనాన్ని జనం గమనిస్తున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్డీఏలో చేరిపోయి బీజేపీ – జనసేనల తోడ్పాటుతో అధికారంలోకి రాగలిగితే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని బాబు భావిస్తున్నట్టు వినికిడి. బీజేపీ అభిప్రాయాలు భిన్నంగా ఉన్నాయి.

దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక సంస్థతో కేంద్రం చేయించిన సర్వేలో జగన్‌మోహన్‌రెడ్డికి 53 శాతం ఓటర్ల మద్దతు ఉన్నట్టు వెల్లడైంది. ఈ పరిస్థితుల్లో బాబు అవినీతి భారాన్ని మోయడం కంటే జనసేన – బీజేపీ కూటమిగా ఏర్పడితే 2029 ఎన్నికల నాటికి ప్రధాన ప్రత్యర్థి కూటమిగా అవతరించవచ్చని దాని ఆలోచనగా చెబుతున్నారు. అయితే చంద్రబాబు మాత్రం ఏ స్థాయికి తగ్గయినా సరే కూటమి ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారు. బీజేపీ – జనసేనలకు కలిపి 75 అసెంబ్లీ సీట్లు, 12 లోక్‌సభ సీట్లను తాజాగా ప్రతిపాదించారట. పార్టీలోని విశ్వసనీయ వర్గాల ద్వారా ఇంకా ఆసక్తికరమైన సమాచారం వినిపిస్తున్నది. ఆయన ఎంత నిస్పృహలో ఉన్నారంటే, 'తన కుమారుడి రాజకీయ భవిష్యత్తుకు హామీ ఇస్తే, పార్టీని బీజేపీలో విలీనం చేయడానికి కూడా వెనకాడకపోవచ్చ'ని చెబుతున్నారు. ఇటువంటి దయనీయ స్థితి ఏర్పడితే దశాబ్దాలుగా పార్టీనే నమ్ముకొని ఉన్న శ్రేణులు ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

vardhelli1959@gmail.com



తినే హక్కు గురించి కదా అడగాలి?

విశ్లేషణ



మాడభూషి శ్రీధర్

ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) వెంటనే రావాలనే వైపుంటారా, వ్యతిరేకంగా ఉంటారా అని లెక్కలు ఎందుకు? యూసీసీ కావాలా, వద్దా అనే పోటీ పెట్టి, ఎవరికి ఎక్కువ ఓట్లు వచ్చాయి అనేది సమాధానం కాదు. ఫేస్‌బుక్‌లో, సామాజిక మీడియాలో, ఆలోచించే వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. హిందువులు, ముస్లింలు, జైనులు, క్రైస్తవులు, యూదులు, ఇతర మతాల వారు, ములాల వారు, అనేక రకాల వర్గాల వారు, కులాల వారు, అటూ ఇటూ చీలిపోవడం న్యాయం కాదు. ఏమైనా చేసి ఎన్నికల్లో గెలవడం అత్యవసరమైపోయింది. కొన్ని పార్టీలు ఓడిపోయేందుకు సిద్ధం. వందల కోట్ల రూపాయలు రాజకీయ నాయకులకు ఇస్తున్నారంటే అనేక పార్టీలు ఓడిపోవడానికీ, ఓట్లు చీల్చడానికీ సిద్ధం. అందుకే రాజకీయ అవసరాలతో సంస్కరణ చేయాలనడం దారుణం.

పర్సనల్ లా అంటే 'వ్యక్తిగతమైన' అని అర్థం కాదు. ఒక మతానికి చెందిన చట్టాల ప్రకారం అని అర్థం. వివాహం, ఆస్తుల వారసత్వం ఇందులోని అంశాలు. ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయడానికి వైవిధ్యపూరిత దేశంలో ముందు సమానత్వం, దాంతో మొత్తం మీద భారతదేశానికి ఏకత్వాన్ని కూడా సాధించాల్సి ఉంటుంది. ఇంతవరకు ఉమ్మడి పౌర స్మృతి మీద కోర్టులు సలహాలు ఇచ్చాయే గానీ స్పష్టమైన తీర్పులు ఇవ్వలేదు. గత 40 ఏళ్లలో భిన్న తీర్పుల్లో భాగంగా 'దేశ సమైక్యత' కోసం ఉమ్మడి పౌర స్మృతిని తీసుకురావాలంటూ సుప్రీం కోర్టు ప్రభుత్వాలకు సూచిస్తూ వచ్చింది. ఇటువంటి సంక్లిష్టమైన యూసీసీ విషయంలో పార్లమెంట్ చట్టం చేయాల్సిందే కానీ సుప్రీంకోర్టు ఆదేశాలు కావాలని స్పష్టం చేయడం సాధ్యం కాదు.

హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులకు తమ తమ మతాలకు వర్తించే విభిన్న చట్టాలున్నాయి. భారత రాజ్యాంగం కింద ఈ మతాలలో అమలు చేసుకునే హక్కులు ఉన్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వ మంత్రివర్గం



మైనారిటీలకున్న ఈ హక్కులను ఉల్లంఘించి పార్లమెంటులో చట్టం చేస్తుంది కావచ్చు. కొన్ని సంవత్సరాల తరువాత దాన్ని సవరించి కొట్టివేసేదాకా జనం ఎన్నికల్లో తమను సమర్థించాలనే ఆలోచన కూడా ఉండవచ్చు.

అనేక చట్టాలు అందరికీ వర్తించేలా ఉంటాయి. ఉదాహరణ: ప్రొటెక్షన్ ఫ్రమ్ డొమెస్టిక్ వయొలెన్స్ యాక్ట్. గృహ హింస నిరోధక చట్టం! ఈ చట్టం అన్ని మతాల వారికీ ఉపయోగమే. అందులో 'వయొలెన్స్' అన్నంత మాత్రాన దాన్ని క్రిమినల్ చట్టం అనుకుంటారు. కానీ అది సివిల్ కేసు. అవన్నీ సివిల్ కోర్టుల్లో విచారణ చేస్తారు. క్రిమినల్ కేసులు కూడా అన్ని మతాల వారికీ ఉపయోగపడేవి. వీటిని ఎక్కువగా వాడుకునేది హిందువులే. వారితోపాటు ముస్లింలు, క్రైస్తవులు కూడా వినియోగిస్తున్నారనడం నిజం. చాలామంది దుర్వినియోగం అంటారు. దానికి కారణం ఎక్కువమంది అబద్ధాలు ఆడతారు. భార్యలైనా భర్తలైనా లేదా వారి బంధువులైనా అబద్ధాలు విపరీతంగా చెబుతూ అంటారు. లాయర్లని బద్నాం చేస్తాం గానీ, అబద్ధాలు ఆడని వారెవరు!

ఎవరూ కోరని యూసీసీ ఇప్పుడెందుకు? తినే హక్కు గురించి ఎవరూ అడగడం లేదు. సంపాదించుకున్న ప్రకారం వండుకొని తినే హక్కు, ఇష్టమైన వస్త్రాలు వేసుకునే హక్కు, నచ్చిన భగవద్గీత, ఖురాన్, బైబిల్ చదువుకుని, పాడుకునే హక్కు ఉన్నాయి. ఇవి యూసీసీకి అతీతమైనవి కదా! రాజ్యాంగం తప్పనిసరిగా చదవాలనే శాసనం, లేదా చట్టం ఉండనవసరం లేదు. అది స్వాతంత్ర్యానికి సంబంధించిన అంశం. టమాటా ధరలను నియంత్రించే చట్టం ప్రభుత్వాలు చేయగలవా? దేశంలో పెళ్లి, విడాకులు, వారసత్వంగా వచ్చే ఆస్తి, పిల్లలను దత్తత తీసుకోవడం వంటి విషయాలకు సంబంధించి చట్టాలు అందరికీ ఒకేలా లేవు. ఆచరించే మతం, విశ్వాసాలు, నమ్మకాల ఆధారంగా ఒక్కో వ్యక్తికి చట్టం ఒక్కోలా ఉంటుంది.

వ్యాసకర్త డీన్, స్కూల్ ఆఫ్ లా, మహీంద్రా యూనివర్సిటీ

జగత్తు గెలిచేవాడు!

అనుపమ నియమాన్వితులై
యనూన దక్షిణల గ్రతు సహస్రంబులు సే
సినవారికంటె నక్రో
ధనుఁడ గరం బధికు డండ్రు తత్త్వవిధిజ్ఞుల్.

ఆంధ్రమహాభారతం, ఆదిపర్వం, తృతీయాశ్వాసంలోని కందపద్యం పైది. అక్షర రమ్యతను తన కవిత్వానికి ఒక ముఖ్య లక్షణముగా చెప్పుకున్న నన్నయభట్టు 'అక్రోధనుడు' అనే అందమైన, అర్థవంతమైన మాటకు రూపకల్పన చేసి ప్రయోగించాడు ఈ పద్యంలో. 'కోపం తెచ్చుకునే గుణం లేని వాడు' అని ఆ మాటకు అర్థం. 'అతిగొప్పవైన నియమాలతో జీవనం సాగిస్తూ, అసమానమైన దక్షిణలను ఇస్తూ చేసిన క్రతువులు వెయ్యి చేసినవారి కంటె కూడా అక్రోధనుడు, అనగా అతి శాంత స్వభావుడు, ఎల్లవేళలా శాంతమే తన లక్షణంగా కలవాడు, చాలా గొప్పవాడు అని తత్త్వం తెలిసిన పెద్దలు చెప్పేమాట!' అని పై పద్యం భావం. ఈ పద్యానికి మూలమైన శ్లోకం వ్యాసభారతంలోనిది ఈ విధంగా ఉంటుంది.

జ్యోతిర్మయం

యః సముత్పతితం క్రోధ మక్రోధేన నిరస్యతి
దేవయాని విజానీహి తేన సర్వమిదం జితమ్

తన కుమార్తెయైన దేవయానిని సముదాయిస్తూ శుక్రాచార్యుడు చెప్పిన మాటలలో ఒకటి పై శ్లోకం. దానవుల రాజైన వృషపర్వుడి కూతురు శర్మిష్ఠ. దానవులకు గురువైన శుక్రాచార్యుడికి వృషపర్వుడు శిష్యుడు. ఒక సందర్భంలో శర్మిష్ఠకు దేవయానికి మధ్య గొడవ జరిగి, మాటలు పెరుగుతూ పోయి, దేవయాని వృషపర్వుడి నగరాన్ని విడిచి వెళ్ళే పంతం పడుతుంది. ఆ సందర్భంలో కూతురైన దేవయానిని ఒకసారి సముదాయించి చూసే ప్రయత్నం చేస్తాడు శుక్రాచార్యుడు. 'అమ్మా దేవయానీ! వచ్చిన కోపాన్ని కూడా ఎవరైతే తన మనసులోని 'అక్రోధం' అనే క్షమాభావం చేత మనస్సులో నుంచి తొలగించి వేస్తాడో అతడు జగత్తంతటినీ గెలువగలిగే సామర్థ్యం కలిగి ఉంటాడు సుమా!' అని చెప్పిన శుక్రాచార్యుని మాటలు పై శ్లోకం భావం. ఆ శ్లోకంలోని 'అక్రోధం' అనే వ్యాసులవారి మాటను ఆధారంగా చేసుకుని 'అక్రోధనుడు' అనే మాటను సృష్టించి, అతడిని సర్వోత్కృష్టుడిని చేసి ప్రతిష్ఠించాడు నన్నయభట్టు ఆంధ్రమహాభారతం, ఆదిపర్వంలోని పై పద్యంలో!

– భట్టు వెంకటరావు

క్లుప్తంగా...



యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జున్‌రావు శనివారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.

భద్రాద్రి మాడ వీధుల్లో గ్వాలియర్ పందిరి



మాడ వీధుల్లో అంచనాలు రూపొందిస్తున్న జీఎంఆర్, ఆలయ అధికారులు

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి నలువైపులా మాడ వీధుల్లో గ్వాలియర్ పందిరి నిర్మాణానికి ప్రతిపాదనలు తయారవుతున్నాయి. ఇటీవల జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ చైర్మన్ జీబీఎస్ రాజు దంపతులు స్వామివారి దర్శనానికి భద్రాచలం రాగా, భక్తుల సౌకర్యార్థం మాడవీధుల్లో శాశ్వత ప్రాతిపదికన గ్వాలియర్ షీట్లతో పందిరి నిర్మాణానికి సహకరించాలని ఆలయ ఈవో రమాదేవి కోరారు. దీంతో ప్రతిపాదనలు రూపొందించేందుకు జీఎంఆర్ సంస్థ ఇంజనీరింగ్ అధికారులను శనివారం భద్రాచలం పంపించగా.. ఆలయ ఈఈ రవీందర్, ఏఈవోలతో కలిసి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నాలుగు వైపులా 80 వేల చదరపు అడుగుల పందిరి నిర్మాణానికి రూ.8 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. కాగా దక్షిణ భాగం నుంచి తూర్పు మెట్లు, వైకుంఠ ద్వారం వరకు తొలి విడతగా పూర్తి చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



ప్రముఖ సాంస్కృతిక సంస్థ నవ్య నాటక కళా సమితి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన 48వ అఖిల భారత సంగీత, నృత్య పోటీల్లో కూచిపూడి నాట్యం (జూనియర్ విభాగం)లో ప్రథమ బహుమతి పొందిన దామెర్ల ఆనందితకు అవార్డు, ప్రశంసాపత్రం అందజేస్తున్న సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ దీపికారెడ్డి. బ్రహ్మశ్రీ డాక్టర్ తాడేపల్లి లోకానంద శర్మ. చిత్రంలో కళాసమితి అధ్యక్షుడు వి.విజయకుమార్, ఆర్గనైజింగ్ కమిటీ చైర్‌పర్సన్ యు.వి.ఎల్ ఆనంద, కళాసమితి కో చైర్‌పర్సన్ జి.వసుంధర


కంట్రీ డిలైట్‌కు నోటీసులు

- ఆహార నాణ్యత ప్రమాణాల విభాగం తనిఖీలు

సాక్షి, హైదరాబాద్: కంట్రీ డిలైట్‌కు తెలంగాణ ఆహార నాణ్యత ప్రమాణాల విభాగం శనివారం నోటీసులు జారీ చేసింది. నంగారెడ్డిలోని ప్లాంట్‌లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. తెలంగాణలో ఎఫ్‌ఎస్ఎస్ఏఐ అనుమతులు తీసుకోలేదని వెల్లడించారు. అనుమతులు లేకుండానే రాష్ట్రంలో నెయ్యి, ఇతర ఉత్పత్తుల అమ్మకాలు చేస్తున్నారని నిర్ధారించారు. రూ.52 లక్షల విలువైన 1500 లీటర్ల నెయ్యి సీజ్ చేశారు. ఫార్మ్ టు హోమ్ అంటూ నిల్వ చేసిన నెయ్యిని అమ్ముతూ, వినియోగదారులను పక్కదారి పట్టిస్తున్నారని తెలిపారు. మిస్ బ్రాండింగ్ చేస్తూ కంట్రీ డిలైట్ అడ్డంగా దొరికిపోయిందని అధికారులు వెల్లడించారు.

తాళ్లతో బంధించి.. యాసిడ్ పోసి..

- భార్య చేతిలో భర్త హత్య



తాళ్లతో బంధించి ఉన్న వెంకటేశ్

తూప్రాన్: మద్యానికి బానిసై వేధిస్తున్న భర్తను భార్య అత్యంత కిరాతకంగా హత్య చేసింది. మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలో జరిగిన ఈ సంఘటనపై గ్రామస్తులు తెలిపిన వివరాలివి. ఘనపూర్ గ్రామానికి చెందిన దొడ్డ విజయ, వెంకటేశ్ దంపతులకు ఇద్దరు సంతానం. వెంకటేశ్ మద్యానికి బానిసై రోజూ తనను వేధిస్తుండడంతో భార్య విజయ విసుగు చెందింది. మూడు రోజులుగా ఇంట్లో ఓ గదిలో భర్తను తాళ్లతో బంధించింది. అతని మర్మాంగంతో పాటు శరీరంలో పలుచోట్ల యాసిడ్ పోసి చిత్రహింసలు పెట్టింది. విషయం తెలుసుకున్న వెంకటేశ్ తల్లిదండ్రులు హైదరాబాద్ నుంచి గ్రామానికి చేరుకొని కొడుకును తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య విజయను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ విషయంపై తూప్రాన్ ఎస్ఐ శివానందంను వివరణ కోరగా ఇంకా ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

ప్రియుడితో కలసి అక్కను చంపి..

అతిగా మద్యం తాగి మరణించినట్లు ఏమార్పు..

- వీడిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దీప్తి హత్య కేసు మిస్టరీ
- ప్రియుడితో కలసి చెల్లెలే అక్కను చంపినట్లు నిర్ధారణ
- చందన, ఆమె ప్రియుడు ఉమర్ షేక్ సహా ఐదుగురు నిందితుల అరెస్టు
- నాగ్‌పూర్ వైపు కారులో పరారవుతుండగా అదుపులోకి తీసుకున్న పోలీసులు



కేసు వివరాలు వెల్లడిస్తున్న జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్

కోరుట్ల: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ బంక దీప్తి (24) హత్య కేసు మిస్టరీ వీడింది. చెల్లెలు చందన ప్రేమ పెళ్లిని దీప్తి వ్యతిరేకించడంతోనే హత్య జరిగినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీప్తి హత్య కేసులో సూత్రధారి చందన (22), ఆమె ప్రియుడు ఉమర్ షేక్ సుల్తాన్ (25), అతడి తల్లి సయ్యద్ ఆలియా (47), చెల్లెలు ఫాతిమా (22), ఉమర్ మిత్రుడు హఫీజ్ (25)ను శనివారం అరెస్టు చేసినట్లు ఎస్పీ భాస్కర్ మీడియా సమావేశంలో వెల్లడించారు.

ఇద్దరూ బీటెక్ చదివారు..

కోరుట్లకు చెందిన బంక శ్రీనివాస్‌రెడ్డి–మాధవి దంపతులకు ఇద్దరు కూతుళ్లు దీప్తి, చందన, కుమారుడు సాయి ఉన్నారు. పాతికేళ్ల క్రితం శ్రీనివాస్‌రెడ్డి ఉపాధి కోసం నెల్లూరు నుంచి కోరుట్లకు వలస వచ్చారు. ఇటుక బట్టీ వ్యాపారం చేస్తున్నారు. దీప్తిని బీటెక్ చదివించగా ఆమె పుణేకు చెందిన ఓ కంపెనీలో వర్క్‌ఫ్రం హోమ్ పద్ధతిన పనిచేస్తోంది. చందన 2019లో హైదరాబాద్ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో చేరి ఇటీవల బీటెక్ పూర్తి చేసింది. తన సీనియర్, హైదరాబాద్‌కు చెందిన ఉమర్ షేక్ సుల్తాన్ ఒక ఏడాది డిటెయిన్ కావడంతో చందనకు క్లాస్‌మేట్ అయ్యాడు. ఈ పరిచయం ఇద్దరి మధ్య ప్రేమకు దారితీసింది. నాలుగేళ్లుగా ప్రేమ వ్యవహారం కొనసాగుతోంది. చందన ఇంట్లో ఈ విషయం తెలిసినప్పటి నుంచి ఇద్దరు కూతుళ్ల వివాహం చేసేందుకు తండ్రి సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 29న మధ్యాహ్నం దీప్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం... నగదు, బంగారంతో చందన పరారు కావడం కలకలం రేపింది. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

పెళ్లికి అభ్యంతరం చెప్పినందుకే..

చందన ప్రేమ వ్యవహారం తెలిసి కుటుంబ సభ్యులు మతాంతర వివాహానికి తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఈ విషయాన్ని చందన తన ప్రియుడు ఉమర్ షేక్ దృష్టికి తీసుకెళ్లి ఎలాగైనా పెళ్లి చేసుకుందామని చెప్పింది. కానీ తనకు జాబ్ లేదని, డబ్బు లేదని, బతుకడం ఎలా అని ఉమర్ షేక్ బదులిచ్చాడు. దీంతో తన ఇంట్లో ఉన్న డబ్బు, నగలు తెస్తానని, ఆ తర్వాత పెళ్లి చేసుకుందామని చెప్పిన చందన.. తన అమ్మానాన్న ఇంట్లో లేనిసమయంలో కోరుట్లకు రావాలని ప్రియుడికి సూచించింది. ఈ క్రమంలోనే తల్లిదండ్రులు హైదరాబాద్‌లో బంధువుల గృహప్రవేశానికి వెళ్లగా చందన తన ప్లాన్ అమలు చేసింది.

సూత్రధారి చందన..

తల్లిదండ్రులు ఇంట్లో లేకపోవడంతో సోమవారం ఉదయం 11 గంటలకు ఉమర్ షేక్ కారులో కోరుట్లకు చేరుకున్నాడు. సాయంత్రం మద్యం తాగుదామని చందన తన అక్కతో చెప్పింది. ప్రియుడితో వొడ్కా, బ్రీజర్ తెప్పించింది. మద్యం ఇచ్చి వెళ్లిన ఉమర్ షేక్ స్థానికంగానే ఉండిపోయాడు. రాత్రి చందన తన అక్క దీప్తికి వొడ్కా తాగించి, తాను బ్రీజర్ తాగింది. మత్తులో అక్క నిద్రపోయిందని నిర్ధారించుకున్న చందన.. రాత్రి 2 గంటల సమయంలో షేక్ ఉమర్‌కు వాట్సాప్ ద్వారా సమాచారం ఇచ్చింది. ఉమర్ షేక్ వచ్చాక నగదు, బంగారం బ్యాగుల్లో సర్దుతున్న క్రమంలో దీప్తికి మెలకువ వచ్చి.. 'ఏం చేస్తున్నారని' చందనను నిలదీసింది. దీంతో చందన, ఆమె ప్రియుడు కలిసి దీప్తిని చున్నీతో కట్టేసి నోరు, ముక్కుకు ప్లాస్టర్ వేసి చంపి సోఫాలో పడేశారు. అనుమానం రాకుండా ఆ తర్వాత తొలగించారు. దీప్తి అతిగా మద్యం తాగి నిద్రలో చనిపోయినట్లు నమ్మించడం కోసం సినీఫక్కీలో సీన్ క్రియేట్ చేశారు. తర్వాత ఇద్దరూ కారులో హైదరాబాద్ పరారయ్యారు.



దీప్తి



చందన

వాయిస్ మెసేజ్‌తో దారిమళ్లింపు..

అక్కను చంపాక పరారైన చందన.. మర్నాడు హైదరాబాద్‌లోని తన ప్రియుడు ఉమర్ షేక్ కలసి అతని తల్లి ఆలియా, చెల్లి ఫాతిమా వద్దకు వెళ్లింది. వారంతా కలసి నగదు, డబ్బుతో నాగ్‌పూర్ వెళ్లాలనుకున్నారు. ఇంతలో చందన బుధవారం తన తమ్ముడు సాయికి ఫోన్‌లో వాయిస్ మెసేజ్ పంపించింది. అక్కను తాను చంపలేదని.. బాయ్‌ఫ్రెండ్‌తో రాత్రివేళ ఇంటికి రావాలని అక్క చెప్పిందని, తాను వద్దన్నానని హత్య కేసును దారిమళ్లించే ప్రయత్నం చేసింది.

నాగ్‌పూర్ వెళ్తుండగా..

చందన, ఉమర్‌షేక్ సెల్‌ఫోన్ల డేటా ఆధారంగా వారు హైదరాబాద్‌లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు మూడు ప్రత్యేక బృందాలతో అక్కడకు వెళ్లారు. అయితే కారులో బురఖా వేసుకొని తప్పించుకొని తిరుగుతున్న చందనతోపాటు ప్రియుడు ఉమర్ షేక్, అతడి తల్లి ఆలియా, చెల్లి ఫాతిమా, బంధువు హఫీజ్‌ను నాగ్‌పూర్ వైపు పరారవుతుండగా శనివారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్–బాల్కొండ మార్గంలో అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 1.20 లక్షల నగదు, సుమారు రూ.80 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డి, సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సైలు కిరణ్, చిరంజీవిని ఎస్పీ అభినందించారు.

సైబర్ నేర నియంత్రణకు త్రిముఖ వ్యూహం

సాంకేతికత, విద్య, సరైన విధానం ఉండాలి

- పీటీ వారెంట్లతో సైబర్ నేరగాళ్ల కట్టడికి వ్యూహాలు రూపొందించాలి
- టీఎస్‌సీఎస్‌బీ శిక్షణ కార్యక్రమంలో డీజీపీ అంజనీ కుమార్



సాక్షి, హైదరాబాద్: సైబర్ నేరాల ముప్పు తగ్గించేందుకు సాంకేతికత, విద్య, నేరాల అదుపునకు సంబంధించిన ప్రత్యేక విధానం.. ఇలా త్రిముఖ వ్యూహం ఉండాలని డీజీపీ అంజనీకుమార్ సూచించారు. డిజిటలైజేషన్, సాంకేతిక పురోగతి కారణంగా సాంప్రదాయ నేరాలు తగ్గి సైబర్ నేరాలు పెరిగాయన్నారు. సైబర్ నేరాల అదుపులో అధికారుల పాత్రపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీఎస్‌సీఎస్‌బీ) డైరెక్టర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో శనివారం నిర్వహించిన వర్క్ షాప్‌లో డీజీపీ మాట్లాడారు. టీఎస్‌సీఎస్‌బీకి డిప్యూట్ చేసిన కొత్త సిబ్బంది అందరూ తప్పనిసరిగా శిక్షణ పొందాలని సూచించారు. తమ పరిశోధన నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ చేసుకోవాలని ఇందుకు టీఎస్‌సీఎస్‌బీ మద్దతుగా ఉంటుందని తెలిపారు.

సైబర్ నేరస్తులపై టీఎస్‌సీఎస్‌బీ పర్యవేక్షణ

సైబర్ నేరాల పోకడలు, అరెస్టులు పీటీ వారెంట్ల అమలుపై డీజీపీ సమీక్షించారు. దేశవ్యాప్తంగా సైబర్ క్రైమ్ కేసుల్లో అరెస్టయిన వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని టీఎస్‌సీఎస్‌బీ పర్యవేక్షిస్తుందన్నారు. ఇతర ప్రాంతాల్లో సైబర్ నేరగాళ్ల సమాచారాన్ని తెలంగాణలోని అన్ని యూనిట్లతో టీఎస్‌సీఎస్‌బీ పంచుకుంటుందన్నారు. సైబర్ నేరస్తులను అదుపు చేసేందుకు పీటీ(ప్రిజనర్ ట్రాన్సిట్) వారెంట్ వినియోగించడంలోనూ బ్యూరో సమన్వయం చేస్తుందన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయంగా పనిచేస్తుండగా, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, సిద్దిపేట, రామగుండం, ఖమ్మంలో సైబర్ క్రైమ్, జిల్లా సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెల్‌లు ఏర్పాటు చేసినట్టు డీజీపీ అంజనీకుమార్ తెలిపారు. రిపోర్టింగ్, రిజిస్టర్, ఇన్వెస్టిగేషన్, పర్యవేక్షణ, కేసుల ప్రాసిక్యూషన్, రిఫండ్ ప్రక్రియలో అన్ని యూనిట్లు టీఎస్‌సీఎస్‌బీతో సమన్వయం చేసుకుని పనిచేయాలని డీజీపీ సూచించారు.

కొత్త సవాళ్లను పరిశీలించాలి

క్రిప్టో, ఇంటర్నెట్ సంబంధిత సమస్యలు, వీఓఐపీ వంటి కొత్త సవాళ్లను పరిశీలించాలని డీజీపీ అంజనీ కుమార్ అధికారులను కోరారు. టీఎస్‌సీఎస్‌బీ ప్రాధాన్యత, పనితీరు, వివిధ యూనిట్ల మధ్య సమన్వయం తదితర అంశాలను టీఎస్‌సీఎస్‌బీ డైరెక్టర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర వివరించారు. వర్క్‌షాప్‌లో మల్టీ జోన్–2 ఐజీ షానవాజ్ ఖాసీం, మల్టీ జోన్–1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ వైఎస్సార్ మానస పుత్రిక



రైతే రాజైతే పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని, జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న దిగ్విజయ్ సింగ్. చిత్రంలో రఘువీరారెడ్డి, కేవీపీ, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, పాలగుమ్మి సాయినాథ్, భట్టి విక్రమార్క, రేవంత్‌రెడ్డి

- ఆయన ఉంటే ప్రస్తుత విపత్కర పరిస్థితులపై పోరాడేవారు
- రైతే రాజైతే పుస్తకావిష్కరణ సభలో కాంగ్రెస్ నేత దిగ్విజయ్‌సింగ్
- వైఎస్సార్ వంటి గొప్ప నాయకులను ఈ తరంలో చూడలేం: రేవంత్‌రెడ్డి
- ఆయన తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు: భట్టి

సాక్షి, హైదరాబాద్: రైతులకు ఉచిత విద్యుత్ పథకం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మానస పుత్రిక అని.. దేశం ఆయన లేని లోటును ఎదుర్కొంటోందని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు దిగ్విజయ్‌సింగ్ పేర్కొన్నారు. వైఎస్సార్ ఉండి ఉంటే ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితులపై పోరాడేవారని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో కాంగ్రెస్ నాయకులు కేవీపీ రామచంద్రరావు, రఘువీరారెడ్డి రూపొందించిన 'రైతే రాజైతే.. వ్యవసాయం పండుగే' పుస్తకావిష్కరణ సభ జరిగింది. దిగ్విజయ్ ఆ పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. వైఎస్సార్‌తో తనకు విడదీయరాని అనుబంధం ఉందని.. వైఎస్ నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని దిగ్విజయ్ పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడంతోపాటు 40లక్షల ఎకరాలకు సాగునీరందించే జలయజ్ఞంకు శ్రీకారం చుట్టారని చెప్పారు.

వైఎస్ సంక్షేమ పాలనను అమలు చేస్తాం: రేవంత్

రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి.. వైఎస్ సంక్షేమ పాలనను అమలు చేస్తామని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చెప్పారు. నాడు వైఎస్ వేసిన పునాదులే కాంగ్రెస్‌ను నడిపిస్తున్నాయన్నారు. మహా నేత వైఎస్సార్ తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. కార్యకర్తలతో ప్రేమను ఎలా పెంచుకోవాలో వైఎస్సార్ దగ్గర నేర్చుకున్నానని చెప్పారు.

వైఎస్ పాలన చిరస్మరణీయం: రఘువీరా

రాజుల కాలంలో శ్రీకృష్ణదేవరాయుల పాలన, ప్రజాస్వామ్యంలో వైఎస్ పాలన చిరస్మరణీయమని మాజీ మంత్రి రఘువీరారెడ్డి వ్యాఖ్యానించారు. రైతును రాజును చేయడం కోసం తపించారని చెప్పారు.

- జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ పాలనలో ఆర్థిక, వ్యవసాయ విధానాలు అందరికీ ఆదర్శమన్నారు. సుదీర్ఘ కాలం పోరాడి సీఎం అయిన వ్యక్తి కాబట్టి అందరి అభిప్రాయాలను గౌరవించేవారని చెప్పారు.
- వైఎస్‌తో విపక్షాలు విభేదించినా గౌరవించేవారని సీపీఐ నేత నారాయణ గుర్తు చేశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రజల మంచి కోసం వైఎస్సార్ ముందడుగు వేసేవారని సీనియర్ పాత్రికేయుడు సాయినాథ్ పేర్కొన్నారు.

గాంధీభవన్‌లో వైఎస్సార్‌కు ఘన నివాళి

దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా శనివారం గాంధీభవన్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డి, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వైఎస్ రైతు పక్షపాతి అని, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన చేసిన సంక్షేమ పంతకం చెరిగిపోనిదని ఈ సందర్భంగా సీఎల్పీ నేత భట్టి పేర్కొన్నారు. కాగా.. హైదరాబాద్‌లోని పంజాగుట్ట సర్కిల్, సిటీ సెంటర్ చౌరస్తా, పలు ఇతర ప్రాంతాల్లోని వైఎస్ విగ్రహాలకు కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ఆర్టీసీ ఉద్యోగులకు మరో 5శాతం డీఏ

- తాజా పెంపుతో 77.8శాతానికి చేరిన కరువు భత్యం
- డీఏల బకాయి సొమ్ము చెల్లింపుపై లేని స్పష్టత

సాక్షి, హైదరాబాద్: ఆర్టీసీ తమ ఉద్యోగులకు మరో విడత కరువు భత్యాన్ని (డీఏ) ప్రకటించింది. ఈసారి డీఏను 5 శాతం పెంచింది. దీనితో ప్రస్తుతమున్న 72.8 శాతం నుంచి 77.8 శాతానికి డీఏ పెరిగిందని.. సెప్టెంబర్ వేతనం నుంచే దీనిని చెల్లిస్తామని అధికారులు తెలిపారు. 2019 జూలై నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏలను ఇటీవల వరుసగా ప్రకటిస్తూ రాగా.. ప్రస్తుతం 2023 జూలై డీఏ ఒక్కటి మాత్రమే పెండింగులో ఉన్నట్టయింది. ఆర్టీసీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ ఇప్పటివరకు సంస్థ 8 డీఏలను మంజూరు చేసిందని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు కష్టపడి పనిచేస్తున్నారని, బకాయిలను త్వరలోనే ఇవ్వడానికి యాజమాన్యం ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు.

బకాయిల ప్రస్తావన లేదు: పెండింగ్ డీఏల అమలును ప్రకటిస్తూ వస్తున్న ఆర్టీసీ.. వాటికి సంబంధించిన బకాయిలు (ఇప్పటివరకు చెల్లించాల్సిన మొత్తాన్ని) మాత్రం ఇవ్వటం లేదు. కేవలం అమల్లోకి తెచ్చిన నెల నుంచే లెక్కిస్తూ చెల్లిస్తోంది. ఇలా ఇప్పటివరకు సుమారు 168 నెలల బకాయిలు ఉన్నాయని, ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఓ విడత డీఏ బకాయిని ప్రకటించేలోపు పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు దాని లబ్ధి కలగటం లేదని.. అలాంటి వారికి లబ్ధి కలగాలంటే బకాయిలు చెల్లించాల్సిందేనని స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికైనా డీఏలను చెల్లించడాన్ని స్వాగతిస్తున్నామని.. అయితే బకాయిల సొమ్ము కూడా అందితేనే అందరు ఉద్యోగులకు న్యాయం జరిగినట్టు అవుతుందని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీఎస్‌రావు పేర్కొన్నారు.

బ్యాగ్‌ల అడుగు భాగంలో దాచి..

▶ మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌కు శుక్రవారం చేరుకున్నాడు. అతడు హైదరాబాద్ నుంచి తిరిగి ఢిల్లీకి వెళ్లాల్సి ఉండగా, పక్కా సమాచారం మేరకు అధికారులు అతడి లగేజీని తనిఖీ చేశారు. సూట్‌కేస్, నాలుగు మహిళా హ్యాండ్ బ్యాగ్‌ల అడుగు భాగంలో దాచి ఉంచిన కొకైన్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అందులో మొత్తం ఐదు కిలోల కొకైన్ ఉన్నట్టు గుర్తించారు. ఆ ప్రయాణికుడిపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఆ ప్రయాణికుడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ డ్రగ్ సిండికేట్‌లోని మరికొందరు ముఠా సభ్యులను గుర్తించేందుకు దర్యాప్తు ముమ్మరం చేసినట్టు డీఆర్ఐ అధికారులు తెలిపారు.



కొకైన్ తీసుకొచ్చిన హ్యాండ్ బ్యాగులు

రూ.500 కోసం బాలుడి హత్య

- ఈ నెల 22న అనుమానాస్పద మృతిగా కేసు నమోదు
- పది రోజుల తర్వాత విచారణలో బయటపడిన వాస్తవం
- నిందితుడు రిమాండ్‌కు తరలింపు

మహబూబ్‌నగర్ క్రైం: కేవలం ఐదే ఐదు వందల రూపాయల కోసం ఓ బాలుడిని హత్య చేసిన దారుణ ఘటన మహబూబ్‌నగర్‌లో వెలుగుచూసింది. టూటౌన్ సీఐ ప్రవీణ్‌కుమార్ చెప్పిన వివరాల మేరకు.. న్యూటౌన్‌లోని ఓ హోటల్లో వెయిటర్‌గా పని చేస్తున్న ఫరూఖ్‌నగర్‌కు చెందిన మహ్మద్ సిద్దిక్ ఉల్లాఖాన్ ఆగస్టు 20న స్థానికంగా పండ్లు విక్రయించే సయ్యద్ ఖదీర్ వద్ద సెల్‌ఫోన్ విక్రయించి రూ.2వేలు తీసుకున్నాడు. మరుసటిరోజు మళ్లీ ఖదీర్ వద్దకెళ్లి మరో రూ.200 ఇవ్వాలని అడిగాడు. సెల్‌ఫోన్ చార్జర్ ఇస్తే..డబ్బులు ఇస్తానని ఖదీర్ చెప్పాడు. సరిగ్గా అదే సమయంలో అక్కడికి వచ్చిన షహరియార్(16).. తాను గతంలో ఇచ్చిన రూ.500 తిరిగి ఇవ్వాలని మహ్మద్ సిద్దిక్ ఉల్లాఖాన్‌ను అడిగాడు. తాను హోటల్‌లో పనికి వెళ్లడం లేదని, తన దగ్గర ప్రస్తుతం డబ్బులు లేవని తర్వాత ఇస్తానని చెప్పాడు.

జేబులో నుంచి రూ.300 తీసుకున్నాడని..

కాగా, షహరియార్‌కు ఫోన్ ఇచ్చి పాషాబ్‌గుట్టలో ఉండే తన రూంకు పంపిస్తే ఫోన్‌కు సరిపడా చార్జర్ చెక్ చేసి ఇస్తానని ఖదీర్‌కు చెప్పాడు. ఈ క్రమంలో రూం వద్దకు వెళ్లిన షహరియార్ చార్జర్ తీసుకున్న తర్వాత ఉల్లాఖాన్ జేబులో ఉన్న రూ.300 తీసుకున్నాడు. నాకు రూ.500 ఇవ్వాలి కదా.. ఈ రూ.300మినహాయించుకో అని చెప్పాడు. అయితే నా జేబులో నుంచే డబ్బులు తీసుకుంటావా అని ఆగ్రహంతో ఊగిపోయిన ఉల్లాఖాన్ 'నిన్ను చంపితే రూ.500తో పాటు సెల్‌ఫోన్ మిగిలిపోతాయ'ని అంటూ షహరియార్ గొంతు నులిమి హత్య చేసి పరారయ్యాడు. పదిరోజుల కిందట అనుమానాస్పద కేసుగా నమోదు చేసిన పోలీసులు శనివారం నిందితుడు మహ్మద్ సిద్దిక్ ఉల్లాఖాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో హత్యచేసినట్లు తేలడంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న సీఐ ప్రవీణ్‌కుమార్

మిషన్ సూర్య సక్సెస్

- ఐదోసారి గ్రహాంతర ప్రయోగం విజయవంతం
- నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశించిన ఆదిత్య–ఎల్1

సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సూర్యుడిపై పరిశోధనలు చేయాలనే కల నెరవేరింది. సూర్యయాన్‌-1 పేరుతో చేసిన ఆదిత్య -ఎల్1 ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించి ఇస్రో మంచి జోష్‌ మీదుంది. నిన్న చంద్రయాన్‌-3, నేడు సూర్యయాన్‌ ప్రయోగంతో వరుసగా రెండు గ్రహాంతర ప్రయోగాలను విజయవంతం చేసి చరిత్రాత్మక విజయాలను సొంతం చేసుకుంది. ఈ ప్రయోగంతోనే చంద్రయాన్‌-4, శుక్రుడిపై ప్రయోగానికి బీజం పడింది. ప్రపంచంలో నాసా ఇప్పటికే సూర్యుడిపై అధ్యయనం చేయడానికి ప్రయోగాలను చేసింది. ఆ తరువాత మొదటిసారి సూర్యుడిపై పరిశోధనలకు శ్రీకారం చుట్టింది. సూర్యుడు అగ్నిగోళం కదా! అక్కడికి ఉపగ్రహాన్ని పంపిస్తే కాలిపోదా! అనే సందేహం చాలామందిలో ఉంది. అందుకే భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని సూర్యునికి దగ్గరగా ఉన్న లాంగ్రేజియన్


ప్రయోగాన్ని వీక్షించేందుకు వచ్చిన జనం

బిందువు 1 వద్ద ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టి అధ్యయనం చేయనున్నారు. సౌర తుఫాన్‌ సమయంలో వెలువడే రేణువుల వల్ల భూమిపై సమాచార వ్యవస్థకు అవరోధాలు ఏర్పడుతున్నాయని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. దీంతోపాటు కాంతిమండలం (ఫొటోస్పియర్‌), వర్ణ మండలం (క్రోమోస్పియర్‌)లపై అధ్యయనం చేసి సమాచారాన్ని సేకరించాలని ఈ ప్రయోగాన్ని నిర్వహించేందుకు పూనుకున్నారు. సూర్యుడి వెలుపలి వలయాన్ని కరోనా అంటారు. సూర్యగోళానికి వేల కిలోమీటర్ల దూరం వరకు ఇది విస్తరించి ఉంటుంది. కరోనాలో వేడి పెరిగిపోతుండడానికి కారణం శాస్త్రవేత్తలకు అంతు చిక్కడం లేదు. ఈ అంశంపై ఆదిత్య–ఎల్1 దృష్టి సారించి పరిశోధనలు చేయనుంది. చంద్రుడు, అంగారకుడిపై చేసిన పరిశోధనలు మొదటి ప్రయత్నంలోనే విజయవంతం కావడంతో సూర్యుడిపై కూడా పరిశోధనలు కూడా మొదటి ప్రయత్నంలోనే చేసేందుకు శాస్త్రవేత్తలు సిద్ధమై ప్రయోగంలో మొదటి ఘట్టాన్ని విజయవంతంగా పూర్తి చేసి అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానంలో ప్రపంచంలో భారత్‌కు తిరుగులేదని మరోమారు నిరూపించారు.

తిరుపతి జిల్లాలోని సతీష్‌ ధవన్‌ అంతరిక్ష ప్రయోగం కేంద్రంలోని రెండో ప్రయోగవేదిక నుంచి సూర్యయాన్‌-1 పేరుతో పీఎస్‌ఎల్‌వీ సీ57 రాకెట్‌ ద్వారా 1,480 కిలోలు ఆదిత్య -ఎల్1 ప్రయోగాన్ని నిర్వహించి ఇస్రో చరిత్రలోచరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టారు. మొన్న చంద్రయాన్‌-3 సక్సెస్‌ జోష్‌లో ఉన్న ఇస్రో శాస్త్రవేత్తలు సూర్యుడిపై అధ్యయనం కోసం ఆదిత్య-ఎల్1 ప్రయోగాన్ని కూడా విజయవంతంగా నిర్వహించి ప్రపంచంలో అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానంలో తిరుగులేని దేశంగా మరోమారు నిలిపారు. సూర్యుడి మీద అధ్యయనం చేసే ప్రయోగం కావడం, కక్ష్య దూరం కొత్తగా ఉండడంతో మిషన్‌ కంట్రోల్‌రూంలో నిశ్శబ్ద వాతావరణం ఆవరించింది. శుక్రవారం మధ్యాహ్నం 12.10 గంటలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్‌ 23.40 గంటలపాటు కొనసాగింది. కౌంట్‌డౌన్‌ ముగిసే సమయం దగ్గర పడింది. కౌంట్‌డౌన్‌ సమయంలో జీరో పడడమే తరువాయి.. తూర్పువైపున నిప్పులు చెరుగుతున్న భగభగ మండే ఎండను, మబ్బులను చీల్చుకుంటూ ఎరుపు, నారింజ రంగు మంటలను చిమ్ముతూ పీఎస్‌ఎల్‌వీ సీ57 ఉపగ్రహ వాహకనౌక ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని మోసుకుని నింగివైపునకు దూసుకెళ్లింది. వెంటనే మిషన్‌ కంట్రోల్‌రూంలోని శాస్త్రవేత్తలు టెన్షన్‌గా కంప్యూటర్లను ఆపరేట్‌ చేస్తూ కంటి మీద రెప్ప వాల్చకుండా రాకెట్‌ గమనాన్ని పరిశీలించారు. నాలుగు దశలతో కూడిన ప్రయోగాన్ని 01.03.31 గంటల వ్యవధిలో పూర్తి చేశారు. 1,480 కిలోల ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని గంటా మూడు నిమిషాల వ్యవధిలో భూమికి దగ్గరగా (పెరిజీ)235 కిలోమీటర్లు, భూమికి దూరంగా (అపోజీ) 19,500 కిలోమీటర్లు ఎత్తులో ఎసిన్‌ట్రిక్‌ ఎర్త్‌ బౌండ్‌ అర్బిట్‌(అత్యంత విపరీతమైన కక్ష్య)లోకి విజయవంతంగా ప్రవేశపెట్టారు. ఈ ఉపగ్రహం 125 రోజులకు లాంగ్రేజియన్‌ బిందువు వద్ద ప్రవేశపెట్టి, 12 రోజుల తర్వాత సూర్యుడు సమీపంలోని లాంగ్రేజియన్‌ బిందువు-1 వద్ద అధ్యయనం చేసి సూర్యునిపై రహస్యాలను భూమికి చేర్చుతుంది. అంతరిక్ష ప్రయోగాల్లో ఇస్రో 90వ సారి ప్రయోగాన్ని కూడా విజయవంతంగా నిర్వహించి మరో గొప్ప విజయాన్ని నమోదు చేసుకున్నారు. గ్రహాంతర ప్రయోగాల్లో ఆదిత్య ఎల్1 మిషన్‌ ఐదో ప్రయోగాన్ని విజయవంతం గా నిర్వహించారు.



చూసేదేమిటి? చేసేదేమిటి?

సౌర కుటుంబం మొత్తానికి తన వెలుగుల ద్వారా శక్తిని అందించే సూర్యుడిపై అధ్యయనానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) వదిలిన బాణం ఆదిత్య-ఎల్1 లక్ష్యం వైపు దూసుకెళుతోంది. సుమారు 4 నెలల ప్రయాణం, 15 లక్షల కిలోమీటర్ల దూరాన్ని అధిగమించి ఈ అబ్జర్వేటరీ (వేధశాల) భూమి, సూర్యుడు ఆకర్షణ శక్తి రెండూ లేని లగ్రాంజ్‌ పాయింట్‌ వద్దకు చేరుకోనుంది. ఆదిత్య-ఎల్1లో ఏ పరికరాలున్నాయి? వాటితో చేసే ప్రయోగాలేమిటి? పరిశీలనలేమిటి? ప్రయోజనాలేమిటి? స్థూలంగా....

ఆదిత్య-ఎల్1లో మొత్తం 7శాస్త్రీయ పరికరాలు ఉంటాయి. వీటిల్లో నాలుగు సూర్యుడిని పరిశీలించేందుకు ఉపయోగిస్తే.. మిగిలిన మూడు లగ్రాంజ్‌ పాయింట్‌ దగ్గరే వేర్వేరు ప్రయోగాలు చేస్తాయి. ఒక్కో పరికరం.. దాని ప్రాశస్త్యం, చేసే పని గురించి తెలుసుకుందాం...

■ **విజిబుల్‌ ఎమిషన్‌ లైన్‌ కరోనాగ్రఫ్‌ (వీఈఎల్‌సీ):** సూర్యుడు ఓ మహా వాయుగోళం. హైడ్రోజన్‌ అణువులు ఒకదాంట్లో ఒకటి కలిసిపోతూ (కేంద్రక సంలీన ప్రక్రియ) అపారమైన శక్తిని విడుదల చేస్తుండే ప్రాంతం. కంటికి కనిపించే సూర్యుడి భాగాన్ని ఫొటోస్పియర్‌గా పిలుస్తారు. దీని దిగువన ఉన్న ఇంకో పొరను క్రోమోస్పియర్‌ అని.. దీని దిగువన ఉన్న మరో పొరను కరోనా అని పిలుస్తారు. వీఈఎల్‌సీ అనేది ఈ కరోనా పొర ఛాయాచిత్రాలను తీస్తుంది. అలాగే వేర్వేరు కాంతుల్లో (పరారుణ, అతినీల లోహిత, ఎక్స్‌-రే) కరోనాను పరిశీలిస్తుంది కూడా. బెంగళూరులోని ఇండియన్‌ ఇన్‌స్టిట్యూట్‌ ఆఫ్‌ ఆస్ట్రోఫిజిక్స్‌, ఇస్రోలు కలిసి తయారు చేసిన ఈ పరికరం కరోనా నుంచి వెలువడే శక్తిమంతమైన కణాల ప్రవాహం (కరోనల్‌ మాస్‌ ఎజెక్షన్‌)పై ఓ కన్నేస్తుంది. కరోనల్‌ మాస్‌ ఎజెక్షన్‌తో వెలువడే శక్తిమంతమైన ఫొటాన్లు భూ వాతావరణంపై ప్రభావం చూపగలవని అంచనా.

■ **సోలార్‌ అల్ట్రావయొలెట్‌ ఇమేజింగ్‌ టెలిస్కోప్‌(ఎస్‌యూఐటీ):** వీఈఎల్‌సీ కరోనా అధ్యయనానికి ఉపయోగిస్తుంటే ఈ ఎస్‌యూఐటీని ఫొటో స్పియర్‌, క్రోమోస్పియర్ల ఛాయాచిత్రాలు తీసేందుకు ఉపయోగిస్తారు. అది కూడా అతినీలలోహిత కాంతి మాధ్యమం ద్వారా. అలాగే ఈ ప్రాంతంలో సూర్యుడి ఇర్రేడియన్స్‌ (నిర్దిష్ట ప్రాంతంలో పడే రేడియోధార్మిక శక్తి మోతాదు)ను కూడా కొలుస్తారు. ఇస్రో సహకారంతో పుణేలోని ఇంటర్‌ యూనివర్శిటీ సెంటర్‌ ఫర్‌ అస్ట్రానమీ అండ్‌ ఆస్ట్రోఫిజిక్స్‌ నిర్మించింది ఈ పరికరాన్ని.

మన ఆదిత్యుడి కథ కమామిషు...

- సౌర కుటుంబంలోనే అతిపెద్ద ఖగోళ వస్తువు. నక్షత్రం అయిన సూర్యుడి వయసు సుమారు 460 కోట్ల సంవత్సరాలు
- భూమి వ్యాసార్థం కంటే దాదాపు 864,938 రెట్లు ఎక్కువ వ్యాసార్థం సూర్యుడిది. కొంచెం అటు ఇటుగా 13.9 లక్షల కిలోమీటర్లు!!
- అతి భారీ వాయుగోళమైన సూర్యుడిలో 75 శాతం హైడ్రోజన్‌ కాగా.. మిగిలిన 25 శాతం హీలియం. లేశ మాత్రంగా కొన్ని ఇతర అణువులు కూడా ఉంటాయి.
- కేంద్రక సంలీన ప్రక్రియ ద్వారా సూర్యుడిపై హైడ్రోజన్‌ కాస్తా హీలియంగా మారుతూంటుంది.
- సూర్యుడిపై ఉష్ణోగ్రత అన్నిచోట్ల ఒకేలా ఉండదు. కంటికి కనిపించే సూర్యుడి ఉపరితలం (ఫొటోస్పియర్‌) ఉష్ణోగ్రత సుమారు 5,500 డిగ్రీ సెల్సియస్‌. ఈ ఫొటోస్పియర్‌కు దిగువన క్రోమోస్పియర్‌ ఉంటే.. దాని దిగువన ఉండే కరోనా ప్రాంతంలో ఉష్ణోగ్రత 10 నుంచి 30 లక్షల డిగ్రీల సెల్సియస్‌. కరోనా కంటే లోతైన ప్రాంతం లేదా సూర్యుడి మధ్యభాగంలో వేడి కోటి యాభై లక్షల డిగ్రీల సెల్సియస్‌ అని అంచనా.
- సముద్రానికి ఆటుపోట్ల మాదిరిగా సూర్యుడిపై జరిగే కార్యకలాపాల్లో కూడా ఒక క్రమపద్ధతి ఉంటుంది. పదకొండేళ్లకు ఒకసారి ఆ కార్యకలాపాల్లో హెచ్చుతగ్గులు ఉంటాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. 2019 డిసెంబరులో సూర్యుడు 25వ సోలార్‌ సైకిల్‌లోకి ప్రవేశించినట్లు శాస్త్రవేత్తలు ప్రకటించారు.



■ **సోలార్‌ లో ఎనర్జీ ఎక్స్‌-రే స్పెక్ట్రోమీటర్‌ (సోలెక్స్‌):** హై ఎనర్జీ ఎల్‌-1 ఆర్బిటింగ్‌ ఎక్స్‌-రే స్పెక్ట్రోమీటర్‌ (హీలియోస్‌) సూర్యుడి నుంచి వెలువడే ఎక్స్‌-రే కిరణాల పరిశీలనకు ఈ రెండు పరికరాలను ఉపయోగిస్తారు. కాకపోతే సోలెక్స్‌ అనేది కరోనా నుంచి వెలువడే ఎక్స్‌-రే కిరణాల్లో తక్కువ శక్తి కలిగిన వాటి ధర్మాలు, మార్పులను అధ్యయనం చేస్తే హీలియోస్‌ ఎక్కువ శక్తిగల వాటిపై దృష్టి పెడుతుంది. ఈ రెండు పరికరాలను బెంగళూరులోని యు.ఆర్‌.రావు శాటిలైట్‌ సెంటర్‌ అభివృద్ధి చేసింది.

■ **ఆదిత్య సోలార్‌ విండ్‌ పార్టికల్‌ ఎక్స్‌పెరిమెంట్‌ (ఎస్‌పెక్స్‌):** పేరులో ఉన్నట్లే ఇది సౌరగాలుల్లోని కణాలపై ప్రయోగాలు చేస్తుంది. ఈ కణాల వేగం, సాంద్రత, ఉష్ణోగ్రతల వంటివి గుర్తిస్తుంది. తద్వారా ఈ గాలులు ఎక్కడ పుడుతున్నాయి? ఎలా వేగం పుంజుకుంటున్నాయన్నది తెలుస్తుంది. అహ్మదాబాద్‌లోని ఫిజికల్‌ రీసెర్చ్‌ లాబొరేటరీ దీన్ని అభివృద్ధి చేసింది.

■ **ప్లాస్మా అనలైజర్‌ ప్యాకేజ్‌ ఫర్‌ ఆదిత్య (పాపా):** సూర్యుడి కరోనా పొర వెలువరించే ప్లాస్మా ధర్మాలను, సౌర గాలుల్లో ఏమేం ఉంటాయి? ఉష్ణోగ్రత, సాంద్రతలను గుర్తిస్తుంది. తిరువనంతపురంలోని విక్రం సారాభాయ్‌ స్పేస్‌ సెంటర్‌లోని స్పేస్‌ ఫిజిక్స్‌ లాబొరేటరీ తయారు చేసింది.

■ **అడ్వాన్స్‌డ్‌ ట్రై ఆక్సియల్‌ హై రెజల్యూషన్‌ మాగ్నెటోమీటర్‌:** ఆదిత్య ఎల్‌-1 సూర్యుడిని పరిశీలించే ప్రాంతంలో గ్రహాంతర అయస్కాంత క్షేత్రాలను లెక్కగట్టేందుకు ఉపయోగిస్తున్నారు. ఈ అయస్కాంత క్షేత్రాలకు సౌర గాలులు, కరోనా తాలూకు ప్లాస్మాల మధ్య సంబంధాలను గమనిస్తుంది. బెంగళూరులోని లాబొరేటరీ ఫర్‌ ఎలక్ట్రో ఆప్టిక్స్‌ సిస్టమ్‌ అభివృద్ధి చేసింది పరికరాన్ని.

\- నేషనల్‌ డెస్క్‌, సాక్షి

క్లుప్తంగా...

8న ప్రధాని మోదీతో బైడెన్‌ భేటీ

వాషింగ్టన్‌: జీ20 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా భారత్‌ రానున్న అధ్యక్షుడు బైడెన్‌ ఈ నెల 8వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమవుతారని వైట్‌ హౌస్‌ తెలిపింది. భారత్‌ అధ్యక్షతన ఈ నెల 9, 10వ తేదీల్లో జీ20 సదస్సు జరగనున్న విషయం తెలిసిందే. 'జీ20 సదస్సులో పాల్గొనేందుకు సెప్టెంబర్‌ 7వ తేదీన అధ్యక్షుడు బైడెన్‌ ఢిల్లీకి చేరుకుంటారు. 8వ ప్రధాని మోదీతో ఆయన సమావేశమవుతారు' అంటూ వైట్‌ హౌస్‌ శుక్రవారం రాత్రి బైడెన్‌ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌లో వివరించింది. 9, 10వ తేదీల్లో జరిగే జీ20 శిఖరాగ్ర భేటీల్లో ఆయన పాల్గొంటారు. ఇతర జీ20 భాగస్వామ్య దేశాల నేతలతో ఆయన క్లీన్‌ ఎనర్జీ ట్రాన్సిషన్‌, వాతావరణ మార్పులను నిలువరించడం వంటి అంతర్జాతీయ అంశాల్లో ఉమ్మడి ప్రయత్నాలపై చర్చిస్తారని వైట్‌ హౌస్‌ తెలిపింది. 10న వియత్నాంకు బయలుదేరి వెళతారని పేర్కొంది.

డిగ్రీ సర్టిఫికెట్లపై ఆధార్‌ నంబర్లొద్దు

న్యూఢిల్లీ: విద్యార్థుల డిగ్రీ సర్టిఫికెట్లు, ప్రొవిజనల్‌ సర్టిఫికెట్లపై ఆధార్‌ నంబర్లను ముద్రించరాదని యూనివర్సిటీ గ్రాంట్స్‌ కమిషన్‌(యూజీసీ) విశ్వవిద్యాయాలను ఆదేశించింది. ఉద్యోగ నియామకాలు, ప్రవేశాల సమయంలో వెరిఫికేషన్‌కు ఉపయోగపడేలా యూనివర్సిటీలు ఇచ్చే డిగ్రీలు, ప్రొవిజనల్‌ సర్టిఫికెట్లపై ఆధార్‌ నంబర్లను ప్రచురించే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలిస్తున్నాయని వస్తున్న వార్తలపై యూజీసీ ఈ మేరకు స్పందించింది. 'నిబంధనల ప్రకారం, ఆధార్‌ నంబర్‌ను కలిగి ఉన్న ఏ సంస్థ కూడా ఆ నంబర్‌ను పూర్తిగా బహిర్గత పరచరాదు. ఇటువంటివి వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించవచ్చు' అని యూజీసీ పేర్కొంది.

ఈడీ కస్టడీకి జెట్‌ ఎయిర్‌వేస్‌ ఫౌండర్‌ నరేష్‌ గోయల్‌

న్యూఢిల్లీ: కెనరా బ్యాంకును మోసం చేసిన కేసులో శుక్రవారం రాత్రి అరెస్టయిన జెట్‌ ఎయిర్‌వేస్‌ వ్యవస్థాపకుడు నరేష్‌ గోయల్‌ను.. మనీ లాండరింగ్‌ కేసులను విచారించేందుకు ఏర్పాటైన ముంబైలోని ప్రత్యేక కోర్టు సెప్టెంబర్‌ 11 వరకు ఎన్‌ఫోర్స్‌మెంట్‌ డైరెక్టరేట్‌ (ఈడీ) కస్టడీకి పంపుతూ శనివారం ఆదేశించింది. కెనరా బ్యాంక్‌ ఫిర్యాదు మేరకు జెట్‌ ఎయిర్‌వేస్‌ చైర్మన్‌ నరేష్‌ గోయల్‌, భార్య అనితపై సీబీఐ మే 3న ఎఫ్‌ఐఆర్‌ నమోదు చేసింది. జెట్‌ ఎయిర్‌వేస్‌కు రూ.848.86 కోట్ల రుణ పరిమితులు, రుణాలు మంజూరు చేశామని.. అందులో రూ.538.62 కోట్లు బకాయిలున్నాయన్న కెనరా బ్యాంకు ఫిర్యాదుపై కేసు నమోదైంది.

కుబేరుల కోసమే కేంద్రం: రాహుల్‌

- మోదీ సర్కారుపై విసుర్లు
- తెలంగాణలో గెలిచేది కాంగ్రెసే



రాయ్‌పూర్‌: మోదీ సర్కారు కేవలం అదానీ వంటి ఇద్దరు ముగ్గురు కుబేరుల కోసమే పనిచేస్తోందని కాంగ్రెస్‌ సీనియర్‌ నేత రాహుల్‌ గాంధీ ఎద్దేవా చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అదానీ సర్కారుగా మారిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్‌ పాలిత రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు మాత్రం ఎప్పటికీ పేదల కోసమే పని చేస్తాయని హామీ ఇచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని నవరాయపూర్‌ మేళా స్థల్‌ లో శనివారం జరిగిన రాజీవ్‌ యువ మితాన్‌ క్లబ్‌ సదస్సులో ఆయన మాట్లాడారు. తెలంగాణ, మధ్యప్రదేశ్‌ రాష్ట్రాల్లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కాంగ్రెస్‌ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. వాటితో పాటు ఇప్పటికే కాంగ్రెస్‌ పాలల్లో ఉన్న కర్ణాటక హిమాచల్‌ ప్రదేశ్‌ రాజస్తాన్‌ ఛత్తీస్‌గఢ్‌ వంటి అన్ని రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలు అదానీ వంటి కుబేరుల కోసం కాకుండా పేదల కోసం మాత్రమే పనిచేస్తాయని పునరుద్ఘాటించారు.

ద్వేషంతో ప్రగతి అసాధ్యం

హింస ద్వేషాలతో దేశం ఎన్నటికీ ప్రగతి సాధించలేదని రాహుల్‌ అన్నారు. ప్రేమ సహనంతో అందరిని కలుపుకొని పోయినప్పుడు మాత్రమే దేశం ముందుకు సాగుతుందని అభిప్రాయపడ్డారు. ఆదివాసీలు అడవుల్లోంచి బయటికి వచ్చి పలు రంగాల్లో వారి కలలను నిజం చేసుకోవడం బీజేపీకి ఏమాత్రం ఇష్టం లేదని ఆరోపించారు. అందుకే వారిని ఆదివాసీలు అని కాకుండా వనవాసీలు అని పిలుస్తుందని విమర్శించారు. అదానీ అక్రమాలపై విచారణకు మోదీ ఎందుకు ఇష్టపడటం లేదో దేశ ప్రజలకు చెప్పి తీరాలని డిమాండ్‌ చేశారు. మోదీ పాలనలో ఎక్కడపడితే అక్కడ పుట్టుకొచ్చిన విద్వేషపు బజారులలో ప్రేమ దుకాణాలను తెరవడమే కాంగ్రెస్‌ పార్టీ లక్ష్యమని రాహుల్‌ అన్నారు.

'ఇండియా' కమిటీల్లో నియామకాలు

న్యూఢిల్లీ: ప్రతిపక్ష ఇండియా కూటమిలోని వివిధ కమిటీలకు మరికొన్ని నియామకాలు చేపట్టారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలకు కూటమిని సన్నద్ధం చేసే క్రమంలో శుక్రవారం ప్రకటించిన సమన్వయ, ఎన్నికల వ్యూహ కమిటీలోకి వివిధ పార్టీలకు చెందిన 14 మంది సభ్యులను తీసుకున్నారు. తాజాగా, ప్రచార కమిటీలోకి కాంగ్రెస్‌ నేత గుర్దీప్‌ సింగ్‌ సప్పాల్‌, జేడీయూ నేత సంజయ్‌ ఝా, శివసేనకు చెందిన అనిల్‌ దేశాయ్‌, ఆర్జేడీ సంజయ్‌ యాదవ్‌, ఎన్సీపీ నుంచి పీసీ చాకో, జేఎంఎం నేత చంపాయి సోరెన్‌, ఎస్పీకి చెందిన నందా కిరణ్మయ్‌, ఆప్‌ నేత సంజయ్‌ సింగ్‌, సీపీఎం నేత అరుణ్‌ కుమార్‌, సీపీఐఎంఎల్‌ నుంచి రవి రాయ్‌, వీసీకే నుంచి తిరుమావలన్‌, ఐయూఎంఎల్‌ నేత కేఎం కాదర్‌ మొయిదీన్‌, కేసీ-ఎం నేత జోస్‌ కె మణి, డీఎంకేకు చెందిన తిరుచి శివ, పీడీపీ నేత మెహబూబ్‌ బేగ్‌లను నియమించారు. టీఎంసీ నుంచి ప్రాతినిధ్యం కల్పించాల్సి ఉంది.



స్లీప్‌ మోడ్‌లోకి ప్రజ్ఞాన్‌..

శ్రీహరికోట: చంద్రయాన్‌-3 మిషన్‌లోని ప్రజ్ఞాన్‌ రోవర్‌ చంద్రుడి ఉపరితలంపై తన కార్యాచరణను పూర్తి చేసి స్లీప్‌ మోడ్‌లోకి వెళ్లిందని ఇస్రో శనివారం తెలిపింది. లూనార్‌ మిషన్‌లోని రోవర్‌ ప్రజ్ఞాన్‌, ల్యాండర్‌ విక్రమ్‌లు సక్రమంగా పనిచేస్తున్నాయని, చంద్రుడి ఉపరితలంపై రాత్రిళ్లు ఉండే అతిశీతల పరిస్థితులను తట్టుకుని ఉండేలా వాటిని స్లీప్‌ మోడ్‌లోకి పంపుతామని ఇస్రో చైర్మన్‌ సోమనాథ్‌ చెప్పారు. ల్యాండర్‌ చుట్టూ 100 మీటర్ల మేర రోవర్‌ ఇప్పటివరకు ప్రయాణించిందని చెప్పారు. అందులోని రిసీవర్‌ను ఆన్‌లోనే ఉంచి, పేలోడ్స్‌ను ఆఫ్‌ చేసి ఉంచుతామన్నారు. అందులోని డేటా బేస్‌ ల్యాండర్‌ ద్వారా ఇప్పటికే తమకు చేరిందన్నారు. ప్రస్తుతం వీటి బ్యాటరీ పూర్తి స్థాయిలో చార్జి అయి ఉన్నాయని, ఈ నెల 22వ తేదీన తిరిగి అక్కడ సూర్య కిరణాలు ప్రసరించిన తర్వాత వాటికి తిరిగి బాధ్యతలు అప్పగిస్తామన్నారు. చంద్రుడిపై భారత రాయబారిగా రిసీవర్‌ ఎప్పటికీ అక్కడే ఉంటుందని చెప్పారు.

బాలాసోర్‌ రైలు దుర్ఘటన.. ముగ్గురు అధికారులపై సీబీఐ చార్జిషీట్‌

న్యూఢిల్లీ: ఒడిశాలోని బాలాసోర్‌లో జూన్‌ 2వ తేదీన చోటుచేసుకున్న ఘోర రైలు ప్రమాద ఘటనకు సంబంధించి ముగ్గురు రైల్వే అధికారులపై సీబీఐ చార్జిషీటు వేసింది. హత్యతో సమానమైన నేరాభియోగాలతోపాటు సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకు యత్నించడం వంటి అభియోగాలను మోపింది. వీరిపై సెక్షన్‌ 34 రీడ్‌ విత్‌ 201, సెక్షన్‌ 304 పార్ట్‌ 2, సెక్షన్‌ 34 రీడ్‌ విత్‌ 201 కింద కేసులు నమోదు చేసింది. జూన్‌ 2న కోరమాండల్‌ ఎక్స్‌ప్రెస్‌ రైలు బాహానగా బజార్‌ స్టేషన్‌లో ఆగి ఉన్న గూడ్స్‌ను ఢీకొట్టింది. దాని బోగీలు కొన్ని పక్కనే ఉన్న పట్టాలపై పడి అప్పుడే అటుగా వస్తున్న హౌరా ఎక్స్‌ప్రెస్‌ను ఢీకొట్టాయి. ఈ ఘటనలో సుమారు 300 మంది ప్రాణాలు కోల్పోగా మరో 1,200 మంది ప్రయాణికులు గాయాలపాలయ్యారు. విచారణ చేపట్టిన సీబీఐ అధికారులు బాలాసోర్‌ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సీనియర్‌ సెక్షన్‌ ఇంజినీర్‌(సిగ్నల్స్‌) అరుణ్‌ కుమార్‌ మహంత, సీనియర్‌ సెక్షన్‌ ఇంజినీర్‌ అమిర్‌ ఖాన్‌, టెక్నీషియన్‌ పప్పు కుమార్‌లను జూలై 7నే అరెస్ట్‌ చేశారు. సిగ్నల్‌, టెలీకమ్యూనికేషన్‌ వ్యవస్థలను సమర్థవంతంగా వీరు నిర్వహించలేకపోయినందునే ఘోరం జరిగిందని చార్జిషీటులో సీబీఐ వివరించింది. బాహానగా బజార్‌ స్టేషన్‌ సమీపంలో ప్రమాదం జరిగిన 94వ లెవెల్‌ క్రాసింగ్‌ గేట్‌ వద్ద మరమ్మతు పనులు మహంత పర్యవేక్షణలోనే జరిగాయి. కానీ, 79వ లెవెల్‌ క్రాసింగ్‌ గేట్‌కు వాడిన సర్క్యూట్‌ డయాగ్రమ్‌నే ఆయన వాడారని పేర్కొంది. ఇలాగే, రాంగ్‌ వైరింగ్‌, కేబుల్‌ ఫాల్ట్‌తోనే ఖరగ్‌పూర్‌ డివిజన్‌లోని బంద్రానయాబాజ్‌ స్టేషన్‌ వ 2022 మే 16న రైలు ప్రమాదం జరిగిందని తెలిపింది.

ప్రశ్నోత్తరాలు లేకుండానే పార్లమెంటు ప్రత్యేక భేటీ

న్యూఢిల్లీ: ఈ నెల ద్వితీయార్థంలో జరగబోయే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు మరెన్నో రకాలుగా కూడా ప్రత్యేకంగా నిలవనున్నాయి. సెప్టెంబర్‌ 18-22 మధ్య ఐదు రోజుల పాటు వాటిని నిర్వహించనున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద జోషీ గురువారం ప్రకటించడం తెలిసిందే. ఉభయ సభల్లో సాధారణంగా ఉదయాన్నే చేపట్టే ప్రశ్నోత్తరాలు ఈ సమావేశాల్లో ఉండబోవు. అలాగే ప్రైవేట్‌ సభ్యుల బిల్లులు ప్రవేశ పెట్టేందుకు కూడా అవకాశం ఇవ్వబోరు. రాజ్యసభ, లోక్‌సభ సచివాలయాలు శనివారం ఈ మేరకు నోటిఫికేషన్లు విడుదల చేశాయి. '17వ లోక్‌సభ 13వ సమావేశాలు సెప్టెంబర్‌ 18 సోమవారం మొదలవుతాయి. ఉభయ సభలు సభ్యులకు ఈ మేరకు సమాచారం ఇవ్వడం జరిగింది' అని లోక్‌సభ సచివాలయం; 'రాజ్యసభ 261వ సమావేశాలు మొదలవుతాయి' అని రాజ్యసభ సచివాలయం వేర్వేరు బులెటిన్లలో పేర్కొన్నాయి. ఈ ప్రత్యేక సమావేశాల అజెండాను కేంద్రం ఇప్పటిదాకా గోప్యంగా ఉంచడం తెలిసిందే.

ప్రత్యేక భేటీ కొత్త భవనంలో...?

పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రస్తుత లోక్‌సభకు చివరివి అయ్యే అవకాశముందని భావిస్తున్నారు. భేటీ అనంతరం ఉభయ సభలు సభ్యులకు ప్రత్యేక గ్రూప్‌ ఫోటో సెషన్‌కు ఏర్పాట్లు జరుగుతుండటం ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరుస్తోంది. అయితే ఈ సమావేశాలు కొత్త భవనంలో జరిగే అవకాశముందని కూడా అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఇవి కొత్త భవనంలో జరిగే తొలి సమావేశాలు గనుక ఫోటో సెషన్‌ ఏర్పాటు చేస్తుండవచ్చని కూడా కొందరు అంటున్నారు. అత్యాధునిక రీతిలో సర్వ హంగులతో రికార్డు సమయంలో నిర్మితమైన పార్లమెంటు కొత్త భవనాన్ని ప్రధాని నరేంద్ర మోదీ గత మే 28న ప్రారంభించడం తెలిసిందే.

ప్రత్యేక సమావేశాలు ఇలా...

ఈ పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో మొత్తం ఐదు సెషన్లు ఉంటాయి. సమావేశాలకు సంబంధించిన ప్రొవిజనల్‌ కేలండర్‌ను ఎంపీలకు విడిగా తెలియజేస్తారు.

ఇస్రో శాస్త్రవేత్తల విశేష కృషి: సోమనాథ్‌



సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా): ఆదిత్య–ఎల్1 ప్రయోగం విజయవంతం కావడం వెనుక ఇస్రో శాస్త్రవేత్తల కృషి ఎంతో ఉందని ఇస్రో చైర్మన్‌ ఎస్‌.సోమనాథ్‌ తెలిపారు. ఆదిత్య–ఎల్1 ప్రయోగం సక్సెస్‌ అయిన వెంటనే ఆయన మిషన్‌ కంట్రోల్‌ సెంటర్‌ నుంచి మాట్లాడారు. ఈ ప్రయోగాన్ని ముందుగా అనుకున్న విధంగానే చేయగలిగామని చెప్పారు. జూలై 14న నిర్వహించి చంద్రయాన్‌-3 మిషన్‌ను ఆగస్టు 23న చంద్రుడిపై ల్యాండర్‌ను దించి సక్సెస్‌ను ఆస్వాదిస్తున్న సమయంలోనే సూర్యయాన్‌-1కు రెడీ అయిపోయామని చెప్పారు. రేపటి నుంచి 16 రోజుల పాటు అర్బిట్‌ రైజింగ్‌ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. 125 రోజుల తర్వాత ఉపగ్రహాన్ని సూర్యుని దిశగా పయనింపజేసి 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లాంగ్రేజియన్‌-1 బిందువు వద్ద ప్రవేశపెడతామన్నారు. భవిష్యత్తులో చంద్రయాన్‌-4 ప్రయోగం, ఆ తర్వాత శుక్రుడి మీదకు కూడా ప్రయోగానికి సిద్ధమవుతామని తెలిపారు. ఈ ఏడాది అక్టోబర్‌లో గగన్‌యాన్‌ ప్రయోగాత్మక ప్రయోగం, జీఎస్‌ఎల్‌వీ మార్క్‌-2 రాకెట్‌ ద్వారా త్రీడీఎస్‌ అనే సరికొత్త ఉపగ్రహాన్ని పంపించబోతున్నామని చెప్పారు.

ఇస్రోకు ప్రధాని అభినందనలు

న్యూఢిల్లీ: దేశం యొక్క మొదటి సోలార్‌ మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. మానవాళి సంక్షేమం కోసం విశ్వాంతరాళాన్ని అర్థం చేసుకునే క్రమంలో మన శాస్త్రీయ పరిశోధనలు అవిశ్రాంతంగా కొనసాగుతాయని ఎక్స్‌లో ఆయన పేర్కొన్నారు. ఆదిత్య–ఎల్1 ప్రయోగాన్ని విజయవంతంగా పూర్తి చేసిన ఇస్రో ఇంజినీర్లు, శాస్త్రవేత్తలకు అభినందనలు అని తెలిపారు.

ఇస్రో బృందానికి ఏపీ సీఎం వైఎస్‌ జగన్‌ అభినందనలు

సాక్షి, అమరావతి: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో.. పరిశోధనల క్రమంలో సోలార్‌ మిషన్‌ ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని నింగిలోకి విజయవంతంగా ప్రవేశపెట్టడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డి ఇస్రో బృందాన్ని అభినందించారు. భారతీయ అంతరిక్ష సాంకేతికతను మరింత ఎత్తుకు తీసుకెళ్లే మిషన్‌ను సాధించాలని సీఎం వైఎస్‌ జగన్‌ ఆకాంక్షించారు.

తెలంగాణ సీఎం కేసీఆర్‌ అభినందనలు

సాక్షి, హైదరాబాద్‌: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) శనివారం 'ఆదిత్య ఎల్‌-1' ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌ రావు హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో అంతరిక్ష పరిశోధనా రంగంలో మరో కీలక మైలురాయిని దాటిందని అన్నారు. అంతరిక్ష పరిశోధనా రంగంలో ప్రపంచానికి ఆదర్శంగా దేశ శాస్త్రవేత్తలు సాధిస్తున్న ప్రగతి, ప్రతి భారతీయుడు గర్వపడేలా చేసిందన్నారు. ఇస్రో చైర్మన్‌, శాస్త్రవేత్తలు, సాంకేతిక సిబ్బందిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఉదయ్‌ కొటక్‌ రాజీనామా



న్యూఢిల్లీ: ప్రైవేటు రంగ బ్యాంక్‌ కొటక్‌ మహీంద్రా బ్యాంక్‌ వ్యవస్థాపకులు, ప్రమోటర్‌ అయిన ఉదయ్‌ కొటక్‌ తన పదవికి రాజీనామా చేశారు. ఇప్పటి వరకు ఆయన బ్యాంక్‌ ఎండీ, సీఈవోగా వ్యవహరించారు. సెప్టెంబర్‌ 1 నుంచి ఆయన రాజీనామా అమలులోకి వచ్చిందని బ్యాంక్‌ శనివారం ప్రకటించింది. బ్యాంక్‌లో ఆయనకు 26 శాతం వాటా ఉంది. ఇక నుంచి నాన్‌-ఎగ్జిక్యూటివ్‌ డైరెక్టర్‌గా ఉదయ్‌ కొటక్‌ వ్యవహరిస్తారని కొటక్‌ మహీంద్రా బ్యాంక్‌ వెల్లడించింది. రిజర్వ్‌ బ్యాంక్‌ నిబంధనల ప్రకారం ఎండీ, చీఫ్‌ ఎగ్జిక్యూటివ్‌గా వ్యవహరిస్తున్న వ్యక్తులు ఎవరైనా 15 ఏళ్లు మాత్రమే ఆ పదవిలో పనిచేయాల్సి ఉంటుంది. గడువు కంటే 3 నెలల ముందే ఉదయ్‌ రాజీనామా చేయడం గమనార్హం.

వచ్చే వారం ఇండోనేషియాకు మోదీ

న్యూఢిల్లీ: ఏషియాన్‌, ఈస్ట్‌ ఆసియా సదస్సుల్లో పాల్గొనడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 6, 7 తేదీల్లో ఇండోనేషియాకు వెళ్లనున్నారు. రాజధాని జకార్తాలో జరిగే ఈ సమావేశాలకు ఏషియాన్‌ చైర్‌ హోదాలో ఇండోనేషియా ఆతిథ్యం ఇవ్వనుంది. ఏషియాన్‌లోని సభ్యదేశాలతో వ్యాపార, భద్రతా సంబంధాల బలోపేతంపై మోదీ దృష్టి సారించనున్నారు. ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ 6, 7వ తేదీల్లో జకార్తాకు వెళుతున్నారని విదేశాంగ శాఖ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించింది.

సాక్షి హైదరాబాద్

ఆదివారం ׀ 3 ׀ సెప్టెంబర్ ׀ 2023





చర్లపల్లి టర్మినల్ పనులను పరిశీలిస్తున్న అరుణ్‌కుమార్

చర్లపల్లి చకచకా

డిసెంబర్ నాటికి టర్మినల్ సిద్ధం

- పనులను పరిశీలించిన ద.మ. రైల్వే జీఎం

సాక్షి, సిటీబ్యూరో: చర్లపల్లి రైల్వేటర్మినల్ డిసెంబర్ నాటికి అందుబాటులోకి రానుంది. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ తరువాత ప్రత్యామ్నాయ టర్మినల్‌గా చర్లపల్లి నుంచి ప్రయాణికులకు రైల్వేసేవలను ప్రారంభించనున్నారు. చర్లపల్లి స్టేషన్ విస్తరణ కోసం చేపట్టిన పనులను శనివారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ పరిశీలించారు. ఆయనతో పాటు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నీరజ్ అగర్వాల్, ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ బి.నాగ్య, సికింద్రాబాద్ డివిజనల్ రైల్వేమేనేజర్ భరతేష్ కుమార్ జైన్, ఇతర సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చర్లపల్లి స్టేషన్‌లో జరుగుతున్న పనులను జీఎం విస్తృతంగా తనిఖీ చేశారు. మౌలిక సదుపాయాలు, ప్రయాణికుల సౌకర్యాలకు సంబంధించిన పనుల పురోగతిని పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని, డిసెంబర్ నాటికి వినియోగంలోకి వచ్చేవిధంగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా జీఎం అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న స్టేషన్ నూతన భవనాన్ని, కోచ్ నిర్వహణ సౌకర్యాలను సమీక్షించారు. జంటనగరాల్లో చర్లపల్లి రైల్వేస్టేషన్ నాలుగో అతిపెద్ద ప్యాసింజర్ టెర్మినల్‌గా అవతరించనుందని ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. విమానాశ్రయాలతో సమానంగా ఆధునిక సౌకర్యాలతో కొత్త టెర్మినల్‌ను అభివృద్ధి చేయనున్నారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను ప్రత్యామ్నాయ కోచింగ్ టెర్మినల్‌గా అభివృద్ధి చేసేందుకు రైల్వే బోర్డు రూ.221 కోట్లు మంజూరు చేసింది. మొదటి, రెండు దశలుగా పనులు జరుగుతున్నాయి, దూరప్రాంత రైళ్లతో పాటు ఎంఎంటీఎస్ రెండో దశ రైళ్లు కూడా చర్లపల్లి నుంచి అందుబాటులోకి రానున్నాయి. చర్లపల్లి వద్ద పిట్ లైన్ల కోసం 'ఆల్ వెదర్ కవర్ షెడ్' నిర్మించాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం ఉన్న ఐలాండ్ ప్లాట్‌ఫారమ్‌ను విస్తరించడం, ఎంఎంటీఎస్ కోసం కొత్త ప్లాట్‌ఫారమ్‌తో పాటు కొత్త ప్లాట్‌ఫారమ్‌లపై 2 కవర్ ఓవర్ ప్లాట్‌ఫారమ్ పనులను పరిశీలించారు.

ఆయానా.. అదిరెన్



అధ్యాత్మికత, మానవీయతల మేళవింపులతో సాగిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. శనివారం రవీంద్రభారతిలో ఆయానా డ్యాన్స్ కంపెనీ ఆధ్వర్యంలో ధ్రువా పేరిట నిర్వహించిన నృత్య ప్రదర్శనలు మంత్రముగ్ధులను చేశాయి. జాతీయ అవార్డును గెలిచిన డ్యాన్స్ కంపెనీ రాబోయే రోజుల్లో మరిన్ని అవార్డులను గెలుచుకోవాలని పలువురు ఆకాంక్షించారు.

– గన్‌ఫౌండ్రీ

గుండెగూటికి పండగొచ్చింది

నిరుపేదల కల సాకారం.. కళ్లల్లో ఆనందం



బహదూర్‌పల్లిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయం



కుత్బుల్లాపూర్ బహదూర్‌పల్లిలో లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పత్రాలను అందజేస్తున్న మంత్రి తలసాని

- 11,700 కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు
- 9 లొకేషన్లలో 24 నియోజకవర్గాల ప్రజలకు..
- గ్రేటర్ పరిధిలో పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు

సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్ నగరం, శివారు ప్రాంతాల్లోని పేదలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం ఆయా ప్రాంతాల్లో శనివారం ఘనంగా జరిగింది. గ్రేటర్ పరిధిలోని 24 నియోజకవర్గాలకు చెందిన ప్రజలకు 11,700 ఇళ్ల పట్టాలను మంత్రులు, తదితర ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. ఇందులో కంటోన్మెంట్ నియోజకవర్గంలో 200 ఇళ్లు, మిగతా 23 నియోజకవర్గాలకు చెందిన వారికి 500 ఇళ్ల చొప్పున పంపిణీ చేశారు. ఇంతకుముందే కంప్యూటర్ ఆధారిత లక్కీడ్రా ద్వారా అర్హులైన వారి నుంచి లబ్ధిదారులను ఎంపిక చేయడం తెలిసిందే. ఎంపికైన వారికి ఆయా నియోజకవర్గాల్లోని తొమ్మిది లొకేషన్లలో పట్టాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.

పంపిణీ ఇలా..

నిర్మాణం పూర్తయిన ఇళ్లలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 1700 ఇళ్లను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మహేశ్వరం నియోజకవర్గంలో 2230 ఇళ్లను మంత్రి సబితా ఇంద్రారెడ్డి, చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని 270 ఇళ్లు, బహదూర్‌పురా నియోజకవర్గంలోని 500 ఇళ్లను మంత్రి మహమూద్‌అలీ, పటాన్‌చెరు నియోజకవర్గంలోని 500 ఇళ్లను మంత్రి మహేందర్‌రెడ్డి, అదే నియోజకవర్గంలోని 3500 ఇళ్లను మంత్రి హరీష్‌రావు, మేడ్చల్ నియోజకవర్గంలో 1500 ఇళ్లను మంత్రి సి.మల్లారెడ్డి, అదే నియోజకవర్గంలోని 1000 ఇళ్లను ప్రభుత్వ విప్ పద్మారావుగౌడ్, ఉప్పల్ నియోజకవర్గంలోని 500 ఇళ్లను నగర మేయర్ విజయలక్ష్మి లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు జీహెచ్ఎంసీ పేర్కొంది.

లక్ష ఇళ్లే లక్ష్యం..

- గ్రేటర్ నగరంలో పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించేందుకు రెండు లక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించాలని భావించినప్పటికీ, తొలుత లక్ష ఇళ్లు నిర్మించాలనే లక్ష్యంతో పనులు చేపట్టారు. శివార్లలోని బహిరంగ ప్రదేశాల్లో ఖాళీ ప్రదేశాలు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఎక్కువ ఇళ్లు నిర్మించారు. నగరంలో ఇరుకు ఇళ్లలో ఉంటున్న వారికి పాత ఇళ్లను కూల్చేసి అక్కడే డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇదివరకే దాదాపు 4వేల ఇళ్లు పంపిణీ చేశారు.
- ఖాళీ స్థలాల్లో కొత్తగా నిర్మించిన ఇళ్లలో కొన్నింటికి కొల్లూరులో లాంఛనంగా సీఎం కేసీఆర్ గత జూన్‌లో ప్రారంభోత్సవం చేసి పంపిణీ చేశారు. ప్రస్తుతం దాదాపు 65వేల ఇళ్లు పంపిణీకి సిద్ధంగా ఉండగా తాజాగా పంపిణీ చేసినవి పోను మిగతావి కూడా దశలవారీగా పంపిణీ చేయనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్‌యదవ్ తెలిపారు. అయిదారు దశల్లో అన్ని ఇళ్ల పంపిణీ పూర్తి కానుందన్నారు. ముఖ్యమంత్రి కలల ప్రాజెక్టు అయిన ఈ కార్యక్రమం వల్ల దేశంలోనే ఎక్కడా జరగని విధంగా పేదలు ఆత్మగౌరవంతో జీవించే అదృష్టం లభించిందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ ఇళ్లున్న ప్రాంతాలకు డిగ్నిటీ హౌసింగ్ కాలనీలుగా పేర్లు పెట్టారు.

మేమేం పాపం చేశాం!



ఉప్పల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందజేస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ కొత్త తంటా తెచ్చింది. ఇళ్లు ఇస్తున్నారన్న సమాచారంతో శనివారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయానికి వందలాది మంది దరఖాస్తుదారులు వచ్చి హైరానా పడ్డారు. తమ ఆశల్లో నీరు పోశారంటూ మహిళలు పెద్ద ఎత్తున ఆవేదన వ్యక్తం చేశారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు దక్కని వారు.. తాము ఏం పాపం చేశామంటూ రోదించారు. వందలాది మంది ఉప్పల్ జీహెచ్ఎంసీ కార్యాలయానికి వచ్చి తమ ఆవేదన వెలిబుచ్చారు. ఒకటికి రెండుసార్లు వచ్చి ఎంక్వైరీ చేసుకున్నారు.. మీకు తప్పకుండా వస్తాయని హామీ ఇచ్చారు.. ఇప్పుడు ఇలా తమ గొంతు కోశారని పలువురు ఆక్రందన వ్యక్తం చేశారు.. ఎంతో ఆశతో 2018 నుంచి వేచి చూస్తున్నాం. తీరా పేదలకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఇళ్లు ఉన్న వారికే ఇళ్లు వచ్చాయి.. లేని వారికి ఇళ్లు ఇవ్వలేదని అధికారులు, నాయకులు వారికి నచ్చిన వారికే ఇళ్లు ఇచ్చుకున్నారని ఆరోపించారు.



కాళ్లావేళ్లా పడి.. కన్నీటి పర్యంతమై..



మేయర్ విజయలక్ష్మి కాళ్లపై పడిన ఈశ్వరి



ఓదారుస్తున్న మేయర్

కాప్రా: తనకు నిలువ నీడలేదని.. ప్రభుత్వమే దయతలచి ఇల్లు కేటాయించాలని కన్నీటి పర్యంతమై మేయర్ కాళ్లపై పడింది ఓ నిరుపేద మహిళ. శనివారం సాయిరాం నగర్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ చేసేందుకు మేయర్ విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో స్థానిక కాలనీకి చెందిన ఈశ్వరి అనే మహిళ మేయర్ కాళ్లపై పడింది. తనకు ఉండేందుకు గూడు లేదని.. మీరే ఓ ఇల్లు కేటాయించాలని మేయర్ కాళ్లు మొక్కుతూ కన్నీటిపర్యంతమైంది. భర్త, ముగ్గురు పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నానని తెలిపింది ఈశ్వరి. డబుల్ బెడ్‌రూమ్ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నా రాలేదని విలపించింది. ఇల్లు ఇచ్చి కనికరించాలని కాళ్లపై పడిన మహిళ ఈశ్వరిని మేయర్ విజయలక్ష్మి ఆప్యాయంగా దగ్గరకు తీసు కుని ఓదార్చారు. అధైర్యపడొద్దని, త్వరలోనే అందరికీ ఇల్లు వస్తాయని ధైర్యం చెప్పడం కొసమెరుపు.

మెట్రో మూడో దశ రయ్ రయ్

డీపీఆర్‌కు కన్సల్టెంట్ల నియామకం

- ఆర్వీ అసోసియేట్స్‌కు రెండు ప్యాకేజీలు
- సిస్ట్రా సంస్థకు మరో రెండు ప్యాకేజీలు
- మొత్తం 12 కారిడార్లు.. 278 కిలోమీటర్లు
- ప్రాథమిక నివేదికలకు 3 నెలల గడువు

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ మెట్రో రైల్ మూడో దశ ప్రాజెక్టుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. నగరానికి నలువైపులా, ఔటర్ రింగ్‌రోడ్డు మార్గంలో నిర్మించనున్న మెట్రో మూడో దశపైన ప్రాథమిక, సవివర నివేదికల కోసం శనివారం కన్సల్టెన్సీలను నియమించారు. సాంకేతికంగా అత్యధిక మార్కులు పొందిన ఆర్వీ అసోసియేట్స్‌కు 2 ప్యాకేజీలను అప్పగించగా, ఆ తర్వాత స్థానంలో ఉన్న సిస్ట్రా సంస్థకు మరో రెండు ప్యాకేజీలను అప్పగించినట్లు హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

- గత నెలలో కన్సల్టెన్సీల నియామకానికి టెండర్లను ఆహ్వానించగా 5 సంస్థలు బిడ్‌లను సమర్పించాయి. వీటిలో ఆర్వీ అసోసియేట్స్, సిస్ట్రా, యూఎంటీసీ, రైట్స్ అనే 4 సంస్థలు సాంకేతిక అర్హతను సాధించాయి. అనంతరం ఈ నాలుగింటి ఆర్థిక బిడ్‌లను ఆగస్టు 30న మెట్రో రైల్ భవన్‌లో తెరిచారు. ఆర్వీ అసోసియేట్స్ సాంకేతికంగానే కాకుండా తక్కువ ఆర్థిక బిడ్‌లను సమర్పించి ముందంజలో ఉన్నట్లు ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్నారు. మిగిలిన రెండు ప్యాకేజీలను అతితక్కువ ఆర్థిక బిడ్‌తో పాటు సాంకేతిక అర్హత పొందిన సిస్ట్రా సంస్థకు ఇచ్చినట్లు చెప్పారు.
- ఈ రెండు కన్సల్టెన్సీ సంస్థలు వచ్చే రెండు నెలల్లో ట్రాఫిక్ సర్వేలు, రవాణా రద్దీ అంచనాలు, ట్రాఫిక్ అంచనాలు, పలు రకాల రవాణా వ్యవస్థల విశ్లేషణ వంటి వివిధ అధ్యయనాలు పూర్తి చేసి ప్రిలిమినరీ ప్రాజెక్ట్ నివేదిక (పీపీఆర్)లను సమర్పించాలి. ఆ తర్వాత మూడు నెలల్లో మెట్రో రైలు అలైన్‌మెంట్, వయాడక్ట్/భూ ఉపరితల మార్గం/భూగర్భ మార్గం వంటి ఆప్షన్‌లు, స్టేషన్లు, డిపోలు, రైల్వే విద్యుత్ ఏర్పాట్లు, సిగ్నలింగ్, రైల్వే సమాచార వ్యవస్థ, రైలు బోగీలు, పర్యావరణం,సామాజిక ప్రభావం, ఆదాయ వ్యయ అంచనా, చార్జీల పట్టిక , ప్రాజెక్టు అమలు విధానం వంటి విషయాలపై సవివరణాత్మక ప్రాజెక్టు నివేదికలను (డీపీఆర్)లను సమర్పించాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ కన్సల్టెన్సీ సంస్థలను వివిధ కారిడార్‌లలో సత్వరమే సర్వే పనులను ప్రారంభించాలని నిర్దేశించినట్లుగా ఎండీ తెలిపారు.

నగరానికి నలువైపులా..

నగరానికి నలువైపులా నిర్మించతలపెట్టిన మెట్రో మూడో దశలో మొత్తం 12 కారిడార్‌లలో 278 కిలోమీటర్లలో మాస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఎంఆర్‌టీఎస్) అందుబాటులోకి రానుంది. భారీ నిధులతో చేపట్టనున్న మెట్రో మూడోదశ ప్రాజెక్టు నిర్మాణంలో టీఎస్ఐఐసీ, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ తదితర ప్రభుత్వ సంస్థలు, విభాగాల భాగస్వామ్యం కూడా ఉంది. ఈ ప్రాజెక్టులో 8 కారిడార్‌లలో మెట్రో విస్తరణ చేపట్టనుండగా, ఔటర్ మార్గంలోని మరో 4 కారిడార్‌లలో కొత్తగా నిర్మించనున్నారు. మూడో దశ మెట్రోను మొత్తం 4 ప్యాకేజీలుగా నిర్మించేందుకు హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో ప్రణాళికలను సిద్ధం చేసింది.

నాలుగు ప్యాకేజీలుగా మెట్రో నిర్మాణం..

1) మొదటి ప్యాకేజీలో బీహెచ్ఈఎల్-పటాన్‌చెరు-ఓఆర్ఆర్-ఇస్నాపూర్ (13కి.మీ), ఎల్బీనగర్- హయత్‌నగర్-పెద్దఅంబర్‌పేట్ (13 కి.మీ), ఓఆర్ఆర్ పటాన్‌చెరు ఇంటర్‌చేంజ్-కోకాపేట్-నార్సింగ్ ఇంటర్‌చేంజ్ (22 కి.మీ)
2) రెండో ప్యాకేజీలో శంషాబాద్ జంక్షన్ మెట్రో స్టేషన్- కొత్తూరు-షాద్‌నగర్ (28కి.మీ), శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో రైల్ స్టేషన్- తుక్కుగూడ ఓఆర్ఆర్- మహేశ్వరం ఎక్స్‌రోడ్-ఫార్మాసిటీ (26 కి.మీ.) శంషాబాద్ ఓఆర్ఆర్ ఇంటర్‌చేంజ్- తుక్కుగూడ-బొంగుళూరు-పెద్ద అంబర్‌పేట్ ఇంటర్‌చేంజ్ (40 కి.మీ)
3) మూడో ప్యాకేజీలో ఉప్పల్ క్రాస్‌రోడ్-ఘట్కేసర్ ఓఆర్ఆర్-బీబీనగర్ (25 కి.మీ.), తార్నాక ఎక్స్‌రోడ్- ఈసీఐఎల్ ఎక్స్‌రోడ్ (8 కి.మీ), ఓఆర్ఆర్ పెద్ద అంబర్‌పేట్ ఇంటర్‌చేంజ్- ఘట్కేసర్- శామీర్‌పేట్-మేడ్చల్ ఇంటర్‌చేంజ్ (45 కి.మీ)
4) నాలుగో ప్యాకేజీలో జేబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి తూంకుంట వరకు 17 కిలోమీటర్ల మార్గంలో డబుల్ ఎలివేటెడ్ ఫ్లై ఓవర్ లేదా మెట్రో రైల్, ప్యారడైజ్- కండ్లకోయ డబుల్ ఎలివేటెడ్ / మెట్రో (12 కి.మీ), ఓఆర్ఆర్ మేడ్చల్ ఇంటర్‌చేంజ్-దుండిగల్-పటాన్‌చెరు ఇంటర్‌చేంజ్ (29 కి.మీ)



మహ్మద్ గౌస్ ఆటోపై పడిన చెట్టుకొమ్మ



పూర్తిగా ధ్వంసమైన మరో ఆటో

మృత్యుంజయుడు సురేష్



మృతి చెందిన మహ్మద్ గౌస్ ఆటో ముందే నాగోల్‌కు చెందిన ఇస్లావత్ సురేష్‌కు చెందిన ఆటో ఉంది. ఇదే సమయంలో ఇతని ఆటోలో ముగ్గురు ప్యాసింజర్లు ఉన్నారు. చెట్టు కూలుతున్న సమయంలో ఆ శబ్దానికి వారిని ముందుగానే దిగిపోవాలని చెప్పి ఇతను కూడా దిగిపోయి ప్రాణాలను దక్కించుకున్నాడు.

కబళించిన మృత్యువు

- 3 ఆటోలపై కుప్పకూలిన చెట్టు కొమ్మ
- మా.. ముజే.. బచావో అంటూ ప్రాణాలు విడిచిన ఓ డ్రైవర్
- హైదర్‌గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్ సిగ్నల్ వద్ద విషాద ఘటన

క్షణాల్లోనే..



మహ్మద్ గౌస్ (ఫైల్)

హిమాయత్‌నగర్: మృత్యువు ఎప్పుడు.. ఏ రూపంలో వచ్చి కబళిస్తుందో చెప్పలేమనడానికి ఈ దుర్ఘటనే నిదర్శనం. హైదర్‌గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్ సమీపంలో రెడ్ సిగ్నల్ పడటంతో వాహనాలు ఆగి ఉన్నాయి. ఇంతలోనే రోడ్డు పక్కనే ఉన్న ఓ భారీ వృక్షం 3 ఆటోలపై కుప్పకూలింది. ఇందులో ఉన్న ఓ ఆటో డ్రైవర్.. తనను కాపాడంటూ వేడుకుంటూనే అసువులు బాసిన విషాద ఘటన శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. ఖైరతాబాద్‌కు చెందిన మహ్మద్ గౌస్ (38) నారాయణగూడ నుంచి హిమాయత్‌నగర్ తెలుగు అకాడమీ మీదుగా బషీర్‌బాగ్ వెళ్తున్నాడు. సిగ్నల్ వద్ద రెడ్ సిగ్నల్ పడటంతో సరిగ్గా చెట్టు కింద ఆగాడు. మరో 18 సెకన్లలో గ్రీన్ లైట్ పడేలోపే మృత్యువు చెట్టు రూపంలో అతడిని కబళించింది. నాలుగు సెకన్ల వ్యవధిలో చెట్టు కుప్పకూలి దాని కొమ్మ ఆటోపై పడింది. ఆటోలోనే గౌస్ ఒరిగిపోయాడు. కనీసం కదలడానికి కూడా వీలు లేకుండా ఉండటంతో 'మా.. ముజే బచావో' అంటూ ప్రాణాలు విడిచాడు. అతడి మూలుగు విన్న తోటి వాహనదారులు రక్షించేందుకు ప్రయత్నించడానికి సైతం వీల్లేకుండా పోయింది.

చేయీ.. చేయీ.. కొమ్మను జరిపి..

మృతుడు గౌస్ ఉన్న ఆటో ముందూ వెనకా ఆటోలు ఉన్నాయి. మరో రెండు ఆటోలపై చెట్టు కొమ్మలు పడుతున్న సమయంలో ఆ ఇద్దరు డ్రైవర్లు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. వెనక ఉన్న ఆటో పూర్తిగా ధ్వంసమైంది. ముందున్న మరో ఆటో పాక్షికంగా దెబ్బతిన్నది. స్థానికులు, వాహనదారులు కలిసి చెట్టుకొమ్మను ఆటోల మీదనుంచి పక్కకు జరపడంతో గౌస్ మృతదేహాన్ని బయటకి తీసి 108లో ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చెట్టు కూలడంతో నారాయణగూడ ట్రాఫిక్ పోలీసులు తెలుగు అకాడమీ రోడ్డును బ్లాక్ చేశారు.



ఘటనా స్థలంలో సహాయక చర్యలు

దీంతో హిమాయత్‌నగర్ లిబర్టీ, బషీర్‌బాగ్, నారాయణగూడ, కింగ్‌కోఠి, నల్లకుంట, చే నంబర్ వరకు వేలాది వాహనాలతో ట్రాఫిక్ స్తంభించిపోయింది.

హిమాయత్‌నగర్ ప్రాంతంలో సుమారు 19 భారీ వృక్షాలు కూలిపోయే స్థితిలో ఉన్నాయని జనవరిలో హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని కార్పొరేటర్ మహాలక్ష్మి గౌడ్ ఆరోపించారు. వారు పట్టించుకున్నట్లైతే శనివారం నాటి ప్రమాదం జరిగేది ఉండేది కాదన్నారు.

ఎల్బీనగర్ మెట్రో స్టేషన్‌లో మరో ఎస్కలేటర్



సాక్షి, సిటీబ్యూరో: ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ – బి వైపు కొత్తగా మరో ఎస్కలేటర్ అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి శనివారం దీనిని ప్రారంభించారు. ఎల్బీనగర్ స్టేషన్ నుంచి ప్రతి రోజు సుమారు 7 వేల మంది ప్రయాణం చేస్తారు. నగరంలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న స్టేషన్లలో ఇదొకటి. ఉదయం, సాయంత్రం ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే సమయంలో ఈ ఎస్కలేటర్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. కొత్తగా మరో ఎస్కలేటర్ సదుపాయాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. ఎల్అండ్‌టీఎంఆర్ఎల్ సీఈఓ. కేవీబీ రెడ్డి మాట్లాడుతూ.. ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన, సౌకర్యవంతమైన సదుపాయాలను కల్పించేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

కోర్టులో రాఖీ కట్టి అన్నా చెల్లెళ్ల రాజీ..

కుషాయిగూడ: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 2958 కేసులకు పరిష్కారం చూపారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కక్షిదారులకు సత్వర న్యాయం అందించడం కోసం ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్‌కు చక్కటి స్పందన లభించింది.

రాజీ పడి రాఖీ కట్టి..

ఆస్తి విషయంలో అన్నపై వేసిన కేసు విషయంలో రాజీ పడ్డ చెల్లెళ్లు న్యాయమూర్తుల సమక్షంలో అన్నకు రాఖీ కట్టి సంతోషం పంచుకున్నారు. మౌలాలి, హెచ్‌బీకాలనీకి చెందిన వాసావత్తుల వెంకటేశ్వర రావుపై ఆస్తి తగాదాలో లాలాపేటకు చెందిన తాడేటి ఉదయేశ్వరి, నాగారానికి చెందిన అష్టపాటి పుష్పకుమారి..ఇద్దరు చెల్లెళ్లు కోర్టులో కేసు వేశారు. అన్నపై వేసిన కేసులో జిల్లా సివిల్ న్యాయమూర్తి, జిల్లా లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ డి.కిరణ్‌కుమార్ సమక్షంలో రాజీ కుదుర్చుకొని సత్వర న్యాయం పొందారు. కేసు రాజీ పడటంతో సంతోషంలో చెల్లెళ్లు ఇద్దరు అన్నకు న్యాయమూర్తుల సమక్షంలో రాఖీ కట్టి ఒక్కటయ్యారు. చిన్న చిన్న విషయాల్లో పంతాలకు పోకుండా లోక్ అదాలత్‌ల ద్వారా సత్వర న్యాయం పొందాలని ఆయన సూచించారు. కాగా లోక్‌అదాలత్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.మధుసూదన్‌రావు, న్యాయమూర్తులు జె.విక్రమ్, మహేష్‌నాథ్, వరుణ్‌తేజ్, దిలీప్‌కుమార్ నాయక్, చిరాగ్ మెహతా, లక్ష్మీశ్రీ, మల్కాజిగిరి డీసీపీ జానకి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ లోక్ అదాలత్‌లో అన్నకు రాఖీ కట్టిన చెల్లెళ్లు

జూబ్లీహిల్స్ క్లబ్ కార్యవర్గం ఏకగ్రీవం

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ ఎన్నికలు ఈ నెల 17వ తేదీన జరగనుండగా ఒక్కో పోస్టుకు ఒక్కో నామినేషన్ మాత్రమే రావడం..నామినేషన్ గడువు ముగియడంతో పదవులన్నీ ఏకగ్రీవం అయ్యాయి. జూబ్లీహిల్స్ క్లబ్ 2023–25 సంవత్సరానికిగాను నామినేషన్లను రిటర్నింగ్ అధికారి టి.నరేంద్రచౌదరి ఆహ్వానించారు. అధ్యక్ష పదవికి కె.సురేందర్‌రెడ్డి, ఉపాధ్యక్ష పదవికి డాక్టర్ ఎమ్మార్వీ నాయుడు, కార్యదర్శి పదవికి కె.రాజేశ్వర్‌రావు, జాయింట్ సెక్రటరీ పదవికి ఎ.ప్రతాప్‌రెడ్డి నామినేషన్లు వేయగా ప్రత్యర్థులెవరూ నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో ఈ పోస్టులన్నీ ఏకగ్రీవంగా అయ్యాయి. అలాగే గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్లుగా 11 మంది ఏకగ్రీవం అయ్యారు. చకిలం సుధాకర్, వి.శేఖర్‌బాబు, ఎస్.వెంకటాద్రి, ఐ.ప్రవీణ్‌రెడ్డి, కె.రాజీవ్, కె.రమేష్ చౌదరి, వి.కృష్ణారావు, జి.సురేంద్ర, కె.వీర రాఘవరెడ్డి, ఎస్.జ్యోతిబాబు, పి.రమేష్ కుమార్‌లు ఎన్నికయ్యారు.

ఆర్చరీలో బంగారు పతకం సాధించిన తపస్వి



రామంతాపూర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్ ఇంటర్ స్కూల్ డిస్ట్రిక్ లెవల్ టోర్నమెంట్‌లో రామంతాపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన 7వ తరగతి విద్యార్థిని బట్టు తపస్వి ఆర్చరీ విభాగంలో జిల్లాస్థాయి గోల్డ్ మెడల్ సాధించి పలువురు ప్రశంసలు పొందింది. శ్రమనే ఆయుధంగా మలుచుకుని ఆర్చరీలో గోల్డ్ మెడల్ సాధించిన తపస్విని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా తపస్విని మాట్లాడుతూ తల్లిదండ్రులు జ్యోతి, వెంకన్న వెన్నంటి ప్రోత్సహించడంతో పాటు పీఈటీ ఉపాధ్యాయులు నాగరాజు, గంగరాజుల శిక్షణతో ఆర్చరీ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు.

వ్యాపారి దృష్టి మరల్చి రూ.4 లక్షలతో పరార్

ముగ్గుర్ని అరెస్టు చేసిన పోలీసులు



నిందితులు అఫ్రోజ్, ఖలీల్, అహ్మద్ ఖాన్

ఫిలింనగర్: యువ వ్యాపారి దృష్టిమరల్చి సినీ ఫక్కీలో రూ.4 లక్షలతో ఉడాయించిన ముగ్గురు దొంగలను ఫిలింనగర్ పోలీసులు మూడు గంటల్లోనే ఛేదించి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం..జూబ్లీహిల్స్‌కు చెందిన గౌతమ్ యాదవ్‌గురువారం రాత్రి 10 గంటల ప్రాంతంలో తన స్నేహితురాలిని ఆమె కారులో నవ్యా కాలనీలో వదిలి తనతో పాటు వచ్చిన స్నేహితుడితో స్కూటీపై బయల్దేరాడు. అదే సమయంలో అక్కడ కాపుకాసిన అఫ్రోజ్‌ఖాన్ అనే ఆటో డ్రైవర్, సయ్యద్ ఇబ్రహీం ఖలీల్, అహ్మద్ ఖాన్ ముగ్గురూ అడ్డగించారు. ఎక్కడికి వెళ్లి వస్తున్నారంటూ వాగ్వాదానికి దిగారు. గౌతమ్ యాదవ్ తన వ్యాపారానికి సంబంధించిన రూ.4 లక్షలు బ్యాగును చేతిలో పట్టుకున్న విషయాన్ని గుర్తించిన ఈ ముగ్గురు దొంగలు ఎలాగైనా వాటిని కాజేయాలని పథకం వేశారు. వీరితో తీవ్ర వాగ్వాదానికి దిగి అహ్మద్‌ఖాన్ వారితో వాదిస్తుండగానే దృష్టిమరల్చి అఫ్రోజ్, ఖలీల్ ఇద్దరూ స్కూటీని తీసుకొని అక్కడి నుంచి పరారయ్యారు. కొద్దిసేపటికి గుర్తించిన గౌతమ్ ఆందోళనతో స్కూటీ కోసం వెతకగా కొద్ది దూరంలో రోడ్డుపక్కన పడేసి ఉంది. అందులో ఉండాల్సిన రూ.4 లక్షల నగదు బ్యాగు కనిపించలేదు. భయంతో వణికిపోయిన బాధితుడు దొంగతనం జరిగిన విషయాన్ని శుక్రవారం సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన క్రైం పోలీసులు సీసీ ఫుటేజీల ఆధారంగా నిందితులు ముగ్గురినీ గుర్తించారు. దొంగిలించిన సొత్తులో అఫ్రోజ్‌ఖాన్ దారినపోతూ యాచకులకు రూ.500 చొప్పున విసురుకుంటూ వెళ్లినట్లు గుర్తించారు. ఆ రాత్రంతా జల్సాలకు పాల్పడినట్లు కూడా దర్యాప్తులో తేలింది. కొంత సొమ్మును అహ్మద్‌ఖాన్ ఇంట్లో స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు అఫ్రోజ్‌ఖాన్‌పై గతంలోనే పది క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు తెలిపారు. ఫిలింనగర్ పోలీసులు రూ.2.40 లక్షల నగదు, మూడు గ్రాముల బంగారు గొలుసును రికవరీ చేశారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

- 100% పాస్ గ్యారంటీతో ఒకేసారి 10th, ఇంటర్ & అనుమతితో డిగ్రీ, పీజీ డిప్లొమా పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందండి. ఫెయిల్ అయినా టీకాంటింగ్ ద్వారా పాస్, ఫైన్ తో అట్మిషన్స్ కలవు. ఫోన్ 6305979755 [H-189391]
- Vijay Marie School of Nursing Khairatabad, Hyd. Applications are invited from Inter passed Female Candidates to General Nursing & Midwifery for 2023-2024, Prescribed Application forms may be obtained from Nursing School Office from 2.00 PM to 5.00 PM. Ph No. 040-23322005 [H-788585]

Real Estate

- గుంటూరుసిటీ,గోరంట్ల,లాం,JKCరోడ్,ఛవాని & శ్రీనగర్, మధురానగర్, అంబటి, కల్పతరువు, సాయిసైటీ, బాపట్లం, జననైతన్య మరియు అన్ని వెంచర్ ప్లాట్లు అమ్మబడినవారు. 9948779955 [G-7353]

BUILDING & CONSTRUCTIONS

- ఇల్లు కట్టి ఇవ్వబడును. అతి తక్కువ Sft (1500-1800) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా వర్కింగ్ ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్స్‌తో అతి తక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్ : 9876804219. [H-788354]

COMMERCIAL

- Commercial Space for Sale 1600 Sft. & 655 Sft. on 3rd Floor, Vidya Nagar, OU Road. Ph: 8008472584. [H-189408]
- "SALE/LEASE" "Liberty - Himayath Nagar Main Road", Commercial Space / Office 3100 Sqft. 2 Car Park, 2nd Floor, Ph: 9550407000 [H-189289]
- Commercial 5000 Sqft 3 Floors N/F, P. M Palem 80Feet Road Total Building or Individual Floors, Available Call: 9441901707 [H-796942]

FLAT FOR SALE

- మహేశ్వరం దగ్గర శ్రీశైలం హైవే రోడ్డు అనుకొని అమెజాన్, విప్రో, మలబార్ గోల్డ్ కంపెనీ దగ్గరలో 183 Sq.yds విల్లాస్ అమ్మబడును. ఫోన్ : 98857 88083 [V-2102]
- Banjarahills, Road No. 11, Luxury Apartments, Single Floor, 5,500S.ft. Private Lift, 5 Cars Parking, Servent Quarter. Ph: 9347411187, 8790095792 [H-781276]
- 2BHK 920Sft 20Years Old Flat for Sale Opp. Fever Hospital Nallakunta, Hyderabad. Ph: 9247185150. [H-788533]
- Mallapur, Near Nacharam, Habsiguda, 3BHK Premium Flats for Re Sale, Gated Community, Club House, Ready to Occupy, Brand New Call: 7702226063 [H-788582]
- Sai Nagar, Kushaiguda, 2BHK, 1098SFT with Lift Parking & good Ventilation 1st Flr. Fully Furnished. Ph : 9398380421. [HA-94745]
- PROPERTY GOOGLER, At Gandimysamma, Hi-Rise Gated 2 & 3 BHK, 80 % Loan, With RERA, 50 + Amenities, @ 4999*/- Ph: 08069262089, 888 666 7778. [HA-466]

HOUSE FOR SALE

- వనస్థలిపురం FCI కాలనీలో నార్త్ వెస్ట్ 270 గజాలు, న్యూ డుప్లెక్స్ హౌస్, G+2, 4800 Sft. 3.4Cr. అమ్మకానికి కలదు. సంప్ర: 9849688626. [HA-1730]
- 3Bed Duplex House in 220 Square yards North Face, 60ft Road at Jalavayuvihar Colony, Kukatpally. Ph: 7999949999, 9618165049 [H-493]
- HB Colony Moula-ali Venkateshwara Nagar Colony, Plot No. 172, Old House for Sale in 240 Sqyd's East Facing 20' Road, Ph: 8520012345. [H-189482]



- Uppuguda, Saibaba Nagar, 100Syd, 1BHK 2 Portions Indipendent House for Sale Ground Floor, Clear Title. Cont : 7386699772, 7993678117 [HA-14719]
- House for Sale 252 Sq. Yards East Facing G+1+Pent House 5 years Old 2.8Cr Slightly Negotiable Alwal. Ph : 9618909651 [HA-30092]
- 600 Sq. Yds at MAK BTR Villa For Sale Near to Airport, TCS Contact : 9848808043. [H-189413]
- Shankarpalli Villa Type Ind House 3 Floors, Each Flr 2 BHK N/E Plot 144 Sq Yrds, 3700 Sft HMDA, Bank Loan 1.8Cr Neg. Ph: 9032001011. [H-788307]
- Brand New Independent House, G+2 100 Sqyards, East Facing, @ Old Bowenpally, Near MMR Garden. Poss. In Dec 23 , Ph:9030169848. [H-189581]
- Indp House G+1, E/F, 150 Sq.yds, 14 yrs Old With Bank Loan, Rents 24000 per Month. At Mallapur-Nacharam. Ph: 9948404499. [H-189410]

LAND FOR SALE

- మహేశ్వరం - మన్‌సాన్‌పల్లి - నాగారం, ఆమీర్‌పేట్, దుబ్బచర్ల, శ్రీశైలం హైవే లోని భూములు మరియు రీ-సేల్ ప్లాట్లు కొనబడును. సంప్ర: 9966521191 [H-788350]
- హుజూర్ నగర్ పట్టణ పరిధి గుంటూరు రోడ్డు కొత్తగా విస్తరణ జరుగుతున్న హైవే రోడ్డుకు ఆనుకొని తర్వాత సర్వే నెంబర్ 239, 240, 251లో 12ఎకరాల మెట్ట భూమి అమ్మకమునకు కలదు. 9247870419, 9849634955 [G-1109]

PLOT FOR SALE

- HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్ ఓపెన్ ప్లాట్స్ కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం, స్పాట్ రిజి. సంప్ర: 8639545438 [H-189481]
- సెక్టర్లు 605 గజ ఫార్మ్‌ల్యాండ్ 4లక్షలు Sep 30వరకు 50 శ్రీగంధం మొక్కలతో, నారాయణ ఖేడ్, ముంబాయి హైవే ఫేసింగ్ DTCP ప్లాట్స్ గజం: 11,111/- Ph: 9849768476 [H-189786]
- గజం కేవలం 2500/- మాత్రమే మీ పెట్టుబడి పదింతలు అయ్యే అద్భుత అవకాశం. సాగర్‌హైవే ఇబ్రహీంపట్నం వద్ద అన్ని డెవలప్‌మెంట్స్‌తో ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 8919577389 [HA-8016]
- Sagar Road Manneguda, Near ORR & TCS in Siri Town Ship 456sq. Yds, P.No.92 E/F 40Ft Road LRS Full Paid. For Sale. Cont: 9393661160 [H-788945]
- 267Sq.yds, East Face Plot No. 165 HMT Officers Colony, Alwal Hyd. Near Loyola Institute. Contact Mr. G.D. Rao, Ph: 9248107080. [H-189415]
- DTCP Shadnagar Farmhouse/ Residential Plot 587 Sq.yds. NE Facing in Gated Community with Security Electricity, Drainage G+3 Permission. near Ramalingeshwara Temple, 5KM to Bangalour H/W @ Space Vision Ambience Vittyal Shadnagar, Contact Owner : 9000403948 [HA-30093]
- Fully Devlpd. DTCP Apprd. Layout @ Bhudera, Dubbacherla Nr Airports, HMDA Appd. Layout @ Bhonagiri, Kollur & Kompally Plots. Ph: 7093008007. [HA-94829]
- Fortune Butterfly City Kadthal & Amangal near Mucherla Pharma City DTCP, RERA Open plots bank loan avail s/y 6500, 12500 ✆ 9618282731 [B-190745]
- Farm Plots Sale @balanagar, Bangalore highway 302, 605 sq.yds price @3500/- Residential zone DTCP norms With plantation, Ph 7095112131 [HA-30322]

- Badangpet Near BDL Colony, Sainagar Colony, Phase-2, S/F, Open Plot 177 Sq.yds. 9182475321, 9885063360. [H-189417]

PROPERTY FOR SALE

- బేగంబజార్ మెయిన్ రోడ్ గోషా మహల్ లో 2 షాపులు; KPHB లో 2 ఫ్లాట్స్, ఒక ఫ్లాట్ (128 చ.గ.); మదీనగూడలో ఒక ఫ్లాట్ (300 చ.గ.); పటాన్‌చెరులో ఒక విల్లా ప్రభుత్వరంగ బ్యాంక్ ద్వారా వేలం. సం. 7386223173 & 9440201771. [HA-10955]

VILLA FOR SALE

- Very Affordable 2BHK Villas in Fully Developed Gated Community At Rampally, Near Ghatkesar, Last Few Villas for Sale Call: 9490439711 [H-788581]

Services

- శ్రీ రామ్ గోల్డ్ మీ బంగారం తాకట్టులో ఉందా? వడ్డీ చెల్లించ లేకపోతున్నారా? తాకట్టులో ఉన్న బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్ 9133214214 [H-788622]

ASTROLOGY

- కేరళ మంత్రిక సాయి స్వరూప జ్యోతిష్య వ.వి. అయ్యప్పన్ (శ్రీను) వశీకరణం, సంతాన, ఉద్యోగ, ప్రేమ వివాహం, పతి-పతి కలహం, ప్రేమలో మోసపోవడం ఏలాంటి గుప్త కష్టకు నివారణ సమస్యలకు శాశ్వత పరిష్కారం సంప్ర: 8573677754 [Y-784273]

BUSINESS SERVICE

- మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-788357]
- తెలంగాణ గోల్డ్ బయ్యర్స్: తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని విడిపించాలనుకుంటున్నారా? మీ బంగారాన్ని అమ్మాలనుకుంటున్నారా? తక్షణమే నగదు. సంప్ర: 9000030022 [H-788409]

BUSINESS OFFER

- అన్నిరకాల లోన్స్‌కి సలహాలు ఇవ్వబడును Personal, Business, Home Loan, Against Property Minimum Cibil 650. Call: 9490746986 [H-796941]
- బ్రాయిలర్ కోళ్లు & నాటు కోళ్ళ పెంపకం మరియు వాటి ఉత్పత్తి (Production) మెషినరీ విభాగంలో 1 లక్ష నుండి ఆపైన పెట్టుబడులు కావలెను. ఫోన్ : 9381867282 [HA-14715]
- స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా జాయిన్ కావటానికి సంప్రదించండి ఫోన్ : 9000543747 [HA-11731]

CHITS & DEPOSITS

- మర్చెంట్ ప్రాపర్టీలో 9లక్షలు పెట్టుబడితో 54,000/-Pm తక్షణ రాబడి ప్రారంభమవుతుంది ఉచిత నిర్వహణతో 9% to 20% & జిటిల్ చిట్స్‌లో 1Lkh to 1Cr. వరకు చిట్స్. ఫోన్ : 8505507118 [H-189514]

FOR SALE

- రన్నింగ్‌లో ఉన్న టెంట్‌హౌస్ అమ్మకమునకు కలదు సంప్రదించండి. ఫోన్ : 9014094488 [H-788534]

DISTRIBUTORS

- ప్రభుత్వ అనుమతి DRDO సహకారంతో తయారుచేయబడిన ఆర్గానిక్ క్యారీ బ్యాగ్, కవర్స్ వ్యాపారమునకు డీలర్స్ / డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. తక్కువ పెట్టుబడితో, అధిక ఆదాయం. ఫోన్ : 8281159718, 8281159715 [H-189250]

EVENTS

- Sunshine Events Management Organising. Health Baby Contest Participants, Shoud Be 2 to 5 years Old & Be Contact Phone: 9440084773, 9908625747 [H-189414]

కనబడుటలేదు



K. బాబురావు
✆ 9948565596

FOR SALE

- Boutique Hotel for Sale in GOA, Prime Location, 14 Luxury Rooms with Jacuzzi with Disco Club, Conference Room, Price 22 Cre only. ✆ 98819 31111 [B-1745]

INSURANCE

- కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్స్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657, WWW.LICSAMRAT.COM [HA-11726]

INVESTMENT

- Buy Commercial Property @ 36L/28.5L & Get Monthly 40K/10K Lifetime with Periodical Increase. Ph : 7799195959 [H-788305]

MACHINERY FOR SALE

- USED రెడీమేడ్ చపాతి & పూరి తయారుచేయు మెషినరీ (Unit) అమ్మకమునకు కలదు. హైదరాబాద్, ఫోన్ : 7396798623, 9948004224 [H-189328]

SHOP FOR SALE

- సికింద్రాబాద్ స్టేషన్ రేతిఫైల్ బస్టాప్ ఎదురుగా 290, 290, 950, 900, 750, 835, 635 చ॥ అడుగుల షాపులు (7) అమ్మకం లేదా రెంట్‌కు కలవు. మొబైల్ షాప్/టిఫిన్ సెంటర్/ఈ-సేవ/ఆఫీస్/ సెలూన్/ బ్యూటీ పార్లర్/ బ్యాంక్ ఏటీఎం.లకు అనుకూలం. కాల్: 8885870000, 9000856222 [HA-11750]

PERSONAL CARE

CHANGE OF NAME

- I, T. Kripa Shanker Ex. NK 14578885L S/o. Late Sri T. Laxmi Shanker, R/o. H.No. 13-6-219, Kulsumpura Post, Karwan, Asifnagar, Hyd-500067, T.S. my wife name changed from T. Anjali to Thaker Anjali affidavit No. 32AA140499, Dt. 30.08.2023 [H-189587]

LOST

- I, Parvathi Reddy Nukalapati W/o. N Anil Reddy, R/o. Plot No. 3, Silent Lake Valley, Jubilee Hills, Hyd. I Lost My Original Passport No. Z4604416 While Traveling In Borabanda Anybody Find Call : 9618523355. [H-788359]

OLD AGE HOME

- వృద్ధులకు, డిపెండెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉన్నది, ECIL, Hyd. సంప్ర: 9849520296, 7981467096. [H-189473]
- వంట, ఇంటిపనికి, పిల్లలను, వృద్ధులను, పేషెంట్స్‌ని చూసుకోవటానికి, కేర్‌టేకర్స్, ఆయాలను, మీ ఇంటివద్దకు పంపబడును. స్త్రీ/పు వర్కర్స్ కావలెను. ఫోన్ : 6309807798, 9121099519 [H-788353]

TOURS & TRAVELS

- 29/10 రామేశ్వరం 10రో, 15/11 ఉజ్జయిని, సోమనాథ్ 10రో, 8/12 శ్రీలంక, 15/12 కాశీలో 9రో., 22/1 పూరి, కలకత్తా భైరవనాథ్ 12రో, జంగం గ్రామన్ స్వామి, ఫోన్ : 9704841370 [HA-11752]
- 14/10 దసరా హాలిడేస్ రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం, 10రో. 28 వేల. (రిజిర్వుడ్ సీట్స్) 15/11, కార్తీక. 5 ద్వార, సముద్రంలోని శివలింగాలు 17రో. 38వేల. బాస్కర రావు. ఫోన్ : 9848486847 [H-11741]
- దక్షిణ యాత్ర: 27-9-23, ఆగ్రా, యమునోత్రి, గంగోత్రి, కేదార్, బద్రీనాథ్ 14రో. రూ. 35 వేలు, & 12-10-23 రామేశ్వరం, కన్యాకుమారి, మధురై 11రో. రూ. 15 వేలు, భాగ్య లక్ష్మీ టూర్స్. ఫోన్ : 8897617094 [HA-94841]
- గోవా, కర్ణాటక గోకర్ణ, శృంగేరి, ధర్మస్థల, ఉడిపి, మూకాంబిక+20 క్షేత్రాలు 10 రోజులు Sep. 5న, దసరాకు Oct. 12న రామేశ్వరం, అరుణాచలం+30 క్షేత్రాలు 10 రోజులు, లక్ష్మీటూర్స్ - 9866246466 [HA-13656]

Wanted

- టిఫిన్ సెంటర్ లో స్టోర్ బాయ్స్, స్టోర్ మెయింటైన్స్ ఇంచార్జ్, స్టోర్ సూ॥వైజర్స్, క్యాషియర్ కావలెను. జీతం+భోజన వసతి కలదు. ఫోన్ 9652134626, 9666934949. [H-781273]
- వాటర్ ప్లాంట్ వర్కర్స్ Maintain చేయుటకు సూపర్‌వైజర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం+ కమీషన్. పనిచేయుటకు వర్కర్ కావలెను. ఫోన్ 9110563631, 9491309136 [H-189622]
- మీడియా ఎడిటింగ్, వెబ్‌సైట్ డాటాఎంట్రీ, టెలికాలర్, రిసెప్షనిస్ట్, పాస్టర్స్, క్రిస్టియన్స్, డ్రైవర్, వర్క్ హెల్పర్స్, సూ॥ వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్, గార్డెన్ వర్క్, వ: 18-72, జీ: 10-20K ఫోన్ 9505261777 [H-788306]
- అశోక్ నగర్ లో గల కేఫ్ క్లబ్‌లో పని చేయుటకు టీ మాస్టర్లు కావలెను. అనుభవం ఉన్నా లేకున్నా మేము ట్రైనింగ్ ఇచ్చి పెట్టుకుంటాం, మంచి జీతం ఇవ్వబడును. ఫోన్ 7981760261 [H-788410]
- సాయంత్రం షిఫ్ట్ (సా॥ - రా॥11) విజయనగర్ కాలనీ(మాసబ్‌ట్యాంక్)వర్డర్స్/స్టాఫ్‌లో విస్తృతమైన "అత్యవసర అవసరం" సంప్ర:At Neolive Multi-Speciality Clinic. 7675817676, 8374008596 [H-781278]
- సోమాజిగూడ, గచ్చిబౌలి, అమీర్‌పేట్, మాదాపూర్, సికింద్రాబాద్ & ఉప్పల్ లోని ప్రఖ్యాత ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కంపెనీకి హౌస్ కీపింగ్ స్టాఫ్ (M/F) కావలెను. జీతం: 9500-15000. ఫోన్ : +918977937582, +917207711321 [H-781277]
- ఒక వ్యాపార సంస్థలో స్థిరంగా ఉండి సహాయ పడుటకు అడ మనిషి కావలెను జీతం తో పాటు ఉచిత భోజన సౌకర్యం కలదు. ఫోన్ : 7013171592 [HA-94865]
- హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీతం: 18K. ఫోన్ : 9640468899, 9640258899 [H-189329]
- టీవీస్ బ్యూటీ పార్లర్ కొరకు టీవీ బ్యూటీషియన్ కావలెను. అల్ వర్క్స్ వచ్చి ఉండవలెను. సాలరీ+ బస్ పాస్ RTC "X" రోడ్స్, అశోక్ నగర్, మెయిన్ రోడ్డు దగ్గర వారికి ప్రాధాన్యత. ఫోన్ : 8977524474 [HA-14714]
- అమీర్‌పేట్ లో సెక్యూరిటీ సూ॥వైజర్స్ కా॥ 12గం. డ్యూటీ, జీ. 15వేలు, బేగంపేట్, అమీర్‌పేట్ లో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12గం. డ్యూటీ, జీ. 13వేలు, సంప్ర: 7032086797, 9849830907 [H-788670]
- టిఫిన్ సెంటర్ కొరకు Exp. గల సెఫ్స్, హౌస్‌కీపింగ్ లేడీస్, డ్యూటీ 8గం. జెంట్స్ 12గం. జీ. 10K-12K, భో+ టిఫిన్ ఫ్రీ, నాగోల్, బండ్లగూడ. ఫోన్ : 8121103098, 9876927984 [H-796939]
- ప్రముఖ ఆసుపత్రి సికింద్రాబాద్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్ వైజర్స్ (Q.డిగ్రీ) పురుషులు, సానిటేషన్ వర్కర్స్ కావలెను. ఫోన్.9346800433, 7207655369 [HA-1924]
- లేడీ గార్డ్స్ వెంటనే కావలెను. షైక్ పేట్, మూరారం నందు హాస్టల్ లలో మరియు హాస్పిటల్‌లలో పనిచేయుటకు మంచి జీతం. సంప్ర: ఫోన్ : 9390882568, 9701900766. [H-189586]
- ప్రముఖ హౌస్ కీపింగ్ సంస్థలో పనిచేయుటకు అనుభవంగల ఫీల్డ్ ఆఫీసర్స్, ట్రైనింగ్/ఆపరేషన్ మేనేజర్స్, సూపర్ వైజర్స్ కావలెను. కన్సల్టెన్సీ కాదు. Sal: 30K-50K at Madhapur (Walk-in 2nd, 4th, 5th). Ph: 7671954016. [HA-11751]
- గ్రామీణ ప్రాంతాలలో ప్యూరిఫైడ్ వాటర్ పై ప్రముఖ సంస్థలో పనిచేయడానికి సిబ్బంది కావలెను. అర్హత: ఎలక్ట్రీషియన్ / డిగ్రీ, స్థానిక జిల్లా వారికి ప్రాధాన్యత. ఫోన్ : 8143801441 [H-788303]
- చింతల్ లోని అపార్ట్ మెంట్స్‌లో పని చేయుటకు వాచ్‌మెన్ లేదా ఆయాలు కావలెను. రూమ్ + జీతం: 8000 ఇవ్వబడును. సంప్ర: 8688955155 [H-788584]
- శ్రీ సాయి హోం కేర్ 24/7 మా వద్ద వుండి మంచంమీద ఉన్న వృద్ధులకు సేవ చేయటానికి, పిల్లలను చూడటానికి పని వారు కావలెను. ఫోన్ : 9533909627, 9494071023 [H-189406]
- హౌస్‌కీపింగ్ సెంటర్ హాస్పిటల్‌లో పనిచేయుటకు, భాషాగూడలో సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను & డ్రైవర్స్. ఫోన్ : 9885657756, 9963077722, మెట్రో మేనేజ్‌మెంట్, జీడిమెట్ల. [H-189390]
- హైదరాబాద్‌లో తుక్కుగూడకు డిప్లొమా/బీటెక్/EEE, ఎలక్ట్రానిక్స్/మెకానికల్స్/ITIఫిట్టర్స్/ ఎలక్ట్రానిక్స్/ఎక్స్‌పీరియన్స్, ఫ్రెషర్స్ కావలెను. జీతం: 12500 K-20K. ఫోన్.9573491767, 9866709596. [HA-1526]
- అన్నపూర్ణ హోమ్‌కేర్ పెద్దవారికి సేవ చేయుటకు, పేషెంట్ కేర్, బేబీ కేర్, ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. జీతం : 16000/- 30000/- రూమ్ + భోజన సౌకర్యం 6302978589, 8890427694 [H-788827]
- రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP No.1) హైదరాబాద్ లో శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను. భోజనం+వసతి, జీతం 15-16 వేలు. ఫోన్ 8247500952, 9515108630 [H-788526]
- మ్యాట్రిమోనిలో పనిచేసిన అనుభవం ఉన్న అమ్మాయిలు వెంటనే కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్ర: ఎర్రగడ్డ, మోతీనగర్, Hyd. ఫోన్ : 8520829819, 7386429819 [HA-13686]
- పెస్ట్ ఆపరేటర్స్ మరియు హెల్పర్స్ Only జెంట్స్ వెంటనే కావలెను. Age: 18-40 సం॥ లోపు, సికింద్రాబాద్. ఫోన్ : 9705575608, 8886024602 [H-189326]
- 24 గం. ఇంట్లోనే ఉంటూ ఇంటి, వంట & బేబీకేర్, వృద్ధులను చూసుకొనుటకు అర్జెంటుగా అనుభవం ఉన్నా / లేకున్నా స్త్రీలు కావలెను. వ. 18-45సం॥. జీతం: 15-18వేలు. రూం+భోజనం ఫ్రీ. ఫోన్ : 9398165519 [H-788579]
- Non-Local ఉద్యోగాలు M/F వయస్సు 18+ ఆకర్షణీయమైన జీతం కలదు. ఆసక్తి వున్న వారు మాత్రమే. సంప్ర. ఫోన్ : 9014597788 [H-788669]
- గుంటూరు జిల్లా, సత్తెనపల్లి దగ్గరలో 4.62 ఎకరాలలో 5000 Sftలో నిర్మించిన షెడ్లు, డెయిరీ గొర్రెల ఫామ్లీ, పార్కింగ్‌కు అనువైనవి మరియు గెస్ట్‌హౌస్ అమ్మబడును. 9652335556 [G-400]
- USA లో 1 సంవత్సరమున్న బాబును చూసుకోవడానికి & వంట చేయడానికి అమెరికా వీసా ఉన్న నానీ వెంటనే కావలెను. Whatsapp Call only on +17326662540. [K-1185593]
- ప్రముఖ ప్రైవేట్ లిమిటెడ్ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు ఉద్యోగం చేయుటకు అనుభవం గల ఫీమేల్ టెలికాలర్స్, మార్కెటింగ్ సిబ్బంది కావలెను. అర్హత : ఏదైనా డిగ్రీ, వయస్సు : 25-40 సం॥లు వివరాలకు సంప్ర. 89770 19891. [M-10255]
- మియాపూర్, గచ్చిబౌలి, ఉప్పల్ నుండి హెవీబస్ డ్రైవర్లు కావలెను. 22 రోజుల డ్యూటీ. సంప్రదించు నం. ఫోన్ : 9100900009. [HA-0045]
- జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-11727]
- Urgent Required 4 No's House Maid Lady's Age 18-26, Tarnaka Sec-Bad. Ph: 8125726969, 7842615091 [HA-94905]
- Wanted Female Typist Cum Office Assistant to Work in Office near Lakdikapool, Hyderabad, with 2-3years Experience. GST Knowledge preferable. Mail you resume to kherlaj@hotmail.com Ph: 040-23243463 [H-94863]
- Wanted Diploma Civil Holder for Working at Bank Valuers Office @ Hyderabad, 2 Wheeler Must Pref : Bank Valuer Asst., Ph : 95538 35511 [V-797306]
- Wanted Experienced Supervisors for Waterproofing Works. Call : 8790508663 [HA-05042]
- Wanted Adviser for Leading Life Insurance Company Age: 25-70Yrs. Expected Income 40,000/-PM. 3 Days Training, Ph: 9000231871 [H-796940]
- Wanted Female Telecallers for Banking Process of Business & Mortgage Loans ATT. Salary + Inc. Language: Telugu, Hindi, English, Area: S R Nagar, Contact: Srinivas Chary: Ph: 9949144400. [HA-54]
- Design & Estimation Engineering, Exp in Mechanical Auto Cad, Engineering Drawings etc having min 2 yrs Exp. Sun Gold Engineering & equipments Pvt. Ltd. Madhapur, Ph: 9666666372, 8000001277 [HA-30088]
- Wanted Pest Control Technicians at Isnapur, Fre/Exp. Q: 10+2, Good Salary + ESI + PF, Hetero Pest Solutions, Vidya Nagar, Hyd. 9441737022, 9866371441 [H-189327]
- Wanted Marketing Executives (Male) with good Exp. Salary 15k-20k + Incentives, 2 Wheeler (must) Contact: 9985733934 [HA-1101]
- MEENAXY PHARMA(P) Ltd, Wanted Accountant-01, Sales Executives-2, MBA Marketing-4 at Hyderabad. ✆ 90005 95965, 96183 50980. [O-191577]

FACULTY TEACHERS

- Wanted Teachers For Maths, English Physics, Biology, Primary Hindi, Pre Primary Uppal, Ramnagar & Kavadiguda. Ph: 8019008009, 7288002000. [H-788403]
- Upper Primary School Medchal Road, Wanted Inter, Graduate Lady Trained or Not For School Assistant. Contact : 8019130160 [HA-14718]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు, ప్రతి అదనపు లైనుకు రూ. 540/-)

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
ఆర్మాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

బ్యాంక్ ఆఫ్ బరోడా

Bank of Baroda

ఏలూరు బ్రాంచ్, డి.నెం.36-1-25, విజయ గ్యాస్ గోడౌన్ దగ్గర, తెనాలీ రోడ్డు, ఏలూరు, ఆంధ్రప్రదేశ్ - 534001 (ఫోన్ : 08812-230896)

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ కృష్ణ సీ ఫుడ్స్, ప్రొప్రయిటర్ [illegible] రిజిస్టర్డు ఆఫీస్ : డి.నెం. 27-4-3-జి2, [illegible] బ్రాంచ్ ఆఫీస్ : డి.నెం.24ఎ-8-5, [illegible] ఏలూరు. పార్టనర్స్ : 1. శ్రీ పత్సవాయి సాయి వెంకట సుబ్రహ్మణ్యం వర్మ, తండ్రి : కృష్ణంరాజు పత్సవాయి, ఇ.నెం.239, న్యూ సంతోష్ నగర్, వెంకటేశ్వర గుడి దగ్గర, సైదాబాద్, హైదరాబాద్, తెలంగాణ - 500059. 2. శ్రీమతి కుంచే శ్రీ లక్ష్మి, భర్త : [illegible] విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520013. హామీదారులు : 1. శ్రీ పత్సవాయి సాయి వెంకట సుబ్రహ్మణ్యం వర్మ, తండ్రి : కృష్ణంరాజు పత్సవాయి, ఇ.నెం.269, న్యూ సంతోష్ నగర్, వెంకటేశ్వర గుడి దగ్గర, సైదాబాద్, హైదరాబాద్, తెలంగాణ - 500059. 2. శ్రీమతి కుంచే శ్రీ లక్ష్మి, భర్త : [illegible] విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520013. (ఓవర్ డ్రాఫ్ట్ లోన్ అకౌంట్ నెం.: 75410400000298)

విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, తెనాలి రోడ్డు, ఏలూరు బ్రాంచ్ మీకు మంజూరు చేసిన ఆర్థిక సహాయం - ఓవర్ డ్రాఫ్ట్ లోన్ అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

[illegible] తేది.24-08-2023న [illegible] తేది.22-08-2023 నుండి [illegible] రూ.4,92,83,904.83 [illegible] తేది.01.08.2023 నుండి [illegible]

[illegible]

తేది : 02-09-2023
ప్రదేశం : ఏలూరు
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

క్లుప్తంగా...

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా కీర్తిరెడ్డి



నియామక పత్రం అందుకుంటున్న కీర్తిరెడ్డి

శ్రీనగర్‌కాలనీ: బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలిగా జూటూరి కీర్తిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు నియామకపత్రాన్ని పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ... బీజేపీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ బీజేపీ కన్వీనర్ కుఖాల గంగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కీర్తిరెడ్డి అనుచరులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుతూ సంబురాలు జరుపుకొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరంలో పాల్గొన్న విజయారెడ్డి

ఖైరతాబాద్: పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఖైరతాబాద్ డివిజన్‌లోని శ్రీనివాసనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సహకారంతో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, పీడియాట్రిక్ డాక్టర్లు రోగులను పరీక్షించి మందులు అందజేశారు. కార్యక్రమంలో పీజేఆర్ ఫౌండేషన చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ విజయారెడ్డితో పాటు వైద్యులు పాల్గొన్నారు.

దిగ్విజయ్ సింగ్‌ను కలిసిన రోహిణ్‌రెడ్డి



ఫిలింనగర్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి వేడుకల్లో భాగంగా దసపల్లా హోటల్‌లో జరిగిన వైఎస్సార్ రైతేరాజైతే పుస్తకావిష్కరణ కార్యక్రమానికి హైదరాబాద్‌కు విచ్చేసిన ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్‌ను ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సి. రోహిణ్‌రెడ్డి ఎయిర్‌పోర్ట్‌లో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ డీసీసీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలు, పార్టీ పరిస్థితిపై ఆయనకు వివరించారు. రోజురోజుకు పార్టీ బలోపేతం అవుతున్నదని వెల్లడించారు.

సాయుధ పోరాటాన్ని స్మరించుకుందాం: సీపీఐ



కటౌట్ వద్ద సీపీఐ నాయకులు

హిమాయత్‌నగర్: తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్మరించుకుందాం అనే నినాదంతో ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు జరిగే వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించుకుందామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఇ.టి.నరసింహా పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన భారీ కటౌట్‌ను శనివారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ వద్ద ఆవిష్కరించారు. వార్షికోత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ సీనియర్ నాయకులు ప్రేం పావని తదితరులు పాల్గొన్నారు.

కుక్కను కొట్టొద్దన్నందుకు.. మహిళపై కానిస్టేబుల్ దాడి

బంజారాహిల్స్: తన పెంపుడు కుక్కను ఎందుకు కొడుతున్నావని అడిగిన మహిళపై కానిస్టేబుల్ దాడికి పాల్పడిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... యూసుఫ్‌గూడ పోలీస్ లైన్స్‌లో నివసించే సీతా బండారి పెంచుకుంటున్న కుక్కను ఇబ్రహీం పట్నం 3వ పటాలం కానిస్టేబుల్ బ్రహ్మం మద్యం మత్తులో కొడుతుండగా ఆమె ప్రశ్నించింది. కొట్టవద్దంటూ వెళ్లిన ఆమెను బ్రహ్మం తీవ్రంగా కొట్టడమే కాకుండా అసభ్యంగా ప్రవర్తిస్తూ కిందకు నెట్టేశాడు. ఆమెను అసభ్యంగా తాకుతూ న్యూసెన్స్‌కు పాల్పడ్డట్లు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కానిస్టేబుల్ బ్రహ్మంపై ఐపీసీ సెక్షన్ 354, 323 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నాళ్లో వేచిన ఉదయం..



లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ పట్టాలను అందజేస్తున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

- సొంతింటి కల సాకారమైన వేళ...
- లబ్ధిదారుల్లో ఆనందోత్సాహాలు

బంజారాహిల్స్: ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ ఎట్టకేలకు శనివారం ప్రారంభమైంది. ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలో 500 మందికి పారదర్శకంగా ఈ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించారు. కొల్లూరులో 300 మందికి, అమీన్‌పూర్‌లో 200 మందికి ఇళ్ల కేటాయింపు నిర్వహించగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులందరూ శనివారం ఉదయమే నెక్లెస్ రోడ్డుకు చేరుకొని అక్కడి నుంచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్సుల్లో కొల్లూరు, అమీన్‌పూర్‌కు చేరుకున్నారు. అంతకుముందే ఎమ్మెల్యే దానం లబ్ధిదారులందరినీ పేరుపేరునా పలకరించారు. వారితో కలిసి కొల్లూరు వరకు ప్రయాణించారు.



లబ్ధిదారులకు బస్సుల్లో కొల్లూర్‌కు తరలిస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

పేదల పక్షపాతి సీఎం కేసీఆర్: ఎమ్మెల్యే మాగంటి

వెంగళరావునగర్: ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపాతి అని అందువల్లనే పేద ప్రజలకు ఉపయోగపడేలా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని బీఆర్‌ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డబుల్ బెడ్‌రూం పథకాన్ని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని 500 మంది లబ్ధిదారులకు శనివారం కొల్లూర్‌లో పొజిషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాగంటి మాట్లాడుతూ... తొలివిడతగా డ్రా పద్ధతిలో 500 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారని, మిగిలిన 3500 మందికి కూడా విడతల వారీగా డబుల్ బెడ్‌రూం ఇళ్లను అందజేస్తారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లను ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. కార్పొరేటర్లు దేదీప్య విజయ్, రాజేశ్‌కుమార్ పటేల్, సి.ఎన్.రెడ్డి, ఆయా డివిజన్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంజీవ, సంతోష్, కృష్ణమోహన్, ప్రదీప్, అంబటి రామకృష్ణ, విజయ్‌కుమార్, నజీర్, విజయసింహా, సిరాజ్, షరీఫ్ పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే మాగంటి

గూడు దక్కింది.. మనసు మురిసింది

రహమత్‌నగర్: డబుల్ బెడ్ రూం ఇళ్ల కల సాకారం కావడంతో లబ్ధిదారుల్లో ఆనందం అవధులు దాటింది. తమ జీవితంలో జీవితంలో ఇలాంటి అవకాశం రావడం అరుదని వారు హర్షం వ్యక్తం చేశారు. రహమత్‌నగర్ డివిజన్‌కు చెందిన 70 మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించారు. లబ్ధిదారులను బస్సుల్లో కొల్లూర్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో శనివారం కొల్లూర్‌లో మంత్రి హరీశ్‌రావు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ల చేతుల మీదుగా లబ్ధిదారులు పొజిషన్ సర్టిఫికెట్లను అందుకున్నారు.

పరేషాన్ కావొద్దు.. అందరికీ ఇళ్లొస్తాయి..

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

బంజారాహిల్స్: ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వర కాలనీ, సోమాజిగూడ, ఖైరతాబాద్, హిమాయత్‌నగర్ డివిజన్లకు కలిపి మొత్తం 5 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు అయ్యాయని మొదటి దశలో శనివారం 500 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని మిగతా అందరికీ విడతల వారీగా ఇళ్ల కేటాయింపు జరుగుతుందని ఏ ఒక్కరూ ఆందోళన చెందవద్దని... పరేషాన్ కావొద్దని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మొదటి దశలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వచ్చిన 500 మంది లబ్ధిదారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మిగతావారికి కూడా దశలవారీగా పంపిణీ చేస్తామని దానం స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలకు అనుగుణంగా అర్హులైన వారందరూ లబ్ధి పొందుతారని అన్నారు. ఇక డబుల్ బెడ్‌రూమ్‌లు రావు ఇంతే అంటూ కాంగ్రెస్, బీజేపీ నేతలు దుష్ప్రచారం చేస్తారని వారి అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు 14 వేల మంది దరఖాస్తు చేసుకుంటే అన్ని అర్హతలు ఉన్న 5 వేల మందిని గుర్తించామని ఎమ్మెల్యే నాగేందర్ వెల్లడించారు. ఈ 5 వేల మంది ఏ మాత్రం ఆవేదన చెందవద్దని అన్నారు. అలాగే నియోజకవర్గానికి గృహలక్ష్మి పథకం కింద 6 వేల మందికి లబ్ధి చేకూరబోతుందని ఈ పంపిణీ కార్యక్రమం కూడా త్వరలోనే జరుగుతుందన్నారు. గ్రౌండ్‌ఫ్లోర్ ఉంటే మొదటి అంతస్తు కట్టుకోవడానికి కూడా గృహలక్ష్మి పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇవి కూడా దశలవారీగా పంపిణీ చేస్తామని వెల్లడించారు. ప్రతి నెలా 300 మందికి బీసీ బంధు కింద ప్రయోజనం చేకూరుస్తామన్నారు. దళిత బంధులో 1100 మందికి లబ్ధి చేకూరబోతుందని అన్నారు. ఈ పథకాలకు ఏ ఒక్కరికి పైసా కూడా లంచం ఇవ్వొద్దని అన్నారు. ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరాల ఏర్పాటు



ఫిలింనగర్‌లో ఓటరు నమోదు కేంద్రం వద్ద వివరాలు తెలుసుకుంటున్న స్థానికులు

బంజారాహిల్స్: వచ్చే అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. ఇందుకోసం శని, ఆదివారాల్లో నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదుకు అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని 245 పోలింగ్ బూత్‌లలో బీఎల్‌వోలు ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటర్ల తుది జాబితాను అక్టోబర్ 4న ప్రకటించనున్నారు. ఆ జాబితాలో పేరు ఉండాలంటే ఈ నెల 19 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. సులువుగా దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంఘం ఎన్నోమార్గాలను అందుబాటులోకి తెచ్చింది. అధికారులు బీఎల్‌వోలకు సాధ్యమైనంత వరకు ఆన్‌లైన్‌లోనే ఓటరు నమోదు చేయాలని ఆదేశించారు. దీంతో శనివారం ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఆన్‌లైన్‌లోనే తప్పొప్పుల సవరణతో పాటు కొత్త ఓట్లను నమోదు చేశారు. మరోవైపు కొత్త ఓటు నమోదుకు ఫారం-6, పేరు తొలగించేందుకు ఫారం-7, సవరణలకు ఫారం-8 ఆధారంగా దరఖాస్తులు చేసుకోవచ్చు. ఆధార్, పదో తరగతి మార్కుల మెమో, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ధ్రువీకరణ పత్రాలు వెంట తీసుకెళ్లాలని అధికారులు తెలిపారు.

నవంబర్ 19 నుంచి కోటి పార్థివ లింగార్చన



లింగాలను ప్రదర్శిస్తున్న నిర్వాహకులు

పంజగుట్ట: శ్రీ విజయానందనాథ గురు సేవా సమితి ఆధ్వర్యంలో కలియుగంలోనే మొదటి సారి కాశీలో కోటి పార్థివ లింగార్చన నిర్వహించనున్నట్లు సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తంగిరాల రామచంద్ర సాయి తెలిపారు. కార్తీకమాసంను పురస్కరించుకుని నవంబర్ 19 నుంచి 27 వరకు కాశీలోని శివలా ఘాట్ వద్ద ఉన్న చేత్ సింగ్ కోటలో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో పూజ్య గురూజీ అనీల్‌కుమార్ జోషి, సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకట కె.గంజమ్, అంబాప్రసాద్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ... కోటి పార్థివ శివలింగార్చన భూమిపై ఇప్పటివరకు ఎక్కడా జరగలేదన్నారు. పంచభూతాల్లో కలిసే వాటిని పార్థివ అని అంటారని మట్టితో తయారు చేసి నీటిలో, మట్టిలో కలిసిపోయే శివలింగాలను చేసి వాటికి అభిషేకం చేసినా భగ్నం కలగకుండా ఉండేలా లింగాలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 80 లక్షల లింగాలు పూర్తిచేశామని తెలిపారు. కార్యక్రమానికి భారతదేశ వ్యాప్తంగా ఎంతో మంది వేద బ్రాహ్మణులు, పండితులు, వివిధ పీఠాధిపతులు పాల్గొంటున్నారని తెలిపారు.

ఓటరు జాబితాలో తప్పనిసరిగా పేరుండాలి: బీఎల్‌ఓ

వెంగళరావునగర్: ఓటర్లు తమ పేరును ఓటరు లిస్టులో ఉందో లేదో తెలుసుకోవాలని, తమ వద్ద ఓటరు ఐడీ కార్డు ఉంటే సరిపోదని బీఎల్‌ఓలు అనూరాధ, వెంకటేష్ స్పష్టం చేశారు. యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని 178, 179, 180, 181, 182, 183, 186, 187, 188, 189, 190 ఓటరు లిస్టుల తనిఖీల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తప్పనిసరిగా ఓటర్ల పేర్లు లిస్టులో ఉండాలని సూచించారు. ఎవరి పేరైనా లేకపోతే తక్షణమే వచ్చి తగిన సర్టిఫికెట్లు అందజేసి పేరును చేర్చుకోవాలని అన్నారు. అదేవిధంగా స్థానిక బీజేపీ నేతల సహకారంతో ఓటరు లిస్టులో చనిపోయిన వారి పేర్లు, డబుల్ పేర్లు, చిరునామా మారిన వారి వివరాలను తెలుసుకుని సరిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆయా బీఎల్‌ఓలతో పాటుగా బీజేపీ నేతలు బి.జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్, నాగార్జున, శ్రీనివాస్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కళలు సంస్కృతికి ప్రతీక



ప్రసిద్ధకు బహుమతిని ప్రదానం చేస్తున్న దృశ్యం

గన్‌ఫౌండ్రీ: కళలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. శనివారం రవీంద్రభారతిలో నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహించిన 48వ అఖిల భారత పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూచిపూడి, భరతనాట్యం, కథక్, కర్ణాటక సంగీతం వంటి విభిన్న రంగాల్లో 48 సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో పోటీలను నిర్వహించి కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్మన్ దీపికారెడ్డి మాట్లాడుతూ... తమ సంస్థ తరఫున కళాకారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. జూనియర్ వయోలిన్ విభాగంలో హైదరాబాద్‌కు చెందిన ప్రసిద్ధ ప్రథమ స్థానంలో నిలిచారు. అంతకు ముందు కళాకారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్థిక శాఖ డిప్యూటీ డైరెక్టర్ వసుంధర, సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయ్‌కుమార్, సంగీత విద్వాంసులు బ్రహ్మశ్రీ లోకనాథ శర్మ తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా భారత్‌వంశ్ సాంస్కృతిక నృత్యాలు



సాంస్కృతిక ప్రదర్శనలో జేహెచ్‌పీఎస్ విద్యార్థులు

ఫిలింనగర్: జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం అయిదో తరగతి విద్యార్థులు భారత్‌వంశ్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను, ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమం భారతదేశంలోనే ప్రసిద్ధ రాజవంశాలపై థీమ్ ఆధారిత కార్యక్రమంగా గొప్పగా నిర్వహించారు. దేశంలో విశిష్ట రచనలు, సుదీర్ఘ వారసత్వంగా చెప్పుకునే అంశాలపై సాంస్కృతిక ప్రదర్శనలు కన్నుల పండువగా నిర్వహించారు. విద్యార్థులు తమ నైపుణ్యాలు, సామర్థ్యాలు పొందేందుకు ఈ వేదిక ఉపయోగపడిందని స్కూల్ చైర్మన్ ఎ.మురళీముకుంద్ తెలిపారు. వివిధ రాజవంశాలకు ప్రాతినిధ్యం వహించే నృత్యాలకు అహూతులు ఫిదా అయ్యారు. ప్రాథమిక ప్రధానోపాధ్యాయురాలు విధుమోహన్, వైస్ ప్రిన్సిపాల్ పి.కాంచనవల్లి తదితరులు పాల్గొన్నారు. తల్లిదండ్రులు కూడా కార్యక్రమాన్ని తిలకించే అవకాశాన్ని కల్పించారు.

అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి



కార్యకర్తలతో కార్పొరేటర్ మహాలక్ష్మి గౌడ్

హిమాయత్‌నగర్: అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మిగౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి పలు వార్డులకు సంబంధించిన బీజేపీ కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో ఆమె రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామన్‌గౌడ్‌తో కలసి సమావేశమయ్యారు. ఓటర్ల జాబితా వెరిఫికేషన్‌లో ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొని దొంగ ఓట్లను గుర్తించాలని ఆమె సూచించారు.

స్పా నిర్వాహకులకు కౌన్సెలింగ్

- నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తథ్యం
- జూబ్లీహిల్స్ ఏసీపీ హరిప్రసాద్



మాట్లాడుతున్న ఏసీపీ హరిప్రసాద్

ఫిలింనగర్: ఫిలింనగర్‌లోని స్పాలు, మసాజ్ సెంటర్లపై యాంటీ ట్రాఫికింగ్ సెల్, ఫిలింనగర్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. సీసీఎస్ టీమ్‌తో కలిసి నిర్వహించిన ఈ స్పెషల్ ఆపరేషన్‌లో ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అయిదు స్పాలలో నిబంధనలు పాటించడం లేదని గుర్తించారు. బోధి వెల్‌నెస్‌స్పా, సెన్సెస్ ట్రాంక్విల్ స్పా, మేఘావి స్పా, రువాన్ థాయ్ స్పా, కనాస్ లగ్జరీ స్పాలపై కేసులు నమోదు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని స్పాల నిర్వాహకులకు శనివారం ఫిలింనగర్ పోలీస్ స్టేషన్‌లో జూబ్లీహిల్స్ ఏసీపీ హరిప్రసాద్ కౌన్సెలింగ్ నిర్వహించారు. తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని కోరారు. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కస్టమర్ల వివరాలు తప్పనిసరిగా రికార్డు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి

లిబర్టీ: సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు కె.వి.శ్రీధర్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సభ శనివారం లిబర్టీ వద్ద ఉన్న లిబర్టీ ప్లాజాలోని రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి వైఎస్సార్ ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని గుర్తు చేశారు. నేతలు వాసుదేవరావు, నాగిళ్ల నవీన్‌కుమార్, అరుణ్‌రెడ్డి, చిత్ర పాల్గొన్నారు.

ముగిసిన శ్రీవారి అధ్యయనోత్సవాలు



అధ్యయనోత్సవాలు నిర్వహిస్తున్న అర్చకులు

వెంకటేశ్వరకాలనీ: శ్రీనగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి అధ్యయనోత్సవాలు శనివారం ముగిశాయి. ముగింపు వేడుకల్లో భాగంగా ఉదయం ప్రాబోదకి నివేదన, ఆళ్వారాదులకు తిరుమంజనోత్సవం, ప్రబంధ సేవాకాలం, ఆరగింపు, తీర్థ ప్రసాద గోష్టి జరిగింది. సాయంత్రం శ్రీ స్వామివారి సేవ, ఆళ్వారాదుల సేవ, ప్రబంధ సేవాకాలం, శ్రీ నమ్మాళ్వార్ల పరపదోత్సవం నిర్వహించారు. శ్రీ నమ్మాళ్వార్ల అధ్యయనోత్సవం పరమ పదోత్సవాలను తిలకించి ఆళ్వారాదుల తీర్థ ప్రసాద గోష్టిని స్వీకరించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయంలో ఆధ్యాత్మికత నెలకొంది. ఆలయ ఈవో ఎన్. లావణ్య స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు.

కిరాణా దుకాణాల ముసుగులో బెల్టు షాపులు

బంజారాహిల్స్: కిరాణా దుకాణాల ముసుగులో బెల్టు షాపులు నడుపుతున్నవారిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు... యూసుఫ్‌గూడ సీ బ్లాక్‌లో మామిళ్ల చంద్రమ్మ అనే మహిళ చెర్రీ కిరాణ స్టోర్ నిర్వహిస్తూనే అక్రమంగా షాపులో మద్యం సీసాలు విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఎస్ఐ రామునాయుడు ఆధ్వర్యంలో పోలీసులు దుకాణంపై దాడి చేసి పెద్ద ఎత్తున మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. చంద్రమ్మపై కేసు నమోదు చేశారు.


అంబేద్కర్‌నగర్‌లో...

జూబ్లీహిల్స్ రోడ్ నెం. 46లోని అంబేద్కర్‌నగర్‌లో కొమ్ము శేఖర్ అనే వ్యక్తి కిరాణా షాపు ముసుగులో మద్యం విక్రయిస్తుండగా సమాచారం అందుకున్న ఎస్ఐ రాకేష్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. దుకాణంలో విక్రయానికి సిద్ధంగా ఉన్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని నిర్వాహకులపై కేసు నమోదు చేశారు.

సెక్టార్ ఎస్ఐలతో ఏసీపీ సమీక్ష

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న సెక్టార్ ఎస్ఐలతో జూబ్లీహిల్స్ ఏసీపీ హరిప్రసాద్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. త్వరలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో అన్ని సెక్టార్లలోని పోలింగ్ స్టేషన్లతో పాటు తమ సెక్టార్‌లోని ప్రాంతాలపై సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండాలని ఎస్ఐలకు సూచించారు. తమ పరిధిలో ఏ సంఘటన జరిగినా సెక్టార్ ఎస్ఐకి సమాచారం ఉండాలని, బందోబస్తు ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లపై సన్నద్ధతతో ఉండాలని సూచించారు. సమావేశంలో ఇన్‌స్పెక్టర్ రవీంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆకృతి ఎగ్జిబిషన్ ప్రారంభం



బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో ఏర్పాటు చేసిన ఆకృతి ఎలైట్ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. ఆదివారం కూడా ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

వేడుకగా నరసింహ స్వామి ఆలయ వార్షికోత్సవం



ఖైరతాబాద్: ఖైరతాబాద్‌లో పురాతన శ్రీ బండ నారసింహ స్వామి ఆలయ వార్షికోత్సవాలు శనివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. పూజారులు తింత్రిణీపురం శ్రీహరి, లక్ష్మయ్య ఆధ్వర్యంలో స్వామివారి బాలభోగం, సత్యనారాయణస్వామి వ్రతం, హోమం, సహస్ర నామార్చన, రాత్రి స్వామి వారి సేవా మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని పల్లకీలో ఖైరతాబాద్ వీధుల్లో ఊరేగించారు.

డ్రగ్స్ కేసులో నిందితుడికి తీవ్ర అస్వస్థత?

గాంధీ ఆస్పత్రి ఐసీయూలో చికిత్స

వెంగళరావునగర్: రెండు రోజుల క్రితం పట్టుబడ్డ డ్రగ్స్ కేసులో నిందితుడు తీవ్ర అస్వస్థతకు గురైనట్టు తెలుస్తోంది. వివరాలివీ... మధురానగర్‌కాలనీలో గది అద్దెకు తీసుకుని గుట్టు చప్పుడు కాకుండా డ్రగ్స్ విక్రయిస్తున్న భరత్ టక్రార్ అనే వ్యక్తిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. అతడిని మధురానగర్ పోలీసులకు అప్పగించారు. రెండు రోజులుగా మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న నిందితునికి రెండుసార్లు గుండెనొప్పి వచ్చినట్టు పోలీసులు పేర్కొంటున్నారు. దాంతో ఆందోళన చెందిన మధురానగర్ పోలీసులు హుటాహుటిన చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ప్రస్తుతం తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో గాంధీ ఆస్పత్రిలో ఐసీయూలో ఉంచి చికిత్స చేస్తున్నారు. ఇదిలా ఉండగా నిందితుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్టు పోలీసులు పేర్కొంటున్నారు. కొంతకాలంగా నిందితుడు డ్రగ్స్‌ను వినియోగించినందునే ఈ పరిస్థితి తలెత్తినట్టు తెలుస్తోంది.

ముగిసిన త్రిరాత్ర మహోత్సవాలు



కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు

పంజగుట్ట: ఆదిభట్ల శ్రీ కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు, సినీ నటి కరాటే కళ్యాణి ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఆదిభట్ల నారాయణదాసు 159వ జయంతి, ఆదిభట్ల కళాపీఠం 12వ వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న హరికథా త్రిరాత్ర మహోత్సవాలు శనివారం ముగిశాయి. మూడు రోజులుగా పంజగుట్ట టోపాజ్ బిల్డింగ్‌లో వీనుల విందుగా సాగుతున్న హరికథా త్రిరాత్ర మహోత్సవ వేడుకలు చూసేందుకు పెద్ద ఎత్తున సంగీత ప్రియులు హాజరయ్యారు. శనివారం సంగీత దర్శకులు వడాల తారకరామారావు భక్తి సంకీర్తన గానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ నటులు మురళీమోహన్, నటులు, రచయిత తనికెళ్ల భరణి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, బుర్రా సాయి మాధవర్, చికోటి ప్రవీణ్, డాక్టర్ గౌతమ్‌రావు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వమే ఉత్తమ మార్గం

▶ మొదటి పేజీ తరువాయి

మహనీయులు ప్రవచించిన జీవన విధానం మంచిదని సూచించారు. శనివారం హైదరాబాద్ శామీర్‌పేటలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో 20వ స్నాతకోత్సవం జరిగింది. ఇందులో సుప్రీం కోర్టు న్యాయమూర్తి, జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ (నల్సా) కార్యనిర్వాహక అధ్యక్షుడు జస్టిస్ సంజయ్‌కిషన్ కౌల్ ముఖ్య అతిథిగా, సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, వర్సిటీ చాన్సలర్ అలోక్ అరాధే అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ సంజయ్‌కిషన్ కౌల్ మాట్లాడుతూ.. "మనుషులం కనుక ఆలోచిస్తాం.. ఒకరికొకరు భిన్నంగా ఆలోచిస్తాం. తర్క, వితర్కాలతో సంభాషించుకుంటూనే శాంతియుతంగా జీవించే సమాజం ఉండాలి. మన రాజ్యాంగ నైతికత కూడా దీన్నే తెలియజేస్తుంది. మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించే విధానంలో అందరి తర్కం, వాదన విని.. అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం లభిస్తుంది. నాలుగు మెదళ్ల సంఘర్షణ నుంచి వచ్చే పరిష్కారం మెరుగ్గానే ఉంటుందనడంలో ఆశ్చర్యం అవసరం లేదు.." అని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు న్యాయం అందేలా కృషి చేయాలని న్యాయ విద్యార్థులకు పిలుపునిచ్చారు.

సీఎం కేసీఆర్ సహకారం మరువలేనిది..


నల్సార్ వర్సిటీలో వసతులు కల్పించడంలో సీఎం కేసీఆర్ సహకారం మరువలేనిదని వర్సిటీ వీసీ శ్రీకృష్ణదేవరావు పేర్కొన్నారు. జ్యుడీషియల్ అకాడమీ కోసం 25 ఎకరాలు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. 25ఏళ్ల నల్సార్ వర్సిటీ ప్రస్థానంలో ఎన్నో కొత్త కోర్సులను తీసుకొచ్చామని, ఎందరో విద్యార్థులను సమాజానికి అందించామని చెప్పారు. లీగల్ ఎయిడ్‌తోపాటు అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను ప్రోత్సహించడంలో నల్సార్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌డీ, ఎల్‌ఎల్‌ఎం, ఎంబీఏ, బీఏ ఎల్‌ఎల్‌బీ ఆనర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలతో పాటు 58 మందికి బంగారు పతకాలను అందజేశారు. ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డితోపాటు ఇతరులు రాసిన పుస్తకాలను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు సీజే ఆవిష్కరించారు. హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వొకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యకార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ముడుపులివ్వకపోతే మూడినట్లే!

S.No	From Shapoorji Pallonji	Amount paid out	Total amount received by Sri Chandra Babu Naidu	A.Y
1	[illegible]	[illegible]	15,00,00,000	2018-19
2	From Hayagreeva	525002135	11,12,90,887	2019-20
3	Shalaka, Annai (Excel from Vinay Nangalia)	529000000	31,76,15,207	2020-21
	From Everett & Naolin (...from Vicky Jain)		10,43,30,000	2020-21
4	From L&T			
5	Pine Trading	19500000	9,42,50,300	2020-21
5	Pioneer	237760000	15,14,59,220	2019-20
7	[illegible] sheet (Unknown Co.)	102130000	18,23,06,380	2020-21
8	Paymentis [illegible]		15,13,59,036	2020-21

In view of the same, please state as to why an amount of Rs. 118,98,13,207 for AY 2020-21 should not be treated as your undisclosed income.

రూ.118 కోట్లకు లెక్కల్లేవని చంద్రబాబుకు ఐటీ జారీ చేసిన నోటీసుల్లో ఒక భాగం



▶ మొదటి పేజీ తరువాయి

ఎలా చేరాయన్న విషయాన్ని ఐటీ శాఖ స్పష్టంగా ఓ పట్టిక రూపంలో వివరించింది. ఇంత స్పష్టమైన ఆధారాలున్నాయి కనుక దీన్ని చంద్రబాబు సంపాదించిన అక్రమ ఆదాయంగా ఎందుకు పరిగణించకూడదో చెప్పాలని నోటీసుల్లో పేర్కొంది.

మనోజ్ పార్థసాని ఏం చెప్పారంటే...

మనోజ్ పార్థసాని కార్యాలయంలో సోదాల అనంతరం ఆయన్ను ఐటీ శాఖ కొన్ని ప్రశ్నలడిగింది. దానికి ఆయనిచ్చిన సమాధానాలను రికార్డు చేసింది. ఆ ప్రశ్న జవాబులు ఎలా సాగాయంటే...

ఐటీ శాఖ: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మీరు తరచూ కలిసేవారా? ఎక్కడ? ఏం మాట్లాడుకునేవారు?

ఎంపీపీ: రాజధాని తాత్కాలిక భవనాల నిర్మాణ పనులు షాపూర్జీ పల్లోంజీ సంస్థకు దక్కాయి. ఆ సమయంలో అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడిని పలు సమావేశాలు, ప్రజంటేషన్ల సమయంలో కలిశాను. ఏపీ టిడ్కో ఇళ్ల నిర్మాణం (2017లో షాపూర్జీ పల్లోంజీ 1.40 లక్షల ఇళ్లను నిర్మించే కాంట్రాక్టును దక్కించుకుంటే 2019 మార్చి నాటికి కేవలం 23వేల ఇళ్ల నిర్మాణాన్నే పూర్తి చేసింది) ఈడబ్ల్యూఎస్ హౌసింగ్, హైకోర్టు నిర్మాణం, అమరావతి రాజధాని ప్రాంతంలో ఇతర విభాగాధిపతులు కార్యాలయాల నిర్మాణాల సమయంలో చంద్రబాబును పలు సందర్భాల్లో కలిశా. ఇవి పూర్తిగా ప్రభుత్వం నిర్వహించిన సమావేశాలు. ఏపీటిడ్కో, ఏపీ సీఆర్‌డీఏ వాళ్లు నిర్వహించే ఈ సమావేశాలకు షాపూర్జీ పల్లోంజీ ప్రతినిధులతో కలిసి నేను హాజరయ్యాను.చంద్రబాబు నాయుడిని తొలిసారిగా వ్యక్తిగతంగా కలిసినప్పుడు... ఆయన 2019, ఫిబ్రవరిలో విజయవాడలోని తన ఇంటికి వచ్చి కలవాలని చెప్పారు. ఆయన చెప్పిన ప్రకారం ఆయన ఇంటికి వెళ్లా. అక్కడకు వెళ్లి కలిసినప్పుడు రాజధానిలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనుల స్థితి గతులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు తన వ్యక్తిగత కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్‌ను నాకు పరిచయం చేశారు. ఆయన చెప్పినట్లుగా నడుచుకోవాలని ఆదేశించారు.

ఐటీ శాఖ: చంద్రబాబు నాయుడు తరఫున శ్రీనివాస్ మీకు ఎలాంటి సూచనలిచ్చారు?

ఎంపీపీ: శ్రీనివాస్ నాకు కొన్ని కంపెనీల జాబితాను పంపిస్తానని చెప్పాడు. ఆ కంపెనీల ద్వారా ముడుపులు తరలించాలని చెప్పారు. శ్రీనివాస్ ఆదేశాల మేరకు సబ్ కాంట్రాక్టు పనులు పొందిన విక్కీజైన్ అనే వ్యక్తి టచ్‌లోకి వచ్చారు. విక్కీ జైన్ నయోలిన్, ఎవరెట్ అనే కంపెనీల పేర్లను ఇచ్చారు. శ్రీనివాస్ ఆదేశాల మేరకు మార్చి, 2019లో నన్ను విజయ్ నంగాలియా అనే వ్యక్తి కలిశారు. ముంబై కొలాబాలో ఉన్న షాపూర్జీ పల్లోంజీ ఆఫీసు బయట ఆయన నన్ను కలిశారు. నంగాలియా, హయగ్రీవ, అన్నై, షలాక కంపెనీలకు సబ్ కాంట్రాక్టు రూపంలో వర్క్ ఆర్డర్ల పేరిట ముడుపుల నగదు తరలించాల్సిందిగా సూచించారు. ఇలా తరలించిన నగదును విక్కీ, వినయ్ నంగాలియాలు చంద్రబాబు నాయుడు ఎక్కడకు చేరవేయమంటే అక్కడకు చేరవేసేవారు. ఈ కంపెనీల్లోకి ఇంకా బోలెడంత నగదు వచ్చింది. అది ఎక్కడి నుంచి వచ్చింది? దాన్ని ఎక్కడకు తరలించారన్న సంగతులు నాకు తెలియవు. ఎందుకంటే కేవలం షాపూర్జీ పల్లోంజీ కంపెనీ నుంచి జరిగిన చెల్లింపుల వరకే నాకు తెలుసు. ఆ విషయం నాకు తెలుసు కనుక దాన్ని శ్రీనివాస్‌కు చెప్పి... ఆ మొత్తం చంద్రబాబుకు చేరిందా లేదా అన్న విషయాన్ని కనుక్కునేవాడిని.

ఐటీ శాఖ: చంద్రబాబు నాయుడు, శ్రీనివాస్ చెప్పినంత మాత్రాన బోగస్ ఇన్వాయిస్‌ల ద్వారా నగదు తరలించడం తప్పు కదా? దాన్ని మీరు ఎందుకు వ్యతిరేకించలేదు?

ఎంపీపీ: శ్రీనివాస్ ఈ కంపెనీల ద్వారా బోగస్ బిల్లులతో నగదు తరలించాలని చేసిన ప్రతిపాదనను మొదట్లో నేను వ్యతిరేకించాను. షాపూర్జీ పల్లోంజి అనేది అతిపెద్ద కార్పొరేట్ సంస్థ అని, అవసరమైతే వాళ్లు అడిగిన మొత్తాన్ని నేరుగా పార్టీ ఫండ్ రూపంలోనే చెల్లిస్తుందని చెప్పాను. అప్పుడు వాళ్లు చాలా స్పష్టంగా చెప్పారు... "ఇది పార్టీ ఫండ్ కాదు. ఈ కంపెనీల ద్వారా మేం చెప్పిన వ్యక్తులకు నేరుగా నగదును తరలించాల్సిందే. ఒకవేళ మీరు గనక మా ఆదేశాలు పాటించకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని. నిజానికి అప్పటికే మేం రాజధానిలో చాలా ప్రాజెక్టుల్లో ఇరుక్కుపోయి ఉన్నాం. నడుస్తున్న అనేక ప్రాజెక్టులతో భారీగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వాళ్లు చెప్పినట్లుగా వినటం తప్ప మాకు వేరే దారి కనిపించలేదు.

టీవీ5 చానల్‌ను బ్యాన్ చేయాలి

- మహిళలను నీచంగా మాట్లాడి క్షమాపణ చెప్పరా?
- ఇదేంటని నిలదీసినందుకు నన్ను చంపుతానంటారా?: పోసాని



సాక్షి, అమరావతి: జర్నలిజం విలువలు దిగజార్చేలా సమాజంలోని మహిళలను అసభ్య పదజాలంతో కించపరుస్తున్న టీవీ5 చానల్‌ను వెంటనే నిషేధించాలని ఏపీ చలనచిత్ర, టీవీ నాటక రంగాభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణమురళి కోరారు. హైదరాబాద్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీవీ5 చైర్మన్ బీఆర్ నాయుడు ప్రోద్బలంతో న్యూస్ రీడర్ సాంబశివరావు సినిమా ఇండస్ట్రీలోని మహిళలపై నీచమైన వ్యాఖ్యలతో అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి దిగజారుడు జర్నలిజాన్ని ఖండించినందుకు తనను చంపుతానని సాంబశివరావు బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు బూతులతో సమాజాన్ని ప్రశ్నించే హక్కును ఏ రాజ్యాంగం, ఏ న్యాయస్థానం ఇచ్చిందని నిలదీశారు. ప్రజా ప్రయోజనకర వార్తలను ప్రసారం చేస్తే రేటింగ్ పెరుగుతుంది తప్ప.. నీచమైన భాషను సమాజం హర్షించదన్నారు. ఆడపడుచులకు టీవీ5 క్షమాపణ చెప్పేంత వరకు పోరాటం చేస్తూనే ఉంటానన్నారు. 'బీఆర్ నాయుడు పెద్ద దొంగ. టీవీ5 చానల్ పెట్టేముందు ఓ వ్యక్తి దగ్గరకు వెళ్లి సాయం అడిగారు. ఆయన రూ.30 కోట్లు ఇచ్చి చానల్ పెట్టుకోమన్నారు. కొన్నేళ్ల తర్వాత సదరు వ్యక్తి డబ్బులు తిరిగి అడిగినందుకు అంతు చూస్తామంటూ బెదిరించాడు. మరో వడ్డీ వ్యాపారి దగ్గర రూ.12 కోట్లు తీసుకుని.. డబ్బులు అడిగితే.. తుపాకీతో చంపుతానని భయపెట్టారు. సాంబశివరావుతో క్షమాపణ చెప్పించి చానల్ నుంచి బయటకు పంపించడం బీఆర్ నాయుడికి ఇష్టంలేదు. మహిళలను తిట్టేవాళ్లంటే నాయుడికి ఎంతో ఇష్టం. తన వెనుక బూతులు తిట్టే లోకేశ్, చంద్రబాబు ఉన్నారనే ధైర్యంతో రెచ్చిపోతూ ఇంకా తిట్టమని ప్రోత్సహిస్తున్నారు. వీళ్ల ఉచ్చం నీచం లేని వ్యక్తులు' అంటూ పోసాని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మెత్తబడని అసమ్మతి!

▶ మొదటి పేజీ తరువాయి

ఇప్పుడు సర్దుబాటుకు ససేమిరా అంటున్నారు. మరోవైపు అధికార పార్టీ ఎమ్మెల్యేలతో అంటకాగి పదవులు, పనులు పొందిన చోటా మోటా నేతలు కూడా ఏదో ఒక సాకు చూపుతూ ప్రస్తుతం దూరం పాటిస్తున్నారు. దీంతో ఎన్నికల ప్రచారంలోకి దిగాలనుకుంటున్న అభ్యర్థుల అడుగులు ముందుకు పడట్లేదు. ఆయా అభ్యర్థుల కుటుంబ సభ్యులు, ముఖ్య నేతలు అసమ్మతిని చల్లార్చేందుకు రాయబారం నెరపుతున్నా ఆశించిన ఫలితం రావట్లేదు. చాలా నియోజకవర్గాల్లో బుజ్జగింపుల పర్వం వికటించి కిందిస్థాయి నేతలు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. నియోజకవర్గాలవారీగా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ బుజ్జగింపుల పర్వాన్ని పర్యవేక్షిస్తున్నారు. మంత్రులు హరీశ్‌రావు, గంగుల కమలాకర్, ఇంద్రకరణ్‌రెడ్డి, పువ్వాడ అజయ్, జగదీశ్‌రెడ్డి తదితరులు వారు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి జిల్లా పార్టీ నేతలతో మంతనాలు జరుపుతూ దిద్దుబాటుకు ప్రయత్నిస్తున్నారు.

సొంతదారి వైపు అసమ్మతి చూపు

ఒకేసారి 115 మంది అభ్యర్థులను ప్రకటించడం బీఆర్‌ఎస్‌లో సంచలనం సృష్టించగా టికెట్ లభించి భంగపడిన నేతలు సొంత దారి చూసుకోవడంపై దృష్టిసారించారు. ఇప్పటికే ఎమ్మెల్యే రేఖానాయక్ (ఖానాపూర్), వేముల వీరేశం (నకిరేకల్) పార్టీని వీడగా మైనంపల్లి హన్మంతరావు (మల్కాజిగిరి), మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు (పాలేరు) తమ అనుచరులతో మంతనాలు జరుపుతున్నట్లు చెబుతున్నారు. తాము సైతం బీఆర్‌ఎస్‌ను వీడటం ఖాయమని ఇప్పటికే స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నారు. పటాన్‌చెరు, జహీరాబాద్, మెదక్, కల్వకుర్తి, సంగారెడ్డి, అలంపూర్, నాగార్జునసాగర్, కోదాడ, సూర్యాపేట, రామగుండం తదితర నియోజకవర్గాల్లో అసమ్మతి నేతలు మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఇచ్చిన టికెట్లు రద్దు చేసి తమకు కేటాయించాలంటూ అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో నెలకొన్న అసమ్మతి దిద్దుబాటుకు మంత్రి టి.హరీశ్‌రావు స్వయంగా రంగంలోకి దిగి అసమ్మతి నేతలతో తన నివాసంలో వరుస భేటీలు జరుపుతున్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటూ అభ్యర్థుల గెలుపు కోసం కలసికట్టుగా పనిచేయాలని కోరుతున్నారు. మెదక్, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాలకు చెందిన అసమ్మతి నేతలు శుక్ర, శనివారాల్లో హరీశ్‌రావుతో భేటీ అయ్యారు. మరోవైపు అమెరికా పర్యటనలో ఉన్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఈ నెల 6న తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారని పార్టీవర్గాలు వెల్లడించాయి. కేటీఆర్ రాక తర్వాత బుజ్జగింపుల పర్వం వేగం పుంజుకోవడంతోపాటు క్షేత్రస్థాయిలో ప్రచారం కూడా పట్టాలెక్కుతుందని చెబుతున్నాయి.

జనగామ, నర్సాపూర్ పంచాయితీ యథాతథం

జనగామ, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థుల ప్రకటనపై నెలకొన్న సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి (జనగామ), చిలుముల మదన్‌రెడ్డి (నర్సాపూర్) తమకు టికెట్ దక్కుతుందనే ధీమాతో ఉన్నారు. మరోవైపు మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్), ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి (జనగామ) తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. కేటీఆర్ వచ్చిన తర్వాత ఈ రెండు నియోజకవర్గాలపై పీటముడి వీడే అవకాశముంది. జనగామలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి టికెట్ కోసం సర్వశక్తులూ ఒడ్డుతుండటంతో మధ్యేమార్గంగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి పేరు తెరమీదకు వస్తున్నట్లు తెలిసింది.

నగర వార్తలు

కనకదుర్గమ్మ దర్శనం తర్వాత నిర్ణయం ప్రకటిస్తా

- మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

గౌతంనగర్: బెజవాడ కనకదుర్గమ్మ దర్శనం తర్వాత తన భవిష్యత్తు నిర్ణయం ప్రకటిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం మల్కాజిగిరిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా తనపై వస్తున్న కథనాలపై స్పందించారు. త్వరలోనే విజయవాడకు వెళ్లి కనకదుర్గమ్మను దర్శిస్తానని, ఆ తర్వాత తన కార్యాచరణ ప్రకటిస్తానని ఆయన స్పష్టం చేశారు. తమను మల్కాజిగిరి, మెదక్ జిల్లా ప్రజలు నమ్ముకొని ఉన్నారన్నారు. వారికి అన్యాయం జరగకుండా తన నిర్ణయం ఉంటుందన్నారు. మైనంపల్లి వెంట కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్, సునీత యాదవ్, రాము యాదవ్ తదితరులు ఉన్నారు

ఆరుగురికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్‌కు చెందిన ఆరుగురు ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి ఉత్తమ టీచర్లుగా ఎంపికయ్యారు. వీరిలో సుదర్శన్ (కుత్బుల్లాపూర్ మండలం జెడ్పీహెచ్‌ఎస్), వల్లి అనంత రెడ్డి (శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ జెడ్పీహెచ్‌ఎస్), జోషి పాండురంగమూర్తి (నిజాంపేట్ జెడ్పీహెచ్‌ఎస్), మంచిరెడ్డి అనంతరెడ్డి (చంపాపేట్ ఎంపీపీఎస్ ఎల్‌ఎఫ్ ఎల్), మహ్మద్ గులాం దస్తగిరి (పహాడిషరీఫ్ జెడ్పీహెచ్‌ఎస్), కప్పరి కృష్ణ (జవహర్ బాల భవన్) ఉన్నారు. వీరికి ఈ నెల 5న గురుపూజోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవంలో అవార్డులను అందజేయనున్నారు.

9న 'ఎంహెచ్ఎం' ప్రవేశ పరీక్ష

లక్డీకాపూల్: మాస్టర్ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఎంహెచ్ఎం) కోర్సుకు ఈ నెల 9వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు నిమ్స్ డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్ తెలిపారు. ఎంట్రన్స్ ఎగ్జామ్‌కు సంబంధించి హాల్‌టికెట్లను నిమ్స్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఇందుకు ఈ నెల 4వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు.

ఆస్తి తగాదాలతోనే అంతమొందించారు

- రాహుల్‌సింగ్ హత్య కేసులో ఎనిమిది మంది నిందితుల అరెస్టు




వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి

రాజేంద్రనగర్: అత్తాపూర్ సెలబ్రిటీ జిమ్ సెల్లార్‌లో హత్యకు గురైన రాహుల్‌సింగ్ హత్య కేసును రాజేంద్రనగర్ పోలీసులు ఛేదించారు. ఆస్తి తగాదాల నేపథ్యంలో సొంత కుటుంబ సభ్యులే సుపారీ ఇచ్చి హత్య చేయించారు. వివరాలను శనివారం రాజేంద్రనగర్ డివిజన్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి వెల్లడించారు. పుప్పాలగూడకు చెందిన కమల్‌సింగ్, సత్యనారాయణసింగ్, ఆనంద్‌సింగ్‌లు ముగ్గురు సోదరులు. వీరి తండ్రి సీతల్ సింగ్, తల్లి రత్నబాయి పేరిట 25 సంవత్సరాల క్రితం మణికొండలో 35 ఎకరాల స్థలం ఉండేది. వివిధ అవసరాల నిమిత్తం గతంలో ఈ స్థలాలను విక్రయించారు. ప్రస్తుతం మణికొండలో వంద గజాలు, మరో ప్రాంతంలో 267 గజాలు, 750 గజాలు, 255 గజాల స్థలాలు ఉన్నాయి. కమల్‌సింగ్‌కు రాహుల్ సింగ్, వికాస్‌సింగ్ ఇద్దరు కుమారులు. సత్యనారాయణకు గోపి కిషన్‌సింగ్ అలియాస్ రాజాసింగ్(27), ఆనంద్‌సింగ్‌కు వినోద్‌సింగ్(25) కుమారులు. మణికొండలోని వంద గజాల స్థలాన్ని గతంలో ముగ్గురు సోదరులు పంచుకున్నారు. కానీ రాహుల్‌సింగ్ ఆ స్థలాన్ని వారికి ఇవ్వలేదు. దీంతో పాటు 267 గజాలలో తాత పేరుపై ఉన్న కమర్షియల్ కాంప్లెక్స్‌ను సైతం రాహుల్‌సింగ్ తన వద్దే ఉంచుకున్నాడు. ఇవేకాకుండా మరికొన్నిన ప్లాట్లు, విల్లాల విషయంలోనూ విభేదాలు తలెత్తాయి. రాహుల్‌సింగ్, రాజాసింగ్, వినోద్‌సింగ్‌ల మధ్య తీవ్ర స్థాయిలో గొడవలు జరిగి..మంగళ్‌హాట్‌తో పాటు రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో రెండుసార్లు ఫిర్యాదులు కూడా చేసుకున్నారు. ఈ నేపథ్యంలో రాహుల్‌సింగ్ తరుచుగా వినోద్‌సింగ్, రాజాసింగ్‌లను భయభ్రాంతులకు గురి చేస్తూ అంతుచూస్తానంటూ వేధించడం ప్రారంభించాడు. దీంతో వినోద్ సింగ్, రాజాసింగ్‌లు టోలిచౌకికి చెందిన రియల్ ఎస్టేట్ బ్రోకర్ మహ్మద్ అక్బర్, సయ్యద్ షాబాజ్‌లను సంప్రదించారు. రాహుల్‌ను అడ్డు తొలగిస్తే రూ.15 లక్షలు ఇస్తామని వెల్లడించారు. రూ.10 లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చారు. షాబాజ్ తమ మిత్రులైన టోలిచౌకికి చెందిన సయ్యద్ ఇర్ఫాన్, ఏసీ మెకానిక్ సయ్యద్ మహబూబ్, పెయింటర్ మహ్మద్ అఫ్సర్‌పాషా, కిషన్‌బాగ్‌కు చెందిన వ్యాపారి మహ్మద్ మాజిద్‌లకు రాహుల్‌ను హత్య చేసేందుకు ఒప్పించారు. గత మంగళవారం రాహుల్‌సింగ్ అత్తాపూర్ సెలబ్రిటీ జిమ్‌కు రావడంతో అక్కడే కాపుకాసి హత్య చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాలలో విచారించి పూర్తి ఆధారాలను సేకరించారు. అనంతరం ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఒక కారు, స్కూటీ, బైకు, లక్షన్నర నగదు, హత్యకు ఉపయోగించిన కత్తులు, ఎనిమిది సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

పచ్చగా...పర్యావరణ హితంగా సైకిల్ ట్రాక్

- ట్రాక్‌కు ఇరువైపులా పచ్చదనం అభివృద్ధి
- హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ ప్రభాకర్ వెల్లడి
- ఈ నెలలో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభం



సాక్షి, సిటీబ్యూరో: అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన సైకిల్ ట్రాక్‌ను పర్యావరణహితంగా, ఇరువైపులా పచ్చదనం ఉట్టిపడేవిధంగా అందుబాటులోకి తేనున్నట్లు హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ బి.ప్రభాకర్ తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డుకు చేరువలో సుమారు 23 కిలోమీటర్ల పొడవున అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ సోలార్ సైకిల్ ట్రాక్ త్వరలో మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభం కానున్నది. ఈ సందర్భంగా శనివారం నానక్‌రాంగూడలోని హెచ్‌జీసీఎల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభాకర్‌తో పాటు హెచ్‌జీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ..సైకిల్ ట్రాక్‌ను ఆహ్లాదంగా, అందంగా చేసేందుకు రెండు వైపులా పచ్చదనం విస్తరణకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సైకిల్ ట్రాక్ కోసం ఎక్కడా చెట్లను నరికివేయలేదని, తొలగించలేదని స్పష్టం చేశారు. సైకిల్ ట్రాక్ నిర్మాణంలో తాము నిర్దేశిత ప్రమాణాలను పాటించామని, సోలార్ లైటింగ్ అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాట్లలో భాగంగా కొన్నిచోట్ల మొక్కలను తాత్కాలిక ప్రాతిపదికన తీసి అండర్ గ్రౌండ్ కేబుల్ నిర్మాణ పనులు పూర్తి అయిన తరువాత వాటిని అదే ప్రాంతంలో తిరిగి నాటినట్లు చెప్పారు. మొక్కల పెంపకం, గ్రీనరీ ఏర్పాటులో హెచ్ఎండీఏ ఎక్కడా రాజీపడబోదన్నారు. ఔటర్ సర్వీస్ రోడ్ల విస్తరణలో భాగంగా తొలగించిన సుమారు 5823 చెట్లను శంషాబాద్, తెల్లాపూర్ తదితర ప్రాంతాల్లో ట్రాన్స్‌లొకేట్ చేసినట్లు చెప్పారు.

వైఎస్‌కు ఘన నివాళి



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం సాక్షి ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రం పటం వద్ద పూలమాలలు ఉంచి నివాళులర్పించిన సాక్షి డైరెక్టర్లు వైఈపీ రెడ్డి, కేఆర్‌పీ రెడ్డి, రాణీరెడ్డి, ఏఎల్ఎన్ రెడ్డి, సీఈఓ అనురాగ్ అగర్వాల్, సాక్షి టీవీ మేనేజింగ్ ఎడిటర్ నేమాని భాస్కర్.

సిగరెట్ లేదన్నందుకు కత్తులతో దాడి

బంజారాహిల్స్: దుకాణం బంద్ చేసిన తర్వాత వచ్చిన ఇద్దరు కస్టమర్లు సిగరెట్ కావాలని బలవంతం చేయగా..లేవని చెప్పినందుకు పిడిగుద్దులు బాదుతూ కత్తులతో దాడి చేసి గాయపర్చిన ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ ప్రీతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..బంజారాహిల్స్ రోడ్ నెం.12లోని ఎమ్మెల్యే కాలనీ యూనియన్ బ్యాంకుకు ఆనుకొని ఉన్న కిరాణాషాపును ఈ నెల 31వ తేదీ రాత్రి మహ్మద్ మహబూబ్ మూసేసి తన బైక్ స్టార్ట్ చేసేందుకు యత్నిస్తుండగా అక్కడికి వచ్చిన బబ్లూ, వెంకట్ అనే ఇద్దరు యువకులు సిగరెట్ కావాలని అడిగారు. తాను లేదని చెప్పగా తీవ్రంగా కొట్టారు. అయిదు నిమిషాల తర్వాత బబ్లూ, వెంకట్ ఇద్దరూ మళ్లీ వచ్చి మహబూబ్ చేతులు వెనక్కి విరిచిపట్టుకొని కత్తితో పొడిచారు. వెంటనే నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. తీవ్ర రక్తస్రావం మధ్య బాధితులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తనను హత్య చేసేందుకు యత్నించిన వెంకట్, బబ్లూపై చర్యలు తీసుకోవాల్సిందిగా బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితులపై ఐపీసీ సెక్షన్ 307 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి స్మగ్లర్ల ఆటకట్టు

- రెండు వేర్వేరు కేసుల్లో ఆరుగురి అరెస్టు
- 270 కిలోల గంజాయి స్వాధీనం

సాక్షి, సిటీబ్యూరో: వ్యాపారంలో పెట్టుబడులు పెట్టి లాభాలు ఆర్జించడం మనకు తెలిసిందే. కానీ, గంజాయి దందాలో ఇన్వెస్ట్ చేసి డబ్బు సంపాదించాలని భావించారు స్మగ్లర్లు. పోలీసులకు, సీసీ కెమెరాలకు చిక్కినా గుర్తించకుండా వేర్వేరు అక్షరాలతో కూడిన నంబరు ప్లేట్‌ను తగిలించారు. తనిఖీల్లో పట్టుబడకుండా ఉండేందుకు..రూటు మార్చి గ్రామాల గుండా ప్రయాణించారు. అయినా, రాచకొండ పోలీసులు మాటు వేసి మరీ ఆరుగురు అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్లను పట్టుకున్నారు. వీరి నుంచి 270 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆయా వివరాలను కమిషనర్ డీఎస్ చౌహాన్ శనివారం మీడియాకు వెల్లడించారు.

- రాజస్థాన్‌లోని ఫతేపూర్‌కు చెందిన బజరంగ్ సింగ్..రాజస్థాన్‌లోని బికనీర్‌కు చెందిన రాకేష్ చౌహాన్, వాహన యజమాని సమీర్ రామ్, పవన్‌లతో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. గంజాయి దందాకు ఒడిగట్టారు.
- పథకం ప్రకారం నలుగురు నిందితులు ఏఓబీలో 200 కిలోల గంజాయిని కొనుగోలు చేసి, దాన్ని కారులో భద్రపరిచారు. కొత్త రూటులో రాజస్థాన్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అయితే అప్పటికే ఎల్బీనగర్ స్పెషల్ ఆపరేషన్ టీం (ఎస్ఓటీ), అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందడంతో ఓఆర్ఆర్ వద్ద మాటు వేసి పట్టుకున్నారు. వీరి నుంచి రూ.45 లక్షలు విలువ చేసే 200 కిలోల గంజాయి, రూ.50 వేల నగదు, ఐదు సెల్‌ఫోన్లు, కారును స్వాధీనం చేసుకున్నారు.

కార్లు మార్చుతూ ఏమార్చి..

ముంబైకు చెందిన దేవ్‌రాజ్ తేజ పవర్, పుణేకు చెందిన సచిన్ సుభాష్ షిండే పాత నేరస్తులు. గంజాయి కేసులో జైలుకు వెళ్లగా..అక్కడే ఒకరికొకరు పరిచయమయ్యారు. బయటకు వచ్చాక విశాఖపట్నంలోని అరకు ప్రాంతానికి వెళ్లి 70 కిలోల గంజాయిని కొనుగోలు చేసి, కారులో హైదరాబాద్ శివారులోని పోచంపల్లి జూలూరు క్రాస్ రోడ్ వద్దకు చేరారు. ఎల్బీనగర్ ఎస్ఓటీ, పోచంపల్లి పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి తనిఖీ చేయగా.. వాహనంలో గంజాయితో సహా దేవ్‌రాజ్, సుభాష్‌లను పట్టుకున్నారు. ఇరువురిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. వీరి నుంచి రూ.15 లక్షలు విలువ చేసే 70 కిలోల గంజాయి, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

'ముఖ అంగవైకల్యానికి' కాంటినెంటల్‌లో అత్యాధునిక చికిత్సలు

రాయదుర్గం: నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని కాంటినెంటల్ ఆస్పత్రిలో అంతర్జాతీయ ముఖ-అంగవైకల్య చికిత్స విభాగాన్ని (ఇంటర్నేషనల్ ఫేషియల్ ఆస్థెటిక్స్ అండ్ క్రానియో ఫేషియల్ సెంటర్) శనివారం ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ గురు.ఎస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్యు, పౌష్టికాహార లోపాల వల్ల పుట్టుకతో వచ్చే అంగవైకల్యాలు పిల్లలు పెరుగుతున్న కొద్దీ వారిని తీవ్ర మానసిక బాధకు గురిచేస్తాయని అన్నారు. తమ ఆస్పత్రిలోని కొత్త విభాగం ద్వారా ముఖ అంగవైకల్యాలను పూర్తిగా నయం చేసి వారి ముఖంలో అందమైన చిరునవ్వును తిరిగి ఇవ్వడే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ విభాగంలో 30 ఏళ్ల అనుభవం ఉన్న డాక్టర్ శ్రీనివాస్ గోస్లారెడ్డి డైరెక్టర్‌గా మంచి వైద్యబృందం అందుబాటులో ఉంటుందన్నారు.



కాంటినెంటల్ ఆస్పత్రిలో ముఖ అంగవైకల్య చికిత్స చేయించుకున్న వారితో వైద్య బృందం

వైరల్


షారుఖ్ ఖాన్ · నయనతార · రజనీకాంత్

ఏది నిజం ఏది ఏఐ ఓ ట్విట్టరూ..!


రాధికా ఆప్టే

'ఎవరి చిన్నప్పటి ఫొటోలు వారికి ముద్దు' అని లోకం అనుకున్నా సరే అవి అంటే మనకు ఎంతో ఇష్టం.

ఇక సెలబ్రిటీల చిన్నప్పటి ఫొటోలు ఎప్పుడూ హాట్ ఫేవరెట్టే! ఒకప్పుడు 'ఇవిగో మీ అభిమాన హీరో చిన్నప్పటి ఫొటో' అంటే ఆశ్చర్యానందాలతో చూసేవాళ్లం.

ఇప్పుడు మాత్రం ఏఐ పుణ్యమా అని నమ్మడానికి లేదు. ఏది నిజం ఏది ఏఐ!

ఏఐ టెక్నాలజీ హవా చూస్తుంటే ఇక ముందు హీరో, హీరోయిన్‌ల చిన్నప్పటి పాత్రలు బాల నటులు వేయాల్సిన అవసరం లేదని అనిపిస్తుంది. ఇంటర్నెట్‌లో హల్ చల్ చేస్తున్న షారుఖ్ ఖాన్, రజనీకాంత్, నయన తార, మోహన్‌లాల్... చిన్ననాటి ఫొటోలే దీనికి నిదర్శనం. కాస్త సరదా అంశ కూడా వీటికి చేర్చడం వల్ల ఇవి ఏఐ ట్రాన్స్‌ఫర్‌మేషన్ ఇమేజీలు అని తెలిసిపోతుందిగానీ...లేకపోతే చాలా కష్టం సుమీ!

మదర్ పవర్= డివైన్ పవర్

పిల్లల చదువు, పెంపకంలో తల్లిపాత్ర కీలకమైనది. తల్లి దినచర్యలో పిల్లలతో హోంవర్క్ చేయించడం ఒక భాగం. అయితే అందరు తల్లులకు ఇది వీలవుతుందా?

కాకపోయినా... తప్పదు కదా! అంటుంది ఈ తల్లి.

రోడ్డు పక్కన బండిపై పండ్లు అమ్ముకునే ఒక మహిళ, బండి పక్కన నేలపై కూర్చొని పిల్లలతో ఓపిగ్గా హోం వర్క్ చేయిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. 'ఈ వీడియోకు కాప్షన్ ఇవ్వడానికి పదాలు రావడం లేదు' అని రాస్తూ ఝార్ఖండ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి సంజయ్ కుమార్ ఈ వీడియోను ట్విట్టర్‌లో పోస్ట్ చేశాడు.

'ఈ రోజు పడే కష్టమే రేపటి విజయం' అని నెటిజనులు ఆ తల్లిపై ప్రశంసల జల్లు కురిపించారు.

'మదర్ పవర్ ఈజ్ డివైన్ పవర్' అని ఒకరు రాశారు.



నాడే విడుదల వీర శూర సూర్యచిత్ర





ఆదిత్య ఎల్1 మిషన్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిన నందడి ఆకాశంలోనే కాదు అంతర్జాలంలోనూ కనిపిస్తోంది. సూర్యుడి చుట్టూ పరిభ్రమించిన సైన్స్-ఫిక్షన్ నుంచి సినిమాల వరకు ఎన్నో విషయాలు అంతర్జాలంలో చక్కర్లు కొడుతున్నాయి. మచ్చుకు ఫేస్‌బుక్‌లో ఒక వీడియో... జర్నీ టు ది ఫార్ సైడ్ ఆఫ్ ది సన్(1969) సినిమా తాలూకు ట్రైలర్ ఇది.

'అపోలో హ్యాజ్ కాంకర్డ్ ది మూన్'

'వేర్ టూ నౌ ఇన్ స్పేస్?' టైటిల్స్‌తో ట్రైలర్ మొదలవుతుంది. ఆ తరువాత... ఒక రాకెట్ నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకువెళుతుంది.

ఇప్పటి సినిమాలకు ఏమాత్రం తగ్గని ఉత్కంఠ ఈ ట్రైలర్‌లో కనిపిస్తుంది. 'నాట్ ది ఎండ్' అని ఊరిస్తూ ట్రైలర్ ముగుస్తుంది.

గుడ్ టచ్ బ్యాడ్ టచ్



దిక్కుల దివ్వగీతాలకు వారసులు, లోకపు భాగ్య విధాతలు పిల్లలు.

పాపం పుణ్యం తెలియని ఈ పాపలకు ప్రమాదం ఏ రూపంలో ఉంటుందో తెలియదు. దీన్ని దృష్టిలో పెట్టుకొని 'బ్యాడ్ టచ్ గుడ్ టచ్' గురించి పిల్లలకు సింపుల్ లాంగ్వేజ్‌లో, సులభంగా అర్థమయ్యేలా ఒక టీచర్ చెబుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

'షేర్ ఇట్ యాజ్ మచ్ యాజ్ యూ కెన్'

'ఈ వీడియోను ప్రతి స్కూల్లో పిల్లలకు చూపించాలి'... అంటూ నెటిజన్స్ స్పందించారు.

రోషన్ రాయ్ ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో 1.7 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

'సీక్రెట్ కోడ్'

ఫోన్ పే వచ్చాక వింతలూ విశేషాలూ బాగానే వైరల్ అవుతున్నాయి. చిన్నా చితక వ్యాపారులు స్కాన్ కోడ్‌ను రకరకాలుగా వేళ్లాడగడుతుంటారు. కాని ఈమె ఏకంగా తూకం గిన్నెకే అంటించింది. మహారాష్ట్రలో కూరగాయలామె చేసిన పనికి కోటి ఇరవై లక్షల వ్యూస్ వచ్చాయి. నెటిజన్లు 'భేషైన ఐడియా' అంటున్నారు. మామూలుగా రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకునేవారు క్యూఆర్ కోడ్ స్టాండ్‌ను పెట్టుకుంటారు. అయితే ఆ ఖర్చు కూడా ఎందుకనుకుందో ఈ కూరగాయలామె కోడ్ కాగితాన్ని తూకం గిన్నె కింద అంటించేసింది. ఈ వీడియోలో వేరుశనక్కాయలను తూకం వేసిన ఆమె కొన్న వ్యక్తి సంచిలో వాటిని పోసి, అతను ఫోన్ పే ఉందా అనగానే టక్కున గిన్నె ఉల్టా చేసి చూపింది. ఆ స్టయిల్‌కు, ఆలోచనకు అందరికీ నవ్వు, ముచ్చటా కలుగుతున్నాయి. విపరీతంగా ఈ వీడియోను చూస్తున్నారు.



సుకుమారి సూపర్ స్టంట్స్

పాపులర్ ఫిట్‌నెస్ ఇన్‌ఫ్లుయెన్సర్ మిష్ శర్మకు ఇన్‌స్టాగ్రామ్‌లో 7.8 లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు.

స్టన్నింగ్ వీడియోలతో సోషల్ మీడియాలో తనదైన ప్రత్యేకతను చాటుకుంటుంది శర్మ. తాజా విషయానికి వస్తే... చీర ధరించి అద్భుతమైన రీతిలో చేసిన జిమ్నాస్టిక్స్ నెటిజనుల చేత 'వావ్' అనిపించాయి.



మరో అథ్లెట్ పారుల్ శర్మ చీర ధరించి చేసిన జిమ్నాస్టిక్స్ అబ్బురపరిచాయి.

'మన టాలెంట్ ముఖ్యం కానీ ఎలాంటి దుస్తులు ధరించామనేది ముఖ్యం కాదు' అని ఒకరు కామెంట్ రాశారు.

అయితే పారుల్ మాత్రం తన వీడియో చూసి ప్రయోగాలు చేయవద్దని సలహా ఇచ్చింది. 'స్టంట్స్ చేయడానికి ఉత్సాహం మాత్రమే సరిపోదు. ఒకస్థాయి వరకు శిక్షణ తీసుకోవడం అవసరం. నైపుణ్యం సాధించిన తరువాతే ప్రయత్నించాలి. లేని కష్టాలు కొని తెచ్చుకోవద్దు' అని చెప్పింది పారుల్.

సినిమా


● మృణాల్ ఠాకూర్, బేబీ కియారా, నాని

కున్నూర్‌లో హాయ్ నాన్న

కున్నూర్‌కు మకాం మార్చారు నాని. శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతూ, నాని హీరోగా నటిస్తున్న చిత్రం 'హాయ్ నాన్న'. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రుతీహాసన్, బేబీ కియారా ఖన్నా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నాని కూతురి పాత్రను కియారా ఖన్నా చేస్తోంది. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమా తాజా షెడ్యూల్ చిత్రీకరణ కున్నూర్‌లో ప్రారంభమైంది. సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని హీరో నాని వెల్లడించారు. నానీతో పాటు ముఖ్య తారాగణం పాల్గొనగా కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు దర్శకుడు శౌర్యువ్. మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో డిసెంబరు 21న విడుదల కానుంది. ఈ చిత్రానికి సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్.

మాలీవుడ్ ఎంట్రీ

మలయాళ పరిశ్రమలో తొలి అడుగు వేశారు హీరోయిన్ అనుష్కా శెట్టి. దాదాపు ఇరవయ్యేళ్ల సుదీర్ఘ కెరీర్‌లో అనుష్క గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తొలి మలయాళ సినిమా 'కథనార్: ది వైల్డ్ సోర్సెరర్'. ఫ్యాంటసీ హారర్ జానర్‌లో రూపొందుతున్న ఈ సినిమాలో జయసూర్య హీరోగా నటిస్తుండగా, రోజిన్ థామస్ దర్శకత్వం వహిస్తున్నారు. హీరో జయసూర్య (సెప్టెంబర్ 2) బర్త్ డే సందర్భంగా 'కథనార్' సినిమా గ్లింప్స్ వీడియోను విడుదల చేశారు. వీడియోలో అనుష్క కనిపించకపోయినా, ఆమె పేరును కన్ఫార్మ్ చేశారు మేకర్స్. వాస్తవ ఘటనల ఆధారంగా కేరళలోని కడమట్టు ప్రాంతంలో గల ఓ చర్చి ఫాదర్ జీవితం ఆధారంగా ఈ సినిమా ఉంటుందని టాక్. ఈ చిత్రం పద్నాలుగు భాషల్లో విడుదల కానుందట. రెండు భాగాలుగా రిలీజ్ కానున్న ఈ సినిమా తొలి భాగం 2024లో విడుదల కానుంది. ఇదిలా ఉంటే... 'కథనార్' గ్లింప్స్ వీడియోను బట్టి ఈ చిత్రంలో 'అరుంధతి' తరహా పాత్రను అనుష్క చేస్తున్నారనే ఊహాగానాలు మొదలయ్యాయి.


● అనుష్క

భూమి ఉన్నంత వరకే రాజు


● విజయ రాఘవేంద్ర, ఉదయ్ కుమార్

'సూడండయ్యా... రైతు భూమి ఉన్నంత వరకే రాజు. ఒక్కసారి ఆ భూమి అమ్ముకున్నామా.. అదే భూమికి కూలీలమైపోతాం' అనే డైలాగ్‌తో విడుదలైంది ''111 గ్రీన్ జోన్' సినిమా కాన్సెప్ట్ టీజర్. సినిమా బండి క్రియేషన్స్, యుపిక్ క్రియేషన్స్ పతాకాలపై విజయ రాఘవేంద్ర దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. శనివారం ఈ సినిమా కాన్సెప్ట్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా విజయ రాఘవేంద్ర మాట్లాడుతూ– ''మంచి ఉద్దేశంతో తీసిన చిత్రం '111 గ్రీన్‌జోన్'. మంచి సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకుని వెళ్లాలని కోరుకుంటున్నాను'' అన్నారు. ''కంటెంట్ పరంగా '111 గ్రీన్ జోన్' మూవీ చాలా ప్రత్యేకమైనది. మన సంస్కృతితో ముడిపడిన చిత్రం ఇది'' అన్నారు సంగీత దర్శకుడు లియాండర్ లీ. ఈ కార్యక్రమంలో వీఎఫ్ఎక్స్ చంద్ర, లిరిక్ రైటర్ చిత్రన్ మాట్లాడారు.

ట్రిపుల్ బొనాంజా

'ఈగ', 'బాహుబలి', 'సైరా: నరసింహారెడ్డి' వంటి సినిమాలతో కన్నడ నటుడు కిచ్చా సుదీప్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితులే. శనివారం (సెప్టెంబరు 2) సుదీప్ బర్త్ డే. ఈ సందర్భంగా సుదీప్ మూడు చిత్రాలను ప్రకటించి, తన అభిమానులకు ట్రిపుల్ బొనాంజా ఇచ్చారు. సుదీప్ హీరోగా ఆర్. చంద్రు దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనుంది. 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' సినిమాలకు కథ అందించిన రచయిత వి. విజయేంద్రప్రసాద్ ఈ సినిమాకు స్క్రిప్ట్ విజన్ చేస్తుండటం విశేషం. ఆర్‌సీ స్టూడియోస్ నిర్మించనున్న ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది. 2024లో ఈ సినిమాను విడుదల చేయాలనుకుంటున్నారు.

పదేళ్ల తర్వాత...

ఇప్పటివరకూ సుదీప్ ఆరు చిత్రాలకు దర్శకత్వం వహించారు. 'మాణిక్య' (2014) తర్వాత దర్శకుడిగా సుదీప్ మరో సినిమాకు మెగాఫోన్ పట్టలేదు. అయితే పదేళ్ల తర్వాత సుదీప్ నటిస్తూ, ఓ సినిమాకి దర్శకత్వం వహించనున్నారు. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు టాక్.

మ్యాక్స్

సుదీప్ హీరోగా విజయ్ కార్తికేయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాకు 'మ్యాక్స్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. వి క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్ పతాకాలపై కలైపులి యస్. థాను ఈ సినిమాను నిర్మిస్తున్నారు.


● సుదీప్

హెల్త్

చిన్నారుల్ని ఇబ్బంది పెట్టే హ్యాండ్ ఫుట్ అండ్ మౌత్ డిసీజ్!



హ్యాండ్ ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ చిన్నారుల్లో కనిపిస్తుంటుంది. ఈ వ్యాధిలో పిల్లల చేతులు, కాళ్లు, నోటి మీద ర్యాష్, పొక్కులు, పుండ్ల లాంటివి వచ్చి బాధపెడతాయి. ఈ వైరస్ వ్యాప్తి విస్తృతంగా ఉన్నప్పుడు... ఔట్‌బ్రేక్స్ మాదిరిగా అకస్మాత్తుగా పిల్లల్లో అంటువ్యాధిలా వ్యాపిస్తుంది. ఏడాది పొడవునా ఎప్పుడైనా వ్యాప్తి చెందే ఈ వ్యాధి వాతావరణంలో వేడిమీ, తేమ ఎక్కువగా ఉన్నప్పుడు వస్తుంటుంది. అందుకే మనలాంటి ఉష్ణమండలపు ప్రాంతాల్లో దీని వ్యాప్తి ఎక్కువ. రోజుల వయసు పిల్లలు మొదలుకొని, పదేళ్ల చిన్నారుల వరకు కనిపించే ఈ సమస్య తల్లిదండ్రుల ఆందోళనకూ కారణమయ్యే అవకాశం ఉంది. ఈ వ్యాధిపై అవగాహన కోసం ఈ కథనం.

హ్యాండ్ ఫుట్ మౌత్ డిసీజ్‌లోని ర్యాష్, పుండ్లు, కురుపుల్లో నొప్పి ఓ మోస్తరుగా, కాస్త ఎక్కువగానే ఉండవచ్చు. దేహం రంగు (స్కిన్ టోన్)ను బట్టి ఈ కురుపులు, పుండ్లు పిల్లలందరిలో ఒకేలా కాకుండా కాస్త వేర్వేరుగా కనిపించవచ్చు. అంటే ఎరుపు, గ్రే కలర్, కొన్నిసార్లు తెలుపు రంగులో కనిపిస్తాయి. ఇవి మూడు నుంచి ఆరు రోజుల వరకు కనిపించి, ఆ తర్వాత వాటంతట అవే తగ్గిపోతాయి. కొంతమంది పిల్లల్లో పిరుదుల మీదా కనిపించే అవకాశం ఉంది. పుండ్లు పిల్లల్లో నోటి వెనకా, గొంతులోనూ వచ్చి బాధిస్తాయి. ఇలా జరగడాన్ని 'హెర్పాంజియా' అంటారు. కొంతమందితో మెదడువాపు లక్షణాలు కనిపిస్తాయి.



వ్యాప్తి ఇలా...

'కాక్సాకీ' అనే వైరస్ కారణంగా ఈ వ్యాధి వ్యాప్తిచెందుతుంది. ఇది ఎంటరోవైరస్ జాతికి చెందిన వైరస్. పిల్లల ముక్కు నుంచి స్రవించే స్రావాలు, లాలాజలం, పుండ్ల నుంచి స్రవించే తడితో పాటు పిల్లలు తుమ్మడం, దగ్గడం చేసినప్పుడు వ్యాపించే తుంపర్ల (డ్రాప్‌లెట్స్) వల్ల ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంటుంది. వ్యాధి నయమై, లక్షణాలు తగ్గిపోయాక కూడా వైరస్ చాలాకాలం పాటు దేహంలోపలే ఉండి, వ్యాధి వ్యాప్తికి కారణమయ్యే అవకాశం ఉంది. ఒక్కోసారి పిల్లలతో ఉండే పెద్దల ద్వారా ఇతర పిల్లలకు ఇది వ్యాప్తి చెందవచ్చు.

అరుదుగా ముప్పు...

చాలావరకు దానంతట అదే తగ్గిపోయే ఈ వ్యాధి అరుదుగా కొంతమంది పిల్లల్లో ముప్పు తెచ్చిపెట్టవచ్చు. పిల్లల వయసు అనే అంశమే ఈ ముప్పునకు కారణం. అంటే సాధారణంగా ఐదేళ్లలోపు పిల్లల్లో ఇది ఒకింత ప్రమాదకరం అయ్యే అవకాశం ఉంది. వయసు పెరుగుతున్న కొద్దీ పిల్లల్లో వ్యాధి నిరోధకత (ఇమ్యూనిటీ) కూడా పెరుగుతుంది కాబట్టి పెద్ద వయసు పిల్లల్లో ఇది ప్రమాదకరం కాబోదు. కొద్దిమంది పిల్లల్లో మెదడు, ఊపిరితిత్తులు, గుండె కూడా దుష్ప్రభావాలకు లోనవుతాయి. ఒక్కోసారి ఈ వ్యాధి తెచ్చిపెట్టే ముప్పులు ఈ కింది విధంగా ఉండవచ్చు.

వైరల్ మెనింజైటిస్: మెదడు పొరల్లో వాపుతో పాటు, మెదడు చుట్టూ ఉండే సెరిబ్రో స్పైనల్ ఫ్లుయిడ్‌లో ఇన్‌ఫ్లమేషన్ కలగడం.

ఎన్‌సెఫలైటిస్: మెదడువాపునకు కారణమై ఒక్కోసారి ప్రాణాపాయం వరకు వెళ్లే పరిస్థితి రావచ్చు. అయితే ఇది చాలా చాలా అరుదు.

లక్షణాలు

● వైరస్ కారణంగా 24 నుంచి 48 గంటల పాటు జ్వరం. ● తీవ్రమైన నీరసం, నిస్సత్తువ. ● ఆకలి లేకపోవడం, ఆకలి బాగా మందగించడం. ● గొంతు బొంగురుపోవడం, ఇబ్బందికరంగా మారడం. ● కొన్నిసార్లు ర్యాష్, పొక్కులు, కురుపులు చిగుర్లు, నాలుక, చెంపల లోపలివైపున కూడా కనిపించవచ్చు. కొన్నిసార్లు పొక్కులు, కురుపులు లేకుండా ఎర్రబడిన భాగం కాస్త ఉబ్బెత్తుగా అయినట్లుగానూ కనిపించవచ్చు.

నివారణ

● కనీసం 20 సెకండ్ల పాటు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. హ్యాండ్ శానిటైజర్ వాడాలి. ● నేరుగా దగ్గడం తుమ్మడం చేయకుండా, చేతిగుడ్డ / రుమాలు అడ్డుపెట్టుకోవాలి. ● వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, పరిశుభ్రమైన (కాచి, వడబోసిన లేదా క్లోరిన్‌తో బ్లీచ్ చేసిన) నీటిని తాగాలి. ● పిల్లల వ్యక్తిగత వస్తువుల్నీ పరిశుభ్రంగా ఉంచాలి. వారి డయపర్ వంటి వాటిని జాగ్రత్తగా పారేయాలి (డిస్పోజ్ చేయాలి). ● పిల్లల వస్తువులు, బొమ్మల వంటివి... ఇతరులు వాడకుండా జాగ్రత్తపడాలి. ● లక్షణాలు తగ్గే వరకు స్కూల్‌కు పంపకపోవడమే మంచిది. ● వ్యాధి వ్యాప్తి చెందుతున్నప్పుడు ఇల్లు, తలుపులు, డోర్ నాబ్స్ వంటి వాటితో పాటు పరిసరాలనూ డిస్-ఇన్ఫెక్టెంట్ల సహాయంతో శుభ్రం చేయడం మేలు.

చికిత్స

ఇది వైరల్ జ్వరం కాబట్టి నిర్దిష్టంగా చికిత్స ఏదీ లేదు. కాకపోతే లక్షణాల ఆధారంగా చికిత్స (సింప్టమేటిక్ ట్రీట్‌మెంట్) అందించాల్సి ఉంటుంది. అంటే జ్వరం తగ్గడానికి పారాసిటమాల్, డీ-హైడ్రేషన్ సమయంలో ఐవీ ఫ్లుయిడ్స్, సీజర్స్‌వంటి కాంప్లికేషన్లతో పాటు వైరల్ మెనింజైటిస్, ఎన్‌సెఫలైటిస్ కనిపించినప్పుడు వాటికి అనుగుణంగా చికిత్స అందించడం అవసరం. ఈ వ్యాధి నివారణకు టీకా రూపొందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.


డా. రమేశ్ బాబు దాసరి, సీనియర్ పీడియాట్రీషియన్



డైమండ్ లీగ్ ఫైనల్స్‌కు అవినాశ్ సాబ్లే అర్హత

భారత స్టీపుల్‌చేజ్ అథ్లెట్ అవినాశ్ సాబ్లే ప్రతిష్టాత్మక డైమండ్ లీగ్ సిరీస్ ఫైనల్స్ మీట్‌కు అర్హత సాధించాడు. చైనాలో శనివారం జరిగిన జియామెన్ డైమండ్ లీగ్ మీట్‌లో 28 ఏళ్ల అవినాశ్ ఐదో స్థానంలో నిలిచాడు. మహారాష్ట్రకు చెందిన అవినాశ్ 8 నిమిషాల 16.27 సెకన్లలో గమ్యానికి చేరాడు. ఈ ప్రదర్శనతో అవినాశ్‌కు నాలుగు పాయింట్లు లభించాయి. దాంతో నాలుగు డైమండ్ లీగ్ మీట్‌ల ద్వారా ఓవరాల్‌గా 11 పాయింట్లు సంపాదించిన అవినాశ్ ఈనెల 16న అమెరికాలోని యుజీన్‌లో జరిగే ఫైనల్స్ మీట్‌కు తొలిసారి అర్హత పొందాడు. జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా, లాంగ్‌జంపర్ మురళీ శ్రీశంకర్‌లకు కూడా ఫైనల్స్ మీట్ బెర్త్‌లు దక్కాయి. అయితే ట్రిపుల్ జంప్‌లో భారత అథ్లెట్‌లు ప్రవీణ్ చిత్రావెల్, అబ్దుల్లా అబూబాకర్ నిరాశపరిచారు. ప్రవీణ్ 16.42 మీటర్ల దూరం దూకి ఐదో స్థానంలో, అబూబాకర్ 16.25 మీటర్ల దూరం దూకి ఆరో స్థానంలో నిలిచారు. ఓవరాల్‌గా డైమండ్ లీగ్ సిరీస్‌లలో వరుసగా తొమ్మిది, పది స్థానాల్లో నిలిచిన ప్రవీణ్, అబూబాకర్ ఫైనల్స్‌కు అర్హత పొందలేకపోయారు. ఫీల్డ్ ఈవెంట్స్‌లో టాప్-6 అథ్లెట్‌లు, ట్రాక్ ఈవెంట్స్‌లో టాప్-10 అథ్లెట్‌లు ఫైనల్స్ మీట్‌కు అర్హత పొందుతారు.

వానదే విజయం

భారత్, పాకిస్తాన్ మ్యాచ్ రద్దు • భారీ వర్షంతో సాగని ఆట
'సూపర్ 4'కు పాకిస్తాన్ • రేపు నేపాల్‌తో భారత్ 'ఢీ'


ఇషాన్ కిషన్


షాహీన్ అఫ్రిది



పల్లెకెలె: భారత్‌తో ఆసియా కప్ పోరులో పాకిస్తాన్ విజయలక్ష్యం 267 పరుగులు... పాక్ దీనిని ఛేదిస్తుందా లేక తొలి ఇన్నింగ్స్ తరహాలో భారత బౌలర్లు కూడా చెలరేగి ప్రత్యర్థిని కట్టడి చేస్తారా... ఇరు జట్ల అభిమానుల్లో ఉత్కంఠ... అయితే అందరి ఆసక్తిపై వర్షం నీళ్లు చల్లింది... పాకిస్తాన్ అసలు బ్యాటింగ్‌కు దిగే అవకాశమే రాలేదు. అత్యంత ఆసక్తికర, హోరాహోరీ సమరంగా అంచనాలు పెంచిన మ్యాచ్ చివరకు వరుణుడి బారిన పడింది. శనివారం భారత్, పాకిస్తాన్ మధ్య లీగ్ మ్యాచ్ వాన కారణంగా రద్దయింది. భారత్ ఇన్నింగ్స్ పూర్తిగా సాగగా, ఆపై వానదే విజయమైంది. అర్ధాంతరంగా ముగిసిన మ్యాచ్‌లో టాప్-4 విఫలం కావడం భారత్ కోణంలో నిరాశపర్చే అంశం కాగా... ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా బ్యాటింగ్ చెప్పుకోదగ్గ విశేషం. ముగ్గురు ప్రధాన పేసర్లు చెలరేగడం పాకిస్తాన్‌కు సంబంధించి పెద్ద సానుకూలాంశం.

టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 48.5 ఓవర్లలో 266 పరుగులకు ఆలౌటైంది. హార్దిక్ పాండ్యా (90 బంతుల్లో 87; 7 ఫోర్లు, 1 సిక్స్), ఇషాన్ కిషన్ (81 బంతుల్లో 82; 9 ఫోర్లు, 2 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. వీరిద్దరు ఐదో వికెట్‌కు 138 పరుగులు జోడించారు. షాహీన్ అఫ్రిది (4/35) బౌలింగ్ హైలైట్ కాగా, నసీమ్ షా, హారిస్ రవూఫ్ చెరో 3 వికెట్లు పడగొట్టారు. తొలి మ్యాచ్ నెగ్గిన పాకిస్తాన్ ఈ ఫలితంతో 'సూపర్-4' దశకు చేరగా, రేపు నేపాల్‌తో జరిగే మ్యాచ్‌లో భారత్ గెలిస్తే సూపర్-4 దశకు అర్హత సాధిస్తుంది.

టాప్-4 విఫలం...

రోహిత్ శర్మ (22 బంతుల్లో 11; 2 ఫోర్లు), గిల్ (32 బంతుల్లో 10; 1 ఫోర్) కలిసి జాగ్రత్తగా భారత ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. రోహిత్ రెండు బౌండరీలు కొట్టినా గిల్ పదో బంతికి గానీ తొలి పరుగు చేయలేకపోయాడు. పాక్ బౌలర్ల జోరుతో కొద్ది వ్యవధిలోనే అంతా మారిపోయింది. చక్కటి బంతితో రోహిత్‌ను క్లీన్‌బౌల్డ్ చేసి షాహీన్ మొదటి దెబ్బ కొట్టగా, అతని తర్వాతి ఓవర్లోనే కోహ్లి (4) బంతిని వికెట్లపైకి ఆడుకున్నాడు. దాదాపు ఆరు నెలల విరామం తర్వాత మైదానంలోకి దిగిన శ్రేయస్ (14), కెరీర్‌లో పాక్‌తో తొలి మ్యాచ్‌లో తడబడుతూనే ఆడిన గిల్‌ను రవూఫ్ పెవిలియన్ పంపించాడు. దాంతో 66/4తో భారత్ కష్టాల్లో పడింది. ఈ స్థితిలో కిషన్, పాండ్యా భాగస్వామ్యం జట్టు ఇన్నింగ్స్‌ను నిలబెట్టింది. తాను ఆడిన గత మూడు వన్డేల్లో (వెస్టిండీస్‌తో) అర్ధసెంచరీలు సాధించిన కిషన్ ఇక్కడా అదే ఫామ్‌ను కొనసాగించగా... పాండ్యా పాక్‌పై మరోసారి సత్తా చాటాడు. వీరిద్దరు పాక్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ చక్కటి సమన్వయంతో పరుగులు రాబట్టారు. ఈ క్రమంలో 54 బంతుల్లో కిషన్, పాండ్యా 62 బంతుల్లో అర్ధ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. వికెట్ల మధ్య పరుగెత్తడంలో కొంత ఇబ్బంది పడిన కిషన్ భారీ షాట్‌కు ప్రయత్నించడంతో ఈ భారీ భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత పాండ్యా సహా 7 బంతుల వ్యవధిలో జట్టు తర్వాతి 3 వికెట్లు కోల్పోగా, నసీమ్ 49వ ఓవర్లో 2 వికెట్లతో భారత్ ఆట ముగించాడు.

5 భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య ఇప్పటి వరకు రద్దయిన వన్డే మ్యాచ్‌లు. రెండు జట్ల మధ్య మొత్తం 133 మ్యాచ్‌లు జరిగాయి. 55 మ్యాచ్‌ల్లో భారత్, 73 మ్యాచ్‌ల్లో పాకిస్తాన్ గెలుపొందాయి.

26 వన్డే ఫార్మాట్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ రద్దు కావడం 26 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. 1997లో టొరంటోలో జరిగిన సహారా కప్‌లో చివరిసారి ఈ రెండు జట్ల మధ్య వన్డే మ్యాచ్ ఫలితం తేలకుండానే రద్దయింది.

మళ్లీ మళ్లీ అడ్డుపడి...

భారత జట్టు ఇన్నింగ్స్ సమయంలో రెండు సార్లు వర్షం అంతరాయం కలిగించింది. 4.2 ఓవర్ల తర్వాత (స్కోరు 15/0) 33 నిమిషాల పాటు... 11.2 ఓవర్ల తర్వాత (స్కోరు 51/3) 20 నిమిషాల పాటు ఆట ఆగిపోయింది. భారత్ ఇన్నింగ్స్ ముగియగానే విరామ సమయంలో వచ్చిన వర్షం కారణంగా సమయం నష్టపోవాల్సి వచ్చింది. ఎంతసేపు నిరీక్షించినా తెరిపి లభించలేదు. రెండు సార్లు అంపైర్లు పరీక్షించినా ఆ వెంటనే చినుకులు రావడంతో పరిస్థితి మొదటికొచ్చింది. చివరకు రాత్రి గం. 9.52కు మ్యాచ్ రద్దు చేయక తప్పలేదు.


హార్దిక్ పాండ్యా

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: రోహిత్ (బి) షాహీన్ 11; గిల్ (బి) రవూఫ్ 10; కోహ్లి (బి) షాహీన్ 4; శ్రేయస్ (సి) ఫఖర్ (బి) రవూఫ్ 14; కిషన్ (సి) బాబర్ (బి) రవూఫ్ 82; పాండ్యా (సి) సల్మాన్ (బి) షాహీన్ 87; జడేజా (సి) రిజ్వాన్ (బి) షాహీన్ 14; శార్దుల్ (సి) షాదాబ్ (బి) నసీమ్ 3; కుల్దీప్ (సి) రిజ్వాన్ (బి) నసీమ్ 4; బుమ్రా (సి) సల్మాన్ (బి) నసీమ్ 16; సిరాజ్ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 20; **మొత్తం (48.5 ఓవర్లలో ఆలౌట్) 266. వికెట్ల పతనం:** 1-15, 2-27, 3-48, 4-66, 5-204, 6-239, 7-242, 8-242, 9-261, 10-266. **బౌలింగ్:** షాహీన్ అఫ్రిది 10-2-35-4, నసీమ్ షా 8.5-0-36-3, రవూఫ్ 9-0-58-3, షాదాబ్ 9-0-57-0, నవాజ్ 8-0-55-0, సల్మాన్ 4-0-21-0.

టాటా స్టీల్ ఇండియా చెస్ చాంప్ దివ్య



కోల్‌కతా: టాటా స్టీల్ ఇండియా చెస్ మహిళల ర్యాపిడ్ టోర్నమెంట్‌లో ఫేవరెట్స్‌ను బోల్తా కొట్టిస్తూ భారత యువతార దివ్య దేశ్‌ముఖ్ చాంపియన్‌గా అవతరించింది. మహారాష్ట్రకు చెందిన 17 ఏళ్ల దివ్య నిర్ణీత తొమ్మిది రౌండ్ల తర్వాత ఏడు పాయింట్లతో అగ్రస్థానాన్ని సొంతం చేసుకుంది. శనివారం జరిగిన చివరి మూడు గేముల్లో దివ్యకు మిశ్రమ ఫలితాలు లభించాయి. అనా ఉషెనినా (ఉక్రెయిన్)తో జరిగిన ఏడో గేమును దివ్య 30 ఎత్తుల్లో 'డ్రా' చేసుకుంది. పొలీనా షువలోవా (రష్యా)తో జరిగిన ఎనిమిదో గేమ్‌లో దివ్య 41 ఎత్తుల్లో ఓడిపోయింది. చివరిదైన తొమ్మిదో గేమ్‌లో దివ్య 51 ఎత్తుల్లో భారత స్టార్ కోనేరు హంపిపై సంచలన విజయం సాధించి టైటిల్‌ను ఖరారు చేసుకుంది. జు వెన్‌జున్ (చైనా; 6.5 పాయింట్లు) రన్నరప్‌గా, షువలోవా 5.5 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచారు. భారత్‌కే చెందిన ద్రోణవల్లి హారిక 4.5 పాయింట్లతో నాలుగో స్థానాన్ని దక్కించుకోగా, వంతిక ఆగర్వాల్ ఐదో స్థానంలో, కోనేరు హంపి ఆరో స్థానంలో, సవితాశ్రీ ఎనిమిదో స్థానంలో నిలిచారు. ఇదే వేదికపై నేడు, రేపు బ్లిట్జ్ ఫార్మాట్‌లో టోర్నీ జరుగుతుంది.

నేడు అఫ్గాన్‌తో బంగ్లా కీలక పోరు

లాహోర్: ఆసియా కప్ క్రికెట్ టోర్నీలో బంగ్లాదేశ్ నేడు అఫ్గానిస్తాన్‌తో కీలక పోరుకు సిద్ధమైంది. గ్రూప్ 'బి' నుంచి సూపర్-4కు ముందంజ వేయాలంటే బంగ్లాదేశ్ ఇందులో తప్పక గెలవాల్సి ఉంటుంది. తొలి మ్యాచ్‌లో పేలవమైన బ్యాటింగ్‌తో శ్రీలంక చేతిలో బోల్తా పడిన షకీబుల్ బృందం అఫ్గాన్‌తో జరిగే పోరులో పుంజుకోవాలనే పట్టుదలతో ఉంది. మరోవైపు యేటికేడు రాటుదేలుతున్న అఫ్గానిస్తాన్ తమదైన రోజున ఎంతటి ప్రత్యర్థినైనా కంగుతినిపించగలదు. ఇదే నమ్మకంతో ఆదివారం జరిగే తమ తొలి మ్యాచ్‌లో శుభారంభం ఇవ్వాలనే లక్ష్యంతో అఫ్గాన్ బరిలోకి దిగనుంది.

గట్టెక్కిన జొకోవిచ్



- ఐదు సెట్‌ల పోరులో నెగ్గిన సెర్బియా స్టార్
- 16వసారి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి
- వొజ్నియాకి ముందంజ

న్యూయార్క్: కెరీర్‌లో 24వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ లక్ష్యంగా యూఎస్ ఓపెన్‌లో బరిలోకి దిగిన సెర్బియా టెన్నిస్ దిగ్గజం నొవాక్ జొకోవిచ్ ఆ దిశగా మరో అడుగు వేశాడు. తొలి రెండు రౌండ్‌లలో అలవోకగా నెగ్గిన జొకోవిచ్‌కు మూడో రౌండ్‌లో తన దేశానికే చెందిన లాస్లో జెరె నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. తొలి రెండు సెట్‌లను చేజార్చుకున్న జొకోవిచ్ 2006 తర్వాత యూఎస్ ఓపెన్‌లో మూడో రౌండ్‌లోనే ఇంటిదారి పడతాడా అనే సందేహం కలిగింది. అయితే అపార అనుభవం కలిగిన ఈ మాజీ చాంపియన్ పట్టుదలతో పోరాడి తేరుకున్నాడు. వరుసగా మూడు సెట్‌లను సొంతం చేసుకొని ఈ టోర్నీలో వరుసగా 16వసారి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. 3 గంటల 45 నిమిషాలపాటు జరిగిన పురుషుల సింగిల్స్ మూడో రౌండ్‌లో రెండో సీడ్ జొకోవిచ్ 4-6, 4-6, 6-1, 6-1, 6-3తో ప్రపంచ 38వ ర్యాంకర్ లాస్లో జెరెపై గెలుపొందాడు. ఈ పోరులో 12 ఏస్‌లు సంధించిన జొకోవిచ్ ప్రత్యర్థి సర్వీస్‌ను ఏడుసార్లు బ్రేక్ చేశాడు. నెట్ వద్దకు 32 సార్లు దూసుకొచ్చి 21 సార్లు పాయింట్లు గెలిచాడు. 34 విన్నర్స్ కొట్టిన అతను 36 అనవసర తప్పిదాలు కూడా చేశాడు. మరోవైపు తొమ్మిదో సీడ్ టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా), పదో సీడ్ టియాఫో (అమెరికా) కూడా ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు. మూడో రౌండ్ మ్యాచ్‌ల్లో ఫ్రిట్జ్ 6-1, 6-2, 6-0తో మెన్‌సిక్ (చెక్ రిపబ్లిక్)పై, టియాఫో 4-6, 6-2, 6-3, 7-6 (8/6)తో 22వ సీడ్ మనారినో (ఫ్రాన్స్)పై నెగ్గారు.


8 గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ మ్యాచ్‌ల్లో తొలి రెండు సెట్‌లను కోల్పోయాక ఆ తర్వాత వరుసగా మూడు సెట్‌లను దక్కించుకొని విజయం అందుకోవడం జొకోవిచ్‌కిది ఎనిమిదోసారి కావడం విశేషం. గత ఏడాది వింబుల్డన్ టోర్నీ క్వార్టర్ ఫైనల్లో ఇటలీ ప్లేయర్ యానిక్ సినెర్‌పై కూడా జొకోవిచ్ ఈ తరహాలోనే గెలిచాడు.

నాలుగో సీడ్ రిబాకినాకు షాక్



మహిళల సింగిల్స్‌లో మరో సంచలనం నమోదైంది. గత ఏడాది వింబుల్డన్ చాంపియన్, ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ రన్నరప్ రిబాకినా (కజకిస్తాన్) మూడో రౌండ్‌లోనే నిష్క్రమించింది. 30వ సీడ్ సొరానా క్రిస్టియా (రొమేనియా) 2 గంటల 48 నిమిషాల్లో 6-3, 6-7 (6/8), 6-4తో ప్రపంచ నాలుగో ర్యాంకర్ రిబాకినాను బోల్తా కొట్టించి 15వ ప్రయత్నంలో యూఎస్ ఓపెన్‌లో తొలిసారి ప్రిక్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించింది. 'వైల్డ్ కార్డు'తో బరిలోకి దిగిన ప్రపంచ మాజీ నంబర్‌వన్, డెన్మార్క్ స్టార్ వొజ్నియాకి తన జోరు కొనసాగిస్తోంది. మూడో రౌండ్‌లో వొజ్నియాకి గంటా 58 నిమిషాల్లో 4-6, 6-3, 6-1తో జెన్నిఫర్ బ్రేడీ (అమెరికా)ను ఓడించి 2016 తర్వాత ఈ టోర్నీలో మరోసారి ప్రిక్వార్టర్ ఫైనల్ చేరింది. అమెరికా టీనేజ్ స్టార్, ఆరో సీడ్ కోకో గాఫ్ రెండోసారి ఈ టోర్నీలో ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. మూడో రౌండ్‌లో గాఫ్ 3-6, 6-3, 6-0తో 32వ సీడ్ ఎలీజ్ మెర్‌టెన్స్ (బెల్జియం)పై గెలిచింది. రెండో సీడ్ సబలెంకా (బెలారస్), 13వ సీడ్ దరియా కసత్‌కినా (రష్యా) కూడా ప్రిక్వార్టర్ ఫైనల్ చేరారు. మూడో రౌండ్‌లో సబలెంకా 6-1, 6-1తో క్లారా బురెల్ (ఫ్రాన్స్)పై, దరియా 6-3, 6-4తో గ్రీట్ మినెన్ (బెల్జియం)పై గెలిచారు.

ఆసియా క్రీడలకు ఇషా సింగ్, కైనన్



న్యూఢిల్లీ: ఈనెలలో జరిగే ఆసియా క్రీడల్లో, వచ్చే నెలలో జరిగే ఆసియా చాంపియన్‌షిప్‌లో పాల్గొనే భారత షూటింగ్ జట్లను ప్రకటించారు. హైదరాబాద్‌కు చెందిన పిస్టల్ షూటర్ ఇషా సింగ్, ట్రాప్ షూటర్ కైనన్ చెనాయ్ ఈ రెండు మెగా ఈవెంట్‌లలో భారత జట్లకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఆసియా క్రీడలు ఈనెల 23 నుంచి అక్టోబర్ 8 వరకు చైనాలోని హాంగ్జౌలో... ఆసియా చాంపియన్‌షిప్ అక్టోబర్ 22 నుంచి నవంబర్ 2 వరకు కొరియాలోని చాంగ్వాన్‌లో జరుగుతాయి. ఆసియా చాంపియన్‌షిప్ ద్వారా 24 ఒలింపిక్ బెర్త్‌లు ఖరారవుతాయి. ఇప్పటికే భారత్‌కు ఏడు ఒలింపిక్ బెర్త్‌లు లభించాయి.

సెయింజ్‌కు 'పోల్'

నేడు ఇటలీ గ్రాండ్‌ప్రి



మోంజా: ఫార్ములావన్ సీజన్‌లో భాగంగా ఇటలీ గ్రాండ్‌ప్రి క్వాలిఫయింగ్ సెషన్‌లో ఫెరారీ డ్రైవర్ కార్లోస్ సెయింజ్ 'పోల్ పొజిషన్' సాధించాడు. శనివారం జరిగిన క్వాలిఫయింగ్‌లో సెయింజ్ అందరికంటే వేగంగా ల్యాప్‌ను ఒక నిమిషం 20.294 సెకన్లలో ముగించాడు. తద్వారా నేడు జరిగే ప్రధాన రేసును సెయింజ్ తొలి స్థానం నుంచి ప్రారంభిస్తాడు. ఈ సీజన్‌లో సెయింజ్‌కిది తొలి పోల్ పొజిషన్ కావడం విశేషం. రికార్డుస్థాయిలో వరుసగా పదో విజయంపై దృష్టి సారించిన రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ వెర్‌స్టాపెన్ రెండో స్థానం నుంచి రేసును మొదలుపెడతాడు. ఒకవేళ నేటి రేసులో వెర్‌స్టాపెన్ విజేతగా నిలిస్తే ఫార్ములావన్ చరిత్రలో ఒకే సీజన్‌లో వరుసగా 10 విజయాలు సాధించిన తొలి డ్రైవర్‌గా ప్రపంచ రికార్డు సృష్టిస్తాడు. ఫెరారీకి చెందిన లెక్‌లెర్క్ మూడో స్థానం నుంచి రేసును ఆరంభిస్తారు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 13 రేసులు జరగ్గా అన్నింటా రెడ్‌బుల్ డ్రైవర్లే విజేతలుగా నిలిచారు. వెర్‌స్టాపెన్ 11 రేసుల్లో, పెరెజ్ రెండు రేసుల్లో నెగ్గారు.

హాకీ ఫైవ్స్ విజేత భారత్



షూటౌట్‌లో పాక్‌పై గెలుపు

సలాలా (ఒమన్): ఆసియా కప్ హాకీ ఫైవ్స్ టోర్నమెంట్‌లో భారత పురుషుల హాకీ జట్టు విజేతగా నిలిచింది. ఐదుగురు సభ్యులు ఆడే ఈ టోర్నీని ఈ ఏడాదే ప్రారంభించగా... శనివారం జరిగిన ఫైనల్లో భారత్ 'షూటౌట్'లో 2-0తో పాకిస్తాన్‌పై గెలిచింది. చాంపియన్‌గా నిలిచిన భారత్ వచ్చే ఏడాది జరిగే హాకీ ఫైవ్స్ ప్రపంచకప్‌కు అర్హత సంపాదించింది. తుదిపోరులో నిర్ణీత సమయంలో రెండు జట్లు 4-4తో సమంగా నిలిచాయి. భారత జట్టులో మొహమ్మద్ రహీల్ (19వ, 26వ ని.లో), జుగ్‌రాజ్ సింగ్ (7వ ని.లో), మణిందర్ సింగ్ (10వ ని.లో) గోల్స్ చేశారు. పాక్ తరఫున రెహ్మాన్ (5వ ని.లో), అబ్దుల్ (13వ ని.లో), హయత్ (14వ ని.లో), అర్షద్ (19వ ని.లో) గోల్ చేశారు. విజేతగా నిలిచిన భారత జట్టులోని సభ్యులకు రూ. 2 లక్షలు చొప్పున, శిక్షణ సహాయక సిబ్బందికి రూ. ఒక లక్ష చొప్పున హాకీ ఇండియా నగదు పురస్కారం ప్రకటించింది.

మెరిసిన బెయిర్‌స్టో, బ్రూక్, అట్కిన్సన్

రెండో టి20లోనూ ఇంగ్లండ్ గెలుపు


అట్కిన్సన్

మాంచెస్టర్: ఓపెనర్ బెయిర్‌స్టో (60 బంతుల్లో 86 నాటౌట్; 8 ఫోర్లు, 4 సిక్స్‌లు), మిడిలార్డర్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (36 బంతుల్లో 67; 5 ఫోర్లు, 5 సిక్సర్లు) చెలరేగడంతో న్యూజిలాండ్‌పై వరుసగా రెండో టి20లోనూ ఇంగ్లండ్ జయభేరి మోగించింది. శుక్రవారం అర్ధరాత్రి దాటాక ముగిసిన ఈ మ్యాచ్‌లో బట్లర్ బృందం 95 పరుగుల తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 198 పరుగుల భారీస్కోరు చేసింది. టాపార్డర్‌లో జాక్స్ (19), మలాన్ (0) నిరాశపరచగా, బెయిర్‌స్టో, బ్రూక్ మూడో వికెట్‌కు వేగంగా 131 పరుగులు జోడించారు. సోధికి 2 వికెట్లు దక్కాయి. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన కివీస్ 13.5 ఓవర్లలో 103 పరుగులకే కుప్పకూలింది. సీఫర్ట్ (31 బంతుల్లో 39; 4 ఫోర్లు), ఫిలిప్స్ (17 బంతుల్లో 22; 3 ఫోర్లు) మినహా ఇంకెవరు చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేకపోయారు. తొలి అంతర్జాతీయ టి20 మ్యాచ్ ఆడిన గస్ అట్కిన్సన్ (4/20) నిప్పులు చెరిగాడు. ఇన్నింగ్స్ 14వ ఓవర్ వేసిన అట్కిన్సన్ ఐదు బంతుల్లో సీఫర్ట్, కెప్టెన్ సౌతీ (8), ఫెర్గూసన్ (0) వికెట్లను పడగొట్టాడు. ఆదిల్ రషీద్‌కు 2 వికెట్లు దక్కాయి. నాలుగు టి20ల సిరీస్‌లో ఇంగ్లండ్ 2-0తో ఆధిక్యంలో ఉండగా... నేడు మూడో మ్యాచ్ బర్మింగ్‌హమ్‌లో జరుగుతుంది.

మోహన్ బగాన్ X ఈస్ట్ బెంగాల్

నేడు డ్యూరాండ్ కప్ టైటిల్ సమరం

కోల్‌కతా: భారత ఫుట్‌బాల్‌లో ప్రతిష్టాత్మక టోర్నీల్లో ఒకటైన డ్యూరాండ్ కప్ టోర్నీ ఫైనల్ మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. సాల్ట్‌లేక్ స్టేడియంలో నేడు జరిగే తుది పోరులో చిరకాల ప్రత్యర్థులైన మోహన్ బగాన్, ఈస్ట్ బెంగాల్ తలపడనున్నాయి. చివరిసారిగా 2000లో డ్యూరాండ్ కప్ నెగ్గిన మోహన్ బగాన్ ఇన్నేళ్ల తర్వాత మళ్లీ ట్రోఫీని అందుకోవాలని పట్టుదలగా ఉంది. ఈస్ట్ బెంగాల్ చివరిసారిగా 2004లో ఈ టైటిల్ గెలుచుకుంది. 2004 డ్యూరాండ్ కప్ ఫైనల్లో ఈ రెండు జట్లే తలపడగా...ఈస్ట్ బెంగాల్ 2-1తో మోహన్‌బగాన్‌ను ఓడించింది. భారత దేశవాళీ ఫుట్‌బాల్‌లో దిగ్గజాలైన ఈ రెండు జట్ల మధ్య జరిగే తుది సమరాన్ని వీక్షించేందుకు రికార్డు స్థాయిలో ప్రేక్షకులు హాజరయ్యే అవకాశం ఉంది.

పీకేఎల్ వేలం వాయిదా

ముంబై: ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) పదో సీజన్ కోసం ఆటగాళ్ల వేలం వాయిదా పడింది. ఆసియా క్రీడల కోసం భారత జట్లను సిద్ధం చేస్తున్న సమయంలో వేలం సరికాదని భారత అమెచ్యూర్ కబడ్డీ సమాఖ్య (ఏకేఎఫ్ఐ) విజ్ఞప్తి మేరకు నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకున్నారు. పదో సీజన్ పీకేఎల్‌కు ముందు ఈ నెల 8, 9 తేదీల్లో వేలం నిర్వహించేందుకు మషాల్ స్పోర్ట్స్ ఏర్పాట్లు చేసుకుంది. మరోవైపు ఆసియా ఈవెంట్ కోసం పురుషుల, మహిళల జాతీయ జట్లను ఏకేఎఫ్ఐ సన్నద్ధం చేస్తోంది. దీంతో ఆటగాళ్ల వేలాన్ని వాయిదా వేయాలని ఏకేఎఫ్ఐ ప్రొ కబడ్డీ నిర్వాహక సంస్థ మషాల్ స్పోర్ట్స్‌ను కోరడంతో అంగీకరించింది.

ఆసీస్‌దే టి20 సిరీస్

రెండో టి20లోనూ ఓడిన దక్షిణాఫ్రికా



డర్బన్: సఫారీ పర్యటనలో ఆస్ట్రేలియా మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0తో టి20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. శుక్రవారం అర్ధరాత్రి దాటాక ముగిసిన రెండో టి20లో ఆసీస్ ఎనిమిది వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. ముందుగా ఆతిథ్య దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. ఆరంభంలో ఓపెనర్ బవుమా (17 బంతుల్లో 35; 6 ఫోర్లు, 1 సిక్స్) ధాటిగా ఆడాడు. కానీ మరో ఓపెనర్ హెండ్రిక్స్ (3), వాన్‌డర్ డసెన్ (6), బ్రెవిస్ (0) ఆసీస్ బౌలర్లను ఎదుర్కోలేకపోయారు. కెప్టెన్ మార్క్‌రమ్ (38 బంతుల్లో 49; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించగా, స్టబ్స్ (20 బంతుల్లో 27; 3 ఫోర్లు, 1 సిక్స్) మెరుగ్గా ఆడాడు. అబాట్, ఎలిస్ చెరో 3 వికెట్లు తీశారు. అనంతరం ఆస్ట్రేలియా 14.5 ఓవర్లలోనే రెండే వికెట్లు కోల్పోయి 168 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్ మాథ్యూ షార్ట్ (30 బంతుల్లో 66; 7 ఫోర్లు, 4 సిక్సర్లు), కెప్టెన్ మిచెల్ మార్ష్ (39 బంతుల్లో 79 నాటౌట్; 8 ఫోర్లు, 6 సిక్సర్లు) భారీ షాట్లతో విరుచుకుపడ్డారు. ఇద్దరు రెండో వికెట్‌కు 7.3 ఓవర్లలోనే 100 పరుగులు జోడించారు. నేడు ఇదే వేదికపై ఆఖరి టి20 జరుగుతుంది.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



కుల పట్టింపులేదు: 2వ పెళ్ళి/ 38yrs/Govt ఎంప్లాయ్ 2,00,000- (pm) కోట్ల ప్రాపర్టీ 5'10 వగైరా స్థిరపడిన అందమైన వరునికి అందమైన వధువు కావలెను. (పిల్లలు ఉన్న OK) సంప్రదించండి: 7386598413/ 9133711080 [H-788671]

ముదిరాజ్/M.Tech / C.Govt / Asst. ఇంజనీర్/ ఎలక్ట్రికల్ Dept/60,000/-PM/6' ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9963410191 [HA-14710]

SC హిందూ మాదిగ/M.Sc/Govt.టాక్స్ ఆఫీసర్/ఇన్‌కమ్‌టాక్స్ Dept/80,000/-PM/ 5'10"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి తగిన వధువు కావలెను. Ph: 9963410191 [HA-14710]

రెడ్డి/32y/5'8"/ B.Tech/ 80K pm/ 2 Lakhs pm వరునికి వధువు కావలెను. Ph: 7396608019 / 8897213126 [H-189389]

రెడ్డి/36y/5'6"/ బిజినెస్/60K pm వరునికి మిడిల్‌క్లాస్ అమ్మాయి కావలెను. Ph: 8019484384 / 8897213126 [H-189389]

బ్రాహ్మణ/2వ పెళ్ళి/గుడ్ లుకింగ్/43/ 5'10" MBA, BE/SWE/4 Lakhs. PM/ కోట్ల ఆస్తి గల వరునికి 1st మ్యారేజ్ వధువు కావలెను. Ph: 9515349877, 8367619529 [HA-14713]

పద్మశాలి/కట్నం ప్రసక్తిలేదు/ గుడ్ లుకింగ్/ వయస్సు29/5'10"/ B.Tech/ సాఫ్ట్‌వేర్ జాబ్/ కోట్ల ఆస్తి/1L pm/ GoodFamily గల వరునికి వధువు కావలెను. Ph: 8367619529 [H-788947]

యాదవ (కురుమ)/Good Looking/ కట్నం ప్రసక్తిలేదు/వయస్సు: 28/5'9"/ B.Tech/S/ware Job/ 1L pm/ కోట్ల ఆస్తి/ గుడ్ ఫ్యామిలీ గల వరునికి వధువు కావలెను. Ph: 8367619529 [H-788947]

కుల పట్టింపులేదు (OC)/Good Looking/ 2వ పెళ్ళి/ పిల్లలు లేరు/ వయస్సు: 32/ఎత్తు: 6'0"/ B.Tech/ సాఫ్ట్‌వేర్ జాబ్/1L pm/ కోట్ల ఆస్తి/ గుడ్ ఫ్యామిలీ గల వరునికి వధువు కావలెను. Ph: 8367619529 [H-788947]

SC మాల & క్రిస్టియన్/M.Tech, (NIT) Govt.A.E.E/ట్రాన్స్‌కో/12 Lakhs. PA/6'0" ఎత్తు/28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. కట్నం ప్రసక్తి లేదు. Ph: 9676993093 [HA-14713]

SC మాల/కట్నం ప్రసక్తి లేదు/B.Tech/ C.Govt.ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్/80,000/-PM/5'10"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-14713]

ఖమ్మం: 2వ పెళ్ళి/ పిల్లలు లేరు/ 35/5'8"/ B.Com/Govt ఎంప్లాయి/ 35000/- PM/ 3Cr. ప్రాపర్టీ గల అబ్బాయికి అమ్మాయి కావలెను. Ph: 9441039962 [H-14712]

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, 28, 6', Microsoft, SWE, 200 K, Rich, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 10", SWE, 140 K, 35 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE BITS, 28, 5' 5", SWE, 30 L P/A, 20 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 10", Engineer, 300 K, 20 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen, BS, 24, 5' 10", Data Analyst, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Govt, MBA, 27, 5' 3", 18 L P/A, 18 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, MD, 24, 5' 2", Doctor, 50 Crores, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 27, 5' 5", SWE, 120 K, Rich Family, H1, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 31, 5' 11", SWE, 150 K, 80 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 11", Sr Cloud Engineer, 170 K, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK, BE, MBA (IM), 29, 6' 1", Sr Consultant, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, PG, 29, 5' 9", 50 L P/A, Rich, Hyd, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE (NIT), MBA, 25, 5' 5", 12 L P/A, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BS, 28, 5' 5", SWE, 75 K, 25 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 28, 5' 3", Doctor, 15 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MDS, 27, 5' 7", Dentist, 2 Crores, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

RA: మరాఠ క్షత్రియ/ కులప్రసక్తి లేదు/ 35/5'7"/B.Tech/ 60,000/- pm/ వరునికి తగిన వధువు కావలెను. నో బ్రోకర్స్ డైరెక్ట్ సంప్రదించండి: 8600557650 [H-14712]

రజక: ఏకైక కుమారుడు/ B.Tech/ C.Govt. Asst. ఇంజనీర్ /ONGC/ 1Lakh. PM/ 5'8" ఎత్తు/30 సం॥ల వరునికి అందమైన వధువు కావలెను. Ph: 8897389898 [H-14712]

క్రిస్టియన్ మాల: కట్నం ప్రసక్తిలేదు/ 28/ 5'10"/ B.Tech/ Govt. ఎలక్ట్రికల్ A.E/ ఎలక్ట్రికల్ Dept/1Lakh pm. అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [H-14712]

యాదవ: కట్నప్రసక్తి లేదు/ M.Tech/ C.Govt. సైంటిఫిక్ ఆఫీసర్ /NPCIL/ 14Lakh. PA/ 5'8" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9515755529, 9912280929 [H-14712]

కులపట్టింపు లేదు : బిజినెస్/Pvt Job, Good Salary గల వరునికి కుల పట్టింపులేని 1వ, 2వ వధువు కావలెను. డైరెక్ట్ నో బ్రోకర్స్, Ph: 9392001961 [H-788411]

ఖమ్మం, 100 కోట్ల ఆస్తి, BE, MBA, 40, 5'9" వరునకు అందము, గుణము కలిగిన వధువు కావలెను. www.rohinimarriagelines.com Free Registration 94407 85888. (W) [B-946]

1వ పెళ్ళి/30, 1L.PM & 2వ పెళ్ళి/36Y/కుల పట్టింపు లేదు/2L.PM, బాగా స్థిరపడిన వరునికి వధువు కావలెను. పిల్లలున్నా OK. సంప్రదించండి: 7386428819, 8520829819 [HA-13700]

MBA Post Graduate 39 years Hyderabad based Hindu Groom Looking for Educated Bride. First Marriage Annulled. No Children Born and Brought up in Hyderabad Caste: Vanniyar BC-A Call/Whatsapp: 8428420544 Caste No Bar (SC/ST Please Excuse) [WB-23840]

★

36 ఏళ్ళ విడాకులు తీసుకున్న అబ్బాయి, 5'10 అడుగులు, ప్రభుత్వ ఉద్యోగం, అందంగా కనిపించే అమ్మాయి కోసం వెతుకుతున్నారు, Caste No Bar (080-69070619) [HA-09048]

క్రిస్టియన్/2nd మ్యారేజ్/30 సం॥/ 5'7"/ ప్రైవేట్ జాబ్/జీతం : 25వేలు నెలకి. డిగ్రీ వరుడుకు వధువు కావలెను. Ph: 6305224045 [HA-09068]

★★

వైశ్య కుల కట్నం పట్టింపు లేదు, B.Tech, 45Y, 5'9", జాబ్ చేస్తున్న ఒంటరి వరునికి ఏ బాదర బందీ లేని లేటు, విడో, డైవర్సీ 45 సం. లోపు వధువు కావలెను. 95533 54288. [B-788215]

కులపట్టింపు లేదు, M.B.A., 40, 5.8 ఎత్తు, సొంత బిజినెస్, పొలములు, కోట్ల ప్రాపర్టీస్ ఒంటరి వరునికి విడో, ఒంటరి, లేటు, డైవర్సీ 45 సం॥లలోపు 1, 2వ వధువు కావలెను. (నో బ్రోకర్స్). సం : 9290557696 [B-1210004]

34సం॥/హిందూమాల/ఎం.బీఏ/5'8"/Asst. Manager (U.B.I), Sal: 70k, 2వ పెండ్లి వరునికి ఉద్యోగం/వ్యాపారం చేయుచున్న వధువు కావలెను. పిల్లలు లేని 2వ సంబంధమైనను OK. డైరెక్ట్(నో బ్రోకర్స్) 9247150678, 9989103416 [G-787444]

No Caste bar : 1,2వ 18 కోట్ల నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వరులు కలరు, వారికి తగిన వధువు కావలెను ఇద్దరికీ / OK త్వరగా మాయమునే వారికోసం. మాత్రమే. Ph: W: 7794960003 [H-788411]

రెడ్డి: కుల, ఆస్తిపట్టింపులేదు/బిజినెస్, జాబ్ 5కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు 1వ, 2వ వరుడు కావలెను. ముఖాముఖి కల్పించి త్వరగా కుదుర్చబడును. Ph: 9704477208 [H-788411]

క్రిస్టియన్ మాదిగ/MBBS/Govt. మెడికల్ ఆఫీసర్/65000/-PM/5'5"ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు Any Govt., Any PG వరుడు కావలెను. Ph: 9963410191 [HA-14710]

విశ్వబ్రాహ్మణ/B.Tech / C.Govt.PO/ కెనరా బ్యాంక్/45000/-PM/5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963410191 [HA-14710]

క్రిస్టియన్ మాల/B.Tech/C.Govt.ఎలక్ట్రికల్ ఇంజనీర్/BHEL/65000/-PM/ 5'5"ఎత్తు/25సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-14710]

రెడ్డి/ 27y/5'6"/ Fair/ B.Tech/ 1 Lakh p/m వధువుకి వరుడు కావలెను. Ph: 7396608019 / 8897213126 [H-189389]

రెడ్డి/28y/ 5'6"/ M.S/ U.S.A, Reddy/30y/5'6"/MBBS Doctor వధువులకు వరులు కావలెను. Ph: 8019484384 / 8897213126 [H-189389]

రెడ్డి/ 46y/ 5'5"/ Govt. Employee/ 70K pm/ Widow పిల్లలులేని వధువుకి వరుడు కావలెను. Ph: 8019468462 / 8897213126 [H-189389]

బ్రాహ్మణ/24/5'3"/B.Sc * 27/5'4"/MBA *28/5'3"/ఇంటర్ *25/5'2"/ఇంటర్ వధువులకు వరులు కావలెను. పురోహితులు & కట్నం ప్రసక్తి లేనివారు సంప్రదించండి: 7207634758 [HA-14713]

కాపు (నాయుడు)/కుల పట్టింపులేదు/ చాలా అందమైన/ 2వ పెళ్ళి/ పిల్లలు లేరు/ వయస్సు: 37/ ఎత్తు: 5'4"/గుడ్ జాబ్/ కోట్ల ఆస్తి/ గుడ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. Ph: 8367619529 [H-788947]

బ్రాహ్మణ/గుడ్ లుకింగ్/35y/ ఎత్తు: 5'4"/MBA/ గుడ్ జాబ్/ వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. 2వ పెళ్ళైనా Ok, కాస్ట్ పట్టింపులేదు. Ph: 8367619529 [H-788947]

రెడ్డి/విడో/52y/5'5"/. Fair Govt. (Rtd)/ సొంత ఇల్లు & రెంట్స్/20 ఎకరాల మాగాణి 2L pm గల సాంప్రదాయమైన వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 7287079096 [H-788946]

కాపు నాయుడు/ విడో/ 58y/ తెల్లనిఛాయ/ ప్రభుత్వ పెన్షనర్/ 2 ఇళ్ళు గల వెల్‌సెటిల్డ్ ఒంటరి వధువుకు స్నేహస్వభావం గల వరుడు కావలెను. Ph: 9580629225 [H-788946]

యాదవ/60y/విడో/5'4"/Govt. Rtd/ 80K pm/ సొంత ఇల్లు/ హోటల్ బిజినెస్ 1 L pm ఎవరులేని ఒంటరి వధువుకి వరుడు కావలెను. Ph: 6303063858 [H-788946]

రెడ్డి/53y/ విడో/ డిగ్రీ/ 5 ఎకరాల ల్యాండ్/ సొంత ఇల్లు/ప్రైవేట్ జాబ్/ 50K pm గల వధువుకి కుల, ఆస్తి పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9703982351 [H-788946]

బ్రాహ్మణ/విడో/60y/ తెల్లనిఛాయ/ సెంట్రల్ Govt. జాబ్/ 2 వాటాల ఇల్లు/ 3 ఎకరాల పంట పొలం/ వెల్‌సెటిల్డ్ వధువుకి కుల ప్రసక్తిలేని మధ్యతరగతి వరుడు కావలెను. Ph: 8019324258 [H-788946]

కుల పట్టింపు లేదు/55Yrs/Govt. VRS/ 50,000/-PM/Own House & వ్యవసాయ భూమి గల వధువుకు కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. Ph: 7569259489 [HA-14713]

రెండవ పెళ్ళి/విడో/60y/కోచింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/ 1L PM/Own House (Rents)/45 ఎ॥ ల్యాండ్, Well Settled, కోట్ల ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. Ph: 8019028765 [H-788532]

CNB/ డైవర్సీ /31 / 5'5" / Fair / MBA/ బిజినెస్/Own House కోట్ల ప్రాపర్టీ గల పిల్లలులేని వధువుకి తగిన వరుడు కావలెను (Any OC OK) Ph: 9640667754 [H-788532]

కాపు/24y/5'4"/Fair/B.Tech/SWE/22 Lakhs P/A/కోట్ల ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9848226983 [H-788532]

రెడ్డి/28y/5'5"/Fair/B.Tech/M.S./Working in USA/35 Lakhs P/A. కోట్ల ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9563662167 [H-788532]

2వ పెళ్ళి: కాపు, 48y/విడో/ఫ్యామిలీ పెన్షనర్, 65000/-PM సొంత ప్రాపర్టీ గల వధువుకు Any FC/BC వరుడు కావలెను. Ph: 9542098659 [H-14712]

క్రిస్టియన్ మాల: 25/5'3"/ B.Tech/ C. Govt. ఆఫీసర్/ ఇన్‌కమ్‌టాక్స్ Dept/ 60,000/- pm/ అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 6309258463. [H-14712]

వాల్మీకి బోయ: B.Tech/ C.Govt. బ్యాంక్ P.O/ యూనియన్ బ్యాంక్ 5'3" ఎత్తు 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618579861. [H-14712]

రెండో పెళ్ళి:53y&51y&50y&53y&56y&54y & 55 y &52y&51y&49y&48y&46y&44y&42y &41y&39 y &37y&35y&33y&31y&29y & 27y &25y & 24y & మానేసే (Since 1998): PH/WA: 9291503949 [H-788411]

రెడ్డి: 2వ పెళ్ళి కుల ప్రసక్తిలేదు 40yrs/M.Sc/ Govt. ఆఫీసర్ 1 లక్షలు (pm) 50 కోట్ల ఆస్తి గల పిల్లలు లేని తెల్లని అందమైన వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్న & ఇద్దరికీ OK) సంప్రదించండి: 8341454879 [H-788411]

వరుడు కావలెను



కాపు: 45yrs/5'4"/ కుల పట్టింపులేదు/ ఫైనాన్స్/PG/ Govt ఎంప్లాయ్ 85K(pm) వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇద్దరికీ OK) సంప్రదించండి: 8008474869 [H-788671]

కాపు: 38yrs/ కులపట్టింపులేదు/Govt ఎంప్లాయ్ 40K (pm)/ వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ బిజినెస్ & 1 సొంతఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇద్దరికీ 1st & 2nd లేట్ మ్యారేజ్ OK) సంప్రదించండి: 9492081545 [H-788671]

ఖమ్మం: విడో/40y/5'2"/ప్రైవేట్ ఉద్యోగి, Hyd లో సొంత బిజినెస్/రెంట్స్ మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తిప్రసక్తి లేని వరుడు కావలెను. (ఇద్దరికీ) వారికి ప్రాధాన్యత (నో బ్రోకర్స్) Ph: 7793903380, 7981686643 [H-788671]

మహేంద్ర/27yrs, 5'4", M.S (Computer)/ SW Engineer కెనడా వీసా గల వధువుకు కెనడా Software (Same Job) వరుడు కావలెను. కులపట్టింపు లేదు. ✆ 99482 42880. [B-788177]

28, 5.8", MNC Job, 90K ముస్లిం సున్నీ వధువునకు Hydలో జాబ్ చేస్తున్న 30-33 సం॥లలోపు SW / MNC (ముస్లిం/దూదేకుల) వరుడు కావలెను. ✆ 86398 56798 [B-64]

1వ పెళ్ళి/26, 1L.PM & 2వ పెళ్ళి/32Y/కుల పట్టింపులేదు/2.5L.PM, బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. పిల్లలున్నా OK. సంప్రదించండి:8520829819, 7386428819 [HA-13800]

★

హిందూ/SC/ఆది ఆంధ్ర/ఇంటర్/ 43y/ 5'3"/ లేట్ మ్యారేజ్ వధువుకు Hydలో 40K పైన జీతం జాబ్ ఉన్న అబ్బర్‌క్లాస్ 1st మ్యారేజ్ వరుడు కావలెను. Ph: 9502172967 [H-189824]

27 ఏళ్ళ కాపు అమ్మాయి, B.Tech/ గ్రాడ్యుయేట్, MNC కంపెనీలో మంచి జీతంతో పని చేస్తోంది, విదేశాల్లో మ్యాచ్ కోసం వెతుకుతోంది, Caste No Bar (080-69070619) [HA-09044]

30 ఏళ్ళ అమ్మాయి, HIV+, Caste No Bar హిందూ మతంలో మ్యాచ్ కోసం చూస్తున్నారు (080-69070619) [HA-09043]

★★

బ్రాహ్మణ మరియు రెడ్డి విడో / 58yrs సొంత ఇల్లు గల Govt.ఉద్యోగి పిల్లలు లేని వధువు కి వరుడు కావలెను. సంప్రదించండి: 7989041603, 9000436044. [T-4861]

డైవర్స్ కుల కట్నం పట్టింపు లేదు, లేటు, విడో, డైవర్సీ, ఒంటరి వధువుకి ఏ బాదర బందీ లేని 30 సం.లోపు ఒంటరి వరుడు కావలెను. ✆ 95533 54288. నో బ్రోకర్స్ [B-788214]

మాల హిందూ, 2nd మ్యారేజ్ వయస్సు 38 సం॥, Q: M.Tech జాబ్ నెలకు 80 వేలు జీతం. వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్ కావలెను. వరుడు వయసు 40 సం॥లోపువారు. 77849 11018 [R-1935]

వేదికలు



కావ్య మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ, లేట్ మ్యారేజెస్, డైవర్సీ, విడోస్, విడోయర్స్, పెన్షనర్స్, అన్ని కులాలవారికి త్వరగా కుదుర్చబడును స్త్రీలకు ఫ్రీ. Ph: 7702325428 [H-788832]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్రదించండి: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032712644/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14717]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్రదించండి: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14717]

Kamma - Kapu పెళ్ళి సంబంధాలకై సంప్రదించండి: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032712644/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14717]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్రదించండి: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14717]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్రదించండి: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032712644/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14717]

మధుర మ్యారేజెస్ రెడ్డి, కాపు మరియు BC ఇతర కులాల 1వ, 2వ, డాక్టర్, ఇంజనీర్స్, Govt, NRI, సాఫ్ట్‌వేర్, బిజినెస్ & మీకు కోరిన సంబంధాలు చూపబడును. Ph: 8179241986 [H-14712]

కాపు, బలిజ, మున్నూరుకాపు, ఇంజనీర్స్, డాక్టర్స్, గ్రూప్స్, IM, IIT, ఎన్నారైస్, బిజినెస్, హైప్రొఫైల్స్ ప్రత్యేక శ్రద్ధతో చూడబడును. Since: 32Yrs, శ్రీ ప్రియదర్శిని మ్యారేజెస్. Ph: 9348344474 [H-14712]

కుల పట్టింపు లేని అన్ని కులాల వారికి, 1వ/2వ/ లేట్/విడో/ పెన్షనర్స్ స్త్రీలకు & పురుషులకు వ॥ 21-80 సం॥ పెళ్ళి సంబంధాలు త్వరగా చూడబడును. సంప్రదించండి: 8374803603 [H-788671]

శ్రావణమాసం-పెళ్ళిళ్ళ సీజన్ అబ్రాడ్, సాఫ్ట్‌వేర్స్, ఐఏఎస్, IAS, IPS, IRS వారికి ఫాస్ట్ సెటిల్మెంట్, పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, సంప్రదించండి: 7093722724. [T-1916]

180% అన్ని కులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriages.com. Cont ✆ 94416 29544, 9849059673, 94407 85888 W [B-946]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est: 1995, గౌడ, బలిజ, రెడ్డి బలిజ, 1st 2nd లేట్/విడో సంబంధాలకై సంప్రదించండి: గౌడ్, లింగంపల్లి, BSNL, Hyd. వ్యవస్థాపకులు: పుల్లయ్య ఎస్.గౌడ్, Ph: 9700690000 [H-788938]

మాల, మాదిగ స్పెషల్ : IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK, Ph : 73999 15712 (A). [M-10225]

గంగపుత్రుల పెళ్ళి సంబంధాలకై బెస్త, గూండ్ల, అగ్నికుల క్షత్రియ, వాడబలిజ, జాలరి & పల్లెకార్లు. శ్రీ గంగాభవాని గంగపుత్రుల వివాహ పరిచయాలు. అంబర్‌పేట్, Hyd. Ph: 9000541008 [H-189411]

★★

Free Registration బ్రాహ్మణ మరియు అన్నికులాల SWE, Govt. Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704658100, 9533608867 (Whatsapp). [HA-500]

సాయిలక్ష్మి మ్యారేజెస్: కమ్మ, కాపు, రెడ్డి, ఆర్య వైశ్యులకు, డాక్టర్స్ & సాఫ్ట్‌వేర్స్, బిజినెస్, Govt, హైక్లాస్. 1, 2వ లేట్, దేశ విదేశ సంబంధాలు పార్టీగా కుదుర్చబడును. సంప్రదించండి: 7702394334 [G-781547]


ఎస్‌ఆర్‌ఎంసీ లైనింగ్ పనులు అక్రమం

- తక్షణమే నిలుపుదల చేయించాలి
- కృష్ణా బోర్డుకు తెలంగాణ లేఖ

సాక్షి, హైదరాబాద్: జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాలను ఉల్లంఘిస్తూ ఏపీ ప్రభుత్వం చేపట్టిన .. శ్రీశైలం కుడి ప్రధాన కాల్వ(ఎస్‌ఆర్‌ఎంసీ) లైనింగ్ పనులను తక్షణమే నిలుపుదల చేయించాలని తెలంగాణ రాష్ట్రం కోరింది. రాయలసీమ ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన ఈ పనులకు కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ఎలాంటి పర్యావరణ అనుమతులు జారీ చేయలేదని స్పష్టం చేసింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి ప్రారంభమయ్యే ఎస్‌ఆర్‌ఎంసీ కాల్వకి లైనింగ్ పనులను ఇప్పటికే చాలావరకు పూర్తి చేసినట్టు ఆరోపించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ ఈఎన్సీ సి.మురళీధర్ శుక్రవారం కృష్ణా బోర్డు చైర్మన్‌కు లేఖ రాశారు. కృష్ణా బేసిన్ వెలుపలి ప్రాంతాలకు నీటి తరలింపును పెంచుకునేందుకు ఎస్‌ఆర్‌ఎంసీ కాల్వ లైనింగ్ పనులను ఏపీ చేపట్టిందని ఆ లేఖలో ఆరోపించారు. 1977లో జరిగిన అంతర్రాష్ట్ర ఒప్పందం ప్రకారం కాల్వ ద్వారా 1,500 క్యూసెక్కులకు మించి జలాలను తరలించడానికి అనుమతి లేదని గుర్తు చేశారు. తక్షణమే కాల్వ లైనింగ్ పనులను నిలుపుదల చేయించి తెలంగాణ రాష్ట్ర హక్కులను పరిరక్షించాలని కోరారు.

కృష్ణా బోర్డు × తెలంగాణ

- తెలంగాణకు 6.04 టీఎంసీలు, ఏపీకి 25.29 టీఎంసీలు
- కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ పేరుతో మళ్లీ ప్రతిపాదనలు
- ఇప్పటికే తీవ్రంగా అభ్యంతరం తెలిపిన తెలంగాణ
- అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం కేసీఆర్
- ఇరు రాష్ట్రాలకు మినిట్స్ పంపిన బోర్డు



సాక్షి, హైదరాబాద్: శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లో మిగిలి ఉన్న కొద్దిపాటి నిల్వల పంపిణీ విషయంలో..తెలంగాణ రాష్ట్రం, కృష్ణా నది యాజమాన్య బోర్డు(కేఆర్‌ఎంబీ) మధ్య వివాదం తీవ్రమైంది. తాగునీటి అవసరాల కోసం సెప్టెంబర్ 30 వరకు ఏపీకి 25.29 టీఎంసీలు, తెలంగాణకు కేవలం 6.04 టీఎంసీల కృష్ణా జలాలను విడుదల చేయాలని ప్రతిపాదిస్తూ గత నెలలో 'త్రిసభ్య కమిటీ' పేరుతో రూపొందించిన వివాదాస్పద ముసాయిదా మినిట్స్‌ను ఆమోదించాలని తాజాగా కృష్ణా బోర్డు ఇరు రాష్ట్రాలను కోరినట్టు తెలిసింది. ఈ మేరకు ముసాయిదా మినిట్స్‌ను తాజాగా రెండు రాష్ట్రాలకూ కృష్ణా బోర్డు పంపించింది. ఇప్పటికే తెలంగాణ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసినా బేఖాతరు చేస్తూ మినిట్స్‌ను కృష్ణా బోర్డు రెండు రాష్ట్రాలకు పంపించడం గమనార్హం.

కృష్ణా బోర్డుపై సీఎం కేసీఆర్ ఆగ్రహం...

గత నెల 21న హైదరాబాద్‌లోని జలసౌధలో కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం జరగ్గా తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్సీ సి.మురళీధర్ గైర్హాజరయ్యారు. కమిటీ కన్వీనర్ డీఎం రాయిపూరే, ఏపీ జలవనరుల శాఖ ఈఎన్సీ సి.నారాయణరెడ్డి హాజరై నీటి కేటాయింపులపై చర్చించారు. ఈ సమావేశాన్ని వాయిదా వేయాలని అంతకుముందే తెలంగాణ లేఖ రాసినా, కృష్ణా బోర్డు సమావేశాన్ని నిర్వహించింది. సమావేశం నిర్ణయాల మేరకు ఏపీకి 25.29 టీఎంసీలు, తెలంగాణకు కేవలం 6.04 టీఎంసీల కృష్ణా జలాలను కేటాయించాలని ప్రతిపాదిస్తూ.. ముసాయిదా మినిట్స్‌ను కృష్ణా బోర్డు రూపొందించింది. తెలంగాణ ఈఎన్సీ మురళీధర్ గైర్హాజరైనా, రాష్ట్రానికి అవసరమైన నీటి కేటాయింపులను కోరుతూ గతంలో ఆయన రాసిన లేఖను పరిగణనలోకి తీసుకుని ఈ ప్రతిపాదనలను సిద్ధం చేసింది. తెలంగాణకు నామమాత్రంగా నీటి కేటాయింపులు జరుపుతూ మినిట్స్‌ను రూపొందించి నట్లు పత్రికల్లో వార్తలు రావడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఈఎన్సీ సి.మురళీధర్ కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ కన్వీనర్ డీఎం రాయిపూరేను కలిసి మినిట్స్‌పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అసలు త్రిసభ్య కమిటీ సమావేశమే జరగలేదని, నీటి కేటాయింపులపై ఎలాంటి ప్రతిపాదనలు చేయలేదని, ఒకవేళ చేసినా తెలంగాణ సమ్మతి తెలపలేదని స్పష్టం చేస్తూ రాష్ట్ర నీటిపారుదల శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. త్రిసభ్య కమిటీ సమావేశాన్ని సత్వరంగా నిర్వహించి నీటికేటాయింపులపై నిర్ణయం తీసుకోవాలని కృష్ణా బోర్డును కోరినట్టు వెల్లడించింది. మొత్తంగా.. తెలంగాణ అభ్యంతరాలను పట్టించుకోకుండా నీటి కేటాయింపుల ప్రతిపాదనలను కృష్ణా బోర్డు రెండు రాష్ట్రాలకు పంపించడం వివాదాస్పదంగా మారింది.

సిటిజన్ ఫీడ్ బ్యాక్‌లో సిద్దిపేట టాప్

- స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో పాల్గొంటున్న 4,355 పట్టణాలు
- 9,500 మార్కులకుగాను ఫీడ్ బ్యాక్‌కు 600 మార్కులు
- స్వచ్ఛతపై ముగిసిన ఫీడ్ బ్యాక్ స్వీకరణ

సాక్షి, సిద్దిపేట: స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో భాగంగా పట్టణంలో చెత్త సేకరణ, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయా, పబ్లిక్ టాయిలెట్‌లు ఉన్నాయా? అని ఇలా పది రకాల ప్రశ్నలతో స్వచ్ఛత యాప్ ద్వారా సిటిజన్ ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. లక్షకు పైగా జనాభా కలిగిన పట్టణాల ఫీడ్ బ్యాక్‌లో సిద్దిపేట మొదటి స్థానంలో నిలిచింది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 సంయుక్త ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా స్వచ్ఛ సర్వేక్షణ్-2023 పేరుతో పోటీలు నిర్వహిస్తోంది. దేశంలోని 4,355 పట్టణాలు ఇందులో మెరుగైన ర్యాంకింగ్ సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. గతేడాది స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో తెలంగాణలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు 16 అవార్డులు సాధించాయి.

ఫీడ్ బ్యాక్‌లో టాప్‌లో సిద్దిపేట: సిటిజన్ ఫీడ్ బ్యాక్ స్వీకరణ ఆగస్టు 31వ తేదీతో ముగిసింది. దేశ వ్యాప్తంగా 4,355 పట్టణాలుండగా లక్షకు పైగా జనాభా ఉన్నవి 427, లక్షలోపు 3,928 పట్టణాలున్నాయి. లక్షకు పైగా జనాభా కలిగిన 427 పట్టణాల ఫీడ్ బ్యాక్‌లో తొలి స్థానంలో సిద్దిపేట నిలిచింది. సిద్దిపేట మున్సిపాలిటీలో 1,16,583 జనాభా ఉండగా 76,288 మంది.. అంటే ఉన్న జనాభాలో 65.43 శాతం మంది ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. 32.61 శాతం మంది ఫీడ్ బ్యాక్‌తో 4వ స్థానంలో మహబూబ్‌నగర్, 8.88 శాతంతో 24వ స్థానంలో వరంగల్ ఉంది.

ఫీడ్ బ్యాక్‌కు 600 మార్కులు: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మొత్తం 9,500 మార్కులు కేటాయించనున్నారు. అందులో సర్వీస్ లెవల్ ప్రోగ్రెస్‌కు 4,830, సర్టిఫికేషన్‌కు 2,500, సిటిజన్ వాయిస్‌కు 2,170 కేటాయించగా, సిటిజన్ ఫీడ్ బ్యాక్‌కు 600 మార్కులను కేటాయించనున్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు ఇప్పటికే స్వచ్ఛ సర్వేక్షణ్-2023కు ఆన్‌లైన్‌లో డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేశారు. వాటి ప్రకారం పట్టణం ఉందా? లేదా? అని ఫిజికల్‌గా వెరిఫికేషన్ చేయనున్నారు.

గ్రామ న్యాయస్థానాలు త్వరగా ఏర్పాటు చేయాలి

- ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం నాలుగున్నర ఏళ్ల క్రితం 55 గ్రామ న్యాయస్థానాలు మంజూరు చేస్తూ పంపిన దస్త్రంపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎఫ్‌జీజీ) కోరింది. ఈ మేరకు శనివారం హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు ఎఫ్‌జీజీ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి లేఖ రాశారు. అట్టడుగు ప్రజలకు గ్రామస్థాయిలో న్యాయం జరగడానికి గ్రామ న్యాయస్థానాలు (విలేజ్ కోర్టులు) స్థాపించాలని 'లా' కమిషన్ ఆఫ్ ఇండియా కేంద్ర ప్రభుత్వాన్ని కోరిందని గుర్తు చేశారు. 2009లో సీఎంలు, ప్రధాన న్యాయమూర్తుల సమావేశం గ్రామ న్యాయస్థానాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, ఆ ఖర్చు కూడా కేంద్రమే భరిస్తుందని తెలిపిందన్నారు. చాలా రాష్ట్రాల్లో గ్రామ న్యాయస్థానాలతో పేదలకు సత్వర న్యాయం అందుతోందన్నారు. తెలంగాణలో చిన్నచిన్న కేసులకు కూడా జిల్లా, హైకోర్టులు ఆశ్రయిస్తున్నారని, దీంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు అనవసర ఖర్చులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

మంద కృష్ణమాదిగ డిమాండ్



పంజగుట్ట: ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్రప్రభుత్వం ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ శనివారమిక్కడ డిమాండ్ చేశారు. కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ఆదివారం నుంచి సమావేశాలు పూర్తయ్యే 22 వరకు ఉద్యమ కార్యాచరణ రూపొందించినట్లు వెల్లడించారు. 3న జాతీయ స్థాయిలో అన్ని జిల్లా కేంద్రాల్లో ముఖ్య నేతల సమావేశాలు, 4, 5 తేదీల్లో ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు వినతిపత్రాలు సమర్పించడం, 6న జాతీయస్థాయిలో అన్ని రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాలు, 7న అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసన, 8న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరాహారదీక్షలు, 9న అన్ని మండలాల కేంద్రాల్లో నిరాహారదీక్షలు, 18న ఢిల్లీలో మాదిగ ఉద్యోగుల నిరాహార దీక్ష, 19న ఢిల్లీలో మాదిగ మేధావులు, విద్యావంతుల దీక్ష, 20న మాదిగ జర్నలిస్టుల దీక్ష, 21న మాదిగ కళామండలి దీక్ష, 22న మాదిగ లాయర్ల దీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బీసీ సింహగర్జనతో రాష్ట్ర రాజకీయాలు మారతాయ్: జాజుల



బీసీ సింహగర్జన పోస్టర్ ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు

పంజగుట్ట (హైదరాబాద్): ఈ నెల 10న సరూర్‌నగర్ స్టేడియంలో జరగనున్న బీసీల సింహగర్జన రాష్ట్ర రాజకీయాల చరిత్రను మారుస్తుందని 2023 ఎన్నికలు బీసీ ఎజెండాతోనే నడుస్తాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. సింహగర్జన కాగానే బీఆర్‌ఎస్ విడుదల చేసిన మొదటి జాబితా రద్దు చేసి బీసీలకు ప్రాధాన్యం కల్పిస్తూ మరో జాబితా విడుదల చెయ్యక తప్పదన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర బీసీ కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చైర్మన్ కుందారం గణేశాచారి అధ్యక్షతన జరిగిన ఓ కార్యక్రమంలో జాజుల పాల్గొని మాట్లాడారు. బీసీలను ముఖ్యమంత్రి కేసీఆర్ మనుషుల్లా చూడటంలేదని బీసీల్లోని 130 కులాలకు గానీ, ఒక్క బీసీ మహిళకు గానీ టికెట్ ఇవ్వకపోవడమే అందుకు నిదర్శనమన్నారు. సింహగర్జనకు అగ్రకులనాయకులను పిలవడంలేదని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజాప్రతినిధులు, మేధావులు, ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

టీపీడీఈఏ ఎన్పీడీసీఎల్ శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

హనుమకొండ: తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ (టీపీడీఈఏ) టీఎస్ ఎన్పీడీసీఎల్ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శనివారం హనుమకొండ విద్యుత్ నగర్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో ఆ అసోసియేషన్ ఎన్పీడీసీఎల్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. 17 జిల్లాల నుంచి ఇంజనీర్లు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఎన్పీడీసీఎల్ సీఎండీ ఎ.గోపాల్‌రావు, అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బీసీ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.నరేందర్, రాష్ట్ర నాయకుడు శ్రీనివాసరెడ్డి ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. అసోసియేషన్ ఎన్పీడీసీఎల్ శాఖ అధ్యక్షుడిగా ఎం.ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నార్ల సుబ్రమణ్యేశ్వర్‌రావు, ఉప ప్రధాన కార్యదర్శిగా పి.మల్లికార్జున్, సహాయ ప్రధాన కార్యదర్శిగా కె.శ్రీకర్, ఉపాధ్యక్షుడిగా ఎ.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా ఎ.శ్రీధర్‌రెడ్డి, వెంకట నారాయణ, సీహెచ్ సాయికృష్ణ, కె.లక్ష్మణ్‌నాయక్, పి.సాయిశేషు, ఫైనాన్స్ సెక్రటరీగా వి.రాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జి.సత్యనారాయణ, టి.శ్రీనివాస్, మల్లయ్య ఎన్నికయ్యారు.

బోవేరా ఆశయ సాధనకు కృషిచేయాలి: కొప్పుల




విమలక్కకు బోవేరా కవితా పురస్కారం ప్రదానం చేస్తున్న కొప్పుల ఈశ్వర్, అమర్ తదితరులు

కరీంనగర్ కల్చరల్: కరీంనగర్ గాంధీగా, బోవేరాగా ప్రజలు ప్రేమతో పిలుచుకునే బోయినపల్లి వెంకటరామారావు ఆశయాల సాధనకు కృషిచేయాలని సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. బోవేరా 103వ జయంతి ఉత్సవాలను శనివారం కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులోని బోవేరా భవన్‌లో నిర్వహించారు. బోవేరా కుమారుడు హన్మంతరావు, మాజీ స్పీకర్, శాసన మండలి సభ్యుడు మధుసూదనాచారి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు టంకశాల అశోక్, ఏపీ ప్రభుత్వ సలహాదారు దేవులపల్లి అమర్, శాతవాహన వైస్ చాన్స్‌లర్ సంకశాల మల్లేశ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. బోవేరా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విమలక్కకు బోవేరా కవిత పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా దేవులపల్లి అమర్ మాట్లాడుతూ తాను కరీంనగర్‌లో జర్నలిస్టుగా పనిచేసిన క్రమంలో బోవేరా కాలినడకన, చేతి సంచితో కనిపించేవారని గుర్తుచేసుకున్నారు.

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా బిల్లు

ఆర్.కృష్ణయ్య డిమాండ్



కాచిగూడ (హైదరాబాద్): పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో మహిళా బిల్లు పెట్టాలని, మహిళా బిల్లులో బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు ప్రత్యేకసబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21వ తేదీన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. శనివారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన కాచిగూడలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ, పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ పెట్టాలని అన్నారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళా బిల్లుకు సార్థకత లేదన్నారు. మహిళా బిల్లులో రాజకీయ రిజర్వేషన్లతోపాటు విద్యా, ఉద్యోగాలలో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 50శాతం టికెట్లు ఇవ్వాలని, బీసీలకు అన్యాయం చేసే పార్టీల భరతం పడతామని హెచ్చరించారు.

2-3 రోజుల్లో రాష్ట్రమంతా వర్షాలు

- ఉత్తర బంగాళాఖాతంలో రెండ్రోజుల్లో ఏర్పడనున్న అల్పపీడనం
- దీని ప్రభావంతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలకూ అవకాశం: వాతావరణ శాఖ



సాక్షి, హైదరాబాద్: గత కొన్ని రోజులుగా ఎండలతో ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రజలకు వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. రానున్న రెండు, మూడు రోజుల్లో తెలంగాణవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఉత్తర బంగాళాఖాతం, పరిసర ప్రాంతాల్లో రానున్న రెండు రోజుల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఆదివారం ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇది క్రమంగా బలపడి తదుపరి 48 గంటల్లో అల్పపీడనంగా మారుతుందని వివరించింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, ఎల్లుండి అనేకచోట్ల మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు సైతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. కాగా కొన్నిచోట్ల ఆదివారం నుంచి వర్షాలు కురిసే అవకాశం లేకపోలేదని వెల్లడించింది. ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, హైదరాబాద్, కామారెడ్డి, భూపాలపల్లి, ములుగు, సిద్దిపేట జిల్లాల్లో కురిసే అవకాశం ఉందని వివరించింది.

క్లుప్తంగా...

ఈ నెలంతా టీఎస్‌పీఎస్సీ పరీక్షలే!

సాక్షి, హైదరాబాద్: వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ నియామకాలకు సంబంధించిన టీఎస్‌పీఎస్సీ అర్హత పరీక్షల నిర్వహణతో సెప్టెంబర్ నెలంతా బిజీబిజీ అయింది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్ కొలువులు, సాంకేతిక విద్యాశాఖ కమిషనరేట్, ఇంటర్మీడియట్ విద్య పరిధిలోని కాలేజీల్లో ఫిజికల్ డైరెక్టర్ ఉద్యోగాలు, ఇంటర్మీడియట్ విద్యా శాఖ కమిషనరేట్ పరిధిలోని జూనియర్ కాలేజీల్లో జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు సంబంధించిన అర్హత పరీక్షలన్నీ ఈనెలలోనే జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను టీఎస్‌పీఎస్సీ కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. దాదాపు 35 కేటగిరీలకు సంబంధించిన అర్హత పరీక్షలు ఈనెల 4 నుంచి 29వ తేదీ వరకు 15 రోజుల పాటు కొనసాగనున్నాయి. రోజుకు సగటున రెండు నుంచి 4 విడతల్లో పరీక్షలు నిర్వహించేలా కమిషన్ వ్యూహాత్మక కార్యాచరణ అమలు చేస్తోంది.

5న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానం

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. సెప్టెంబర్ 5న జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఢిల్లీలో వారికి అవార్డులు అందజేయనున్నారు. మంచిర్యాల జిల్లా రెబ్బనపల్లి ఎంపీపీఎస్‌కి చెందిన అర్చన నూగూరి, ఆదిలాబాద్ జిల్లా భీమ్‌పూర్ మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌కు చెందిన సంతోష్‌కుమార్ బెదోడ్కర్‌లను ఎంపిక చేసినట్లు కేంద్ర విద్యాశాఖ శనివారం పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు సహా దేశవ్యాప్తంగా 75 మంది ఎంపికైనట్లు తెలిపింది. మరోవైపు కేంద్రఎంఎస్ఎంఈ అవార్డుకు యూసుఫ్‌గూడలోని స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రైజ్ మేనేజ్‌మెంట్ ఫ్యాకల్టీ మెంబర్ డాక్టర్ దివ్యేందు చౌదరి ఎంపికైనట్లు తెలిపింది.

పీవీ సత్యనారాయణకు 'స్వామినాథన్' అవార్డు

సాక్షి, హైదరాబాద్: ప్రతిష్టాత్మక ఎంఎస్ స్వామినాథన్ అవార్డు ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రిన్సిపల్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్న పీవీ సత్యనారాయణను వరించింది. 2021-22 సంవత్సరానికి అందజేసే ఈ అవార్డును ఆదివారం రాజేంద్రనగర్‌లో ఐసీఏఆర్-ఐఐఆర్ఆర్‌లోని ఎస్వీఎస్ శాస్త్రి ఆడిటోరియంలో ప్రదానం చేస్తారు. కార్యక్రమానికి ఐసీఏఆర్ డీజీ, డీఏఆర్ఈ కార్యదర్శి హిమాన్షు పాఠక్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. రిటైర్డ్ ఐసీఏఆర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఆర్ఐసీఏఆర్), నూజివీడు సీడ్స్ లిమిటెడ్ (ఎన్ఎస్ఎల్) సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఈ ద్వైవార్షిక జాతీయ అవార్డు కింద రూ.2 లక్షల నగదు, బంగారు పతకం బహూకరిస్తారు. భారతదేశంలో ప్రభావం చూపిన హైబ్రిడ్ వరి వంగడాలను అభివృద్ధి చేయడంలో చేసిన కృషికి సత్యనారాయణను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.

వందే భారత్‌కు తప్పని రాళ్ల దెబ్బలు



ఇది సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్ రైలు పరిస్థితి. ఏకంగా ఆరు కోచ్‌ల అద్దాలను ఆకతాయిలు పగలకొట్టేశారు. ఇటీవల ప్రారంభమై ప్రయాణికుల ఆదరణ చూరగొంటూ దాదాపు 115 శాతం ఆక్యుపెన్సీ రేషియోతో నడుస్తున్న ఈ రైలును ఆకతాయిలు టార్గెట్‌గా చేసుకుంటున్నారు.

\- సాక్షి, హైదరాబాద్

తిరుపతి వందేభారత్ ఆరు కోచ్‌ల అద్దాలు ధ్వంసం

- విశాఖ రైలు మూడు కోచ్‌లలో అదే పరిస్థితి
- ఆకతాయిలపై ఇక మరింత కఠినచర్యలంటున్న రైల్వే అధికారులు

వందేభారత్ రైళ్లపైనే కసిగా..

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో రైళ్లపై రాళ్ల దాడులు జరగటం ముందు నుంచీ ఉంది. కానీ వందేభారత్ రైళ్లు పట్టాలెక్కిన తర్వాత అది మరింతగా పెరిగింది. గత ఏడు నెలల్లో రాష్ట్రంలో దాదాపు 300 పర్యాయాలు రైళ్లపై దాడులు జరిగితే, అందులో వందేభారత్‌పై జరిగినవే 50కి పైగా ఉండటం గమనార్హం. వెడల్పాటి అద్దాలుండటంతో వందేభారత్ రైళ్లకు ఈ రాళ్లదాడి తీవ్ర నష్టం చేస్తోంది. సాధారణంగా రైలు అద్దాలు పగిలితే, మెయింటెనెన్స్ సమయంలో వాటిని మార్చేస్తారు. కానీ, వందేభారత్ రైళ్ల అద్దాలు తరచూ పగిలిపోతుండటంతో వాటిని మార్చటం ఇబ్బందిగా మారింది. ప్రస్తుతం దక్షిణ మధ్య పరిధిలో సికింద్రాబాద్-విశాఖపట్నం, సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఇందులో విశాఖపట్నం రైలు విశాఖలో మెయింటెయిన్ అవుతుండగా, తిరుపతి రైలు సికింద్రాబాద్‌లో అవుతోంది. వారానికి ఒక రోజు వీటికి సెలవు ఉండటంతో ఆ రోజు పూర్తిస్థాయిలో నిర్వహణ పనులు చేపడుతూ పగిలిన అద్దాలను మారుస్తున్నారు. బాగా పగిలితే మాత్రం వెంటనే మార్చేస్తున్నారు. ఇందుకోసం పెద్ద మొత్తంలో అద్దాలను స్థానికంగా నిల్వ చేసుకుంటున్నారు.

సికింద్రాబాద్ డివిజన్‌లోనే ఎక్కువగా..

తాజాగా తిరుపతి రైలులో ఆరు కోచ్‌ల అద్దాలు పగలగా, విశాఖ రైలుకు మూడు కోచ్‌ల అద్దాలు పగిలాయి. ఈ ఏడాది రైళ్లపై జరిగిన 300 రాళ్ల దాడుల్లో ఎక్కువ సికింద్రాబాద్ డివిజన్‌లోనే చోటు చేసుకున్నట్లు రైల్వే అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి రైళ్లపై దాడుల విషయంలో నిందితులపై తీవ్రచర్యలుంటాయి. రైళ్లపై దాడి చేయటాన్ని జాతి ఆస్తి విధ్వంసంగా పరిగణిస్తూ కఠిన సెక్షన్లు దాఖలు చేస్తారు. అలాంటి వారికి ప్రభుత్వ ఉద్యోగం పొందే అవకాశం పోతుంది. దాడి చేసి అలాంటి కేసులుకొని తెచ్చుకోవద్దని ఎంతగా ప్రచారం చేసినా ఆకతాయిలు వినటం లేదు. దీంతో ఆ సెక్షన్ల కింద గరిష్ట జైలు శిక్షలు విధించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక నుంచి పట్టుబడిన వారికి వీలైనంత ఎక్కువ కాలం జైలు శిక్ష పడే ప్రమాదం ఉంటుందని అధికారులు హెచ్చరిస్తున్నారు.



చిన్నప్పుడు మనం ఆవు-పులి కథ చదువుకున్నాం..
బిడ్డకు పాలిస్తానని వెళ్లిన ఆవును ప్రాణాలతో వదిలేసిన పులి గురించీ తెలుసుకున్నాం..
కానీ ఇది ఆ కథ కాదు..
ఇది ఆ పులి కానే కాదు..
అందుకే ఇక్కడ ఈ పిల్లకు పాలిస్తున్న అమ్మ ఆయువు తీలింది..
అయితే, కథలా కాకున్నా.. ఇక్కడా ఓ అద్భుతం జరిగింది..
తన ప్రాణాలు పోతున్నా.. ఆ తల్లి చిరుత నుంచి తన బిడ్డ ప్రాణాలను కాపాడుకుంది.. జన్మనిచ్చిన బిడ్డకు పునర్జన్మనిచ్చింది.

మహారాష్ట్రలోని తడోబా టైగర్ రిజర్వ్‌లో చిరుతపులి వానరాన్ని చంపిన ఈ ఘటనను ఫొటోగ్రాఫర్ అభ్రోజీత్ షేక్ క్లిక్‌మనిపించారు. ఈ చిత్రం నేచర్ ఇన్‌ఫోకస్ ఫొటోగ్రఫీ-2023 పోటీల్లో యానిమల్ బిహేవియర్ విభాగంలో విజేతగా నిలిచింది.

\- సాక్షి సెంట్రల్‌డెస్క్

సూర్యుడిపై పరిశోధనల్లోనూ ఈసీఐఎల్ కీలకపాత్ర



ఆదిత్య-ఎల్1 శాటిలైట్ ప్రయోగానికి ఈసీఐఎల్ అందజేసిన యాంటెన్నా

కుషాయిగూడ: చంద్రయాన్-3 ప్రయోగానికి డీప్‌స్పేస్ నెట్‌వర్క్ (డీఎస్ఎన్) యాంటెన్నాను అందజేసిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సూర్యుడిపై పరిశోధనల కోసం చేపట్టిన ఆదిత్య-ఎల్1 శాటిలైట్ ప్రయోగానికి అవసరమైన యాంటెన్నాను సైతం ఇస్రోకు అందజేసి మరోమారు సత్తా చాటుకుంది. శనివారం ప్రయోగించిన ఆదిత్య-ఎల్1కు అవసరమైన కమ్యూనికేషన్ వ్యవస్థను ఈ యాంటెన్నా అందిస్తుందని సంస్థ వర్గాలు పేర్కొన్నాయి. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన ఈ యాంటెన్నా 18 మీటర్ల విస్తీర్ణంలో ఉంటుందన్నాయి. 15 లక్షల కి.మీ. దూరంలో కక్ష్యలో ఉన్న శాటిలైట్‌కు భూమి నుంచి నిర్దిష్టమైన సమాచారాన్ని చేరవేయడంలో యాంటెన్నా కీలకంగా వ్యవహరిస్తుందని వివరించాయి. బెంగళూరుకు 40 కి.మీ. దూరంలోని బైలాలు గ్రామంలో దీన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపాయి.

ఎంటీఏఆర్ సహకారం...

ఆదిత్య-ఎల్1 ప్రయోగం విజయంలో హైదరాబాద్‌కు చెందిన ఎంటీఏఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ సైతం కీలక సహకారం అందించిందని సంస్థ ఎండీ పర్వత శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పీఎస్ఎల్వీ-సీ57 మిషన్‌లో భాగంగా లాంచింగ్ వాహనం కోసం లిక్విడ్ ప్రొపల్షన్ ఇంజిన్లు, ఎలక్ట్రో-న్యూమాటిక్ మాడ్యూల్స్, ప్రొపల్షన్ సిస్టమ్, శాటిలైట్ వాల్వ్‌లు, సేఫ్టీ కప్లర్‌లు, లాంచ్ వెహికల్ యాక్చుయేషన్ సిస్టమ్‌ల కోసం బాల్ స్క్రూలు, కనెక్టర్ అసెంబ్లీలు, యాక్చుయేషన్ సిస్టమ్స్ హార్డ్‌వేర్, నోస్ కోన్ వంటి వాటిని సరఫరా చేశామన్నారు.

తలకిందులుగా వేలాడదీసి.. కింద మంట పెట్టి...

- మేకలు దొంగిలించారని యువకులకు చిత్రహింసలు
- మందమర్రి పట్టణంలో దారుణం
- ఆలస్యంగా ఘటన వెలుగులోకి..



మందమర్రి రూరల్: మంచిర్యాల జిల్లా మందమర్రిలో దారుణం చోటు చేసుకుంది. మేకలు దొంగతనం చేశారని ఇద్దరు యువకులను కట్టేసి చిత్రహింసలు పెట్టారు. తలకిందులుగా వేలాడదీసి, కింద మంటపెట్టి నరకం చూపించారు. అవమానం భరించలేక ఓ యువకుడు కనిపించకుండా పోయాడు. అతని చిన్నమ్మ శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఆలస్యంగా విషయం వెలుగులోకి వచ్చింది. మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని యాపల్ ఏరియా సమీపంలోని అబ్రహం నగర్‌కు చెందిన చాకలి రాములుకు కొన్ని మేకలు ఉన్నాయి. ఆ మేకలను కాసేందుకు తేజ అనే యువకుడిని కూలీగా పెట్టుకున్నాడు. అయితే మేకల షెడ్డు వద్ద ఉన్న ఓ పైపు, ఒక మేక ఇటీవల చోరీ అయ్యాయి. అదే ఏరియాకు చెందిన కిరణ్ ఈ పని చేసి ఉంటాడన్న అనుమానంతో రాములు పిలిచి ప్రశ్నించాడు. దీంతో తడబడిన కిరణ్ పైపు దాచిన చోటు చూపించాడు. తర్వాత చోరీ అయిన మేక గురించి కూడా ఆరా తీయగా స్థానికులు మేకను కూడా కిరణే ఎత్తుకెళ్లి అమ్ముకున్నాడని ఆరోపించారు. దీంతో ఆగ్రహించిన రాములు నిందితుడిని తాళ్లతో కట్టేసి తలకిందులుగా వేలాడదీసి చిత్రహింసలు పెట్టాడు. అంతటితో ఆగకుండా కింద మంట పెట్టాడు. చిత్రహింస భరించలేక కిరణ్, తనకు మేకల కాపరి తేజ సహకరించాడని చెప్పాడు. దీంతో అతడిని కూడా తీసుకువచ్చి షెడ్డులో కట్టేసి రాములు, అతని కుటుంబ సభ్యులు చిత్రహింసలు పెట్టారు. తర్వాత పెద్దమనుషుల వద్ద పంచాయితీ పెట్టగా మేకకు రూ.6 వేలు ఇవ్వాలని తీర్మానం చేశారు. ఇందుకు నిందితులు అంగీకరించారు.

కిరణ్ చిన్నమ్మ ఫిర్యాదుతో..

ఘటన అనంతరం అవమాన భారంతో కిరణ్ కనిపించకుండాపోయాడు. దీంతో రాములు, అతని కొడుకు శ్రీనివాస్, భార్య స్వరూప, అతని వద్ద పనిచేసే నరేశ్ రెండు రోజుల క్రితం తన అక్క కొడుకు కిరణ్‌ను తీవ్రంగా హింసించారని కిరణ్ చిన్నమ్మ నిట్టూరి సరిత శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ అవమానం భరించలేక తన అక్క కొడుకు కిరణ్ కనిపించకుండా పోయాడని తెలిపింది. కిరణ్ దళితుడు కావడంతో నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రకుమార్ పేర్కొన్నారు. ఘటన స్థలాన్ని బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య శనివారం పరిశీలించారు.

ఏఎన్‌ఎంల సమస్యలపై త్రిసభ్య కమిటీ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్స్ ఏఎన్ఎంల సమస్యలను పరిశీలించడానికి ప్రభుత్వం త్రిసభ్య కమిటీని నియమించింది. కమిటీ చైర్మన్‌గా ప్రాజెక్టు డైరెక్టర్ (టీ సాక్స్), సభ్యునిగా వైద్య విద్య సంచాలకులు, మెంబర్ కన్వీనర్‌గా ప్రజారోగ్య సంచాలకులు వ్యవహరిస్తారు. బేసిక్ పేతోపాటు వంద శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలని, పీఆర్సీ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, ఏఎన్ఎంలు ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి పది లక్షల రూపాయల మేరకు చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఆరు నెలల్లోగా కారుణ్య నియామకాల కింద ఉద్యోగం కల్పించాలని తదితర డిమాండ్లతో వారు ఆందోళన చేస్తున్నారు. దాదాపు ఐదు వేల మంది రెండో ఏఎన్ఎంలు, యూపీహెచ్‌సీలలో పనిచేసే కాంట్రాక్ట్/ఔట్‌సోర్సింగ్ ఏఎన్ఎంల సమస్యలను పరిశీలించి, తగిన పరిష్కారాలు సిఫారసు చేయడానికి ఈ కమిటీని నియమిస్తూ వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా 54 మంది ఎంపిక

- అవార్డుల జాబితాను ప్రకటించిన రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ
- 4వ తేదీన మంత్రి సబితతో భేటీ
- ఈ నెల 5వ తేదీన రవీంద్రభారతిలో రాష్ట్రస్థాయి వేడుకలు

సాక్షి, హైదరాబాద్: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రస్థాయిలో అవార్డులకు అర్హుల ఎంపికను పాఠశాల విద్యాశాఖ పూర్తి చేసింది. ఈ అవార్డులకు అర్హతలున్న వారికి సంబంధించి జిల్లా స్థాయిలో ప్రతిపాదనలు స్వీకరించిన పాఠశాల విద్యాశాఖ యంత్రాంగం ప్రత్యేక కమిటీ ద్వారా పరిశీలన చేసింది. ఇందులో భాగంగా నాలుగు కేటగిరీల్లో 97 ప్రతిపాదనలు పరిశీలించిన పరిశీలన కమిటీ... 42 మందిని ఎంపిక చేసింది. అదేవిధంగా ప్రత్యేక కేటగిరీలో మరో 12 మందికి అవకాశం కల్పించింది. మొత్తంగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు 54 మందిని ఎంపిక చేసిన పాఠశాల విద్యా శాఖ కమిషనర్... శనివారం వారి పేర్ల జాబితాను ప్రకటించింది.

మంత్రి సబితతో ఉత్తమ ఉపాధ్యాయుల భేటీ

రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన ఉపాధ్యాయులతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి ఈ నెల 4వ తేదీన మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ(ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డి)లో భేటీ కానున్నారు. ఉత్తమ ఉపాధ్యాయుల అనుభవాలు, విద్యాభివృద్ధికి దోహదపడే ఆలోచనలను వారు మంత్రితో పంచుకోనున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన టీచర్లు ఈనెల 4వ తేదీన మధ్యాహ్నం 2గంటల కల్లా పాఠశాల విద్యాశాఖ కమిషనరేట్‌లో రిపోర్టు చేయాలని సూచించారు.

రవీంద్రభారతిలో రాష్ట్రస్థాయి వేడుకలు...

ఈనెల 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి వేడుకలను రవీంద్రభారతిలో నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ తెలిపింది. ఉదయం 10గంటల నుంచి వేడుకలు ప్రారంభమవుతాయని వివరించింది. ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుతో పాటు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, విద్యాశాఖ మంత్రి సబితారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరు కానున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది.

ఫిషరీస్ కారిడార్‌గా.. గోదావరి తీరం

ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్



మంచిర్యాల అగ్రికల్చర్: కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వరకు సుమారు 175 కిలోమీటర్లు విస్తరించి ఉన్న గోదావరి పరీవాహక ప్రాంతం పొడవునా ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండలి ఏర్పాటు ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ తెలిపారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ, గోదావరి పరీవాహక ప్రాంతంలో నిర్మించిన ప్రాజెక్టులతో వేల ఎకరాలు సస్యశ్యామలం అయ్యాయని, ఫిషరీస్ కారిడార్ ఏర్పాటుతో వేలాది మంది మత్స్యకారులకు ఉపాధి లభిస్తుందని వివరించారు. ప్రాజెక్టు నిర్మాణంతో అదనంగా 25 వేల మంది మత్స్యకారులు నిత్యం ఉపాధి పొందుతున్నారని తెలిపారు.

ఓసీపీల్లో చేపల పెంపకం..

సింగరేణి బొగ్గు నిల్వలను వెలికి తీసి వదిలేసిన ఓపెన్ కాస్ట్ కోల్‌మైన్ ప్రాజెక్ట్ బొగ్గు గనులలో చేపలను పెంచేందుకు వీలున్న మార్గాలను అన్వేషిస్తున్నట్లు తెలిపారు. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీ తదితర కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో అక్కడి కోల్ ఇండియా సంస్థ నిర్వహించిన ప్రయోగాలు విజయవంతమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూడా సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.